

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కర్నూలు
శనివారం 5 ఆగస్టు 2017 | 16





కృష్ణమ్మ కినుక

అడుగంటిన శ్రీశైలం జలాశయం.. ఆందోళనకరంగా నీటినిల్వలు

రెండు నెలలైనా ప్రవాహం లేదు.. ఈ ఏడాది సీమకు గడ్డుకాలమే



గత ఏడాది ఆగస్టు 4న గేట్లను తాకిన నీటిమట్టం



శుక్రవారం గేట్లకు చాలా దిగువన ఉన్న నీటిమట్టం

గత ఐదేళ్లలో ఆగస్టు 4న డ్యాం నీటిమట్టం(అడుగుల్లో), నిల్వ(టీఎంసీల్లో) వివరాలు

సం.	మట్టం	నిల్వ
2013	880.30	189.4542
2014	856.30	95.3634
2015	802.70	30.3577
2016	830.20	49.7486
2017	778.00	19.6210

వర్షాకాలం మొదలై రెండు నెలలైంది. జిల్లాలో ఆశించిన స్థాయిలో వర్షాల్లేవు. ఎగువన కర్ణాటక, మహారాష్ట్రలోనూ అంతంత మాత్రమే. శ్రీశైలం జలాశయానికి నీటి చేరిక లేదు. నీటి నిల్వలు కనిష్ఠ స్థాయికి పడిపోయాయి. దీంతో సీమ వాసుల్లో కలవరం మొదలైంది. ఇప్పటికే డ్యాంలో అడుగున ఉన్న నీటిని కూడా తాగునీటి అవసరాల కోసం రివర్ స్లూయిస్ గేట్ల ద్వారా దిగువకు తీసుకుని పోయారు. దీంతో నీటిమట్టం 780 అడుగుల దిగువకు పడిపోయింది. గతంలో వర్షాకాలం ప్రారంభమైన నెలకే డ్యాంలోకి నీటి చేరిక మొదలయ్యేది. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో శ్రీశైలం జలాశయంపై ఆధారపడిన రైతాంగానికి ఈ ఏడాది గడ్డుకాలం తప్పదన్న సంకేతాలు ఆందోళన కలిగిస్తున్నాయి. గత ఏడాది ఆగస్టు 4న డ్యాంలోకి 1,34,986 క్యూసెక్కుల ప్రవాహం ఉండగా.. ప్రస్తుతం చుక్కనీరు రాలేదు.

ప్రత్యేక కథనం సెంటర్ స్ప్రెడ్‌లో..



రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేస్తున్న వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి తదితరులు

6

వైసీపీ అభ్యర్థి నామినేషన్

విజయం తథ్యమని శిల్పా మోహన్‌రెడ్డి ధీమా

నేటి నుంచి బయోమెట్రిక్

2

పెద్దాసుపత్రిలో 700 మంది వైద్య సిబ్బందికి..

క్రమబద్ధీకరణకు మరోసారి గడువు పెంపు

14



మహానందిలో అలంకరణలో అమ్మవారు

అమ్మా.. వరలక్ష్మీ

జిల్లా వ్యాప్తంగా శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని సామూహికంగా ఆచరించారు. అమ్మవారిని విశేషంగా అలంకరించి పూజలు నిర్వహించారు. శ్రీశైలంలో 800మంది ముత్తైదువలు వ్రతంలో పాల్గొన్నారు.

మరిన్ని ఫొటోలు 9లో..



ఆర్వోకు ఫిర్యాదు చేస్తు మంత్రి అఖిల తదితరులు



శిల్పా ఇంటిని ముట్టడించిన ముస్లిం మహిళలు

జగన్ వ్యాఖ్యలపై మండిపాటు

ఎస్పీకి ఫిర్యాదు చేసిన జిల్లా పరిషత్ చైర్మన్

నంద్యాలలో ఆర్వోకు మంత్రి అఖిల ఫిర్యాదు

వైఎస్ జగన్‌కు పిచ్చి ముందిరిందన్న కేఈ

ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని సోమిరెడ్డి వెల్లడి

7

నంద్యాలలో శిల్పా ఇంటిని ముట్టడించిన ముస్లిం మహిళలు

నేటి నుంచి బయోమెట్రిక్ అటెండెన్స్

ఆసుపత్రిలో 700 మంది వైద్య సిబ్బంది



కర్నూలు(హాస్పిటల్): కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో ఆధార్ లింక్ బయోమెట్రిక్ హాజరు శనివారం నుంచి అమలులోకి రానుంది. ఈ మేరకు పాత బయోమెట్రిక్ మిషన్ల స్థానంలో కొత్తగా నాలుగు బయోమెట్రిక్ యంత్రాలను ఆసుపత్రిలో ఏర్పాటు చేశారు. ఆగస్టు నెల నుంచి బయోమెట్రి హాజరుతో వేతనాలు ఇవ్వాలన్న జిల్లా కలెక్టర్ సత్యనారాయణ ఆదేశాల మేరకు ఆసుపత్రి అధికారులు ఉద్యోగుల వేలిముద్రలు, ఆధార్ ఇతర వివరాలను కొత్త బయోమెట్రిలో పొందుపరుస్తున్నారు.ఆసుపత్రిలో దాదాపు 700 వైద్య సిబ్బంది పనిచేస్తున్నారు.ఇందులో వైద్యులు, ఉద్యోగులు, ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మాసిస్ట్, రేడియోగ్రాఫర్లు,స్టాఫ్‌నర్సులు, హెడ్‌నర్సులు పనిచేస్తున్నారు. వీరందరి వేలి ముద్రలను, వారి ఆధార్‌కార్డుతో లింకు చేసే ప్రక్రియను శుక్రవారం ప్రారంభించారు. ఆసుపత్రిలో బయెమోట్రిక్ యంత్రాలను ఎక్సైజ్ కార్యాలయం, 33 సెంట్రల్ ల్యాబ్, ఓల్డ్ క్లినికల్ లెక్చర్ గ్యాలరీ, సూపరింటెండెంట్ కార్యాలయం ప్రాంతాల్లో కొత్త బయోమెట్రి యంత్రాలను ఏర్పాటు చేయనున్నారు. వైద్య సిబ్బంది ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పనిచేయాలి. తప్పక ఉదయం, సాయంత్రం బయోమెట్రిలో వేలిముద్రలు వేయాలి. కర్నూలు మెడికల్ కాలేజీ, ఆసుపత్రి పరిధిలో కొన్ని బయోమెట్రిలో వేలిముద్రలు పడకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు కొందరు వైద్యులు ఆందోళన చెందుతున్నారు. కొందరు వైద్యులు ఆసుపత్రికి వచ్చిన వైద్యసేవలందించి బయోమెట్రి యంత్రాలు మొరాయించడం వల్ల గైర్హాజరు చూపించడం మరింత ఆందోళనకు గురవుతున్నారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యార్థులకు తరగతులు నిర్వహించిన బయోమెట్రిలో రానున్నట్లు చూపిస్తుందని కొందరు వైద్యులు ఆరోపిస్తున్నారు.

విద్యుత్‌శాఖలో బయోమెట్రిక్

ఆంధ్రజ్యోతి కథనంతో కదిలిన యజమాన్యం

కర్నూలు(రాజ్‌విహార్): సమయపాలన పాటించని విద్యుత్తు ఉద్యోగులకు (ఏపీఎస్‌పీడీసీఎల్) చెక్‌పడనుంది. విధుల నిర్లక్ష్యం వహించే వారిని గాడిలో పెట్టేందుకు తప్పనిసరి పరిస్థితుల్లో బయోమెట్రిక్ పెట్టేందుకు ఏపీఎస్‌పీడీసీఎల్ యజమాన్యం సిద్ధమైంది. జూలై మాసంలో సమయవేళలు పాటిపంచని విద్యుత్ ఉద్యోగులు ఇబ్బందుల్లో విద్యుత్ వినియోగదారులు అనే శీర్షిక కథనం ప్రచురితమైన సంగతి తెలిసిందే. కథనానికి స్పందించిన యజమాన్యం బయోమెట్రిక్ పెట్టేందుకు చర్యలు తీసుకొంటుంది. అంతేకాకుండా విద్యుత్తు ఉద్యోగుల ఇష్టానుసారంగా రాకపోకలు పనివేళల్లో టీకొట్టు దగ్గర గడపటం వంటి పనులతో విద్యుత్తు శాఖ పని తీరు మిగతా శాఖలతో పోలిస్తే చాలా వెనుకబడి ఉందనే నివేదికలు చెబుతున్నాయి. దీంతో యజమాన్యం సీరియస్ అయిఇంది. ఈ క్రమంలోనే విద్యుత్తు యజమాన్యం బయోమెట్రిక్ పెట్టేందుకు సన్నహాలు చేస్తుంది.



ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఆన్‌లైన్‌లోనే బదిలీలు

ఏ ప్రభుత్వ శాఖల్లో, ప్రభుత్వరంగ సంస్థల్లో లేని విధంగా నబంధనలకు విరుద్ధంగా బదిలీలు జరిగాయి. అంతేకాకుండా బదిలీపై నిషేదమున్న నెలన్నర వరకు బది లీలు జరిగాయి. క్రింది స్థాయి అధికారులను నిర్వీర్యం చేసే విధంగా బదిలీల ప్రక్రియ కొనసాగింది.దీనిపై విద్యుత్ ఉద్యోగ, కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఇష్టానుసారంగా బదిలీలు చేస్తే సంస్థ మనుగడ ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి వస్తుందని విద్యుత్తు_శాఖ మంత్రి కళావెంకట్రావు దృష్టికి తీసుకెళ్లట్లు తెలిసింది. దీంతో ఆన్‌లైన్ విధానంలోనే బదిలీలు చేపట్టాలనే నిర్ణయానికి ప్రభుత్వం వచ్చినట్లు ఉద్యోగవర్గాలు పేర్కొన్నాయి. ఏళ్ల తరబడి తిష్టవేసుకున్న కట్టుకదలని విక్రమార్కులకు సహితము స్థానభ్రంశము కలిగే అవకాశం ఉంది.

సుంకేసుల, జీడీపీ ఖాళీ

కర్నూలు ఎస్‌ఎస్ ట్యాంకులో 600 క్యూసెక్కులు

కర్నూలు(అగ్రికల్చర్): వర్షాభావం వల్ల సుంకేసుల, గాజులదిన్నె జలాశయాల్లో చుక్కనీ రు లేదు. సుంకేసుల జలాశయంలో 1.29 టీఎంసీలు, గాజుల దిన్నెలో 4 టీఎంసీల నీరు నిల్వ చేయవచ్చు. గత సంవత్సరం ఈ సమయానికి సుంకేసులలో 1 టీఎంసీ, గాజులదిన్నెలో2 టీఎంసీల నీరు నిల్వ ఉండేవని జలవనరుల శాఖ అధికారులు తెలిపారు .కానీ సుంకేసుల జలాశయం అడుగంటడంతో



సుంకేసుల ప్రాజెక్టు(ఫైల్)

కర్నూలు నగర ప్రజలకు తాగునీటి ఎద్దడి కలుగుతుంది. ప్ర స్తుతం ఎస్‌ఎస్ ట్యాంకులో 1,2 రోజులకు సరిపడ 600 క్యూసెక్కులు నీరే నిల్వ ఉంది. ఈ కాసిన్ని అయిపోతే ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితి ఏర్పడ్డట్లే.

టీబీ నుంచి 2 టీఎంసీల విడుదలకు అభ్యర్థన

ఈ నెల 6వతేదీ నుంచి టీబీ డ్యాం నుంచి రోజూ 500 క్యూ సెక్కుల చొప్పున ఎల్లెల్సీ కి విడుదల చేయాలని లెటర్ రాశామని ఎస్‌ఈ చంద్రశేఖర్‌రావు తెలిపా రు.వాస్తవంగా టీబీడ్యాం నుంచి నది ద్వారా సుంకేసుల జలాశయానికి నీరు విడుదల చే యించే విధానం గతంలో అమలు చేసేవారు. అయితే నది ద్వారా విడుదల చేయకుంటే ఆ నీటిలో 90 శాతా నికి పైగా కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలే దారిమళ్లిస్తాయని అంచనా వేసిన అధికారులు ఎల్లెల్సీ ద్వారా విడుదల చేయించేందుకు నిర్ణయించారు. ఎల్లెల్సీ ద్వారా అయితే నీటి వృథా, దారిమళ్లింపు ఉండదని భావిస్తున్నారు. ఎల్లెల్సీ నీటిని జీడీపికి పంపి నిల్వచేస్తే కర్నూలు, డోన్, పత్తికొండ, కోడుమూరుకు నీరివ్వవచ్చని అధికారులు చెబుతున్నారు.



కరపత్రాన్ని విడుదల చేస్తున్న ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు. కార్యకర్తలు

చైనా వస్తువులను వ్యతిరేకించాలి: ఆర్‌ఎస్‌ఎస్

నంద్యాల (కల్చరల్): మనం చైనా వస్తువు కొంటున్నామంటే చైనా సైనికులకు మనం బుల్లెట్స్ ఇస్తూ మన సైనికులను వెన్నుపోటు పొడుస్తున్నట్లేనని, అన్ని స్థాయిల్లో వినియోగాన్ని తగ్గించుకొని చైనా వస్తువులపై వ్యతిరేక భావం కలిగి ఉండాలని ఆర్‌ఎస్‌ఎస్ కర్నూలు విభాగ్ సంఘ్ చాలకులు డాక్టర్ కాదర్‌బాద్ ఉదయశంకర్ అన్నారు. శుక్రవారం నంద్యాలలో స్వదేశీ జాగరణ్ మంచ్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. భూ భాగాలపైన చైనా ఆక్రమణ, ఆర్థిక దురాక్రమణ, చైనా కుటిల రాజకీయాలను భారత్‌పై చూపుతుందని, చైనాకు బుద్ధి చెప్పడానికి దేశ వ్యాప్తంగా చైనా వస్తువులకు వ్యతిరేకంగా ఉద్యమం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటి జనజాగరణ చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించేందుకు కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అశోక్, విష్ణువర్ధన్‌రెడ్డి, కేశవరెడ్డి, మనోహర్, రాంప్రసాద్, పాండే, నరసింహరావు, త దిత ర ు లు పాల్గొన్నారు.

ఉపాధి టెక్నికల్ అసిస్టెంట్ సస్పెండ్

ఎమ్మిగనూరు(రూరల్): జాతీ య గ్రామీణ ఉపాధి హామీ పథకంలో టెక్నికల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న షాక్షిద్ బాషాపై ఉన్నతాధికారులు సస్పెండ్ వేటు వేసినట్టు తెలిసింది. షాక్షిద్ బాషా ఎమ్మిగనూరు మండలంలోని కడివెళ్ల, కలుగోట్ల, ఎనుగుబాల, కందనాతి గ్రామాలకు టెక్నికల్ అసిస్టెంట్‌గా వ్యవహరిస్తున్నారు. అయితే ఈ ఏడాది జరిగిన 10వ తేదీన సామాజిక తనిఖీ నిర్వహించారు. ఇందులో పలు పనుల్లో అవినీతి ఆరోపణలు జరిగినట్లు సామాజిక తనిఖీ బృందం అధికారులు తేల్చారు. దీంతో అన్ని అంశాలను పరిశీలించిన అధికారులు తొలగించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు టెక్నికల్ అసిస్టెంట్ షాక్షిద్ బాషా ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిసింది.



సమావేశంలో మాట్లాడుతున్న తులసిరెడ్డి

రాజకీయ తోలుబొమ్మలాటలో బాబు, జగన్‌లు పాత్రధారులు

మాజీ రాజ్యసభ సభ్యుడు, ఏపీసీసీ ఉపాధ్యక్షుడు నర్రెడ్డి తులసిరెడ్డి

నంద్యాల (ఎడ్యుకేషన్): రాష్ట్ర రాజకీయ తోలుబొమ్మలాటలో మోదీ, అమిత్‌షాలు సూత్రధారులైతే.. సీఎం చంద్రబాబు, ప్రతిపక్ష నేత జగన్‌లు పాత్రధారులని మాజీ రాజ్యసభ సభ్యుడు, ఏపీసీసీ ఉపాధ్యక్షుడు నర్రెడ్డి తులసిరెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం నంద్యాలలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో తులసిరెడ్డి మాట్లాడుతూ ఓటుకు నోటు కేసు నుంచి బయటపడేందుకు చంద్రబాబు, క్విడ్ ప్రో కేసు నుంచి బయట పడేందుకు జగన్ రాష్ట్ర ప్రయోజనాలను మోదీకి తాకట్టు పెట్టారని విమర్శించారు. నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ, వైసీపీకి ఓటేస్తే బీజేపీకి ఓటు వేసినట్లేనని ఆయన అన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా విషయంలో బీజేపీ తీరని ద్రోహం చేసిందన్నారు. చంద్రబాబు, జగన్‌లు రాయలసీమ వాసులైనా సీమకు ద్రోహం చేస్తున్నారని అన్నారు.

నేడు కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్

కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్ ఖాదర్ శనివారం ఉదయం 11 గంటలకు నామినేషన్ వేస్తున్నట్లు తులసిరెడ్డి తెలిపారు. ఏపీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి, మాజీ కేంద్ర మంత్రి కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి, రాష్ట్ర, కాంగ్రెస్‌నాయకులు నామినేషన్ కార్యక్రమానికి హాజరవుతారన్నారు.

శ్రీశైలంలో అటవీశాఖ మంత్రి శిద్ధా



ఆలయ ప్రాంగణంలో మంత్రి శిద్దా రాఘవరావు

శ్రీశైలం: శ్రీశైల మహా పుణ్యక్షేత్రాన్ని రాష్ట్ర అటవీశాఖ మంత్రి శిద్ధా రాఘవరావు శుక్రవారం సందర్శించారు. శ్రావణమాసం సందర్భంగా శ్రీశైలం వచ్చిన ఆయన రాత్రి భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను ధూళిదర్శనం చేసుకున్నారు. మంత్రి శిద్ధాకు దేవస్థానం అధికారులు కృష్ణదేవరాయ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శనివారం ఉదయం స్వామిఅమ్మవార్లకు అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించుకోనున్నట్లు ఆలయాధికారులు తెలిపారు.

తప్పు ఉంటే వార్డెన్‌పై వేటు

ప్యాపిలి ఎస్సీ హాస్టల్ బాలిక అత్యాచార ఘటనపై ఏఎస్‌డబ్ల్యూవో విచారణ

ప్యాపిలి: గిరిజన బాలికపై అత్యాచార ఘటనలో హాస్టల్ వార్డెన్ తప్పు ఉంటే చర్యలు తీసుకుంటామని డోన్ డివిజన్ ఏఎ్‌సడబ్ల్యూవో నాగభూషణం చెప్పారు. శుక్రవారం ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనాలకు ఆయన స్పందిం చి ప్యాపిలి ఎస్సీ బాలికల వసతి గృహాన్ని సందర్శించారు. ఘటనపై విచారించారు. ప్యాపిలి ఎస్సీ హాస్టల్‌లో ఉంటూ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న గిరిజన బాలిక(13)ను ఆమె దూరపు బంధువు హాస్టల్‌కు వచ్చి సమీపంలోని కొండ ప్రాంతాలకు తీసుకెళ్లి అత్యాచారానికి తెగబడ్డాడు. రెండురోజుల అనంతరం తిరిగి హాస్టల్‌లో బాలికను వదిలి వెళ్లిపోయాడు. కాగా బాలిక తల్లి, అత్త వసతి గృహానికి వచ్చి ఆమెను తమ ఊరికి తీసుకెళ్లారని, అనంతరం ఏం జరిగిందో తనకు తెలియదని వార్డెన్ లక్ష్మీబాయి చెబుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి బాలిక తల్లిదండ్రులను కూడా విచారిస్తామని నాగభూషణం చెప్పారు. వార్డెన్ స్థానంలో ఆమె భర్త విధులు నిర్వహిస్తున్నారని విలేఖరులు



వార్డెన్‌ను విచారిస్తున్న ఏఎస్‌డబ్ల్యూవో నాగభూషణం

అడిగిన ప్రశ్నకు ఆయన వార్డెన్‌ను మందలించారు. ఈ ఘటనపై నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు పంపుతామని ఏఎ్‌సడబ్ల్యువో తెలిపారు.

అత్యాచార ఘటన గురించి తెలుసుకున్న ప్యాపిలి ఎస్‌ఐ తిమ్మయ్య హాస్టల్ వార్డెన్, ఆమె భర్తను స్టేషన్‌కు పిలిపించి విచారించారు. బాలిక, ఆమె తల్లిదండ్రులు తమకు సహకరిస్తే విచారించి నిందితుడిని పట్టుకుంటామని చెప్పారు.

28 మందిపై కేసు నమోదు

సంజామల: మండలంలోని ముక్కమళ్ల గ్రామానికి చెందిన 28 మందిపై బైండోవర్ కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ విజయభాస్కర్ తెలిపారు. షేక్ హుస్సేన్‌వలి, మరో 27మంది గ్రామ పాఠశాల వద్ద గ్రామస్థులను భయభ్రాంతులకు గురి చేసేలా ప్రవర్తిస్తుండడంతో వారిపై కేసు నమోదు చేశామన్నారు.

అదనపు కట్నం కోసం వేధింపులు

అదనపు కట్నం కోసం భర్త, అత్త వేధిస్తుండడంతో బాధితురాలు సంజామల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సంజామల మండలంలోని మంగపల్లెకు చెందిన ఎరుకలి శివానీని కడప జిల్లా పులివెందులకు చెందిన మల్లికార్జునతో 2017 జూన్ 16వ తేదీ పెళ్లైంది. కట్న కానుకలుగా రూ.లక్ష నగదు, 4 తులాల బంగారం ఇచ్చారు. శివానీ భర్త, ఆయన పిన్ని కృష్ణవేణి వారం రోజులుగా అదనంగా మరో రూ.2లక్షలు తేవాలని బెదిరించారు. దీంతో బాధితురాలు సంజామల పోలీసులకు ఆశ్రయించడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ విజయభాస్కర్ తెలిపారు.

నల్లమల సరిహద్దులో నైట్ పెట్రోలింగ్

● ప్రతి రేంజ్‌లో ఏడుగురితో ఒక బృందం ● రోజుకో రూట్‌లో తనిఖీలు: డీఎఫ్‌వో



నల్లమల అడవి

రుద్రవరం: అడవి నుంచి కలప అక్రమ రవాణాను అడ్డుకునేందుకు నంద్యాల ఫారెస్టు డివిజన్‌లోని రుద్రవరం, చెలిమ, బండి ఆత్మకూరు, నంద్యాల, గుండ్ల బ్రహ్మేశ్వరం రేంజ్‌లలో నైట్ పెట్రోలింగ్ ఏర్పాటుచేశారు. ప్రతి రేంజ్‌లో ఒక సెక్షన్‌ఆఫీసర్, బీట్‌ఆఫీసర్, ఐదుగురు ప్రొటెక్షన్ వాచర్లు బృందంగా ఏర్పడి కలప అక్రమ రవాణా జరిగే రహదారుల్లో తనిఖీలు చేస్తారు. ప్రతి రోజూ తనిఖీలు చేయాల్సిందేనని నంద్యాల డివిజన్ ఫారెస్టు అధికారి నుంచి ఆయా కార్యాలయాలకు ఉత్తర్వులు అందాయి.

రోజుకో రూటులో తనిఖీలు



నంద్యాల డివిజన్‌లో అన్ని రేంజ్‌ల్లో రోజుకో రస్తాలో ఏడుగురి సభ్యుల బృందం రాత్రి సమయంలో తనిఖీలు చేయాల్సి ఉంటుంది. అడవి నుంచి అక్రమ రవాణా అడ్డుకోవడమే లక్ష్యంగా నల్లమల తీరంలో నైట్‌పెట్రోలింగ్ ఏర్పాటు చేశాం.

- శివప్రసాదు, డీఎఫ్‌వో, నంద్యాల

రైల్వేకోడూరులో జిల్లా ఎర్ర కూలీలు

8 మందిని విచారిస్తున్న అటవీ శాఖాధికారులు



కోడూరు రేంజి కార్యాలయానికి ఆళ్లగడ్డ స్మగ్లర్లను విచారించడానికి తీసుకెళ్తున్న అటవీ సిబ్బంది

రైల్వేకోడూరు: పరైల్వే కోడూమ పాత వశిష్ఠ డిగ్రీ కాలేజీ సమీపం నుంచి కొందరు కూలీలు ఎర్రచందనం చెట్లను నరికేందుకు అడవిలోకి వెళ్తున్నారని శుక్రవారం ఉదయం సమాచారం రావడంతో రైల్వేకోడూరు రేంజర్ నయిమ్‌ఆలీ, డీఆర్వో జయప్రసాద్ తమ సిబ్బందితో దాడులు నిర్వహించారు. జిల్లాలోని ఆళ్లగడ్డకు చెందిన 22మంది స్మగ్లర్లను పట్టుకున్నారు. ఈ సందర్భంగా రాజంపేట డీఎఫ్ఓ ఖాదర్‌వలి ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ అదుపులోకి తీసుకున్న ఎర్ర కూలీల్లో 8 మంది కర్నూలు జిల్లాకు చెందిన వారని తెలిపారు. వీరికి ఎర్ర చందనం స్మగ్లర్లకు స్థానిక స్మగ్లర్లతో సంబంధాలున్నాయా, లేక మరే ప్రాంతం వారితోనైనా సంబంధాలున్నాయా అనే కోణంలో విచారిస్తున్నామని తెలిపారు. ఎర్రకూలీల దగ్గర కత్తులు, గొడ్డళ్లు, తినుబండారాలు, కూరగాయలు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఎర్రకూలీలను, స్మగ్లర్లను పట్టుకోడానికి తమ సిబ్బంది నిద్రాహారాలు మాని కూంబింగ్ నిర్వహిస్తున్నారని తెలిపారు. ఆళ్లగడ్డకు చెందిన ఎర్ర కూలీలను విచారిస్తున్నామని తెలిపారు.

చికిత్స పొందుతూ కౌలు రైతు మృతి

గడివేముల: గడివేముల మండలం గ్రందివేములకు చెందిన కౌలు రైతు మొల్ల గోకార్ వలి (37) చికిత్స పొందుతూ చనిపోయాడు. వలి గతేడాది 7 ఎకరాలను కౌలుకు తీసుకొని మిరప సాగు చేశాడు. నష్టం రావడంతో రూ. 7 లక్షల అప్పు మిగిలింది. అప్పు తీర్చేదారి లేక జూలై 21 వ తేదీ పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతుడి భార్య మౌలాన్‌బీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రామాంజనేయరెడ్డి తెలిపారు.

బస్సులో చోరీ

● రూ10 లక్షలు విలువ చేసే

బంగారు నగలు అపహరణ

నందికొట్కూరు టౌన్: నందికొట్కూరులోని సాయిబాబాపేటకు చెందిన శివరత్నమ్మ గురువారం కర్నూలులో బంధువుల పెళ్లికి హాజరయ్యారు. తిరుగు ప్రయాణంలో ఒంటి మీదున్న బంగారు కమ్మలు, చైను, ఉంగరాలు, గాజులు, మాటీలు తీసి బ్యాగులో పెట్టుకుని కర్నూలు నుంచి నందికొట్కూరుకు వెళ్లే బస్సు ఎక్కి డ్రైవర్ వెనక సీట్లో కూర్చున్నారు. నందికొట్కూరుకు చేరుకునేలోగా నగల బ్యాగు కన్పించకపోవడంతో బస్సులోని ప్రయాణికులను విచారించారు. బ్యాగు దొరకకపోవడంతో నందికొట్కూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చోరీ అయిన బంగారు నగల విలువ దాదాపు రూ. 10 లక్షలు ఉంటుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ లక్ష్మీనారాయణ చెప్పారు.

హత్య కేసులో నిందితుడి అరెస్టు

శిరివెళ్ల: శిరివెళ్ల మండలం గుంప్రమాన్‌దిన్నెలో దస్తగిరి హత్య కేసులో నిందితుడు తలారీ మధుసుధాకర్‌ను అరెస్టు చేశారు. మధు సుధాకర్ 30వ తేదీ సాయంత్రం భార్య నాగేశ్వరమ్మతో గొడవ పడుతున్న సమయంలో వారి మధ్య వివాదాన్ని పరిష్కరించేందుకు దస్తగిరి వెళ్లాడు. అతడిపై మధుసుధాకర్ కర్రతో దాడి చేయటంతో చనిపోయాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. యర్రగుంట్లలోని గీతాశ్రమం వద్ద శుక్రవారం నిందితుడిని పట్టుకొని కోర్టులో హాజరుపరిచామని సీఐ యుగంధర్‌బాబు తెలిపారు.



నిందితుడి వివరాలను వెల్లడిస్తున్న సీఐ యుగంధర్‌బాబు

30 మందిపై బైండోవర్ కేసులు

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నిక నేపథ్యంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన 30 మందిపై తాలూకా పోలీసులు శుక్రవారం బైండోవర్ కేసులు నమోదు చేశారు. మండలంలోని పాండురంగాపురం, పులిమద్ది, గుంతనాల, సీతారామపురం గ్రామాలకు చెందిన 30 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేశామని తాలూకా సీఐ రామకృష్ణారెడ్డి తెలిపారు. ఉప ఎన్నికల సమయంలో మండలంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు చర్యలు చేపడుతున్నట్లు సీఐ తెలిపారు.

ఆలయ పూజారిపై దాడి

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగులకుంట రోడ్డులోని నాగలింగేశ్వర దేవాలయం పూజారిపై శుక్రవారం కొందరు వ్యక్తులు దాడి చేశారు. వన్‌టౌన్ పోలీసుల వివరాల మేరకు.. దేవాలయ ప్రహరీ పక్కన 5 షాపింగ్ కాంప్లెక్స్ ఉన్నాయి. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ఆలయ ప్రహరీని అలాగే ఉంచి పక్కనున్న గోడను పడగొట్టారు. 2 షాపుల గోడ, ఆలయ ప్రహరీకి సంబంధించి గతంలో గొడవ జరిగింది. ఈ గొడవ కోర్టు పరిధిలో ఉండగా షాపు గోడ నిర్మాణానికి యజమానులు పూనుకోవడంతో ఆలయ పూజారి కాశీ విశ్వనాథ్‌శాస్త్రి యజమానులను హెచ్చరించారు. కాగా శుక్రవారం చంద్రశేఖర్, రాచయ్య సహా కొంతమంది వ్యక్తులు పనులను అడ్డుకుంటావా అంటూ రాళ్లతో తలపై కొట్టడంతో పూజారి తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రుడిని స్థానికులు నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

త్రుటిలో తప్పిన ఘోర ప్రమాదం

చాగలమర్రి: మండలంలోని పెద్దబోదనం గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై శుక్రవారం ఓ కారు బోల్తాపడింది. కడప జిల్లాకు చెందిన మస్తాన్ కర్నూలుకు వెళ్లి తిరిగి వస్తుండగా కారు అదుపు తప్పి బోల్తాపడింది. ఈ ఘటనలో కారు దెబ్బతిని రూ.లక్ష నష్టం వాటిల్లినట్లు బాధితుడు మస్తాన్ తెలిపారు.



బోల్తాపడ్డ కారు

శిల్పా చక్రపాణిరెడ్డి మహిళలకు క్షమాపణ చెప్పాలి: ఎమ్మెల్యే ఎస్వీ

గోస్పాడు: నంద్యాలలో జరిగిన వైసీపీ సభలో మహిళలను చిన్న చూపు చూసి మాట్లాడిన వైసీపీ నాయకుడు శిల్పా చక్రపాణిరెడ్డి క్షమాపణ చెప్పాలని, లేకపోతే మహిళలు చీపురులతో బుద్ధి చెప్పుతారని ఎమ్మెల్యేలు ఎస్వీ మోహన్‌రెడ్డి, బీసీ జనార్దన్‌రెడ్డి, ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. శుక్రవారం గోస్పాడులో విలేఖరులతో మాట్లాడుతూ వైసీపీ అధ్యక్షుడు జగన్ ముఖ్యమంత్రిని విమర్శించే విధానంపై ప్రజలు అసహ్యించుకుంటున్నారని, తీవ్రవాదుల బాష వాడుతున్నారని అన్నారు. శిల్పా సోదరులు ఎమ్మెల్యే టికెట్ కోసమే పార్టీ వీడారని, వీరి వల్ల పార్టీకి మంచే జరిగిందన్నారు. నంద్యాలలో జరుగుతున్న అభివృద్ధి పనులు చూసి వైసీపీ నాయకులు బెంబేలెత్తుతున్నారన్నారు.

ఘనంగా వరలక్ష్మి వ్రతం

నంద్యాల టౌన్: శ్రావణ శుక్రవారం సందర్భంగా మహానందిలో ఘనంగా వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలు పాల్గొన్నారు. ఆలయ వేద పండితుడు రవిశంకర్‌శర్మ మాట్లాడుతూ శ్రావణ మాసంలో శుక్రవారం పవిత్రమైనదని అన్నారు. దేవస్థాన ఆధ్వ ర్యంలో వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. కామేశ్వరీదేవికి ప్రత్యేక అలంకరణ, పూజలు, వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. వరలక్ష్మి వ్రతం చేయడం వలన స్త్రీలకు సౌభాగ్యం లభిస్తుందని, కుటుంబం అభివృద్ధి చెందు తుందని, మానసిక ప్రశాంతత కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.


మహానందిలో వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్న మహిళలు

భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం

నంద్యాల (కల్చరల్): నంద్యాల పట్టణంలోని కాళికాంబ చంద్ర శేఖర్‌స్వామి ఆలయంలో శ్రావణ మాసం శుక్రవారం సందర్భంగా ఉదయం నుంచి కాళికాంబ అమ్మ వారికి అభిషేకాలు, కుంకు మార్చనలు నిర్వహించారు. ఆలయ అర్చకులు గుడిపాటి వెంకట రమణాచారి, రాఘవేంద్రచారి అర్చక త్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహించారు. అమ్మవారికి పెద్దఎత్తున మహిళలు పాల్గొని అమ్మవారికి పసుపు కుంకుమ, గాజులు, నిమ్మకాయలు సమర్పించుకొన్నారు. అనం తరం ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో చంద్రుడు, భక్తులు, పూజారిరవి, మహిళలు పాల్గొన్నారు.


కొత్తూరులో వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్న మహిళలు

కొత్తూరులో..

పాణ్యం: మండలంలోని కొత్తూరు సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. స్వామివారికి వేకువ జామున రుద్రాభిషేకం, కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించారు. మహిళలకు వస్త్ర, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రామకృష్ణ, అర్చకులు నారాయణశర్మ, సురేష్‌శర్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీలోకి భారీగా చేరికలు


ఎమ్మెల్యేల సమక్షంలో టీడీపీలో చేరుతున్న వైసీపీ కార్యకర్తలు

గోస్పాడు: ఎమ్మెల్యేల సమక్షంలో గోస్పాడుకు చెందిన రామకృష్ణారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, నాగశేషుడు, మాజీ సర్పంచ్ నాగేష్‌లతో పాటు 350 మంది మహిళలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న అభివృద్ధి, మహిళలకు ఇస్తున్న ప్రాధాన్యతను చూసి పార్టీలో చేరుతున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఏరాసు చంద్రశేఖర్‌రెడ్డి, వీరేంద్రసింహారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, రామసుబ్బారెడ్డి, పెద్ద ఉసేన్‌సాహెబ్, భూమా ఉసేని, భూమా కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమను రక్షించుకుందాం: బైరెడ్డి

నంద్యాల రూరల్: రాయలసీమను రక్షించుకోవాలంటే రాయలసీమ పరిరక్షణ సమితికే ఓటు వేయాలని అధ్యక్షుడు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి కోరారు. శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలో ఉప ఎన్నికల్లో తమ పార్టీ తరపున భవనాశి పుల్లయ్యను, ముద్దం నాగయ్యలతో రెండు సెట్ల నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి ప్రసన్న వెంకటేష్‌కు అందజేశారు. అనంతరం బైరెడ్డి మాట్లాడుతూ పార్టీ ఫిరాయింపుదారులకు, స్థానికేతరులకు నంద్యాల ప్రజలు ఓట్లు వేయరాదని తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రి పదవి చేపట్టిననాటి నుంచి నేటి వరకు నంద్యాల వైపు కన్నెత్తి చూడలేదన్నారు. ఉప ఎన్నికల నేపథ్యంలో బూటకపు అభివృద్ధి చేస్తూ ఓట్లు అడగడం దారుణమన్నారు.


నామినేషన్ పత్రాన్ని చదువుతున్న పుల్లయ్య

చాపిరేవులలో ఎన్నికల ప్రచారం

నంద్యాల ఉప ఎన్నికలలో భాగంగా రాయలసీమ పరిరక్షణ సమితి నాయకులు మండల పరిధిలోని చాపిరేవుల గ్రామంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఆర్‌పీఎస్ నాయకుడు ఓబులేసు ఆధ్వర్యంలో ఉప ఎన్నికలో ఆర్‌పీఎస్ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

నంద్యాలను నేనే అభివృద్ధిచేశా: శిల్పా

నంద్యాల రూరల్: నంద్యాల పట్టణ అభివృద్ధికి బాటలు వేసింది తానేనని వైసీపీ నంద్యాల అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బిల్లలాపురం గ్రామంలో శిల్పా మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధ్యక్షుడు జగన్‌మోహన్ రెడ్డి నంద్యాల బహిరంగ సభలో నంద్యాలను జిల్లా కేంద్రంగా చేస్తాన న్నారని తెలిపారు. నంద్యాల రోడ్ల విస్తరణకు తాను రెండు విడతలుగా రూ.3 కోట్లు, రూ.2 కోట్లు మంజూరు చేశామన్నారు. పేద ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారన్నారు. నంద్యాలను మోడల్ టౌన్ షిప్ చేస్తామన్నారు. ఉప ఎన్నిక నేపథ్యంలో పట్టణంలో హడావిడిగా రోడ్ల విస్తరణను చేపట్టి, అనేక మంది చిన్న వ్యాపారుల నడ్డి విరిచారన్నారు. తాము ఎప్పుడూ రోడ్ల విస్తరణకు వ్యతిరేకులం కాదని, నష్టపోయిన వారికి ఖచ్చితంగా న్యాయం చేస్తామని పేర్కొన్నారు. 2018లో రాజగోపాల్‌రెడ్డికి ఎమ్మెల్సీ ఇస్తానని జగన్ మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారన్నారు. పట్టణంలో జరుగుతున్న రోడ్ల విస్తరణలో చాలా గూడు పుఠాని ఉందని పేర్కొన్నారు. సాయిబాబానగర్ నుంచి 100 అడుగుల రోడ్డు వెడల్పు చేయాలన్న నియమాలకు నీళ్లొదిలి ఎమ్మెల్సీ ఫరూక్ రెండు థియేటర్ల స్థలం పోకుండా, ఆయన కాంప్లెక్స్ ఎక్కువ పోకుండా పద్మావతి ఆర్చీ వద్ద నుంచి శ్రీనివాససెంటర్ వరకు వెడల్పు కుదించటంలోనే అధికార పార్టీ కుతంత్రాలు బయటపడ్డాయని, వీటిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఉప ఎన్నికలో తనకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీపీ నాగిరెడ్డి, రాజగోపాల్ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న శిల్పా మోహన్‌రెడ్డి

ఓట్లు అడిగే అర్హత శిల్పాకు లేదు

విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు


ప్రముఖులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బోండా

నంద్యాల: నంద్యాల ఉప ఎన్నికల్లో ప్రజలను ఓట్లు అడిగే అర్హత వైసీపీ అభ్యర్థి శిల్పామోహన్‌రెడ్డికి లేదని విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వర రావు అన్నారు. శుక్రవారం మరో ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌తో కలిసి బోండా వివిధ సామాజిక వర్గాలకు చెందిన ప్రముఖులను కలిసి టీడీపీ విజయానికి అండగా నిలవాలని కోరారు. సీఎం సమక్షంలో టీడీపీలో చేరిన నేషనల్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ ఎస్ ఇంతియాజ్ అహమ్మద్ ఇంటికి వెళ్లి ఎమ్మెల్యేలు కలిశారు. ఉప ఎన్నికల పరిస్థితిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలు శిల్పా మోహన్‌రెడ్డిని నమ్మడం లేదన్నారు. స్వార్థంతో తాను మాత్రం అభివృద్ధి చెందాడే తప్ప నంద్యాల అభివృద్ధిని విస్మరించారని విమర్శించారు. మైనార్టీలు, ఎస్‌సీలపై అక్రమ కేసులు నమోదు చేయించి పబ్బం గడుపుకున్నారని, మరోసారి ప్రజలను మభ్యపెట్టేందుకు లేనిపోని హామీలతో ముందుకు వస్తున్నారని, ప్రజలు జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు. బహిరంగ సభలో జగన్ ఒక ముఖ్యమంత్రిపై మాట్లాడిన మాటలు ఆయన నైజానికి నిలువుటద్దమని అన్నారు. వైసీపీకి డిపాజిట్లు కూడా దక్కకుండా ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

గూడూరులో వర్షం.. రైతన్నల హర్షం

గూడూరు: పంటలు ఎండుముఖం పట్టిన వేళ శుక్రవారం సాయంత్రం కురిసిన వర్షం రైతన్నలకు ఊరటనిచ్చింది. ఉదయం నుంచి ఆకాశం మేఘావృతంగా ఉండి సాయంత్రం వేళ గంటపాటు ఏకధాటిగా వర్షం కురిసి ఎండుముఖం పట్టిన పంటలకు ఊపిరినిచ్చింది. మండలంలో పత్తి, వేరుశనగ, కంది, ఉల్లి తదితర పంటలకు శుక్రవారం కురిసిన వర్షం ఉపయోగకరమని రైతులు హర్షం వ్యక్తం చేశారు.

నంద్యాల పెద్దమార్కెట్‌లో కూరగాయల ధరలు

బంగాళాదుంప	- 20
క్యాబేజీ	- 30
క్యారెట్	- 50
పచ్చిమిర్చి	- 60
బీన్స్	- 60
కాకరకాయలు	- 40
బెండకాయలు	- 20
బీట్రూట్	- 50
వంకాయలు	- 20
టమోటాలు	- 40
దొండకాయలు	- 20
మట్టికాయలు	- 20
చిక్కుడుకాయలు	- 30
బీరకాయలు	- 30
ముల్లంగి	- 50
ఉల్లిగడ్డలు	- 15

నంద్యాలలో సినిమాలు..

ప్రతాప్:	శమంతకమణి
మినీ ప్రతాప్:	ఫిదా
సంగీత్:	గౌతమ్‌నంద
రామనాథ్:	గౌతమ్‌నంద
అభిరామ్:	వాసుకి
నిధి:	మాయామహల్
ఖలీల్:	ఫిదా
రాజ్:	దండుపాళ్యం-2

నేడు ఎమ్మార్పీఎస్ అభ్యర్థి నరసింహులు నామినేషన్

నంద్యాల టౌన్: నంద్యాల అసెంబ్లీ ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఎమ్మార్పీఎస్ అభ్యర్థి భూపనపాటి నరసింహులు మాదిగ శనివారం నామినేషన్ వేయనున్నారు. శనివారం ఉదయం 9 గంటలకు స్థానిక దళితపేట నుంచి మాదిగలతో భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. దళితపేట నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి నామినేషన్ వేయనున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ తెలిపారు. ఆత్మాభిమాన ర్యాలీకి వేలాదిగా మాదిగలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

నేడు ఎస్‌బీఐ ఆధ్వర్యంలో భారీ రుణ మేళా



మాట్లాడుతున్న చీఫ్ మేనేజర్ సురేష్‌బాబు

నంద్యాల (కల్చరల్): నంద్యాల భారతీయ స్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచి ఆవరణలో శని, ఆదివారాల్లో భారీ రుణ మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ సురేష్‌బాబు విలేఖరుల సమావేశంలో తెలిపారు. ఈ రుణమేళా కార్యక్రమాన్ని ఎస్‌బీఐ ఏజీఎం బాబు, గురురాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ దస్తగిరిరెడ్డిల చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ రుణ మేళాలో గృహ, వాహన, వ్యక్తిగత, వ్యాపార, వ్యవసాయ రుణాలు, అలాగే డిజిటల్ బ్యాంకింగ్, డిజిటల్ సేవల గురించి వినియోగదారులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ లోన్స్ శ్యామ్‌సుందర్, యూనియన్ నాయకులు పూర్ణచంద్రరావు, కిరణ్‌కుమార్, మద్దిలేటి, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్ మనోహర్‌రావుకు నోయల్ డీర్ బంగారు పథకం



నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాలకు చెందిన డాక్టర్ పీజే మనోహర్‌రావు ప్రతిష్టాత్మకమైన నోయల్ డీర్ బంగారు పతక పురస్కారాన్ని అందుకున్నారు. భారత ప్రభుత్వ పంచదార కర్మాగారాల చీఫ్ డైరెక్టర్‌గా మనోహర్‌రావు పదవీ విరమణ చేశారు. ఆటో మొబైల్ రంగంలో పెట్రోల్ బదులు ఆల్కహాల్‌ను ఇంధనంగా వాడకంపై రాసిన వ్యాసానికి భారత ప్రభుత్వ పంచదార నిపుణుల సంఘం 2016-17కు గాను ఉత్తమ వ్యాసంగా గుర్తించి నోయల్‌డీర్ బంగారు పథకం పురస్కారాన్ని గురువారం కోయంబత్తూర్‌లో అందజేశారు. ఉత్తర ప్రదేశ్ షుగర్ కేర్ డెవలప్‌మెంట్ మినిస్టర్ సురేష్‌రాణా, తుని షుగర్ ఫ్యాక్టరీ ఎండీ ఎంఎస్ నాయుడు చేతుల మీదుగా మనోహర్‌రావు పురస్కారాన్ని అందుకున్నారు.

మనోహర్‌రావుకు పురస్కారం రావడంపై నంద్యాలలో ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.

ఓటరు దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించండి: తహసీల్దార్

నంద్యాల రూరల్: ఉప ఎన్నిక నేపథ్యంలో కొత్త ఓటరుగా నమోదు కోసం చేసుకొన్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని తహసీల్దార్ జయరామిరెడ్డి పోలింగ్ కేంద్రం స్థాయి పరిశీలకులకు సూచించారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో జరిగిన ఎలక్ట్రోల్ అధికారి, నియోజకవర్గ ఇన్‌చార్జి జయన్న, తహసీల్దార్, బూత్‌స్థాయి సుపర్ వైజర్లకు, అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా 14,000 దరఖా స్తులు వచ్చాయని, వాటిలో 2,665 దరఖాస్తులను పరిశీలిం చాల్సి ఉందని తెలిపారు. 18 సంవత్సరాలు దాటిన ప్రతి యువతీ యువకుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు.

నిర్మాణాత్మక అభివృద్ధి చేసి చూపాలి

రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి

నంద్యాల: నంద్యాల ఉప ఎన్నికల నేపథ్యంలో రాజకీయ క్రీడలకు తావులేకుండా.. ఒక నిర్దిష్టమైన నిర్మాణాత్మకమైన అభివృద్ధిని చేసి చూపాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో నంద్యాల అభివృద్ధికి చేపట్టాల్సిన మౌళిక అంశాల సాధనపై ప్రదర్శన కార్యక్రమం మున్సిపల్ కార్యాలయం ఎదుట జరిగింది. ఈ సందర్భంగా బొజ్జా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ ఎంతో ఘన చరిత్ర కలిగిన నంద్యాలలో సమస్యలు అంతే స్థాయిలో రాజ్యమేలుతున్నాయని, వాటిని పట్టించుకోవడంలో అన్ని రాజకీయ పార్టీలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. ప్రస్తుతం జరుగుతున్న ఉప ఎన్నికలు అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య జరిగే రాజకీయ క్రీడలకు వేదికగా మారాయని, ప్రజలను బలి చేస్తున్నారని విమర్శించారు. నంద్యాల ప్రజలకు ఒక స్పష్టమైన నిర్మాణాత్మకమైన అభివృద్ధిని చేసి చూపాలని డిమాండ్ చేశారు. పోటీలోకి దిగుతున్న రాజకీయ పార్టీలను సమస్యల పరిష్కారంపై ప్రశ్నించాలని పిలుపు నిచ్చారు. రాయలసీమ ప్రాంతానికి సాగునీరు, తాగునీటి విషయంలో కొనసాగుతున్న వివక్షపై ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. సిద్ధేశ్వరం అలుగు నిర్మాణం, శ్రీశైలంలో 854 అడుగుల కనీస నీటిమట్టం కొనసాగిస్తే నంద్యాలతో పాటు రాయలసీమ ప్రాంతానికి తాగునీటి ఇబ్బందులు పూర్తిగా తొలగిపోతాయన్నారు. పట్టిసీమ ద్వారా ఆదా అయ్యే నీటిని రాయలసీమకు చట్టబద్ధంగా కేటాయించాలని డిమాండ్ చేశారు. కృష్ణా డెల్టాకు పట్టిసీమ ద్వారా నీరు లభిస్తున్నందున శ్రీశైలం నుంచి నీటిని విడుదల చేయాల్సిన అవసరం లేదని, 875 అడుగుల నీటి మట్టం చేరుకున్న తరువాతే నాగార్జున సాగర్‌కు నీటిని విడుదల చేసేలా నూతన విధానాలు రూపొందించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. వాణిజ్యపరంగా నంద్యాల అభివృద్ధికి కారణమైన కేసీ కెనాల్ అంతరించి పోకుండా ఆయకట్టును కాపాడేందుకు గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణం తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి కన్వీనర్ వైఎన్ రెడ్డి, ప్రతినిధులు ఏర్వ రామచంద్రారెడ్డి, పుల్లయ్యగౌడ్, రమణారెడ్డి, పట్నం రాముడు, సుదర్శన్, మహేశ్వరరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి

టీడీపీ గెలుపు ఖాయం: మంత్రి ఆదినారాయణరెడ్డి



మాట్లాడుతున్న మంత్రి ఆదినారాయణరెడ్డి

గోస్పాడు: నంద్యాల ఉపఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని, వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డికి పరాజయం తప్పదని మంత్రి ఆదినారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం సాంబవరం గ్రామంలో ఎమ్మెల్యేలు ఆమంచి కృష్ణమోహన్, ఎస్వీ మోహన్‌రెడ్డితో కలిసి మాట్లాడుతూ వైసీపీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి పగటి కలలు కంటున్నారన్నారు. నోటికి ఏది వస్తే అది మాట్లాడి ప్రజల్లో చులకనవుతున్నారన్నారు. హుందాతనం లేకుండా పిచ్చిపట్టినట్లు మాట్లాడటం సరికాదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కాల్చి వేయాలనడంలో ఆయన ఉద్దేశమేమిటో అర్థమవుతోందన్నారు. నంద్యాలను అభివృద్ధి చేస్తుంటే శిల్పా మోహన్‌రెడ్డి విమర్శలు చేస్తున్నారని, ఇప్పుడు అన్నకు తోడుగా తమ్ముడు శిల్పా చక్రపాణిరెడ్డి తోడై నంద్యాల అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోమా సరస్వతి, టీడీపీ నాయకులు మద్దిలేటిరెడ్డి, ఆదినారాయణ, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

నంద్యాలను అభివృద్ధి చేస్తాం: మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి

నంద్యాల రూరల్: నంద్యాల పట్టణాన్ని అభివృద్ధి చేసేందుకే ముఖ్యమంత్రి మమ్మల్ని ఇక్కడకు పంపారని మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని భీమవరం గ్రామంలో ఆయన ఉప ఎన్నిక ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో శుద్ధ జలాలను అందించేందుకు పంచాయరాజ్ మంత్రి నారా లోకేష్ కొత్త ప్రణాళికను తయారు చేయించారన్నారు. ఈ ప్రణాళికకు 2019 నాటికి కార్య రూపం దాల్చనున్నదన్నారు. గత మూడు సంవత్సరాలుగా పదవులను అనుభవించి ఉప ఎన్నికలు వచ్చేసరికి అన్నదమ్ములిద్దరూ పార్టీకి అన్యాయం చేసి ప్రతిపక్షంలో చేరడం ద్రోహమని పేర్కొన్నారు. నంద్యాల ప్రజలు అభివృద్ధికే ఓటు వేస్తారన్న సత్యం వారు తెలుసుకోవాలన్నారు. ప్రచారంలో ఆయన వెంట నంద్యాల రూరల్ మండలం టీడీపీ అధ్యక్షుడు గురునాథ్‌రెడ్డి, సర్పంచ్ గొల్ల సూర్యనారాయణ, నాయకులు వెంకటేశ్వర్లు, జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

నైతిక విలువలు ఉంటే రాజీనామా చేయాలి: అంబటి

నంద్యాల టౌన్: నైతిక విలువలు ఉంటే మంత్రి అఖిలప్రియ, ఎస్వీ మోహన్‌రెడ్డి తమ పదవులకు రాజీనామా చేసి టీడీపీలో చేరాలని వైసీపీ అధికార ప్రతినిధి అంబటి రాంబాబు పేర్కొన్నారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో గురువారం ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిల్పా చక్రపాణిరెడ్డి తన పదవికి రాజీనామా చేసి వైసీపీలో చేరడం తమ పార్టీకి గర్వకారణంగా ఉందన్నారు. వైసీపీ నుంచి టీడీపీలోకి 21 మంది ఎమ్మెల్యేలు వెళ్లారని, వారందరూ నైతిక విలువలు ఉంటే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి వైసీపీ గుర్తు మీద గెలిచి మంత్రి పదవి తీసుకోవడం సిగ్గు పడాల్సిన విషయమని పేర్కొన్నారు. లోక కళ్యాణం కోసం నరకాసురుడిని వధించారని గుర్తు చేశారు. జిల్లాలో హింసను ప్రోత్సహించింది టీడీపీ నాయకులేనని అన్నారు. చంద్రబాబునాయుడును కంత్రీ అని ఆయన మామ ఎన్టీఆర్ అన్న విషయాన్ని గుర్తు తెచ్చుకోవాలని సూచించారు. సీఎం ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. ఎన్నికలు వస్తేనే అభివృద్ధి చేస్తారా అని ప్రశ్నించారు. నంద్యాలలో వైసీపీ విజయం సాధిస్తుందని అంబటి పేర్కొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అంబటి రాంబాబు

అభివృద్ధిని అడ్డుకుంటే ప్రజలు క్షమించరు

పరిశ్రమల శాఖ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి

నంద్యాల: నంద్యాల నియోజకవర్గ అభివృద్ధికి అడుగడుగునా అడ్డుతలుగుతూ పదవీ కాంక్షతో టీడీపీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్న వైసీపీ అభ్యర్థి శిల్పామోహన్‌రెడ్డిని ప్రజలు క్షమించరని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి ఎన్ అమర్‌నాథ్ రెడ్డి అన్నారు. శుక్రవారం భీమవరం, చాబోలు, కానాల గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగిస్తూ ఉప ఎన్నికల్లో పోటీ చేసి నంద్యాల అభివృద్ధిని అడ్డుకోవడమే ధ్యేయంగా వైసీపీ వ్యవహరిస్తుండటం దురదృష్టకరమని అన్నారు. వైసీపీకి నిర్దిష్టమైన సాంప్రదాయాలు, పద్ధతులు లేవని అన్నారు. ఉప ఎన్నికల్లో అధికార పార్టీకి నష్టం ఏమాత్రం జరగదని అన్నారు. స్థానిక ప్రజలకు నష్టం కలిగించినా, అన్యాయం చేసినా ప్రతిపక్షానికి తెలిసి వచ్చేలా ఈ ఉప ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇస్తారని అన్నారు. బహిరంగ సభలో మహిళలను కించపరుస్తూ చులకన చేసి మాట్లాడటం శిల్పా మోహన్ రెడ్డికి తగదన్నారు. ఎన్ని కుయుక్తులు పన్నినా ఉప ఎన్నికల్లో వైసీపీకి ఘోర పరాజయం తప్పదని ఆయన అన్నారు. 13 ఏళ్ళల్లో శిల్పా మోహన్‌రెడ్డి నంద్యాలకు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్ళ నుంచి వస్తున్న సాంప్రదాయాలను వైసీపీ పాటించకపోవడం, సిట్టింగ్ ఎమ్మెల్యేలు చనిపోతే సంతాపం తెలపకపోవడం వైసీపీ నైజమని, అలాంటి ప్రతిపక్షంలో ఉండటం ప్రజల దౌర్భాగ్యమని అన్నారు. మరోసారి అన్యాయం చేసేందుకు వస్తున్న వైసీపీ అభ్యర్థి శిల్పామోహన్‌రెడ్డిని ప్రజలు నిలదీయాలని ఆయన పిలుపు నిచ్చారు. అభివృద్ధికి పట్టం కడుతున్న టీడీపీ పాలనకు అండగా భూమా బ్రహ్మానందరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి, టీడీపీ మండల కమిటీ అధ్యక్షుడు గురునాథ్‌రెడ్డి, సర్పంచ్ గొల్ల సూర్యనారాయణ పాల్గొన్నారు.

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.** పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

– మేనేజర్

నైతిక విలువలతోనే చక్రపాణిరెడ్డి రాజీనామా

- అన్యాయం చేసే వారిని కాల్చి వేయాలన్నారు
- ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలి
- జగన్ ప్రశ్నలకు సమాధానం ఇచ్చే దమ్ము ఉందా?: నగరి ఎమ్మెల్యే రోజా


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రోజా

నంద్యాల టౌన్: పార్టీ మారినందు వల్ల నైతిక విలువలతో శిల్పా చక్రపాణిరెడ్డి తన పదవికి రాజీనామా చేశారని నగరి ఎమ్మెల్యే రోజా అన్నారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ టీడీపీ నుంచి వచ్చిన చక్రపాణిరెడ్డి తన పదవికి రాజీనామా ఇచ్చారని, వైసీపీ నుంచి 21 మంది ఎమ్మెల్యేలు టీడీపీకి వెళ్లారని, వారిలో కొందరికి మంత్రి పదవులు ఇచ్చారని,దమ్ముంటే సీఎం చంద్రబాబు నాయుడు ఆ ఎమ్మెల్యేలను రాజీనామా చేయించి తిరిగి గెలిపించుకోవాలని సవాల్ విసిరారు. నంద్యాలలో జరిగిన వైసీపీ బహిరంగ సభలో వైసీపీ నేత జగన్ మాట్లాడుతూ మహిళలకు అన్యాయం చేసే వారిని నడిరోడ్డుపై కాల్చిపారేయాలని అన్నాడని, కానీ టీడీపీ నాయకులు ఆయన మాటలను వక్రీకరిస్తున్నారని విమర్శించారు. జగన్ అడిగే ప్రశ్నలకు సమాధానం ఇచ్చే ధైర్యం టీడీపీ నాయకులకు లేదన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో 600 హామీలు ఇచ్చి ఒక్కటి కూడా అమలు చేయలేదని విమర్శించారు. చంద్రబాబు నాయుడు అసెంబ్లీ సాక్షిగా జగన్‌ను అంతు చూస్తానని బెదిరించారని గుర్తు చేశారు. కాల్‌మనీ, సెక్స్ రాకెట్లలో ఎంతో మంది అమ్మాయిల జీవితాలు టీడీపీ నాయకులు నాశనం చేశారన్నారు. ఓటుకు నోటు కేసులో రాష్ట్ర భవిష్యత్‌ను ముఖ్యమంత్రి తాకట్టు పెట్టారని అన్నారు. ఉప ఎన్నికలో టీడీపీ ఓటుకు రూ.5 వేలు ఇస్తామని ప్రచారం చేసుకుంటున్నారని ఆరోపించారు. మంత్రి అచ్చెం నాయుడు కులాల పేరుతో ప్రజాస్వామ్యాన్ని సర్వనాశం చేస్తున్నారన్నారు. ముస్లిం మైనార్టీ ఓట్ల కోసమే ఫరూక్‌కు పదవి ఇచ్చరని విమర్శించారు. నంద్యాల ప్రజలు వైసీపీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దేశం సులోచన, నాయకులు పాల్గొన్నారు.

ఉప ఎన్నిక శాంతియుతంగా నిర్వహించాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి భన్వర్‌లాల్

కర్నూలు(కల్చరల్): నంద్యాల ఉప ఎన్నికను అత్యంత జాగ్రత్తగా, పటిష్టమైన పోలీస్ బందోబస్తు మధ్య నిష్పక్షపాతంగా శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్ ఎస్.సత్యనారాయణ, ఎస్పీ గోపినాథ్ జెట్టి, ఎన్నికల రిటర్నింగ్ అధికారులను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి భన్వర్‌లాల్ ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉప ఎన్నిక ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేషన్ చివరి రోజు శనివారం మధ్యాహ్నం 3 గంటల్లోగా నామినేషన్ ప్రక్రియను ముగించడంతో పాటు కొత్తగా దరఖాస్తులు చేసుకున్న ఓటర్ల విచారణను కూడా పూర్తి చేసి ఓటర్ల జాబితాలో చేర్చడం ముగించాలని సూచించారు. నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గంలోని 3 పోలింగ్ స్టేషన్ల మార్పు, పట్టణంలో 1,400 ఓటర్లు దాటిన పోలింగ్ స్టేషన్‌లో అదనపు పోలింగ్ కేంద్రానికి సంబంధించిన ప్రతిపాదనలు శనివారం సాయంత్రంలోగా పంపాలని కలెక్టర్ సత్యనారాయణను ఆదేశించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసుకొని పోలింగ్ కేంద్రాల మార్పు, ఓటర్ల జాబితాపై విశదీకరించాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై ఏర్పాటు చేసిన ఎంసీసీ బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు, స్టాటిక్ సర్వే లైన్ టీమ్‌లు, వీడియో సర్వే లైన్ బృందాలు, ఈవీఎంలపై సంబంధిత అధికారులకు సంపూర్ణ శిక్షణ ఇవ్వాలని కలెక్టర్‌ను ఆదేశించారు. 238 పోలింగ్ స్టేషన్లలో భారీ పోలీస్ బందోబస్తుతో పాటు 125 అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, 71 క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో అదనపు పోలీస్ బలగాలను మోహరించాలని ఎస్పీని ఆదేశించారు. లైసెన్స్‌లు మంజూరు చేసిన ఆయుధాలను రెండు రోజుల్లో స్వాధీనం చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ ఉప ఎన్నిక ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఎన్నికల కమిషన్‌కు నివేదించారు. 20 మంది సీనియర్ అధికారులను జోనల్ అధికారులుగా నియమించామని తెలిపారు. 238 పోలింగ్ స్టేషన్లను స్వయంగా తనిఖీ చేసి కనీస మౌలిక వసతుల కల్పనకు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. పోలింగ్ కేంద్రాల్లో ర్యాంప్‌లు, తాగునీటి, విద్యుత్ లైన్ తదితర ఏర్పాట్లు చేశామని, మూడు పోలింగ్ కేంద్రాలను సమీపంలోని పాఠశాలలో మార్చడం గురించి ప్రతిపాదనలు సిద్ధం చేశామని, శనివారం సమర్పిస్తామని కలెక్టర్ వివరించారు. నంద్యాల డివిజన్ సిబ్బంది మినహా కర్నూలు, ఆదోని ప్రాంతాల నుంచి పోలీస్ సిబ్బందిని ఎన్నికల విధుల నిర్వహణకు జాబితా సిద్ధం చేశామని తెలిపారు. నంద్యాల నియోజకవర్గంలో 6 ఆదర్శ పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

మూడు ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, 32 సర్వే లైన్ టీంలు, 52 ఎంసీసీ బృందాలు, ఎంసీఎంసీ, ఎన్నికల మానిటరింగ్ టీం తదితర బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 238 పోలింగ్ స్టేషన్ల బీఎల్‌ఓలు ఓటర్ల జాబితాను సునిశితంగా పరిశీలించి బోగస్ ఓటర్లను తొలగించామన్నారు. నంద్యాల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఓట్ల లెక్కింపు కేంద్రానికి పరిశీలించామని ప్రతిపాదనలు సమర్పిస్తామని కలెక్టర్ ఎన్నికల కమిషన్‌కు నివేదించారు.

ఎస్పీ గోపినాథ్ జెట్టీ మాట్లాడుతూ నంద్యాల ప్రాంతంలో 6 ఇంటర్ స్టేట్, సరిహద్దు ప్రాంతాల్లో 9, గోస్పాడులో 5 చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి నిఘాను పటిష్టం చేశామన్నారు. ఎన్నికల ప్రక్రియకు 6 కంపెనీల పోలీస్ బలగాలను, 97 లొకేషన్ ప్రాంతాల్లో నియమించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. 1,215 వెపన్ లైసెన్స్‌లకు గాను, 1,153 వెపన్లు స్వాధీనం చేసుకున్నామని, మిగిలినవి రెండు రోజుల్లో స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. దీంతో పాటు అత్యంత కీలకమైన ప్రాంతాల్లో షాడోపార్టీని కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జేసీ-2 రామస్వామి, డీఆర్వో గంగాధర్‌గౌడ్, సీపీఓ ఆనంద్‌నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు పాల్గొన్నారు.

నామినేషన్ వేసిన వైసీపీ అభ్యర్థి శిల్పా


నామినేషన్ దాఖలు చేసి వస్తున్న శిల్పా మోహన్‌రెడ్డి

నంద్యాల: నంద్యాల ఉప ఎన్నికలో వైసీపీ అభ్యర్థిగా శిల్పామోహన్‌రెడ్డి తన నామినేషన్ దాఖలు చేశారు. శుక్రవారం ఆర్‌డీవో కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేష్‌కు నామినేషన్ సెట్‌ను అందజేశారు. వైసీపీ నాయకులు పీపీ నాగిరెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, విజయశేఖర్‌రెడ్డి, ఇసాక్ బాషాతో కలిసి శిల్పా రెండు సెట్ల నామినేషన్ పత్రాలను ఆర్‌వోకు అందజేశారు. రామనాథ్ రెడ్డి నగర్‌లోకి తన స్వగృహం నుంచి ముఖ్య అనుచరులతో మూడు వాహనాల్లో బయలుదేరి ఆర్‌డీవో కార్యాలయానికి చేరుకున్నారు. వైసీపీ తరపున శిల్పా మోహన్‌రెడ్డితో పాటు మరో సెట్‌ను శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి దాఖలు చేశారు.

విజయం తథ్యం: శిల్పా మోహన్‌రెడ్డి

నంద్యాల ఉప ఎన్నికల్లో వైసీపీ విజయభేరి మోగించడం ఖాయమని, తాను భారీ మెజార్టీతో గెలుస్తానని వైసీపీ అభ్యర్థి శిల్పామోహన్ రెడ్డి వ్యక్తం చేశారు. నామినేషన్ వేసిన అనంతరం శిల్పా మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వస్తే నంద్యాలను అన్ని రంగాలలో తీర్చిదిద్దు తామని, కల్లబొల్లి కబుర్లతో, డొంక తిరుగుడు కారణాలతో వెనుకడుగు వేయబోమని స్పష్టం చేశారు. వైసీపీ నాయకుడు రాజగోపాల్‌రెడ్డికి భవిష్యత్‌లో సముచిత స్థానాన్ని కల్పించేందుకు జగన్ సిద్ధంగా ఉన్నారని, ఎమ్మెల్సీ పదవి కూడా ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. రోడ్ల వెడల్పులో ముందుగా రూపొందించిన ప్లాన్‌ను కుదించి ఇష్టాను సారం అభివృద్ధి చేస్తున్నారని, దీంతో అన్యాయం జరుగుతోందని విమర్శించారు. 13 వేల ఇళ్ళ నిర్మాణానికి రూ.870 కోట్లు ఖర్చు చేస్తున్నామని టీడీపీ డాంబికాలు పలకడం హాస్యాస్పదమని విమర్శించారు. ఇళ్ల నిర్మాణానికి కేవలం 1,120 మంది మాత్ర మే దరఖాస్తులు అందజేశారని ఆయన తెలి పారు. వాస్తవాలకు విరుద్ధంగా ప్రచారం చేసుకుం టూ ప్రజలను మభ్యపెట్టేందుకు యత్నిస్తున్న టీడీపీకి డిపాజిట్లు కూడా దక్కవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దేశం సులోచన, గోస్పాడు నాయకుడు ప్రహ్లాదరెడ్డి పాల్గొన్నారు.

జగన్‌కు పిచ్చి ముదిరింది

- డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి
- శిల్పాకు ఆడవాళ్ళంటే అంత చులకనా..? మంత్రి అఖిలప్రియ



మాట్లాడుతున్న కేఈ కృష్ణమూర్తి

నంద్యాల: వైసీపీ అధ్యక్షుడు జగన్‌కు పిచ్చిముదిరిందని తండ్రి వయసున్న చంద్రబాబుపై జగన్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా ఆక్షేపణీయమని ఉపముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం నంద్యాల టీడీపీ కేంద్ర ప్రచార కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు చొక్కా విప్పుతామని, లోకేష్ బజారున పడ్డాడని జగన్ బహిరంగ సభలో మాట్లాడడం శోచనీయమన్నారు.

అంత చులకనా..? మంత్రి అఖిలప్రియ

సభలో శిల్పా మహిళలనుద్దేశించి అంత చులకనగా మాట్లాడటం సరికాదని పర్యాటక మంత్రి అఖిలప్రియ విమర్శించారు. మహిళలంటే గౌరవం లేకుండా దిగజారి మాట్లాడటం తగదన్నారు. అమ్మానాన్న ఫొటో పెట్టుకొని ఇల్లిల్లు తిరిగి తాము ఓట్లు అడుగుతున్నామని తమను విమర్శించడం న్యాయమా? అని ప్రశ్నించారు. వైఎస్ మరణించి తొమ్మిదేళ్లయినా ఇప్పటికీ తన తండ్రి ఫొటో పెట్టుకుని జగన్ ఓట్లు అడగడం లేదా? అని నిలదీశారు.

అభివృద్ధిని అడ్డుకోవడమే జగన్ నైజం: గాలి

ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు అడ్డు పుల్లలు వేయడమే జగన్ నైజమని ఎమ్మెల్సీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు విమర్శించారు. టీడీపీ హయంలోనే భారీ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తయ్యాయన్న విషయం జగన్‌కు తెలియదా అని ప్రశ్నించారు. సమావేశంలో ఎమ్మెల్సీ ఎన్ఎండీ ఫరూక్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నేషనల్ విద్యాసంస్థల ఛైర్మన్ ఎస్.ఇంతియాజ్ అహమ్మద్ పాల్గొన్నారు.


జగన్ ప్రతిపక్ష నేత కావడం దౌర్భాగ్యం

కర్నూలు(కార్పొరేషన్): వైఎస్ జగన్ ప్రతిపక్షనేత కావడం రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యమని ఉపముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం సాయంత్రం టీడీపీ జిల్లాకార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ తన క్రిమినల్ మనస్తత్వాన్ని నంద్యాల సభలో బైటపెట్టుకున్నారని విమర్శించారు. ఆయన వాడిన భాష ఆధారంగా ఎన్నికల కమిషన్ జగన్‌పై సమోటోగా కేసు నమోదు చేసి రాజకీయాలకు అనర్హుడిగా ప్రకటించాలని కోరారు. జగన్ చెప్పేవి నవరత్నాలు కాదని, నకిలీ రాళ్లు మాత్ర మేనని కేఈ విమర్శించారు.టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నాగేశ్వరరావుయాదవ్, నాయకులు ఆకెపోగు ప్రభాకర్, పర్వేజ్, వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

జగన్‌పై ఎస్పీకి ఫిర్యాదు

కర్నూలు(న్యూసిటీ): ముఖ్యమంత్రి చంద్రబాబును చంపినా పాపం లేదంటూ బహిరంగసభలో వైసీపి అధినేత జగన్‌మోహన్ రెడ్డి వ్యాఖ్యానించడంపై జిల్లా పరిషత్ ఛైర్మన్ మల్లెల రాజశేఖర్ శుక్రవారం ఎస్పీ గోపినాథ్‌జెట్టికి ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ నంద్యాల సభలో సీఎంపై జగన్ ఈ వ్యాఖ్య చేయడం చాలా దారుణమని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తిని చంపినా పాపం లేదంటూ మాట్లాడటం సరికాదన్నారు. నంద్యాలలో వైసీపీ ఓడిపోతుందన్న భయంతోనే జగన్ ఈ వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. ఈ విషయాన్ని ఎన్నికల సంఘం దృష్టికి కూడా తీసుకెళ్తామని తెలిపారు.

జగన్ దూషణ దారుణం: టీజీ



మాట్లాడుతున్న ఎంపీ టీజీ

కర్నూలు(కార్పొరేషన్): చంద్రబాబును ప్రతిపక్షనేత జగన్ దూషించడం దారుణమని రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేశ్ విమర్శించారు. శుక్రవారం స్థానిక మౌర్యాఇన్ దర్బార్ హోటల్‌లో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ సీఎంను తిడితే ప్రజలు పట్టాభిషేకం కడతారనుకోవడం జగన్ అవివేకానికి నిదర్శనమన్నారు. తండ్రి వయసున్న చంద్రబాబును దూషించి భవిష్యత్‌ను చేజేతులా నాశనం చేసుకుంటున్నారన్నారు. ఆర్య వైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు ఏడాది క్రితమే ముఖ్యమంత్రి సుముఖత వ్యక్తం చేశారని తెలిపారు.

జగన్.. చంద్రబాబును ఎప్పుడు కాల్చేస్తావ్?

- ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలి
- మంత్రి సోమిరెడ్డి

నంద్యాల: 'జగన్... ముఖ్యమంత్రిని ఎప్పుడు కాల్చేస్తావ్..? ఏ తుపాకీతో.. నాటు తుపాకీతోనా.. ఏకే-47తోనా..? డేట్ ఫిక్స్ చేస్తావా..? నంద్యాల ఎన్నికలోగానా? ఆ తర్వాతనా?.. ముఖ్యమంత్రిని ఎక్కడికి రమ్మంటావ్? ఫ్యాక్షన్ కుటుంబ చరిత్ర ఉన్న నీవు ఇంకా దాన్నుంచి బయటకు రాలేకపోతున్నావ్..' అని వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై నంద్యాల బహిరంగ సభలో జగన్ చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. నంద్యాలలో విలేఖరులతో మాట్లాడుతూ ఉప ఎన్నికలో వైసీపీ ఓటమి ఖాయం కావడం జీర్ణించుకోలేక ఫ్యాక్షన్ నేపథ్యమున్న జగన్ ఇలా మాట్లాడుతున్నారన్నారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు.



మాట్లాడుతున్న మంత్రి సోమిరెడ్డి

ఎన్నికల అధికారికి ఫిర్యాదు

కోడ్ ఉల్లంఘిస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేసిన జగన్‌పై చర్యలు తీసుకోవాలని ఉప ఎన్నిక ఆర్‌వో ప్రసన్న వెంకటేష్‌కు టీడీపీ నాయకులు ఫిర్యాదు చేశారు. పర్యాటక శాఖ మంత్రి అఖిలప్రియ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, పార్టీ జిల్లా పరిశీలకుడు గోవర్ధన్‌రెడ్డి, నాయకులు ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు పత్రం ఆర్‌వోకు అందజేశారు.

చంద్రబాబును దూషిస్తే బుద్ధి చెబుతాం

టీడీపీ కార్యాలయం ఎదుట జగన్‌ఫ్లెక్సీ దగ్ధం

కర్నూలు(కార్పొరేషన్): ముఖ్యమంత్రి చంద్రబాబును దూషిస్తే జగన్‌కు తగిన బుద్ధి చెబుతామని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నాగేశ్వరరావుయాదవ్ హెచ్చరించారు. శుక్రవారం టీడీపీ జిల్లా కార్యాలయం ఎదుట జగన్ ఫ్లెక్సీ దగ్ధం చేసి టీడీపీ నాయకులు, కార్యకర్తలు నిరసన తెలిపారు. నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికల సభలో జగన్ ప్రతిపక్ష నాయకుని స్వభావం కోల్పోయి ఫ్యాక్షన్ మనస్థత్వాన్ని బట్టబయలు చేశారని విమర్శించారు. ఆడవాళ్లు అంతరిక్షంలోకి వెళ్తున్న తరుణంలో మహిళలను కించపరిచేలా మాట్లాడిన శిల్పాచక్రపాణిరెడ్డి, వైఎస్ జగన్‌లు మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆకెపోగు ప్రభాకర్, పోతురాజు రవికుమార్, పర్వేజ్, నాగేంద్రుడు, రంగ, కార్యకర్తలు పాల్గొన్నారు.



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

శిల్పా ఇంటిని ముట్టడించిన ముస్లిం మహిళలు

నంద్యాల టౌన్: వైసీపీ నాయకుడు శిల్పా చక్రపాణిరెడ్డి మహిళలను కించపరిచే విధంగా మాట్లాడారని ఆరోపిస్తూ శుక్రవారం వందలాది మంది మహిళలు శిల్పా మోహన్ రెడ్డి ఇంటి ముందు నిరసన తెలిపారు. రెండు రోజుల క్రితం పట్టణంలోని ఎస్పీజీ మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో మహిళలను కించ పరుస్తూ చక్రపాణిరెడ్డి మాట్లాడారని పేర్కొన్నారు. క్షమాపణ కోరుతూ నిరసన వ్యక్తం చేశారు. సాయంత్రం 6.30 గంటల సమయంలో వర్షానికి తడుస్తూ మహిళలు నినాదాలు చేశారు.

సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మహిళలతో చర్చించి వారిని పంపివేశారు. ఎన్నికల ప్రచారానికి వస్తే మహిళా శక్తి చూపిస్తా మంటూ నినాదాలు చేస్తూ తిరిగి వెళ్లిపోయారు. మహిళలను కించపరిచేలా మాట్లాడితే చూస్తూ ఊరుకోమని పేర్కొన్నారు. ఉప ఎన్నికలోనే తగిన గుణపాఠం చెబుతామని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

'వైసీపీకి మైనార్టీల ఓట్లు అడిగే హక్కు లేదు'



మాట్లాడుతున్న నాయకులు

నంద్యాల (ఎడ్యుకేషన్): మైనార్టీలను ఓట్లును అడిగే హక్కు వైసీపీకి లేదని ఎమ్మెల్సీ అహమ్మద్ షరీఫ్ అన్నారు. శుక్రవారం నంద్యాలలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడున్నర సంవత్సరాల కాలంలో ప్రతిపక్ష నేత జగన్‌మోహన్ రెడ్డి మైనార్టీ వర్గాల గురించి ఒక్కసారి కూడా మాట్లాడలేదని, నంద్యాలలో ఉప ఎన్నికల నేపథ్యంలో మైనార్టీ ఓట్ల కోసం కపట ప్రేమను చూపిస్తున్నారని విమర్శించారు. మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఇదాయత్ మాట్లాడుతూ శాసన సభలో ఒక్కసారి కూడా జగన్ మైనార్టీల సమస్యలను ప్రస్తావించలేదని, వైసీపీ ఎమ్మెల్యేలు కూడా మైనార్టీలను విస్మరించారని ఆరోపించారు. ఎన్నికల ముందు బీజేపీని మతతత్వ పార్టీగా ప్రకటించి ఆ పార్టీకి దూరంగా ఉంటానని నమ్మించిన జగన్ ప్రస్తుతం కేసుల నుంచి బయట పడటానికి బీజేపీకి సహకరిస్తున్నారని ఆరోపించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అక్తార్ చాంద్‌బాషా, హజ్‌కమిటీ ఛైర్మన్ అహ్మద్ ఉసేన్, నాయకులు సోయాబ్, ఇంతియాజ్ పాల్గొన్నారు.

ఉప ఎన్నికలకు 13 సెట్ల నామినేషన్లు

నంద్యాల: నంద్యాల ఉప ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాల సెట్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేష్‌కు అందజేశారు. వైసీపీ అభ్యర్థిగా ఎస్‌సీ మోహన్‌రెడ్డి (శిల్పా) మూడు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. అలాగే వైసీపీ తరపుననే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి మరో రెండు సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. కాంగ్రెస్ తరపున జి.అబ్దుల్ ఖాదర్ ఒక సెట్, సుదర్శన్‌రెడ్డి ఒక సెట్, బీసీ యునైటెడ్ ఫ్రంట్ తరపున అబ్దుల్ సత్తార్ రెండు సెట్లు, రాయలసీమ పరిరక్షణ సమితి అభ్యర్థిగా భవనాశి పుల్లయ్య ఒక సెట్, ఆర్‌పీఎస్ తరపుననే నాగనవీన్ ఒక సెట్, స్వతంత్ర అభ్యర్థిగా రామరాజు ఒక సెట్, సమాజ్‌వాది పార్టీ తరపున కె.రాఘవేంద్ర ఒక సెట్ నామినేషన్‌ను వేసినట్లు ఆర్‌వో ప్రసన్న వెంకటేష్ తెలిపారు.

కృష్ణమ్మ కినుక

● అడుగంటిన శ్రీశైల జలాశయం ● ఆందోళనకరంగా నీటినిల్వలు

● రెండు నెలలు దాటినా ప్రవాహం లేదు ● ఈ ఏడాది రాయలసీమకు గడ్డుకాలమే


నేడు

శ్రీశైలం ప్రాజెక్టు: రెండు తెలుగు రాష్ట్రాల్లో నదీపరివాహక జిల్లాలకు సాగు, తాగునీటిని అందిస్తోంది శ్రీశైలం జలాయశయం. కుడి, ఎడమగట్టుల్లో జలవిద్యుత్ ఉత్పత్తి అవుతోంది. రెండు నెలలు గడిచినా జలాశయంలో చుక్క నీరు చేరకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఏటా జూన్, జూలై నెలల్లో రిజర్వాయర్‌లోకి అంతో ఇంతో నీరు చేరేది. ఇప్పటి వరకు లోకల్ క్యాచ్‌మెంట్ ఏరియాలలో కురిసిన వర్షాల ప్రభావంతో ఒకటి రెండు టీఎంసీల నీరు వచ్చి చేరింది. ఎగువ ప్రాంతాల నుంచి చుక్క నీరు రాలేదు. మహరాష్ట్ర, కర్ణాటక ప్రాజెక్టుల నుంచి వరద ప్రవాహం లేకపోవడంతో ఈ ఏడాది శ్రీశైలం నిండేపరిస్థితి కనిపించడం లేదు. అనూహ్యంగా వరద వచ్చినా డ్యాం నిండాలంటే ఇంకా 200 టీఎంసీల నీరు కావాలి. శ్రీశైలం డ్యాం నీటిమట్టం 845 అడుగులు చేరడంతోపాటు ఎగువ ప్రాంతాల నుంచి నీటి ప్రవాహం ఆశించిన స్థాయిలో ఉంటేనే రాయలసీమ ప్రాంతాలకు పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా కృష్ణాజలాలను వినియోగించుకునే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది రాయలసీమ రైతాంగం గడ్డుపరిస్థితిని ఎదుర్కొనక తప్పని పరిస్థితి కనిపిస్తోంది. గత ఏడాది ఇదే రోజు శ్రీశైలం జలాశయానికి 1,34,986 క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉన్నది. డ్యాం నీటిమట్టం 830.20 అడుగులు, జలాశయ నీటినిల్వ సామర్థ్యం 49.7486 టీఎంసీలుగా నమోదయ్యాయి. ప్రస్తుతం మంగళవారం డ్యాం నీటిమట్టం 778.00 అడుగులుగా, జలాశయ నీటినిల్వలు 19.6210 టీఎంసీలుగా ఉంది. జలాశయ పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగుల కాగా, నీటినిల్వ సామర్థ్యం 215.8070 టీఎంసీలు.

గత ఐదు సంవత్సరాలలో ఆగస్టు 4వ తేదీ డ్యాం నీటిమట్టం వివరాలు

సంవత్సరం	నీటిమట్టం (అడుగుల్లో)	నీటినిల్వ సామర్థ్యం (టీఎంసీల్లో)	నీటిప్రవాహం (క్యూసెక్కుల్లో)
2013	880.30	189.4542	2,97,124
2014	856.30	95.3634	1,39,125
2015	802.70	30.3577	--లేదు--
2016	830.20	49.7486	1,34,986
2017	778.00	19.6210.	--లేదు--

సీమకి గడ్డుకాలమే..

శ్రీశైలం జలాశయం వెనుక జలాలపై ఆధారపడి హంద్రీనీవా, పోతిరెడ్డిపాడ్ హెడ్ రెగ్యులేటర్, కేసీ కెనాల్, ముచ్చుమర్రి పథకాలు ఉన్నాయి. హంద్రీనీవా ద్వారా అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాలకు నీరు వెళ్లాలి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా తెలుగుగంగ ద్వారా మద్రాస్‌కు తాగునీరు, ఎస్ఆర్‌బీసీ తదితర వాటికి సాగు, తాగునీరు సరఫరా అవుతాయి. జలాశయానికి నీటి చేరిక ప్రారంభమై న 811 అడుగులకు నీరు చేరితేగానీ ముచ్చుమర్రి ఎత్తి పోతల పథకానికి నీరు అందదు.

రెండేళ్ల నీటి వివరాలు పరిశీలిస్తే..

గత రెండు నీటి సంవత్సరాల్లో(వాటర్ ఇయర్.. జూన్ నుంచి మే వరకు) జలాశయానికి వచ్చిన నీటి వివరాలు ఇలా ఉన్నాయి.


నాడు

● 2015-16 వాటర్ ఇయర్‌లో జలాశయానికి వచ్చి(ఇన్‌ఫ్లో) చేరిన నీరు- 73.65టీఎంసీలు. ఇందులో జూరాల నుంచి 24.97 టీఎంసీలు, తుంగభద్ర నుంచి (రోజా) 33.28 టీఎంసీలు, హంద్రీ నుంచి 0.45 టీఎంసీలు, లోకల్ క్యాచ్‌మెంట్ ఏరియాలలో కురిసిన వర్షాల ద్వారా 14.95 టీఎంసీలు చేరాయి. ఈ సంవత్సరంలో డ్యాం క్రస్ట్‌గేట్లను తెరవలేదు. డ్యాం చరిత్రలో ఇంత తక్కువ నీరు వచ్చిన సంవత్సరం ఇదే. శ్రీశైలం కుడి, ఎడమగట్టు విద్యుత్ కేంద్రాల ద్వారా విద్యుదుత్పత్తి ద్వారా, రివర్ స్లూయిస్ ద్వారా, జలాశయ బ్యాక్ వాటర్ ద్వారా ఔట్‌ఫ్లోగా విడుదల చేసిన నీటి వివరాలు ఇలా ఉన్నాయి.

కుడిగట్టు విద్యుత్ కేంద్రం - 32.03 టీఎంసీలు
ఎడమగట్టు విద్యుత్ కేంద్రం - 26.83 టీఎంసీలు
రివర్ స్లూయిస్ గేట్ల ద్వారా - 13.27 టీఎంసీలు
పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ - 0.95 టీఎంసీలు
హంద్రీనీవా సుజల స్రవంతి - 7.79 టీఎంసీలు

ఇలా మొత్తం జలాశయం నుంచి 80.86 టీఎంసీల నీటిని జలాశయం నుంచి ఔట్‌ఫ్లోగా విడుదల చేశారు. ఈ ఏడాది కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 174.56 మిలియన్ యూనిట్లు, ఎడమగట్టు విద్యుత్ కేంద్రంలో 147.88 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేశారు. ఈ ఏడాదిలో 848 అడుగులకు మాత్రమే నీరు వచ్చి చేరింది.

● 2016-17 వాటర్ ఇయర్‌లో జలాశయానికి వచ్చి (ఇన్‌ఫ్లో) చేరిన నీరు- 348.31 టీఎంసీలు.

జూరాల నుంచి - 326.98 టీఎంసీలు
తుంగభద్ర(రోజా) - 10.442 టీఎంసీలు
హంద్రీ - 0.032 టీఎంసీలు
లోకల్ క్యాచ్‌మెంట్ ఏరియాలలో కురిసిన వర్షాలకు- 11.52టీఎంసీలు.

ఈ సంవత్సరంలో కూడా డ్యాం క్రస్ట్‌గేట్లను తెరవలేదు. శ్రీశైలం కుడి, ఎడమగట్టు విద్యుత్ కేంద్రాల ద్వారా విద్యుదుత్పత్తి ద్వారా, రివర్ స్లూయిస్ ద్వారా, జలాశయ బ్యాక్ వాటర్ ద్వారా ఔట్‌ఫ్లోగా విడుదల చేసిన నీటి వివరాలు ఇలా ఉన్నాయి.

కుడిగట్టు విద్యుత్ కేంద్రం- 106.88టీఎంసీలు
ఎడమగట్టు విద్యుత్ కేంద్రం- 102.61టీఎంసీలు
రివర్ స్లూయిస్ గేట్ల ద్వారా 10.92టీఎంసీలు
పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్- 67.43టీఎంసీలు


హంద్రీనీవా సుజల స్రవంతి- 37.32టీఎంసీలు, ఉష్ణోగ్రత ప్రభావంతో 7.42 టీఎంసీలు అవిరైపోయాయి. ఇలా మొత్తం జలాశయం నుంచి 348.278 టీఎంసీల నీటిని జలాశయం నుంచి ఔట్‌ఫ్లోగా విడుదల చేశారు. ఈ ఏడాది కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 652.29 మిలియన్ యూనిట్లు, ఎడమగట్టు విద్యుత్ కేంద్రంలో 620.71 మిలియన్ యూనిట్లు మొత్తం కుడి, ఎడమగట్టు నుంచి 1273 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేశారు. ఈ ఏడాదిలో 883 అడుగుల నీరు వచ్చి చేరింది.

● ఒక టీఎంసీ నీటితో 10వేల ఎకరాలు సాగు చేయొచ్చు.
● 107 జీవో ప్రకారం డ్యాం నీటిమట్టం 854 అడుగులు మెయిన్‌టెయిన్ చేయాలి.
● జీవో.నెం 69 ప్రకారం మినిమమ్ డ్రా డౌన్ లెవల్ 834 అడుగులు.
● రాష్ట్ర విభజన జరగక ముందు మినిమమ్ డ్రా డౌన్ లెవల్ 834 అడుగులుగా డ్యాం నీటిమట్టం మెయిన్‌టెయిన్ చేశారు.
● గత ఐదేళ్లలో 2013, 2014 సంవత్సరాల్లో రెండు సార్లు డ్యాం క్రస్ట్‌గేట్లను తెరచి దిగువకు నీటిని విడుదల చేశారు.
● 2013 సంవత్సరం జూలై 30వ తేది డ్యాం క్రస్ట్‌గేట్లను తెరచి నీటిని విడుదల చేశారు.
● 2014 సంవత్సరం సెప్టెంబర్ 1వ తేదీన క్రస్ట్‌గేట్లను తెరచి నీటిని విడుదల చేయాలి.
● డ్యాం నీటిమట్టం 841 అడుగులు ఉంటే పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్‌కు నీటి విడుదల చేయవచ్చు.
● డ్యాం నీటిమట్టం 824 అడుగులు ఉంటే శ్రీశైలం లెఫ్ట్ కెనాల్ బ్యాంకు(ఎస్ఎల్‌బీసీ) నీటి విడుదల చేయవచ్చు.
● డ్యాం నీటిమట్టం 802 అడుగులు ఉంటే హంద్రీనీవా సుజల స్రవంతికి నీటి విడుదల చేయవచ్చు.
● డ్యాం నీటిమట్టం 788 అడుగులు ఉంటే ముచ్చుమర్రికి నీటిని విడుదల చేయవచ్చు.

ఉల్లి ఆనందం

● క్వింటం రూ.2300
● ఆశాజనకమంటున్న రైతులు

కర్నూలు(అగ్రికల్చర్): ఉల్లి ధర క్రమంగా పెరుగుతోంది. గత శుక్రవారం క్వింటం రూ. 2300 అమ్ముడుపోయింది. దీంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ ధర కొద్దిరోజుల్లో రూ. 3 వేలకు చేరుకోగలదని మార్కెటింగ్ శాఖ అధికారులు తెలిపారు. గత సంవత్సరం ఉల్లి రైతులు ఘోరమైన నష్టాలు చవిచూశారు. ఉల్లి విషాదం అంతా ఇంత కాదు. జిల్లాలో వేలాది ఎకరాల్లో పంటను పొలాల్లోనే వదిలేశారు. కూలీ కూడా గిట్టుబాటు కాని దుస్థితి ఎదుర్కొంటున్నారు. క్వింటం కేవలం రూ. 300 నుంచి రూ. 400 అమ్ముడుపోయింది. ఆగ్రహంతో రోడ్డెక్కి ధర్నాలు చేశారు. లక్షల రూపాయలు పెట్టుబడి వృథా అయిందని ఆవేదన చెందారు. వారం పది రోజుల వరకు కర్నూలు మార్కెట్‌యార్డులో ఉల్లి ధర రూ. 700లకు మించలేదు. క్రమంగా ధర పెరుగుతోంది. మహారాష్ట్రలో ఉల్లి నిల్వలు పెద్దగా లేకపోవడం, ఈసారి సాగు కూడా అంతగా లేకపోవడంతో జిల్లాలో ఉల్లికి డిమాండ్ పెరుగుతోందని మార్కెటింగ్ శాఖ అధికారులు అంటున్నారు. దేశంలో ఉల్లి ఉత్పత్తికి గుర్తింపు పొందిన మహారాష్ట్రలో వరదల వల్ల ఉల్లిపంట తగ్గిపోయింది. దీంతో జిల్లాలో ధర క్రమంగా పెరుగుతోందని అధికారులు అంటున్నారు.



ఉల్లికి ధర వస్తుంది

ఉల్లి రైతులకు మంచి రోజులు వస్తాయనిపిస్తోంది. మహారాష్ట్రలో పెద్దగా ఉల్లి నిల్వలు లేవు. మేమూ రైతుల నుంచి కొనుగోలు చేయాలనుకుంటున్నాం.

- శివరామకృష్ణశాస్త్రి, మార్కెట్ యార్డు సెక్రటరీ

సంతోషంగా ఉంది

ఉల్లి క్వింటం రూ. 2300 ధర పలుకుతుందని ఊహించలేదు. అధికారులు ధర తగ్గకుండా వ్యాపారులను కంట్రోల్ చేయాలి.

- తిప్పయ్య, కోటకొండ





ప్రభుత్వం కొనుగోలు చేయాలి

ప్రభుత్వం రైతుల నుంచి నేరుగా ఉల్లి కొంటే మాకు లాభం. కొనుగోలుదారులకూ ప్రయోజనం ఉంటుంది.

- రాముడు, కోటకొండ

భక్తి శ్రద్ధలతో


మొక్కులు తీర్చుకున్న మహిళలు

వరలక్ష్మీ వ్రతం



శ్రీశైలంలో పూజల్లో పాల్గొన్న అర్చకులు

జిల్లాలో వరలక్ష్మి వ్రతాన్ని మహిళలు శుక్రవారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ప్రతి ఇంట్లో అమ్మవారి కలశం స్థాపించి పూజలు చేశారు. వివిధ రకాల పిండివంటలు నైవేద్యాలుగా సమర్పించారు. అనంతరం ఒకరికొకరు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు.



కోడుమూరులో అలంకరణ





బేతంచెర్లలో అమ్మవారి ఊరేగింపు



నగరంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు



శ్రీశైలంలో వ్రతం చేస్తున్న మహిళలు



ఆత్మకూరులో కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు



మహానందిలో పాల్గొన్న మహిళలు



నగరంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో సామూహిక వ్రతం



మహానందిలో పూజలు చేస్తున్న అర్చకులు

కోడ్ భాషలో TROUBLEను ఎలా రాస్తారు?

మెంటల్ ఎబిలిటి

1. ఒక కోడ్ భాషలో LAWYER ను ZHWNEC గా రాశారు. అదే కోడ్‌లో WONDER ను ఎలా రాస్తారు?
ఎ) EHWYST బి) WEYHTS
సి) TUSEWJ డి) ఏదీకాదు
2. ఒక కోడ్ భాషలో NUMBER ను ELXMHU గా రాశారు. అదే కోడ్ భాషలో UNINOR ను ఎలా రాస్తారు?
ఎ) LHLEQK బి) LQLKHE
సి) LELQHK డి) ఏదీకాదు
3. ఒక కోడ్‌లో MASTERను IVGHZNగా రాశారు. అదే కోడ్‌లో TALENTను ఎలా రాస్తారు?
ఎ) GZOGMV బి) GMVOZG
సి) GVOZMG డి) ఏదీకాదు
4. ఒక కోడ్‌లో EXCELను GBIMVగా రాశారు. అదే కోడ్‌లో SMILEను ఎలా రాస్తారు?
ఎ) IPPQT బి) IPTQP
సి) UQOTO డి) ఏదీకాదు
5. ఒక కోడ్‌లో STARను 170 గా రాశారు. అదే కోడ్‌లో UNITను ఎలా రాస్తారు?
ఎ) 92 బి) 108 సి) 126 డి) ఏదీకాదు
6. ఒక కోడ్ భాషలో PRIVATE ను BVHVOPF గా రాశారు. అదే కోడ్ భాషలో TROUBLE ను ఎలా రాస్తారు?
ఎ) CHUSPNL బి) HNCPLHU
సి) CNHUSPL డి) ఏదీకాదు

7 - 10
ఒక కోడ్ ప్రకారం HANDSOME ను 89431052 గాను, NICE ను 4672 గాను రాశారు. పై కోడ్ ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి
7. NOSE కు సరైన కోడ్?
ఎ) 4012 బి) 2041 సి) 1024 డి) ఏదీకాదు
8. AIM కు సరైన కోడ్?
ఎ) 569 బి) 695 సి) 965 డి) ఏదీకాదు
9. MIND కు సరైన కోడ్?
ఎ) 5643 బి) 3456 సి) 5436 డి) ఏదీకాదు
10. HOME కు సరైన కోడ్?
ఎ) 8520 బి) 8052 సి) 5082 డి) ఏదీకాదు


11. 6, 7, 16, 51, ---------
ఎ) 208 బి) 504 సి) 416 డి) ఏదీకాదు
12. 8, 4.5, 5.5, 12.5, 52, ----------
ఎ) 416.5 బి) 418.5 సి) 420.5 డి) ఏదీకాదు
13. 8, 3, 2, 3, 10, --------
ఎ) 49 బి) 64 సి) 86 డి) ఏదీకాదు
14. 5, 4, 6, 15, 56, -------
ఎ) 285 బి) 275 సి) 280 డి) ఏదీకాదు
15. 9, 15, 43, 83, 247, -----------
ఎ) 192 బి) 921 సి) 291 డి) ఏదీకాదు
16. a - bc - ab - cdabc - da - cd - ----
ఎ) abbcdd బి) adbcbd
సి) abcdbd డి) ఏదీకాదు
17. ab - b - cacc - b - a - cb
ఎ) cbaab బి) aabbc
సి) adcab డి) ఏదీకాదు
18. d - dba - a - db - - a - ac
ఎ) bcdbcc బి) bbcccd
సి) bccdbc డి) ఏదీకాదు
19. ప్రకటనలు: అన్ని జిల్లాలు రాష్ట్రాలు
అన్ని రాష్ట్రాలు దేశాలు
సారాంశాలు: 1. కొన్ని దేశాలు జిల్లాలు
2. ఏ జిల్లా రాష్ట్రం కాదు
3. కొన్ని దేశాలు రాష్ట్రాలు కాదు
4. కొన్ని రాష్ట్రాలు జిల్లాలు
ఎ) 1, 4 సరైనవి బి) 1, 2, 4 సరైనవి
సి) 1, 3 సరైనవి డి) ఏవీ సరైనవి కావు
20. ప్రకటనలు: ఏ సెకను నిమిషం కాదు




Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

కొన్ని నిమిషాలు గంటలు
సారాంశాలు: 1. కొన్ని గంటలు సెకన్లు కాదు
2. కొన్ని సెకన్లు నిమిషాలు కాదు
3. కొన్ని గంటలు నిమిషాలు
4. అన్ని సెకన్లు గంటలు
ఎ) 1, 3, 4 సరైనవి బి) 2, 4 సరైనవి
సి) 1, 2, 3 సరైనవి డి) ఏదీకాదు
21. కింది రేఖాచిత్రంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?



ఎ) 20 బి) 22 సి) 18 డి) 14
22. కింది రేఖాచిత్రంలో ఎన్ని దీర్ఘచతురస్రాలు ఉన్నాయి?




ఎ) 8 బి) 9 సి) 10 డి) 11

23 - 25
భిన్నమైనదాన్ని తెలపండి
23. ఎ) షిల్లాంగ్ బి) ఇంఫాల్ సి) అగర్తల డి) భోపాల్
24. ఎ) 4541 బి) 3973 సి) 8167 డి) 6345
25. ఎ) RN బి)SJ సి) FV డి) PH


26 - 30
A + B అంటే A కుమారుడు B
A ÷ B అంటే A భార్య B
A - B అంటే A కుమార్తె B
A X B అంటే A భర్త B
A @ B అంటే A తల్లి B
A $B అంటే A సోదరుడు B
పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి
26. A@B$C÷D సమీకరణం ప్రకారం కిందివానిలో ఏది సత్యం?
ఎ) A మేనమామ C బి) C మేనల్లుడు A
సి) D మేనకోడలు A డి) ఏదీకాదు
27. A÷B@CXD సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) A మామగారు C బి) D భర్త C
సి)D కుమార్తె B డి) A తండ్రి D
28. A+÷C$D సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) A కోడలు C బి) C భార్య B
సి) B భర్త C డి) C మామగారుA
29. A$B@CXD సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) D కుమారుడు A బి) D కుమార్తె B
సి) A తండ్రి D డి) D భర్త C
30. A-BXC@D సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) D కోడలు B బి) C అత్తగారు A
సి) C తండ్రి D డి) D తండ్రి C

31. SKOHRILC పదంలోని అక్షరాల స్థానాలను మారిస్తే ఒక పానీయం పేరు వస్తుంది. ఆ పేరులోని మొదటి, చివరి అక్షరాలను సమాధానంగా తెలపండి
ఎ) R, I బి) H, S సి) C, R డి) ఏదీకాదు
32. కింది పదాలను నిఘంటువు ప్రకారం రాసిన తరవాత నాలుగో స్థానంలో వచ్చే పదాన్ని తెలపండి?
1. Honey 2. Heart 3. Home
4. Health 5. Help
ఎ) Help బి) Home
సి) Heart డి) Honey
33. ENVIRONMENT పదంలో వర్ణమాల ప్రకారం ఎన్ని జతలు ఉన్నాయి?
ఎ) నాలుగు బి) మూడు సి) ఆరు డి) ఐదు
34. వర్ణమాలలోని బేసి సంఖ్య అక్షరాలను చిన్న అక్షరాలుగాను, సరి సంఖ్య అక్షరాలను పెద్ద అక్షరాలుగాను రాస్తే జనవరి నెల అక్షరాలు ఎలా ఉంటాయి?
ఎ) JaNuaRy బి)JANuary
సి) JAnuARy డి) ఏదీకాదు
35. వర్ణమాలలోని మొదటి సగం అక్షరాలను అపసవ్యదిశలో రాసి రెండో సగం అక్షరాలను సవ్యదిశలో రాశారు. దీని ప్రకారం కుడి నుంచి పదో అక్షరానికి గల ఐదో ఎడమ అక్షరాన్ని తెలపండి?
ఎ)A బి) B సి) O డి) N
36. అచ్చులు తొలగించిన వర్ణమాల ప్రకారం కచ్చితంగా మధ్యలో గల అక్షరం?
ఎ) L బి) M సి) N డి) P

(37-40)



పై డయాగ్రమ్‌లకు కింది పదాల ప్రకారం సరైన దానిని సూచించండి
37. పురుషులు, తండ్రులు, ఉపాధ్యాయులు
38. వైద్యులు, మహిళలు, ఇంజనీర్లు
39. మానవుడు, న్యాయవాది, కుర్చీ
40. గంట, నిమిషం, సెకను
41. కింది డయాగ్రమ్‌ల ఆధారంగా 2 అంకె గల ముఖానికి ఎదురుగా ఉండే ముఖంలోని అంకె?



ఎ) 5 బి) 6 సి) 3 డి) 1
42. సెప్టెంబరు నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదేవారం వచ్చే తదుపరి నెల?
ఎ) నవంబరు బి) అక్టోబరు
సి) జనవరి డి) డిసెంబరు

సమాధానాలు

1) ఎ	7) ఎ	13) ఎ	19) ఎ	27) సి	35) బి			
2) సి	8) సి	14) బి	20) సి	28) ఎ	36) సి			
3) బి	9) ఎ	15) సి	21) బి	29) సి	37) బి			
4) సి	10) బి	16) బి	22) బి	30) ఎ	38) డి			
5) ఎ	11) ఎ	17) ఎ	23) డి	31) బి	39) సి			
6) సి	12) బి	18) సి	24) సి	32) బి	40) ఎ			
			25) బి	33) సి	41) బి			
			26) ఎ	34) ఎ	42) డి			

ఉద్యోగాలు

ఐజిఐఎంఎస్

పట్నాలోని ఇందిరాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఐజిఐఎంఎస్)- **సీనియర్ రెసిడెంట్/ ట్యూటర్** పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు : 57
విభాగాలవారీ ఖాళీలు: అనెస్థీషియా 2, చెస్ట్ & టిబి 1, డెంటిస్ట్రీ 2, ఫోరెన్సిక్ మెడిసిన్ 1, జనరల్ మెడిసిన్ - ఎమర్జెన్సీ 5, జనరల్ సర్జరీ 1, జనరల్ సర్జరీ - ఎమర్జెన్సీ 1, మైక్రో బయాలజీ 1, ఆప్తల్మాలజీ 1, ఆర్థోపెడిక్స్ 1, ఫార్మకాలజీ 1, పీడియాట్రిక్స్ 3, ఫిజికల్ మెడిసిన్ 1, సైకియాట్రీ 1, రేడియాలజీ 6, కార్డియాలజీ 8, కార్డియో థోరాసిస్ వాస్క్యులర్ సర్జరీ 2, నెఫ్రాలజీ 11, న్యూరో మెడిసిన్ 1, న్యూరో సర్జరీ 3, మెడికల్ అంకాలజీ 1, పీడియాట్రిక్ సర్జరీ 2, యూరాలజీ 1
వయసు: ఆగస్టు 31 నాటికి 35 ఏళ్లు మించరాదు
అర్హత: ఎంసిఐ గుర్తింపు పొందిన సంస్థ నుంచి సంబంధిత విభాగంలో ఎండి/ ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి. సెంట్రల్/ స్టేట్ మెడికల్ కౌన్సెల్ గుర్తింపు పొంది ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.500
ఇంటర్వ్యూ: ఆగస్టు 21 నుంచి 24 వరకు
వేదిక: Office Chamber of the Director, IGIMS, Patna - 14
వెబ్‌సైట్: www.igims.org

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

ముంబైలోని షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా- **'గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్'** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన జిఎంఇ కోర్స్‌కు దరఖాస్తులు కోరుతోంది. ఇందులో భాగంగా ఎనిమిది నెలల జిఎంఇ షోర్ ట్రైనింగ్, పది నెలల షిప్ బోర్డ్ ట్రైనింగ్ ఉంటుంది. కోర్సు పూర్తిచేసుకొన్న అభ్యర్థులకు **'ఎంఇఒ క్లాస్ 4 పార్ట్ బి'** సర్టిఫికెట్ ప్రదానం చేస్తారు.
సీట్లు: 40(జనరల్ వర్గానికి 20, ఒబిసిలకు 11, ఎస్సీలకు 6, ఎస్టీలకు 3 సీట్లు కేటాయించారు)
క్యాంపస్: SCI' Maritime Training Institute, Powai, Mumbai
కోర్సు ఫీజు: రూ.4,50,000
స్టయిపెండ్: నెలకు రూ.15,000 ఇస్తారు
అర్హత: 50 శాతం మార్కులతో బిఇ/ బిటెక్ (మెకానికల్ ఇంజనీరింగ్) ఉత్తీర్ణులు/ ఆఖరు ఏడాది పరీక్షలు రాసి ఆగస్టు 31 నాటికి ఫలితాలు వెలవడే అవకాశం ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. పదోతరగతి & పన్నెండో తరగతి లెవెల్ ఇంగ్లీషు సబ్జెక్టుల్లో 50 శాతం మార్కులు వచ్చి ఉండాలి.
వయసు: అక్టోబరు 1 నాటికి 28 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఆల్ ఇండియా ఆన్‌లైన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 9న
ఆన్‌లైన్ టెస్ట్ వివరాలు: పరీక్ష సమయం రెండు గంటలు. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ప్రొఫెషనల్ నాలెడ్జ్, ఇంగ్లీష్ లాంగ్వేజ్, రీజనింగ్ ఎబిలిటీకి సంబంధించిన మల్టిపుల్ చాయిస్ క్వశ్చన్స్ అడుగుతారు. అభ్యర్థులు ప్రతి విభాగంలో అర్హత సాధించాలి. అర్హులైనవారిని ఇంటర్వ్యూకి షార్ట్‌లిస్ట్ చేస్తారు.
పరీక్ష కేంద్రాలు: ముంబై, న్యూఢిల్లీ, కోల్‌కతా, చెన్నై
దరఖాస్తు ఫీజు: రూ.1000
అభ్యర్థులు ఆన్‌లైన్‌లో పూర్తిచేసిన దరఖాస్తు ఫారాన్ని ఆర్డినరీ పోస్ట్/ కొరియర్/ స్పీడ్ పోస్ట్/ రిజిస్టర్డ్ పోస్ట్ / బై హ్యాండ్ ద్వారా కింది చిరునామాకు పంపాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 23
దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
చిరునామా: Vice President I/C, Flee Personnel Dept, Third Floor, The shipping Corporation of India, Shipping House 245, Madame Cama Road, Nariman Point, Mumbai- 400021
వెబ్‌సైట్: www.shipindia.com/careers

గుండె జబ్బు చికిత్సలో ఉపయోగించే ఔషధ మొక్క?

జంతు రాజ్యం, మొక్కలు - ఆర్థిక ప్రయోజనాలు



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

1. క్రికెట్ బ్యాట్ తయారీలో ఉపయోగించే చెట్టు?
ఎ) విల్లో బి) హాల్లీ సి) హాక్‌బెర్రి డి) వెదురు
2. కింది ఏ రంగులను పత్రాల నుంచి సేకరిస్తారు?
ఎ) ఇండిగో బి) హెన్నా సి) క్లోరోఫిల్ డి) పైవన్నీ
3. ఆహారపదార్థాల్లో రంగుగా ఉపయోగించే అన్నెట్టోను ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) వేరు బి) కాండం సి) విత్తనం డి) పత్రం
4. ఏ చెట్టు నుంచి రబ్బరు తయారు చేస్తారు?
ఎ) ఫైకస్ ఎలాస్టికా బి) కాస్టిల్లా ఎలాస్టికా
సి) హివియా బ్రెసిలెన్సిస్ డి) పైవన్నీ
5. కింది ఏ చెట్టు నుంచి గమ్(జిగురు)ను సేకరిస్తారు?
ఎ) ఫైకస్ బి) అకేసియా సి) పైనస్ డి) పైవన్నీ
6. టర్పెంటైన్‌ను కింది ఏ చెట్టు నుంచి సేకరిస్తారు?
ఎ) విల్లో బి) పైనస్ సి) అకేసియ డి) హివియా
7. 'లవంగం' మొక్కలోని ఏ భాగం?
ఎ) మొగ్గ బి) వేరు
బి) ఫలం
డి) పుష్ప విన్యాసం



8. మిరియాలు మొక్కలోని ఏ భాగం?
ఎ) మొగ్గ బి) ఫలం సి) వేరు డి) కాండం
9. చాక్లెట్ల తయారీలో ఉపయోగించే కోకోవాను మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) ఫలం బి) మొగ్గ సి) విత్తనాలు డి) కాండం
10. కింది ఏ సుగంధ ద్రవ్యాన్ని విత్తనాల నుంచి సేకరిస్తారు?
ఎ) యాలకులు బి) లవంగం
సి) దాల్చిన చెక్క డి) పైవన్నీ
11. గుండె జబ్బు చికిత్సలో ఉపయోగించే ఔషధ మొక్క?
ఎ) యూకలిప్టస్ బి) డిజిలాలిస్
సి) బెల్లడోనా డి) క్వినైన్
12. సింకోనా అనే ఔషధ మొక్కలోని ఏ భాగం నుంచి మలేరియా చికిత్సలో ఉపయోగించే క్వినైన్ అనే ఔషధాన్ని సేకరిస్తారు?
ఎ) వేరు బి) బెరడు సి) పత్రం డి) విత్తనాలు
13. 'ముల్లంగి' మొక్కలోని ఏ భాగం?
ఎ) దుంప కాండం బి) నిల్వ చేసే వేరు
సి) ఫలం డి) పుష్ప విన్యాసం
14. కింది వాటిలో ఏక దళ బీజ మొక్క?
ఎ) చిక్కుడు బి) గోధుమ సి) బఠాని డి) ఏదీకాదు
15. అల్లం : భూగర్భ కాండం :: బీట్‌రూట్ : ....
ఎ) వేరు బి) ఫలం సి) లశునం డి) కొమ్ము
16. కింది వాటిలో చిరుధాన్యం?
ఎ) వరి బి) గోధుమ సి) రాగి డి) పైవన్నీ
17. విత్తన సుప్తావస్థను కలుగజేసే ఫైటోహార్మోన్?
ఎ) ఆక్సిన్ బి) సైటోకైనిన్
సి) జిబ్బరెల్లిన్ డి) ఆబ్‌సైసికామ్లం
18. కింది వాటిలో సంయుక్త ఫలం ఏది?
ఎ) పైనాపిల్ బి) సీతాఫలం
సి) కొబ్బరి డి) మామిడి
19. గోల్డెన్ రైస్ అనేది ఒక ....
ఎ) కీటక నిరోధకత కలిగిన మొక్క
బి) నీటి ఎద్దడిని తట్టుకోగలిగే మొక్క
సి) బీటా కెరోటిన్‌ను కలిగిన జన్యుపరివర్తన మొక్క
డి) పైవన్నీ

జనరల్ స్టడీస్ - బయాలజీ

20. ఊడ వేర్లను కలిగి ఉన్న చెట్టు?
ఎ) మొక్కజొన్న బి) చెరకు సి) మర్రి డి) పైవన్నీ
21. ఆడమ్స్ ఫిగ్, ఆపిల్ ఆఫ్ పారడైజ్ అనే ప్రతి నామాలు కలిగిన ఫలం?
ఎ) మామిడి బి) అరటి సి) జామ డి) సీతాఫలం
22. బంగినపల్లి, సువర్ణరేఖ అనేవి ఏ ఫలంలోని రకాలు?
ఎ) మామిడి బి) అరటి సి) జామ డి) పైనాపిల్
23. చక్కెరకేళి, అమృతపాణి అనేవి ఏ ఫలంలోని రకాలు?
ఎ) సీతాఫలం బి) జామ సి) మామిడి డి) అరటి
24. స్వర్ణ, మొతి అనేవి ఏ ధాన్యంలోని రకాలు?
ఎ) వరి బి) గోధుమ సి) జొన్న డి) సజ్జ
25. మర్రి చెట్టు జీవితకాలం?
ఎ) 50 సంవత్సరాలు బి) 80 సంవత్సరాలు
సి) 200 - 300 సంవత్సరాలు
డి) 100 - 150 సంవత్సరాలు
26. ఏనుగు సాధారణ శరీర ఉష్ణోగ్రత?
ఎ) 35.9°C
బి) 25°C
సి) 42.9°C డి) 51°C



27. కుక్క సాధారణ శరీర ఉష్ణోగ్రత?
ఎ) 125°F బి) 84 - 92°F
సి) 100 - 102.5°F డి) 110 - 114°F
28. గుర్రం సాధారణ శరీర ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 99.5° - 101,5°F బి) 82° - 85°F
సి) 74.3° - 76.5°F డి) 105° - 107°F
29. నీలి తిమింగలం గుండె బరువు?
ఎ) 50 కి.గ్రా. బి) 150 కి.గ్రా.
సి) 750 కి.గ్రా. డి) 78 కి.గ్రా.
30. ఏనుగు గుండె సుమారుగా ఎన్ని కిలో గ్రాముల బరువు ఉంటుంది?
ఎ) 12 - 21 కి.గ్రా. బి) 5 - 6 కి.గ్రా.
సి) 35 - 39 కి.గ్రా. డి) 50 - 56 కి.గ్రా.
31. ఏనుగు గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకొంటుంది?
ఎ) 76 బి) 46 సి) 26 డి) 06
32. నీలి తిమింగలం గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకొంటుంది?
ఎ) 76 బి) 46 సి) 16 డి) 07
33. జంతువుల్లో ఎత్తయినది ఏది?
ఎ) ఏనుగు బి) జిరాఫీ సి) గుర్రం డి) గేదె
34. జలగ ఏ వర్గానికి చెందిన జీవి?
ఎ) మొలస్కా బి) నిడేరియ సి) అనెలిడా డి) కార్డేటా
35. 'గుడ్లగూబ' ఒక ....
ఎ) పక్షి
బి) క్షీరదం
సి) సరీసృపం
డి) అకశేరుకం



36. కింది వాటిలో స్వీయ మలభక్షక జంతువు?
ఎ) పంది బి) కుక్క సి) కుందేలు డి) ఏదీకాదు
37. సీతాకోకచిలుక జంతురాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?
ఎ) ఆర్థ్రోపొడా బి) మొలస్కా సి) అనెలిడా డి) కార్డేటా
38. ఏ జంతువు కంటిలో టపేటమ్ లుసిడమ్ ఉంటుంది?
ఎ) పిల్లి బి) కుక్క సి) గుర్రం డి) పైవన్నీ
39. ఊసరవెల్లి ఏ తరగతికి చెందిన జంతువు?
ఎ) క్షీరదం బి) సరీసృపం
సి) ఉభయచరం డి) అకశేరుకం
40. కింది ఏ జంతువు కళ్లు పరస్పరం స్వతంత్రంగా (రెండోదానితో సంబంధం లేకుండా) పనిచేస్తాయి?
ఎ) ఊసరవెల్లి బి) కుందేలు సి) గుడ్లగూబ డి) పిల్లి
41. కింది ఏ జంతువులో మూడు కనురెప్పలు ఉంటాయి?
ఎ) ఏనుగు బి) ఒంటె సి) గుర్రం డి) జిరాఫీ
42. పిల్లికి సుమారు ఎన్ని ఎముకలు ఉంటాయి?
ఎ) 230 - 250 బి) 310 - 330
సి) 196 - 205 డి) 260 - 270
43. కుక్కకి సుమారు ఎన్ని ఎముకలు ఉంటాయి?
ఎ) 220 - 225 బి) 290 - 296
సి) 319 - 321 డి) 200 - 206
44. ఎక్కువ జీవిత కాలాన్ని కలిగి ఉన్న జంతువు?
ఎ) టర్టిల్ బి) ఏనుగు సి) తిమింగలం డి) పులి
45. పులి జీవితకాలం ఎన్ని సంవత్సరాలు?
ఎ) 30 బి) 10 సి) 45 డి) 12
46. కింది ఏ జంతువు జీవితకాలంలో దంతాలు ఒకసారి మాత్రమే ఏర్పడతాయి?
ఎ) కుక్క బి) మానవుడు సి) ఎలుక డి) పైవన్నీ
47. కింది ఏ జంతువులో రథనికలు, అగ్ర చర్వణకాలు ఉండవు?
ఎ) కుందేలు బి) గేదె సి) ఎలుక డి) పైవన్నీ
48. ఒకే రకమైన దంతాలను కలిగి ఉన్న జంతువు?
ఎ) కుక్క బి) కుందేలు సి) మానవుడు డి) డాల్ఫిన్
49. దంతాలు లేని సరీసృపం?
ఎ) తాబేలు బి) బల్లి సి) టర్టిల్ డి) తాబేలు, టర్టిల్
50. కింది వాటిలో కీటకం?
ఎ) సిల్వర్ ఫిష్ బి) డాగ్ ఫిష్
సి) డేవిల్ ఫిష్ డి) ఏదీకాదు
51. కింది వాటిలో క్షీరదం?
ఎ) గబ్బిలం బి) డాల్ఫిన్ సి) డుడాంగ్ డి) పైవన్నీ
52. జతపరచండి.

1. ఉల్లి	ఎ. కొమ్ము
2. బంగాళదుంప	బి. లశునం
3. అల్లం	సి. దుంపకాండం
	డి. కందం

ఎ) 1-ఎ, 2-బి, 3-డి బి) 1-బి, 2-సి, 3-ఎ
సి) 1-బి, 2-సి, 3-డి డి) 1-ఎ, 2-సి, 3-డి
53. కింది వాటిలో సరైన జత కానిది?

మొక్క	- క్రోమోజోముల సంఖ్య
1. ఉల్లి	- 16
2. వరి	- 24
3. యాపిల్	- 34

ఎ) 1, 3 బి) 2, 3 సి) 3 డి) ఏదీకాదు
54. కుంకుమ పువ్వును మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) పుష్పం బి) వేరు సి) బెరడు డి) ఫలం
55. కింది ఏ జంతువు నీరు తాగకుండా ఎక్కువ రోజులు ఉంటుంది?
ఎ) గుర్రం బి) ఏనుగు సి) ఒంటె డి) గేదె

సమాధానాలు

1) ఎ	9) సి	17) డి	27) సి	37) ఎ	47) సి
2) డి	10) ఎ	18) ఎ	28) ఎ	38) డి	48) డి
3) సి	11) బి	19) సి	29) సి	39) బి	49) డి
4) డి	12) బి	20) సి	30) ఎ	40) ఎ	50) ఎ
5) బి	13) బి	21) బి	31) బి	41) బి	51) డి
6) బి	14) బి	22) ఎ	32) డి	42) ఎ	52) బి
7) ఎ	15) ఎ	23) డి	33) బి	43) సి	53) డి
8) బి	16) సి	24) సి	34) సి	44) ఎ	54) ఎ
		25) సి	35) ఎ	45) ఎ	55) సి
		26) ఎ	36) సి	46) సి	



అడ్మిషన్స్

ఉస్మానియా యూనివర్సిటీ

ఉస్మానియా యూనివర్సిటీ వర్కింగ్ ఎగ్జిక్యూటివ్స్ కోసం నిర్వహించే ఎంబిఏ కోర్సులో ప్రవేశానికి ప్రకటనను విడుదల చేసింది.
ఆఫర్ చేస్తున్న కోర్సులు: ఎంబిఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్- ఈవెనింగ్ సెషన్)
ప్రవేశం: రాత పరీక్ష ద్వారా
ఎంబిఏ (ఈవెనింగ్-పార్ట్‌టైమ్)
ప్రవేశం: టిఎస్ఐసెట్-2017 ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 11, 2017
రాత పరీక్ష తేదీ: ఆగస్టు 13, 2017
వెబ్‌సైట్: http://www.ouadmissions.com/

సరోజినీ దేవి నేత్ర వైద్యశాల

సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్, డిప్లొమా ఇన్ ఆప్టోమెట్రీ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఇంటర్మీడియెట్ (బయాలజీ/మేథ్స్, ఫిజికల్ సైన్స్)
వయసు: 17-25 సంవత్సరాలు
దరఖాస్తు: సూపరింటెండెంట్, సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్ పేరిట రూ.100 డిడిని తీసి నిర్దేశిత చిరునామాకు పంపి దరఖాస్తును పొందొచ్చు. కవర్ మీద అభ్యర్థి వివరాలు రాయాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 16, 2017
చిరునామా: సూపరింటెండెంట్, సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్,
పిన్: 500028.

బార్క్‌లో డిప్లొమా

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బార్క్) డిప్లొమా ఇన్ రేడియోలాజికల్ ఫిజిక్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
సీట్ల సంఖ్య: 30
అర్హత: 60 శాతం మార్కులతో మాస్టర్ డిగ్రీ (ఫిజిక్స్)
వయసు: 26 సంవత్సరాలు
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 21, 2017
రాత పరీక్ష తేదీ: సెప్టెంబర్ 3, 2017
వెబ్‌సైట్: http://www.barc.gov.in/

జెఎన్‌టియు

జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ (జెఎన్‌టియు)-హైదరాబాద్, ఎంబిఏ కోర్సులో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది.
సీట్ల సంఖ్య: 20
అర్హత: 55 శాతం మార్కులతో ఏదైనా నాలుగేళ్ల డిగ్రీ
దరఖాస్తు: ఆఫ్‌లైన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1,000
ప్రవేశం: రాత పరీక్ష ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 10, 2017
వెబ్‌సైట్: http://jntuh.ac.in/admissions
చిరునామా: డైరెక్టరేట్ ఆఫ్ ఎగ్జామినేషన్, జెఎన్‌టియూ, కూకట్‌పల్లి, హైదరాబాద్-85.

స్కాలర్‌షిప్

రాష్ట్రీయ శాన్‌స్క్రిట్ సంస్థాన్

న్యూఢిల్లీలోని రాష్ట్రీయ శాన్‌స్క్రిట్ సంస్థాన్ - సంస్కృత విద్యాభివృద్ధిలో భాగంగా ఉద్దేశించిన **'మెరిట్ స్కాలర్‌షిప్స్'**నకు ప్రకటన విడుల చేసింది. ఇందుకు ఎంహెచ్‌ఆర్‌డి సహకారాన్ని అందిస్తోంది.
శాన్‌స్క్రిట్/ పాళి/ ప్రాకృత్‌లను మెయిన్/ ఆప్షనల్ సబ్జె క్టులుగా శాన్‌స్క్రిట్ పాఠశాల/ శాన్‌స్క్రిట్ మహా విద్యా లయ/ శాన్‌స్క్రిట్ విశ్వవిద్యాలయాల్లో చదువుతు న్నవా రు అర్హులు. పూర్వ మాధ్యమ(ప్రథమ సంవత్సరం)/ తొమ్మిదో తరగతి పూర్వ మాధ్యమ (రెండో సంవత్సరం)/ పదోతరగతి ఉత్తర మాధ్యమ, ప్రక్షస్త్రీ(మొదటి సంవ త్సరం), పదకొండో తరగతి ఉత్తర మాధ్యమ, ప్రక్షస్త్రీ(రెండో సంవత్సరం), పన్నెండో తరగతి శస్త్రీ, బిఏ/ ఆచార్య ఎమ్మే/ విద్యావారధి/ పిహెచ్‌డి చదువుతున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు.
విద్యా సంస్థల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 30
అభ్యర్థుల స్కాలర్‌షిప్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 10
వెబ్‌సైట్: www.sanskrit.nic.in, www.scholarship.rsks.in

వాసవీమాతకు లక్ష కుంకుమార్చన

చాగలమర్రి: చాగలమర్రిలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా శుక్రవారం వాసవీ మాతకు లక్ష కుంకుమార్చన ఆర్యవైశ్య మహిళలు నిర్వహించారు. అనంతరం వెండి రథంలో అమ్మవారిని కూర్చొబెట్టి గ్రామోత్సవం చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు జనార్దన్, లక్ష్మీనారాయణ, నాగేంద్రగుప్త, కృష్ణప్రసాద్, భాస్కర్, ఆర్యవైశ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఓబుళంపల్లెలో సమస్యల తిష్ఠ

- తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్న ప్రజలు
- డ్రైనేజీలు అస్తవ్యస్తం
- రోడ్లపైనే మురుగునీరు
- పట్టించుకోని అధికారులు




నిరుపయోగంగా తాగునీటి ట్యాంకులు, రోడ్డుపై నిలిచిన మురుగునీరు

ఆళ్లగడ్డ: మండలంలోని ఓబుళంపల్లెలో సమస్యలు తిష్ఠ వేశాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో తాగునీటి కోసం ప్రజలు అల్లాడుతున్నారు. గ్రామ వీధుల్లోని రహదారులు కొద్దిపాటి వర్షానికే చిత్తడిగా తయారవుతున్నాయి.

నిరుపయోగంగా తాగునీటి ట్యాంకులు

గ్రామంలో ప్రజల తాగునీటి సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ట్యాంకులు పనిచేయడం లేదు. వీటికి బోరు బావుల ద్వారా నీటిని ఎక్కించేందుకు పైపు లైన్లు సక్రమంగా లేకపోవడంతో నీరు సరఫరా కాకపోవడంతో ట్యాంకులు దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్నాయి. గ్రామంలోని ఈశ్వర దేవాలయం వద్ద, గ్రామ శివారులోని కాశీనాయన ఆశ్రమం వద్ద ఉన్న బోర్లు మాత్రమే పనిచేస్తున్నాయి.

డ్రైనేజీలు అస్తవ్యస్తం

గ్రామంలోని డ్రైనేజీలు అస్తవ్యస్తంగా మారాయి. దీంతో రోడ్లపైనే మురుగు నీరు నిల్వ ఉంటోంది. దీంతో ప్రజలు ఆ రోడ్లపై నడిచేందుకు ఇబ్బంది పడుతున్నారు.

శిథిలావస్థలో సొసైటీ భవనం

గ్రామంలో నిర్మించిన సొసైటీ భవనం శిథిలావస్థకు చేరుకుంది. రెండు దశాబ్దాల క్రితం ఈ భవనాన్ని నిర్మించారు. ప్రభుత్వం సొసైటీలను కుదించడంతో ఈ భవనంలో విధులు నిర్వహించకపోవడంతో శిథిలావస్థకు చేరుకుంది. అధికారులు స్పందించి ఓబుళంపల్లెలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

తాగునీటికి ఇబ్బంది పడుతున్నాం

- ఓబుళరెడ్డి, గ్రామస్థుడు

గ్రామంలో తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్నాం. డ్రైనేజీలు, రోడ్లు నిర్మించాలి. మురుగుదొడ్లకు బిల్లులు చెల్లిస్తామని అధికారులు గత ఆరు మాసాల నుంచి చెబుతూనే ఉన్నారు. కానీ నేటికీ అందలేదు.

సమస్యలు పరిష్కరిస్తాం

- రాముడు, ఎంపీడీవో రాముడు

ఓబుళంపల్లె గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తాం. గ్రామంలోని డ్రైనేజీలు, రోడ్లు, తాగునీటి తదితర సమస్యల పరిష్కారానికి అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటాం.



శిథిలావస్థలో సొసైటీ భవనం

'ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం తగదు'



విద్యార్థినులకు టీకాలు వేస్తున్న వైద్యురాలు తులసీరాణి

రుద్రవరం: విద్యార్థినులు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం తగదని వైద్యురాలు తులసీరాణి అన్నారు. శుక్రవారం రుద్రవరం కస్తూర్బాగాంధీ గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు ఎంఆర్ టీకాలు వేశారు. ఈ టీకాతో రెండు వ్యాధులు దూరమవుతాయని అన్నారు. విద్యార్థినులకు వ్యక్తిగత పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఈవో ప్రసాద్‌రెడ్డి, సూపర్‌వైజర్ బాలస్వామి, ఏఎన్ఎంలు లక్ష్మీదేవి, సరళ పాల్గొన్నారు.

చాగలమర్రి: చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని వైద్యుడు మల్లికార్జున్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో 1,300 మంది విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్లు వేశారు. అనంతరం రుబెల్లా, మిజిల్స్ వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం హజరయ్య, సీహెచ్‌వో కమలకుమారి, సూపర్‌వైజర్లు రామలింగారెడ్డి, రామచంద్రుడు, ఏఎన్ఎంలు మంజుల, ఉమాదేవి, అంగన్‌వాడీ వర్కర్లు చంద్రకళ, రెహెనా, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

'తల్లిపాలతోనే సంపూర్ణ ఆరోగ్యం'



రుద్రవరంలో ర్యాలీ చేస్తున్న అంగన్‌వాడీ సూపర్‌వైజర్, కార్యకర్తలు

చాగలమర్రి: తల్లిపాలతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దస్తగిరమ్మ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని శెట్టివీడు గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. అనంతరం వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు భాగ్యకుమారి, బాల కుళాయమ్మ, చాంద్‌బీబీ, సంతోషమ్మ, మహిళలు పాల్గొన్నారు.

రుద్రవరం: బిడ్డకు తల్లి పాలే బిడ్డకు శ్రేయస్కరమని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కుమారి, కార్యకర్తలు శుక్రవారం రుద్రవరంలో వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం తల్లిపాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కుమారి మాట్లాడుతూ తల్లిపాల వారోత్సవాలు 1 నుంచి 7వ తేదీ వరకు నిర్వహిస్తామన్నారు.

దొర్నిపాడు: పుట్టిన బిడ్డకు తల్లి ముర్రుపాలు తప్పనిసరిగా తాపించాలని అంగన్‌వాడీ టీచర్లు రాజేశ్వరి, శారద, తులశమ్మ అన్నారు. శుక్రవారం మండలంలోని చాకరాజువేములలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం అరుణ, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

'ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు'



వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

చాగలమర్రి: నంద్యాల ఉప ఎన్నిక నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉందని, ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్ఐ మోహన్‌రెడ్డి, ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారి కొండారెడ్డి తెలిపారు. శుక్రవారం టోల్‌గేట్ సమీపంలో వివిధ వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ మద్యం, నగదు సంచుల తరలింపుపై పోలీసు ప్రత్యేక నిఘా ఉంచామని అన్నారు.

సర్వే పూర్తి చేయండి: ఎంపీడీవో



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో మహేష్‌కుమార్

ఉయ్యాలవాడ: మండలంలోని ఓడీఎఫ్ గ్రామాలలో వ్యక్తిగత మరుగుదొడ్ల సర్వేను ఆగస్టు 15వ తేదీ లోపు పూర్తి చేయాలని ఎంపీడీవో మహేష్‌కుమార్ కార్యకర్తలను ఆదేశించారు. శుక్రవారం కార్యకర్తలతో ఆయన సమావేశమై మాట్లాడారు. మాయలూరు, రూపనగుడి, తుడుమలదిన్నె, కాకరవాడ, బోడెమ్మనూరు, పెద్దయమ్మనూరు, ఇంజేడు, కొండుపల్లె, నర్సిపల్లె, సుద్దమల్ల, ఉయ్యాలవాడ గ్రామాలను ఓడీఎఫ్ గ్రామాలుగా ఎంపిక చేశామన్నారు. ఈ గ్రామాల్లో ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని, మరుగుదొడ్ల నిర్మాణాలకు స్వచ్ఛభారత్ పథకం కింద లబ్ధిదారులకు రూ.15 వేలు అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

'టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం'



సమావేశంలో మాట్లాడుతున్న నరసింహారెడ్డి

చాగలమర్రి: టీడీపీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని టీడీపీ మండల కన్వీనర్ నరసింహారెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక ఎంపీపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నంద్యాల, ఆళ్లగడ్డ ప్రాంతాల్లో అభివృద్ధి కోసం సీఎం అధికంగా నిధులు మంజూరు చేశారని అన్నారు. ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ సీఎం చంద్రబాబును రోడ్డుపై కాల్చిన తప్పులేదని చెప్పడం సమంజసం కాదని అన్నారు. ప్రతిపక్షనేత హోదాలో ఉంటూ ఇలాంటి వ్యాఖ్యలు చేయటం మంచిది కాదని అన్నారు. ఈసమావేశంలో టీడీపీ నాయకులు జగదీశ్వర్‌రెడ్డి, చెన్నారెడ్డి, సర్పంచు దేశంరెడ్డి, గోపాల్, నరసింహుడు పాల్గొన్నారు.

నూతన బ్రిడ్జి నిర్మాణానికి సర్వే



సర్వే నిర్వహిస్తున్న హెచ్ఎఫ్ కన్‌స్ట్రక్షన్ అధికారులు

ఉయ్యాలవాడ: మండలంలోని రూపనగుడి కుందూనదిపై నూతన వంతెన నిర్మాణ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించేందుకు సర్వే నిర్వహిస్తున్నామని ఆర్అండ్‌బీ జేఈ శేఖర్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ఎఫ్ కన్‌స్ట్రక్షన్ సర్వేయర్ హరినాథ్‌తో సర్వే నిర్వహించామన్నారు. అలాగే మండలంలోని ఇంజేడు సమీపంలోని కుందరవాగుపై నూతన వంతెన నిర్మాణానికి రూ.4.50 కోట్లతో ప్రతిపాదనలు పంపించామని, నిధులు రాగానే వంతెన నిర్మాణం చేపడతామని జేఈ తెలిపారు.

'పంటల రక్షణపై రైతులకు అవగాహన కల్పించండి'



సమావేశంలో మాట్లాడుతున్న ఏవో సుధాకర్‌రెడ్డి

ఉయ్యాలవాడ: పంటల రక్షణపై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయాధికారి సుధాకర్‌రెడ్డి ఎఫ్‌బీవోలకు ఆదేశించారు. శుక్రవారం ఎఫ్‌బీవోలతో ఆయన సమావేశమై మాట్లాడారు. మొక్కజొన్నను ఆశించే ముడ్డతొలుచు పురుగుల నివారణకు ఎకరాకు 2 కేజీల చొప్పున కార్బోసిరాన్ గుళికలను మొక్క సుడులలో వేయాలని అన్నారు. పత్తిని ఆశించే రసం పీల్చే పురుగుల నివారణకు మోనోక్రోటోపస్ ఒక లీటర్ నీటిలో 20 ఎంఎల్ ద్రావణాన్ని కలిపి మొక్క కాడ భాగంలో అంటించాలన్నారు. వర్షాధార పంటలైన కొర్ర, కంది తదితర పంటలను రైతులు సాగు చేసుకోవాలని సూచించారు. ఎంపీఈవోలు పాల్గొన్నారు.

'ఫిజియోథెరపీతోనే వ్యాధులు దూరం'

చాగలమర్రి: ఫిజియోథెరపీతోనే వ్యాధులు దూరమవుతాయని వైద్యుడు సుబ్బనర్సయ్య తెలిపారు. శుక్రవారం ఉర్దూ పాఠశాలలో ఫిజియోథెరపీ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈశిబిరాన్ని ఎంఈవో అనూరాధ ప్రారంభించారు. దివ్యాంగులు ఫిజియోథెరపీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఫిజియోథెరపీపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐఈఆర్టీలు మోహిని లత, సీతారామయ్య, దివ్యాంగులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం





ఆళ్లగడ్డలో లక్ష పసుపు కొమ్ముల అలంకరణలో అమ్మవారు, రుద్రవరం, శిరివెళ్ల మండలం కోటపాడులో పూజల్లో పాల్గొన్న మహిళలు

ఆళ్లగడ్డ: పట్టణంలోని వాసవీ కన్యాకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వాసవీ మహిళ సంఘ సభ్యులు హరిత, సుజాతల ఆధ్వర్యంలో అమ్మవారికి లక్ష పసుపు కొమ్ములతో అలంకరించి పూజలు చేశారు.

రుద్రవరంలో.. మండలంలోని టి.కొట్టాల గ్రామంలోని శివరామాలయంలో శుక్రవారం వరలక్ష్మీ పూజలు నిర్వహించారు. సమరసత సేవా ఫౌండేషన్ మండల ధర్మప్రచారక్ భూమా మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని వరలక్ష్మీ పూజలు నిర్వహించారు.

ఉయ్యాలవాడలో.. మండలంలోని ఇంజేడు గ్రామంలో వెంకటేశ్వరస్వామి ఆలయంలో మహిళలు పూజలు నిర్వహించారు. శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని మహిళలు ఘనంగా నిర్వహించారు.

చాగలమర్రిలో.. చాగలమర్రిలోని భారతీ విద్యామందిరంలో శుక్రవారం వరలక్ష్మీదేవికి పాఠశాల కమిటీ సభ్యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పూజలు చేశారు. వేద పండితుడు ప్రతాప్ ఆధ్వర్యంలో వరలక్ష్మీదేవికి అభిషేకాలు చేసి సామూహిక వ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంఈవో అనూరాధ వరలక్ష్మీదేవి, మహిళలు వ్రతాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణ, విశ్రాంత హెచ్ఎంలు నర్సిరెడ్డి, రామదాసు, విశ్రాంత ప్రిన్సిపాల్ భగవాన్ పాల్గొన్నారు. అలాగే మండలంలోని మల్లేవేముల గ్రామ సమీపంలోని వెల్లాల క్షేత్రంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, ఈవో మద్దిలేటి, కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

దొర్నిపాడులో.. మండలంలోని ఆయా గ్రామాలలో మహిళలు శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. పసుపు కుంకుమలతో చల్లగా ఉండేలా దీవించాలని మహిళలు పూజలు చేశారు.

శిరివెళ్లలో.. మండలంలోని కోటపాడు, శిరివెళ్ల, యర్రగుంట్ల తదితర గ్రామాల్లో మహిళలు వరలక్ష్మి వ్రతాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహిచారు. కోటపాడులోని చెన్నకేశవ, వీరభద్రస్వామి ఆలయాల్లో ఆలయ అర్చకులు శ్రీనివాసులుస్వామి, ప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో మహిళలతో ఆలయ ప్రాంగణంలో సామూహిక వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయాల చైర్మన్లు అనూరాధ, అనంతమ్మ, గ్రామస్థులు పాల్గొన్నారు.

భూమాను విమర్శించే అర్హత శిల్పాకు లేదు

- పదవుల కోసమే పార్టీల ఫిరాయింపు
- మార్కెట్ కమిటీ చైర్మన్ బీవీ రామిరెడ్డి



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న బీవీ రామిరెడ్డి

ఆళ్లగడ్డ: భూమా నాగిరెడ్డి, ఆయన కుటుంబాన్ని విమర్శించే అర్హత శిల్పా సోదరులకు లేదని ఆళ్లగడ్డ మార్కెట్ కమిటీ చైర్మన్ బీవీ రామిరెడ్డి అన్నారు. ఆళ్లగడ్డలోని మంత్రి అఖిలప్రియ ఇంట్లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ శిల్పా చక్రపాణిరెడ్డిని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించేందుకు మంత్రి అఖిలప్రియ తండ్రి భూమా నాగిరెడ్డి చనిపోయిన దుఖంలో ఉన్నప్పటికీ ఆయన మాట కోసం ప్రజాప్రతినిధులతో మాట్లాడి గెలిపించారని గుర్తు చేశారు. శిల్పా సోదరులు పదవుల కోసం పార్టీని వీడారని, భూమా నాగిరెడ్డి ఆళ్లగడ్డ, నంద్యాల నియోజకవర్గాల్లోని ప్రజల కోసం పార్టీ ఫిరాయించి నంద్యాలను 1,300 కోట్లతో అభివృద్ధి చేయిస్తున్నారని అన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో భూమా బ్రహ్మానందరెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు చాగలమర్రి జగదీశ్వరరెడ్డి, ఉయ్యాలవాడ కూడాల నారాయణరెడ్డి, ఆళ్లగడ్డ ముస్లిం మైనార్టీ నాయకుడు షరీఫ్, పి.చింతకుంట కౌన్సిలర్ శివనాగేశ్వరరెడ్డి, ఎల్ఐసీ రామ్మోహన్ పాల్గొన్నారు.

మహిళల సత్తా నంద్యాల ఉప ఎన్నికలో చూపిస్తాం

శిల్పా సోదరులకు మహిళల సత్తా ఏమిటో నంద్యాల ఉప ఎన్నికలో చూపిస్తామని మహిళా సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు హెచ్చరించారు. జగన్ సభలో మహిళలను హేళన చేస్తూ మాట్లాడినందుకు నిరసనగా మంత్రి ఇంట్లో వారు ప్లకార్డులతో శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు.

దొర్నిపాడు: నంద్యాల వైసీపీ శిల్పా సోదరులతో ఏ ఆటకైనా సిద్ధమని మాజీ ఎంపీపీ భూమా బ్రహ్మానందరెడ్డి, జడ్పీటీసీ భూమా వీరభద్రారెడ్డి అన్నారు. గురువారం నంద్యాల సమావేశంలో జరిగిన సభలో శిల్పా సోదరులు చేసిన సవాల్‌పై సిద్ధంగా ఉన్నట్లు వారు తెలిపారు. శుక్రవారం దొర్నిపాడులో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ శిల్పా సోదరులకు రాజకీయ జీవితం కల్పించి పదవులను కట్టబెట్టిన టీడీపీని ద్వేషిస్తే కన్న తల్లిని ద్వేషించినట్లేనని అన్నారు.

రుద్రవరం: భూమా కుటుంబాన్ని విమర్శించే అర్హత శిల్పా చక్రపాణిరెడ్డికి ఎక్కడిదని మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, ప్రచార కార్యదర్శి బండారు బాలరాజులు అన్నారు. శుక్రవారం రుద్రవరంలో వారు విలేఖరులతో మాట్లాడుతూ నంద్యాలలో వైసీపీ బహిరంగ సభలో శిల్పా చక్రపాణిరెడ్డి భూమా కుటుంబాన్ని విమర్శించటం సిగ్గుచేటని అన్నారు. ఆళ్లగడ్డ అభివృద్ధి జరిగిందంటే భూమా కుటుంబం వల్లేనని వారు అన్నారు. సర్పంచ్ లక్ష్మీకాంత్, టీడీపీ నాయకులు చిన్నికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ప్లకార్డులతో ధర్నా చేస్తున్న మహిళా సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు

టీజీపీ ఉప కాలువ పూడ్చివేత

- డ్రాప్‌ను ధ్వంసం చేసిన వైనం
- పోలీసు స్టేషన్‌ను ఆశ్రయించిన టీజీపీ అధికారులు



ధ్వంసం చేసిన డ్రాప్‌ను పరిశీలిస్తున్న డీఈ నరేంద్రకుమార్

రుద్రవరం: మండలంలోని పెద్దకంబలూరు సమీపంలో 18వ బ్లాక్‌చానల్ ఉప కాలువను కొందరు స్వార్థపరులు పూడ్చివేసి, డ్రాప్‌ను ధ్వంసం చేశారని శుక్రవారం ఏఈ రామశేషు, జేఈ అవినాష్‌రెడ్డి తెలిపారు. ఉప కాలువను పూడ్చిన ప్రదేశాన్ని డీఈ నరేంద్రకుమార్ పరిశీలించారు. శుక్రవారం రుద్రవరం పోలీసు స్టేషన్‌లో ఉప కాలువను పూడ్చిన వ్యక్తులపై ఫిర్యాదు చేసినట్లు ఏఈ, జేఈ తెలిపారు.

'ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించండి'



మాట్లాడుతున్న ఏడీఏ వరప్రసాద్

ఆళ్లగడ్డ: ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలని మహిళా శాస్త్రవేత్తలు సరళమ్మ, కామాక్షి శుక్రవారం సూచించారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనంలో ఎంపీఈవోల శిక్షణ తరగతుల్లో వారు మాట్లాడారు. ఖరీఫ్, రబీ సీజన్‌లలో వరి, మొక్కజొన్న, పెసర, కంది పంటలపై ఆశించే చీడ పీడల నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. జెయిన్ ఇరిగేషన్ అధికారి రవిచంద్రారెడ్డి, ఏడీఏ వరప్రసాదు మాట్లాడారు. కార్యక్రమంలో రుద్రవరం ఏవో ప్రసాదరావు పాల్గొన్నారు.

మన పట్టణంలో..

సినిమాలు

ప్రతాప్:	గౌతమ్‌నంద
భవాని:	ఫిదా
శ్రీరామ మినీ:	నక్షత్రం
ఏవీ:	దర్శకుడు
రామలక్ష్మి:	బహుబలి-2

మార్కెట్ ధరలు

కూరగాయలు	కిలో(రూ.లలో)
టమోట	60
వంకాయలు	30
బంగాళాదుంప	25
మట్టికాయలు	40
బీన్స్	50
కాకరకాయలు	40
క్యాలిఫ్లవర్	30
బెండకాయలు	30
క్యారెట్	30
క్యాబేజీ	40
ముల్లంగి	30
బీరకాయలు	40
దొండకాయలు	30
బీట్రూట్	40
పచ్చిమిర్చి	60
ఉల్లిగడ్డలు	15
చిక్కుడు కాయలు	60
అల్లం	80

18వ బ్లాక్ చానల్ తూముకు మరమ్మతులు



18వ బ్లాక్‌చానల్ తూమును ఎక్స్‌కవేటర్‌తో పనులు చేస్తున్న దృశ్యం

రుద్రవరం: తెలుగుగంగ ప్రధాన కాలువ 18వ బ్లాక్ చానల్ తూముకు మరమ్మతు పనులు ప్రారంభించినట్లు శుక్రవారం టీజీపీ జేఈ అవినాష్‌రెడ్డి తెలిపారు. 18వ బ్లాక్ చానల్ తూము వద్ద గండి పడేదన్నారు. దీంతో ప్రధాన కాలువ వెంట వెళ్లే నీరు అధికంగా వృథా అయ్యేదని అన్నారు. ప్రభుత్వం రూ.18 లక్షలు మంజూరు చేసిందని, దీంతో తూముకు మరమ్మతులు చేయిస్తున్నామని జేఈ తెలిపారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 5, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారుల విషయాలపై దృష్టి సారిస్తారు. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పిల్లల విజయం ఆనందం కలిగిస్తుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ సభ్యులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. చర్చలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. విద్యార్థులకు శుభప్రదం. ఇంట్లో ఆహ్లాదకర వాతావరణం నెలకొంటుంది. సంకల్పం నెరవేరుతుంది.

మిథునరాశి:(మే21-జూన్21): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. మ్యూచువల్ ఫండ్స్, బీమా వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఆర్థిక విషయాల్లో సోదరీ, సోదరుల సహకారం లభిస్తుంది.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక విషయాల్లో భాగస్వామి సహకారం అందుకుంటారు. జన సంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): వ్యవసాయ, పరిశ్రమల రంగాల వారు కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. కొత్త పనుల ప్రారంభానికి అనుకూలం. కొత్తగా ఆలోచించి వృత్తి, వ్యాపారాల్లో వికాసం సాధిస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దూరంలోఉన్న ప్రియతముల నుంచి సంతోషకరమైన సమాచారం అందుకుంటారు. ఉన్నత విద్యకు అవసరమైన నిధులు సమకూరుతాయి. రాజకీయ, సినీ రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. ప్రియతముల ప్రవర్తనలో మార్పు గమనిస్తారు. రియల్ ఎస్టేట్, గృహ నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. విద్యార్థులకు లక్ష్య సాధనలో పెద్దల సహకారం లభిస్తుంది. స్టేషనరీ, ఏజెన్సీ, రవాణా రంగాల వారికి శుభప్రదం. సోదరీ, సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆదాయం పెంపొందించుకునేందుకు కొత్త వ్యూహాలు ఆలోచిస్తారు. సంకల్పం నెరవేరుతుంది. పెట్టుబడులు, పొదుపు పథకాల గురించి సమాచారం సేకరిస్తారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం.

మకరరాశి: (డిసెంబర్22-జనవరి21): పెట్టుబడుల గురించి ఆరా తీస్తారు. బీమా, పింఛన్, మ్యూచ్యువల్ ఫండ్స్ వ్యవహారాలకు అనుకూలం. సంస్మరణల్లో పాల్గొంటారు. ఇన్‌స్టాల్ మెంట్స్‌పై వస్తువులు కొనుగోలు చేస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. బంధుమిత్రులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. జన సంబంధాలు విస్తరిస్తాయి. శ్రీవారు, శ్రీమతి అంతరంగం తెలుసుకుని మసలుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక విషయాల్లో సహోద్యోగుల సహకారం అందుకుంటారు. బంధుమిత్రులతో విందు, వినోదాల్లో పాల్గొంటారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, సహకార సంఘాల వారు లక్ష్యాలు సాధిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయులకు అందని జీతాలు

● జిల్లాలో రూ. 6 కోట్లపైనే పెండింగ్ ● ఆందోళనలో ఉపాధ్యాయులు



కర్నూలు(ఎడ్యుకేషన్): గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లోని విద్యార్థులకు ఆంగ్లమాధ్యమంలో బోధించే ఉద్దేశంతో ప్రత్యేకంగా ఏర్పాటైన ఆదర్శ పాఠశాలలు ఆచరణలో ఆదర్శానికి దూరం అయ్యారు. వీటి నిర్వహణ బాధ్యత నుంచి కేంద్ర ప్రభుత్వం తప్పుకోగా, రాష్ట్ర ప్రభుత్వం సవతితల్లి ప్రేమ చూపుతుందనే విమర్శలు ఉన్నాయి. జిల్లాలో మొత్తం 35 ఆదర్శ పాఠశాలలను ప్రారంభించింది. ఇందులో 33 పాఠశాలల్లో బాలికల హాస్టళ్లు భవనాలు కూడా నిర్మించింది. ఈ పాఠశాలలో మొత్తం 450 మంది బోధన సిబ్బంది పనిచేస్తున్నారు. ఇందులో 12 మంది ప్రిన్సిపాళ్లు, 306 మంది పీజీటీలు, 132 మంది టీజీటీలు పనిచేస్తున్నారు. ప్రిన్సిపాళ్లు, టీచర్లు, రెగ్యులర్ ప్రాతిపదికన పనిచేస్తుండగా మరో 180 మంది వరకు నాన్ టీచింగ్ స్టాఫ్, పీడీలు మాత్రం ఔట్‌సోర్సింగ్ పద్ధతిన పనిచేస్తున్నారు. ఈ పాఠశాలలో పనిచేసే టీచింగ్, నాన్‌టీచింగ్ స్టాఫ్‌కు కలిపి నెలకు రూ. 1.94 కోట్లు జీతాలు బిల్లు చెల్లించాల్సి ఉంది. ఈ లెక్కన 3 నెలలకు కలిపి రూ. 6 కోట్లపైన (మే, జూన్, జూలై) జీతాలు బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో ఉపాధ్యాయులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు జీతాలు లేవు. సర్వీసు రూల్స్ కూడా లేవు. ఇంక్రిమెంట్లు, సెలవుల బదిలీలకు సంబంధించిన మార్గదర్శకాలు స్పష్టంగా లేవు. ఆరోగ్య కార్డులు, కారుణ్య నియామకాలు కూడా లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. ఫలితంగా ఈ పాఠశాలలు సమస్యల లోగిళ్లుగా మారుతున్నాయి. ఆదర్శ పాఠశాలల బాలికల హాస్టళ్ల భవనానికి ఒక్కో దానికి రూ. 1.28 కోట్లు ఖర్చుచేసి నిర్మించారు. వంట సామగ్రిని కూడా సమకూర్చారు. అయితే హాస్టళ్లలో పనిచేస్తున్న సిబ్బంది నియామకాలను గాలికొదిలేసింది. అయితే ఇటీవల కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని హాస్టళ్లకు తాత్కాలిక పద్ధతిన సిబ్బందిని నియామకం ప్రక్రియ పూర్తి అయింది. అయితే నంద్యాల ఉప ఎన్నిక ఫలితంగా నియామక ఉత్తర్వులను నిలిపివేశారు. ఫలితంగా ఒక నెల వెనక్కు వెళ్లిందనే చెప్పాలి. జీతాల కోసం మోడల్ స్కూల్స్ టీచర్స్ ఆందోళనకు సిద్ధమయ్యారు. ప్రస్తుతం ఉన్న ఉద్యోగుల సంఖ్యకు అనుగుణంగా నెలకు దాదాపు రూ. 2 కోట్ల చొప్పున 12 నెలలకు రూ. 24 కోట్లు బడ్జెట్ అవసరం ఉంది. ప్రభుత్వం సిద్ధంగా లేకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. మోడల్ స్కూల్స్ టీచర్స్‌కు జీతాల కేటాయించకపోవడంపై ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇతర యాజమాన్యాల టీచర్స్ మాదిరిగానే నెలనెల జీతాలు చెల్లించాలని ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తున్నారు.

రెగ్యులర్‌గా జీతాలు చెల్లించాలి

మోడల్ స్కూల్ టీచర్స్‌కు రెగ్యులర్‌గా జీతాలు చెల్లించి ఇతర ఉద్యోగులతో సమానంగా అన్ని సౌకర్యాలు కల్పించాలి. విద్య ఉమ్మడి జాబితాలో ఉంది. పాఠశాల స్థాపించి 5 సంవత్సరాలు పూర్తి అయింది. టైం బైండ్ ప్రకారం కేంద్ర ప్రభుత్వం బాధ్యత నుంచి తప్పుకుంది. ఇక అంతా రాష్ట్ర ప్రభుత్వమే చూసుకోవాలి. నెలనెల జీతాలు ఇవ్వకపోవడంతో మానసికంగా ఉపాధ్యాయులు కుంగిపోయి బోధన దెబ్బతింటుంది. మిగతా స్కూల్‌కంటే ఆదర్శ పాఠశాలలకు మంచి పేరు ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఇలాగే వ్యవహరిస్తే మోడల్ స్కూల్ వ్యవస్థ నాశనం అవుతుంది.

- హెచ్.తిమ్మన్న,
ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి

ప్రభుత్వం చిత్తశుద్ధితో జీతాలు చెల్లించాలి

రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆదర్శ పాఠశాలల టీచర్స్‌కు నెలనెల జీతాలు చెల్లించాలి. జీతాలకు సంబంధించి రూపకల్పన చేసే వరకు జీతాల చెల్లింపుల్లో జాప్యం చేయరాదు. ఆదర్శ పాఠశాలల టీచర్స్‌తో కలిసి ఉపాధ్యాయ సంఘాలు కూడా ఆందోళన ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. ఆందోళన చేసినప్పుడల్లా రెండు, మూడు నెలలు జీతాలు ఇచ్చి మిగతాది పెండింగ్‌లో పెడుతూ వస్తోంది. ఇది సరైన పద్ధతికాదు. దీంతో ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు.

- హృదయరాజు,
ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు

క్రమబద్ధీకరణకు మరోసారి గడువు పెంపు

● జిల్లాలో సాధించిన లక్ష్యం 77.5 శాతం
● స్పందించని మధ్య తరగతి ఇంటి యజమానులు

ఆదోని టౌన్: జిల్లాలో అక్రమ కట్టడాల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం గడువు పెంచింది. వాస్తవానికి జూలై 31వ తేదీకి గడువు ముగిసింది. లక్ష్యం పూర్తికాకపోవడంతో ఆగస్టు 31వ తేదీ వరకు పొడిగించారు. 2015 మే 25న బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం (బీపీఎస్) స్కీం జారీ చేశారు. అయితే 100 శాతం లక్ష్యాన్ని చేరుకోని కారణంగా రెండేళ్లలో ఐదు సార్లు గడువును పెంచుతూ వచ్చారు. క్రమబద్ధీకరణకు ప్రధాన రహదారులకు రెండు వైపులా ఉన్న భవనాలు యజమానులు ఆసక్తి చూపుతున్నారు. సామాన్య, మధ్య తరగతి ఇంటి యజమానులు ఆసక్తి కనపర్చకపోవడంతో జిల్లా వ్యాప్తంగా 77.5 శాతం లక్ష్యం సాధించగలిగారు. కాగా అక్రమ నిర్మాణాలను గుర్తించి నోటీసులు ఇవ్వాల్సిన మున్సిపల్ అధికారులు మిన్నకుండి పోతుండడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. క్రమబద్ధీకరణకు కర్నూలు కార్పొరేషన్ పరిధిలో 1294 దరఖాస్తులు అందగా 1011 పరిష్కార మయ్యాయి. ఆదోని పరిధిలో 165కు 140, నం ద్యాల పరిధిలో 364కు 280, ఎమ్మిగనూరు పరిధిలో 172కు 133 దరఖాస్తులను పరిష్కరించారు.

కర్నూలు వ్యవసాయ మార్కెట్ ధరలు

సరుక	వచ్చినది(కింటాళ్లు)	కనిష్ఠ ధర	గరిష్ఠ ధర
వేరుశనగ	149	1769	5179
ఆముదం	4	3898	4010
ఉల్లి	895	430	2750
వాము	496	3412	8799
శనగ	2	3121	5230
కందులు	10	2698	3585

ఆదోని వ్యవసాయ మార్కెట్ ధరలు

పత్తి	897	3769	5607
వేరుశనగ	25	2761	4925
ఆముదం	7	3872	3872

భ్రమరాంబదేవికి జన్మనక్షత్ర క్రతువులు

● శ్రీశైలంలో పెరిగిన భక్తుల రద్దీ


భ్రమరాంబదేవి

శ్రీశైలం: శ్రీశైలమహాపుణ్యక్షేత్రంలో మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని శుక్రవారం భ్రమరాంబదేవికి జన్మనక్షత్ర క్రతువులు జరిపారు. దేవస్థానం లోకకళ్యాణార్థం నిర్వహించే మాసోత్సవాల్లో ప్రతినెలా మూలానక్షత్రం రోజున అమ్మవారికి విశేష పూజలు జరుపుతారు. ఇందులో భాగంగా అమ్మవారికి ఆలయ అర్చకులు, వేదపండితులు నవావరణపూజ, విశేష కుంకుమార్చన పూజలు నిర్వహించారు. శాస్త్రోక్తంగా జరిగిన ప్రత్యేక పూజలు దేవస్థానం అదికారులు, సిబ్బంది పాల్గొన్నారు. మాసోత్సవాల్లో అమ్మవారికి మూల, శ్రవణ నక్షత్ర రోజుల్లో, పౌర్ణమి నాడు ప్రత్యేక పూజలు జరపడం ప్రత్యేకం.


పెరిగిన రద్దీ...

శ్రీశైలంలో శ్రావణమాసోత్సవాలు జరుగుతున్న క్రమంలో శ్రావణశుక్రవారం భక్తుల రద్దీ పెరిగింది. భ్రమరాంబదేవి జన్మనక్షత్రం రోజునే వరలక్ష్మివ్రత పర్వదినం కలిసి రావడంతో రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి సైతం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల ఉభయదేవాలయాలు, క్షేత్రప్రధాన వీధులు భక్తులతో సందడిగా మారాయి. ఉచిత, శీఘ్ర, అతిశీఘ్ర దర్శన క్యూలైన్లు భక్తులతో నిండిపోయాయి. ఈ క్రమంలో సుమారు 30వేలమంది భక్తులు స్వామిఅమ్మవార్లను దర్శించుకున్నట్లు అంచనా. శని, ఆది, సోమవారాల్లో రద్దీ మరింత పెరిగే అవకాశం ఉండడంతో దేవస్థానం అధికారులు ముందుస్తు చర్యలు తీసుకున్నారు.

కర్నూలు సినిమాగైడ్

ఆనంద్ సినీ కాంప్లెక్స్: గౌతమ్‌నంద, ఫిదా, జబ్ హ్యారీ మెట్ సెజల్, బాహుబలి-2, డీజే దువ్వాడ జగన్నాథం, **శ్రీరామ:** నక్షత్రం **రాజ్:** గౌతమ్‌నంద, **వెంకటేష్ కాంప్లెక్స్:** ఫిదా, నిన్నుకోరి, గౌతమ్‌నంద, **భరత్ కాంప్లెక్స్:** జబ్ హ్యారీ మెట్ సెజల్, వాసుకి **విక్టరీ:** బాహుబలి 2

దారి కనుక్కోండి



సూక్తి

కోపం తెచ్చుకునే హక్కు ఎవరికైనా ఉండొచ్చు.. కానీ ఆ కోపంలో క్రూరంగా ప్రవర్తించే హక్కు మాత్రం ఎవరికీ లేదు.

టంగ్ ట్విస్టర్స్



1. If you're keen on stunning kites and cunning stunts,buy a cunning stunning stunt kite.
2. Sounding by sound is a sound method of sounding sounds.
3. Real rock wall, real rock wall, real rock wall

ప్రేమతో ముద్దిచ్చే తోడేళ్లు





'పోలార్ పార్క్'లోకి అడుగుపెట్టగానే.. ముఖ్య అతిథిపై పూల వర్షం కురిపించినట్లు...వెన్నెల్లాంటి మంచు జల్లులా కురుస్తుంది. చాలా రోజుల తర్వాత కలిసినా ఆత్మీయుల్లా క్రూర మృగాలు ఆలింగనం చేసుకుంటాయి. ఎంతో ప్రేమతో ముద్దిస్తాయి. స్నేహితుల్లా కలిసిపోతాయి. వాటిని వదిలిపోతుంటే.. దీనంగా చూస్తుంటాయి.. ఈ పార్కుకు మీకు వెళ్లాలనుందా? అయితే చలో నార్వే!

పోలార్ పార్కు దీన్నే 'పోలార్ జూ'గా కూడా పిలుస్తారు. ఇది 'ట్రోమ్స్' అనే చిన్న దేశంలో ఉంది. నార్వేలోని ప్రసిద్ధ పార్కుగా పేరు పొందింది. ఈ పార్కును 1994, జూన్ 18న ప్రారంభించారు. ఎలుగు బంట్లు, నక్కలు, తోడేళ్లు, పెద్ద అడవి పిల్లి(శివంగి), ధ్రువపు జింకలు, మూస్(లేడి వంటి జంతువు), ఎరుపు జింక, బ్రౌన్ ఎలుగుబంటి జంతువులు ఈ పార్కులో స్వేచ్ఛగా తిరుగాడుతుంటాయి. 112 ఎకరాల్లో ఉన్న ఈ పార్కుల్లో 'తోడేళ్ల క్యాంప్' ప్రత్యేక ఆకర్షణ. ఈ పార్కుకు 12 కిలోమీటర్ల దూరంలోనే 'రోహ్‌కున్ బొర్రి నేషనల్ పార్కు' ఉంది.

సెల్ఫీలకు పోజులు!

ఇక్కడి పార్కులోని తోడేళ్లు మనుషుల్ని చూసి భయపడవు. మనుషుల సమక్షంలో అవి ఆనందంగా గడుపుతాయి. సందర్శకులు తోడేళ్లతో ఎంచక్కా ఆడుకోవచ్చు. మనుషులతో అవి ఇట్టే కలిసిపోతాయి. ప్రేమతో ముద్దులు కూడా ఇస్తాయి. చుట్టూ చేరి తెగ సందడి చేస్తాయి. సెల్ఫీ తీస్తుంటే.. అందమైన పోజులిస్తాయి. అమ్మ ఒడిలో పడుకున్నట్లు.. వాటిపై హాయిగా పడుకున్నా అవి ఏమనవు. మిగతా జంతువులు కూడా సందర్శకులను ఏమీ చేయవు. సందర్శకులు వీటిని మచ్చిక చేసుకోవడానికి తోడేళ్ల ఎన్‌క్లోజర్‌లో గంటపాటు గడపవచ్చు. ఒక రోజు మొత్తం కూడా వాటిలో ఉండొచ్చు. మీతో పాటు తోడేళ్ల శిక్షకులు కూడా ఉంటారు. వాటితో ఎలా మెలగాలో, ఎలా మచ్చిక చేసుకోవాలో వారు సూచిస్తారు. అత్యుత్సాహంతో వాటిని బెదరకొట్టకూడదు. అవి దగ్గరికి వచ్చినప్పుడు నిండైన ఆత్మవిశ్వాసంతో ఉండాలి. ఎందుకంటే అవి భయాన్ని పసిగడతాయి. ఒక్కసారి మచ్చిక అయితే పెంపుడు జంతువుల్లా ఉంటాయి.



మొబైల్ రైడ్..

ప్రకృతి ప్రేమికులకు ఈ పార్కు వీనుల విందే. పార్కులో ఎటూ చూసినా అందాలే. మంచు దుప్పటి కప్పుకున్న పర్వతాలను,రకరకాల జంతువులను చూస్తూ... ఎరుపెక్కిన సూరీడు అందాల మాటున స్నో మొబైల్ వ్యానులో షికారు భలేగా ఉంటుంది.

ఎన్నో అరుదైన జంతువుల మధ్యలో హాయిగా గడపడం..ఓ అనిర్వచనీయమైన అనుభూతి. ఈ పార్కుకు వెళ్లాలంటే ఒకే ఒక్క కండీషన్. అదేంటంటే 15 సంవత్సరాల వయసు దాటిని వారినే ఇందులోకి అనుమతిస్తారు.

రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్



తండ్రి : ఏరా! ఎన్నిసార్లు ఫోన్ మోగుతున్నా ఎత్తడం లేదు ఎందుకని?
బన్ను : నాన్నా! నన్ను డాక్టర్ బరువులు ఎత్తొద్దని చెప్పారు. అందుకనే!
తండ్రి : !!!!!!!!

=======

టీచర్ : టీవీ వల్ల హింసలు పెరుగుతున్నాయిట నిజమేనా?
చిన్ను : అవును టీచర్ నిజమే! నేను ఎప్పుడు టీవీ ఆన్ చేసినా మా నాన్న నన్ను కొట్టినంత పని చేస్తున్నారు.

చెప్పగలరా?

కూడులో ఉన్నా
కానీ గూడులో
లేను

తుదిలో ఉన్నా
కానీ ఆదిలో లేను

రుచిలో ఉన్నా
కానీ శుచిలో లేను

అయితే ఇంతకీ
నేనెవర్నో
చెప్పగలరా?

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి


1. హాఆరం ▸ ....
2. ధుమరం ▸ ....
3. చాతిమం ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. DSIE ▸ ....
2. FODO ▸ ....
3. RPEO ▸ ....

బొమ్మ గీయండి



మీకు తెలుసా?



సిగరెట్ లైటర్‌ని అగ్గిపుల్ల కంటే ముందే కనిపెట్టారు.

ఔనా!

స్టార్ ఫిష్‌కు మెదడు ఉండదు.

జవాబులు

చెప్పగలరా? :
కూతురు
జంతర్‌మంతర్ :
1. ఆహారం
2. మధురం
3. చామంతి
జంబ్లింగ్ వర్డ్స్ :
1.SIDE
2.FOOD
3.ROPE

చుక్కలు కలపండి




మఠం సిబ్బందితో మాట్లాడుతున్న పీఠాధిపతి

సప్తరాత్రోత్సవాలకు
ముస్తాబవుతున్న మఠం

● మంత్రాలయంలో ముమ్మరంగా ఏర్పాట్లు

మంత్రాలయం: రాఘవేంద్ర స్వామి సప్త రాత్రోత్సవాలకు మంత్రాలయం మఠం ముస్తాబవుతోంది. ఆదివారం నుంచి ఈనెల 12 వరకు స్వామి ఈ ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా లక్షలాది మంది భక్తులకు ఏర్పాట్లు చేస్తున్నారు. స్వామివారి వెండి అభరణాలు, కవచాలకు మెరుగులు పెడుతున్నారు. రూ. 4.50 లక్షలతో అన్నపూర్ణ భోజనశాల, ఎంటీఆర్ హోటల్ ప్రాంతంలో, నదితీరంలో దాదాపు 40 తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేసి నీటి వసతి కల్పిస్తున్నారు. భక్తుల విడది కోసం పాత రాయరమణె పాఠశాలను అధునికీకరించి లాకర్ వసతి కల్పించారు. మఠం ప్రాకారం, అతిథి గృహాలను విద్యుత్ దీపాలతో సుందరంగా తీర్చిదిద్దారు. స్వామి వారి చిత్రపటాలను ఎల్ఈడీ విద్యుత్ దీపాలతో పలుచోట్ల ఏర్పాటు చేశారు.

భక్తులకు మెరుగైన వసతులు కల్పిస్తాం: శ్రీనివాసరావు, మఠం మేనేజరు

రాఘవేంద్రస్వామి 346వ ఉత్సవాలకు తరలివచ్చే భక్తులకు అన్ని వసతులు కల్పిస్తున్నాం. ఇప్పటికే క్యూలైన్ల బారికేడ్లు, విడిది, తాత్కలిక మరుగుదొడ్లను కూడా ఏర్పాటు చేస్తున్నాం. తాగునీటి సమస్యను కూడా లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నాం.

భక్తులకు మెరుగైన సేవలందించండి

సప్త ఆరాధనోత్సవాలకు వచ్చే భక్తులకు మెరుగైన సేవలు అందించాలని మఠం పీఠాధిపతి సుభుదేంద్రతీర్థలు మఠం అధికారులు, ఉద్యోగులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక పూర్ణబోధ పూజా మందిరంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భక్తులతో మర్యాదపూర్వకంగా నడుచుకొని, వారికి సేవలందించాలన్నారు.


రజిత గజవాహనాన్ని మెరుగుపరుస్తున్న దృశ్యం

19టీఎంసీలుగా శ్రీశైలం నీటినిల్వలు

శ్రీశైలంప్రాజెక్టు: శ్రీశైల జలాశయ నీటినిల్వలు శుక్రవారం సాయంత్రం 6గంట ల సమయానికి 19.6210 టీఎంసీలుగా డ్యాం నీటిమట్టం 778.00 అడుగులుగా నమోదయ్యాయి. పగటి ఉష్ణోగ్రతలు గరిష్ఠంగా 31డిగ్రీలు, కనిష్ఠంగా 23డిగ్రీలుగా నమోదయ్యాయి. పగటి ఉష్ణోగ్రతల ప్రభావంతో జలాశయంలో 70క్యూసెక్కుల నీరు అవిరైంది.





జాఫ్రీన్‌ను అభినందిస్తున్న కేఈ కృష్ణమూర్తి, టీజీ వెంకటేశ్

టెన్నిస్ విజేతకు అభినందనలు

కర్నూలు(స్పోర్ట్స్): జూలై 18-30వ తేదీ వరకు టర్కీలో జరిగిన ప్రపంచ డెఫ్ ఒలింపిక్ గేమ్స్ టెన్నిస్‌లో కర్నూలుకు చెందిన షేక్ జాఫ్రీన్ మిక్స్‌డ్ డబుల్స్ టెన్నిస్‌లో బ్రాంజ్ మెడల్ సాధించింది. శుక్రవారం డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి తన గృహంలో విజేతను మెడల్స్‌తో అభినందించారు. అలాగే రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేశ్ తన గృహంతో షేక్ జాఫ్రీన్‌ను అభినందించారు. క్రీడల్లో వ ు రింత ్ప రో గమించడానికి తనవంతు సాయం అందిస్తానన్నారు.

ఆర్‌యూ ఆధ్వర్యంలో:

ప్రపంచ ఒలింపిక్ డెఫ్ బ్రాంజ్ విజేత జాఫ్రిన్‌కు ఆర్‌యూ వైస్ చాన్స్‌లర్ వై.నరసింహులు జాఫ్రీన్‌ను ప్రత్యేక అభినందనలు తెలిపారు. జాఫ్రిన్ ఉస్మానియా కళాశాలలో బీఏ-3 డిగ్రీ చదువుతోంది.


వ్రతంలో పాల్గొన్న మహిళలు


వరలక్ష్మి వ్రత కలశం

వరలక్ష్మీ..నమోనమః

● మల్లన్నసన్నిధిలో శాస్త్రోక్తంగా సామూహిక వ్రతాలు ● పాల్గొన్న 800మంది మహిళలు

శ్రీశైలం: శ్రీశైలక్షేత్రంలో శ్రావణ మాసోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. రెండో శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల ఉభయదేవాలయ ప్రాంగణంలోని నాగులకట్ట వద్ద దేవస్థానం నిర్వహించిన సామూహిక వరలక్ష్మి వ్రత క్రతువును ఆలయ అర్చకులు, వేదపండితులు శాస్త్రోక్తంగా జరిపారు. సామూహిక వ్రతాచరణలో 800మంది పాల్గొన్నారు. ప్రత్యేక కలశాలు ఏర్పాటు చేయడంతోపాటు పూజాద్రవ్యాలను దేవస్థానం ఉచితంగా సమ కూర్చింది. వ్రతవేదికపై స్వామి అమ్మ వార్ల ఉత్సవ మూర్తులకు షోడశోపచార పూజలు నిర్వహించారు. అనంతరం మహాగణపతి పూజ జరిపారు. తదుపరి భక్తులచే కలశ స్థాపన చేయించి వర లక్ష్మిదేవి అమ్మవారిని సమంత్రక ఆవహన చేశారు. శ్రీసూక్త విధానంలో వ్రతకల్ప పూర్వకంగా అమ్మవారికి షోడశోప చార పూజలు నిర్వహించారు. అనంతరం నీరాజన మంత్రపుష్పాలను జరిపి కలశో ద్వాసన చేశారు. వ్రతం ముగిశాక భక్తులకు రూ.500క్యూలైన్ ద్వారా స్వామి అమ్మవార్ల ఉచిత దర్శనానికి అనుమతించారు. సామూహిక వ్రతాల నిర్వహణలో భక్తులకు ఇబ్బందులు లేకుండా ఆలయాధికారులు పర్యవేక్షించారు.


ఉత్సవాలకు తరలివస్తున్న పకీర్‌సాహెబ్‌లు

ఖాదర్‌లింగ ఉరుసు ప్రారంభం

● తరలివచ్చిన భక్తులు

కౌతాళం: మత సామరస్యానికి ప్రతీక అయిన కౌతాళంలోని జగద్గురు ఖాదరలింగస్వామి 313వ ఉరుసు కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. దర్గా ధర్మకర్త సయ్యద్ సాహెబ్ పీర్ చిస్తీ ఆధ్వర్యంలో స్వామి సన్నిధానాన్ని శుద్ధి చేసి సుగంధ ద్రవ్యాలు, నూతన వస్త్రాలు, పుష్పాలతో ఆలంకరించి ప్రత్యేక పాతేహాలు చేశారు. ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుంచి ఉరుసు సందర్భంగా స్వామిని దర్శించుకోడానికి భక్తులు తరలివస్తున్నారు. వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన పకీర్‌సాబ్‌లకు దర్గా నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. హిందూ ముస్లిం మత సామరస్యం నెలకొల్సిన స్వామి ఉరుసు ఉత్సవాలను కుల మతాలకు అతీతంగా అందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా దర్గాను విద్యుత్ దీపాలతో సుందరంగా ఆలంకరించారు. ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా కౌతాళం ఎస్ఐ సుబ్రహ్మణ్యంరెడ్డి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆదోని, కర్ణాటక ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు.

ప్రార్థనలు చేస్తున్న భక్తులు



'మోకా రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలి'

హాలహర్వి: మండలంలోని క్షత్రగుడి-మోకా రోడ్డు పనులను వేగవంతం చేయాలని బళ్లారి, ఆదోని, కర్నూలు వైపు వెళ్లే ప్రయాణికులు కోరుతున్నారు. పనుల్లో వేగవంతం లేకపోవడం వల్ల ఎక్కడికక్కడే పనులు అర్థాంతరంగా నిలిచిపోయాయని, వర్షం వస్తే రవాణా సౌకర్యానికి అంతరాయం ఏర్పడుతుందని, వాహనాలు నిలిచిపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ రోడ్డుకు రూ. 5.60 కోట్లు మంజూరయ్యాయి. నాలుగు నెలల కిందట పనులు ప్రారంభించారు. కాంట్రాక్టర్లు పనుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా పూర్తి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

నష్టపరిహారం రైతుల ఖాతాల్లోకి

ఏడీఏ చెంగల్‌రాయుడు



ఆదోని(అగ్రికల్చర్): గత ఏడాది వర్షాభావ పరిస్థితులతో పంటలు నష్టపోయిన రైతులకు మంజూరైన పరిహారాన్ని వారి ఖాతాల్లోకి త్వరలో జమ చేస్తామని ఏడీఏ చెంగల్‌రాయుడు అన్నారు.

ప్ర: రైతులకు పంట నష్టపరిహార పత్రాలు అందించి చేతులు దులుపుకున్నారన్న విమర్శలు వస్తున్నాయి.

జ: అలాంటిదేమీలేదు. రైతుల ఖాతాల్లోకి జమ చేసేందుకు ట్రెజరీకు పంపాం.

ప్ర: రైతులకు ఎప్పటిలోగా అందుతుంది?

జ: రైతుల ఖాతాల్లో 15 రోజుల్లోగా జమ చేస్తాం.

ప్ర: పంట నష్టపోయిన చాలా మందికి పరిహార జాబితాలో మంజూరు కాలేదు?

జ: గ్రామాల్లో పంట నష్టపోయిన రైతుల వివరాలను అందించాలని ప్రచారం చేశాం. ఆ సమయంలో కొందరు తమకు వివరాలు అందచేయకపోవడం వల్లే మంజూరు కాలేదు.

ప్ర: ఇప్పటి వరకు ఎంత మంది రైతులు ఫిర్యాదులు చేశారు?

జ: జిల్లా అధికారుల నుంచి తమకు ఎలాంటి ఆదేశాలు రాలేకపోవడంతో రైతుల నుంచి ఫిర్యాదులు తీసుకోలేదు.

ప్ర: రెండో విడత జాబితా విడుదల చేస్తారా?

జ: రెండో విడత పంట నష్టపరిహారం విడుదల చేసే అవకాశం లేదు.

అటకెక్కిన ఆకాశవాణి

- వినిపించరు.. నేర్పించరు
- పాఠశాలల్లో మూగబోయిన రేడియోలు
- బీరువాలకే పరిమితమైన రేడియోలు

ఆదోని(అగ్రికల్చర్): ఆలోచన ఎంత గొప్పదైనా ఆచరణ సరిగా లేకుంటే ఫలితం ఎండమావి అవుతుంది. అలాగే పథకం ఎంత ఉన్నతమైనదైనా అమలు సక్రమంగా జరగకుంటే ఫలితం శూన్యమే. పాఠశాలల్లో పిల్లలకు ఆకాశవాణిలో పాఠాలు కలగానే మిగిలిపోయాయి. చాలా పాఠశాలల్లో రేడియో అటకెక్కిపోయాయి. ఆకాశవాణి సిగ్నల్స్ అందక, కొన్ని చిన్న మరమ్మతు చేయక మరికొన్ని నిరుపయోగంగా మారాయి.

ఆదోని నియోజకవర్గంలో 141 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. ఐదేళ్ల క్రితం పాఠశాల విద్యార్థులకు గునాత్మకత సాధించేందుకు వారికి రేడియో కార్యక్రమాల ద్వారా పాఠాలను బోధించాలనే ఉద్దేశ్యంతో సర్వశిక్ష అభియాన్ విద్యార్థుల కోసం 'విందాం.. నేర్చుకుందాం' పేరిట కార్యక్రమాలను ప్రారంభించారు. ఆ విద్యా సంవత్సరం ఆరంభం నుంచి మార్చి వరకు ప్రతి పాఠశాలల్లోనూ సోమవారం నుంచి గురువారం వరకు విద్యార్థుల కోసం రేడియో పాఠాలు, నీతి కథలు బోధించాలి. ఉపాధ్యాయులతో చర్చలు నిర్వహించాలి. పిల్లలకు పాఠాలు, బుర్రకథలు, నాటిక, హాస్యకథలు, అభివృద్ధి కథలు నేర్పాలి. రేడియో పాఠాలు వింటున్నప్పుడు విద్యార్థుల చేత ఉపాధ్యాయులు అందులోని ప్రధాన అంశాలను నమోదు చేయించాలి. వాటిపై విద్యార్థుల్లో చర్చలు చర్చించుకునేలా చూడాలి. దానివల్ల నీతిని గ్రహిస్తారు. వారిలో గ్రహణ శక్తి అలవాటు పడుతుంది. సృజనాత్మకత పెరుగుతుంది. ఇవేవి అమలు కాక రేడియోలు కేవలం అటకకే పరిమితమయ్యాయి. ఉపాధ్యాయులు మాత్రం గతంలో రేడియోల ద్వారా విద్యార్థులకు రోజు ఉదయం 11.45 నుంచి 12.15 వరకు కార్యక్రమాలు వినిపించేవాళ్లమని, అయితే సిగ్నల్స్ అందక ఈ ఏడాది ఆరంభం నుంచి విద్యార్థులకు వినిపించడం లేదన్నారు. వాటితో పాటు ఏఏ పాఠాలు ఏఏ రోజు రేడియోలో వస్తాయో, ఏ తరగతికి ఏ పాఠాలు బోధిస్తారో ప్రభుత్వం పాఠశాలల్లో ప్రారంభమయ్యే సమయానికి పుస్తకం ఇచ్చేవారు. అయితే ఈ ఏడాది పుస్తకాన్ని కూడా అందించలేదు కదా.. సిగ్నల్స్ కూడా సక్రమంగా అందడంలేదని చెబుతున్నారు.



ప్రభుత్వ పాఠశాలలో అటకెక్కిన నిరుపయోగంగా ఉన్న రేడియో

సిగ్నల్స్ అందకనే రేడియో పాఠాలు వినిపించడం లేదు



అన్ని పాఠశాలల్లో రేడియోలు ఉన్నా సిగ్నల్స్ అందక పోవడంతో పని చేయడం లేదు. గతంలో ఈ కార్యక్రమం బాగానే పని చేసినప్పటికీ సిగ్నల్స్ రాని కారణంగా రేడియోలు నిరుపయోగంగా మారాయి. ప్రభుత్వం చొరవ చూపితే విద్యార్థులకు మళ్లీ ఈ కార్యక్రమాలు వినిపించేందుకు చర్యలు తీసుకుంటాం.

- శివరాములు, ఎంఈవో

'ఉపాధి పనులు సమర్థవంతంగా నిర్వహించండి'

ఆలూరు: గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను సమర్థవంతంగా నిర్వహించాలని ఎంపీడీవో విజయభాస్కర్ సూచించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం వలసల నివారణ కోసం చేపడుతున్న ఈ పథకంలో పని అడిగిన వారందరికీ ఉపాధి చూపించాలని ప్రజలకు ఉపయోగపడే పనులు గుర్తించి చేయించాలన్నారు. ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా సిబ్బంది జాగ్రత్త వహించాలని సూచించారు. ఉపాధి పనుల్లో అక్రమాలు చోటు చేసుకుంటే చర్యలు తప్పవన్నారు. సమావేశంలో ఈవోఆర్డీ మంజుల, ఏపీవో చక్రవర్తి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో విజయభాస్కర్

'ప్రతి చిన్నారికి రూబెల్లా టీకా తప్పనిసరి'

ఆలూరు: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరికీ రూబెల్లా టీకా తప్పనిసరిగా వేయించాలని ఎంఈవో సునంద హెచ్‌ఎంలకు సూచించారు. శుక్రవారం తుంబళబీడు గ్రామంలోని ఎంపీయూపీ పాఠశాలను సందర్శించి రూబెల్లా టీకాను విద్యార్థులకు వేయించారు. ఈ వ్యాక్సిన్ వ్యాధి నిరోధక శక్తిని పెంచి ఎలాంటి సీజనల్ వ్యాధులు రాకుండా కాపాడుతుందన్నారు.



చిన్నారులకు రూబెల్లా టీకా వేస్తున్న ఎంఈవో సునంద

హాలహర్వి: మండలంలోని 15 ఏళ్లలోపు ఉన్న చిన్నారులకు రూబెల్లా టీకాలు తప్పనిసరిగా వేయించాలని వైద్యాధికారి రవి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ చిన్నారికి ఈ టీకాలు వేయించడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, చిన్నారులకు రోగాల నుంచి విముక్తి కలగాలంటే టీకాలను తప్పనిసరిగా వేయించాలని ఆయన సూచించారు.

సినిమా గైడ్

ఆదోని

సత్యం	: ఫిదా
శివం	: దర్శకుడు
రాజ్	: దండుపాళ్యం-2
రాజశ్రీ	: వాసుకి
ద్వారకా	: ఫిదా
ద్వారకాశ్రీ	: గౌతమనంద
మినీ ద్వారకా	: డీజే దువ్వాడ జగన్నాథం
సాయిబాబా	: నిన్నుకోరి
ప్రభాకర్	: బాహుబలి-2

ఆదోని రైతు బజార్‌లో కూరగాయల ధరలు (కిలో)

టమోటా రూ.46, వంకాయలు రూ.38, బెండకాయ రూ.24, పచ్చిమిరప రూ.40, కాకరకాయ రూ.26, బీరకాయలు రూ.26, క్యాలిఫ్లవర్ రూ.34, క్యాబేజీ రూ.16, క్యారెట్ రూ.60, దొండకాయ రూ.32, ఆలుగడ్డలు రూ.16, ఉల్లిగడ్డలు రూ.25, చౌళేకాయలు రూ.24, దోసకాయ రూ.20, సొరకాయ రూ.10, బీట్‌రూట్ రూ.32, బీన్స్ రూ.44, చిక్కుడుకాయలు రూ.38, ముల్లంగి రూ.22, నేతబీరకాయ రూ.16, దొండ మిరపకాయ రూ.56, అనపకాయ రూ.60, అల్లం రూ.28, గన్నిగడ్డ రూ.24.

కాలినడకన తుంగభద్రకు పాదయాత్ర

ఆలూరు: వర్షం బాగాపడి పాడిపంటలతో ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కోరుతూ మండలంలోని అంగస్కల్ గ్రామానికి చెందిన లింగే రామాంజి, వెంకటేష్, అర్జున్ కాలినడకతో గురువారం తుంగభద్రకు వెళ్లి పూజలు చేశారు. అక్కడి జలాన్ని గ్రామానికి తీసుకొచ్చి రామలింగేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేశారు. వారికి గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికి పూజల్లో పాల్గొన్నారు.



తుంగభద్ర జలాలు తెస్తున్న గ్రామస్థులు

బెల్టుషాపు నిర్వాహకుడి అరెస్టు

ఆలూరు: మండలంలోని మొలగవల్లి గ్రామానికి చెందిన బోయ చిన్నరెడ్డి నుంచి 83 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎక్సైజ్ సీఐ మాధవస్వామి శుక్రవారం తెలిపారు. గ్రామంలో బెల్టుషాపు నిర్వహిస్తూ గుంతకల్లు, కసాపురం నుంచి తెచ్చి గ్రామంలో అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ఫిర్యాదు రావడంతో దాడులు చేసి పట్టుకున్నామని తెలిపారు. బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్‌ఐలు రామాంజనేయులు, మంజుల, సిబ్బంది మాలవ్య, రామసుబ్బయ్య, సుధాకర్ పాల్గొన్నారు.



మద్యం సీసాలు, నిందితుడితో ఎక్సైజ్ సీఐ మాధవస్వామి

'దళారులను నమ్మి మోసపోవద్దు'

చిప్పగిరి: తహసీల్దార్ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు, రైతులు, విద్యార్థులు దళారులను నమ్మి మోసపోవద్దని తహసీల్దార్ బాలగణేశయ్య తెలిపారు. శుక్రవారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కార్యాలయానికి వచ్చే ప్రజలు, రైతులు పక్కా ఆధారాలతో నేరుగా తన వద్దకు వస్తే సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. దళారులకు డబ్బు ఇచ్చి మోసపోవద్దని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



బాలగణేశయ్య

'పంట నష్టపరిహారంపై విచారణ'

ఆలూరు: ప్రభుత్వం అందజేసిన పంట నష్టపరిహారం జాబితాలో తప్పులు దొర్లడంతో గ్రామస్థులు ప్రతి రోజు బ్యాంక్‌కు రావడంతో స్పందించిన ఆలూరు ఏపీజీబీ బ్యాంక్ మేనేజర్ లోకేష్ మండలంలోని మొళగవల్లిలో శుక్రవారం విచారణ చేపట్టారు. రైతుల పట్టాదారు పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డులు పరిశీలించారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పంట నష్టపరిహారం జాబితాలో పేరు ఉన్న వారికి డబ్బులు జమ అయ్యేలా చూస్తామని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేష్ పాల్గొన్నారు.

వైభవంగా వరలక్ష్మి వ్రత పూజలు


పూజలందుకుంటున్న గాయత్రీమాత


గాయత్రీ ఆలయంలో వరలక్ష్మి వ్రత పూజల్లో పాల్గొన్న మహిళలు

ఆస్పరి: రామతీర్థ క్షేత్రంలో వెలసిన గాయత్రీ మాత ఆలయంలో శ్రావణ మాస శుక్రవారం వరలక్ష్మి వ్రత పూజలు వైభవంగా నిర్వహించారు. ఆశ్రమ గురువు రాఘవేంద్ర స్వామి, శివారెడ్డి ఆధ్వర్యంలో మహిళలు, భక్తులు ఆలయంలో ఈ పూజలు నిర్వహించారు. వరలక్ష్మి వ్రత పూజలు, హోమాలు, పూర్ణాహుతి, గంగపూజ, కుంకుమార్చన, అన్నదానం చేశారు. ఆస్పరి, చిరుమాన్‌దొడ్డి, ఆదోని, పత్తికొండ, హాలిగేర నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి సేవలో పునీతులయ్యారు. కార్యక్రమంలో శంకరబండ గ్రామ నాయకులు పురుశోత్తమరెడ్డి, ముత్యాలరెడ్డి, రామచంద్రప్ప పాల్గొన్నారు.

హాలహర్వి: మండలంలోని అన్ని గ్రామాల్లో శ్రావణ శుక్రవారం పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. లక్ష్మీదేవి విగ్రహాలకు వస్త్రాల అలంకరణతో పాటు పూలతో ముస్తాబు చేశారు. ఇరుగుపొరుగు మహిళలను పూజా కార్యక్రమానికి ఆహ్వానించి పూజలు ఘనంగా నిర్వహించారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి చెందాలి

రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు రాచోటి సుబ్బయ్య



కుట్టుమిషన్లను అందజేస్తున్న రోటరీక్లబ్ సభ్యులు

ఆదోని(అగ్రికల్చర్): మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు రాచోటి సుబ్బయ్య అన్నారు. శుక్రవారం స్థానిక 18వ వార్డులోని పురపాలక ప్రాథమిక పాఠశాలలో మహిళలకు కుట్టుమిషన్లు, పాఠశాలకు తాగునీటి పంప్‌ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు కుట్టు శిక్షణతో కుటుంబానికి చేదోడువాదోడుగా నిలవాలని అన్నారు. పురుషులకు ధీటుగా రాణించాలని సూచించారు. మహాయోగి లక్ష్మమ్మవ్వ టైలరింగ్ కేంద్రంలో శిక్షణ పొందిన ఏడుగు రు మహిళలకు రూ. 42 వేలు విలువ చేసే కుట్టు మిషన్లను వారికి అందజేశారు. అదే విధంగా ఏడుగురు పేద విద్యార్థులకు చెవిటి మిషన్లు, పాఠశాలకు బోరు వేయించి పంప్ ను బిగించి తాగునీటి పథకాన్ని ప్రారంభించారు. సమాజ సేవలో రోటరీ క్లబ్ ఎల్లప్పుడు ముందుంటుందన్నారు. కార్యక్రమంలో దాతలు న్యాయవాది గిరిధర్, విశ్వనాథ్‌రెడ్డి, సోమయాజులు, రోటరీ క్లబ్ నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఇల్లూరి శేషయ్య, భరత్ కుమార్ పీషా, ప్రధానోపాధ్యాయుడు సుజాత, ఝాన్సీ పాల్గొన్నారు.

'ఉపాధి బకాయిలు చెల్లించాలి'

ఆలూరు: మండలంలోని అరికెర గ్రామంలో పెండింగ్‌లో ఉన్న ఉపాధి బకాయిలు తక్షణమే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద శుక్రవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు హనుమంతు, నారాయణ స్వామి మాట్లాడుతూ గతంలో పని చేసిన ఎంపీడీవో బదిలీ అవ్వడంతో పిన్ నంబర్‌లేక బిల్లులు రావడం లేదని ఏపీవో సమాధానం చెబుతున్నారన్నారు. తక్షణమే ఉపాధి కూలీలకు వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే పనిదినాలు పెంచాలని, పోస్టల్ ద్వారా ఉపాధి డబ్బులు చెల్లించి, గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.


ఆందోళన చేస్తున్న సీపీఎం నాయకులు

'తల్లిపాలు బిడ్డకు అమృతం'


బాలింతలకు అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ నీలమ్మ

ఆదోని(అగ్రికల్చర్): తల్లిపాలే బిడ్డకు అమృతం లాంటిదని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నీలమ్మ అన్నారు. శుక్రవారం స్థానిక స్వీపర్స్ కాలనీలోని సెంటర్ నెం.77లో తల్లిపాల వారోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన వెంటనే బిడ్డకు తల్లిపాలు పట్టిస్తే రోగనిరోధక శక్తిని పెరుగుతుందన్నారు. తల్లిపాలకంటే మించిన బలవర్ధక ఆహారం మరొకటి లేదని అన్నారు. తల్లిపాల ఆవస్యతకను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు. ప్రభుత్వం బాలింతలకు, పిల్లలకు అందిస్తున్న అమృతహస్తం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కేంద్రంలోని బాలింతలు, గర్భిణులు, కిశోర బాలికలు, అంగన్‌వాడీ కార్యకర్త శాంతిలీలా పాల్గొన్నారు.

'జగన్ మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరు'

ఆలూరు: వైసీపీ అధినేత వైఎస్ జగన్ చెబుతున్న మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ శుక్రవారం అన్నారు. నంద్యాల వేదికగా జగన్ మరోసారి తన క్రిమినల్ మనస్తత్వాన్ని వెల్లగక్కారని, సీఎంను నడిరోడ్డుపై కాల్చినా తప్పులేదని నేరపూరిత ప్రకటన చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేసే విధంగా ఉందన్నారు. దీన్నిబట్టి జగన్ ఫ్యాక్షన్ మనస్తత్వం బట్టబయలైందని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే సీఎం స్థాయి నాయకుడినే కాల్చేస్తానని చెప్పడం ప్రజలు గమనించాలని కోరారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత చంద్రబాబునాయుడుకే దక్కిందన్నారు. వైఎస్ జగన్ తన తండ్రి అధికారాన్ని అడ్డు పెట్టుకొని కోట్లాది రూపాయలు అక్రమంగా సంపాదించుకున్నారని ఆరోపించారు. అభివృద్ధికి, అవినీతికి మధ్య జరుగుతు న్న ఎన్నికల్లో ప్రజలు టీడీపీకే పట్టంగడతారని స్పష్టం చేశారు. ఇక శిల్పాచక్రపాణిరెడ్డి సభలో మాట్లాడిన తీరు స్త్రీజాతిని అవమానించేలా ఉం దని అన్నారు. తక్షణమే శిల్పా మోహన్‌రెడ్డి మహిళా లోకానికి క్షమాపన చెప్పాలని డిమాండ్ చేశారు.

'అర్బన్ హెల్త్ సెంటర్‌లో అధునాతన వైద్య సేవలు'

ఆదోని(అగ్రికల్చర్): పట్టణంలోని అర్బన్ హెల్త్ సెంటర్లలో అధునాతన వైద్య సేవలు అందిస్తున్నట్లు అపోలో సంస్థల జిల్లా ఇన్‌చార్జి ఉమర్ ఫారూక్ అన్నారు. శుక్రవారం అరుంజ్యోతి నగర్‌లోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో ఆ ప్రాంత వాసులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని అరుంజ్యోతి నగర్, హనుమాన్‌నగర్, ఇందిరానగర్, శంకర్‌నగర్ ప్రాంతంలోని అర్బన్ హెల్త్ సెంటర్ల నిర్వహణ బాధ్యతను ప్రభుత్వం అపోలో సంస్థలకు అప్పజెప్పిందన్నారు. 29 రకాల పరీక్షలను ఖరీదైన మందులతో ప్రతి రోజు ఉదయం 8 నుంచి రాత్రి 8 గంటల వరకు అన్ని వ్యాధులకు సంబంధించిన ప్రముఖ డాక్టర్లు, నర్సులు అందుబాటులో ఉండి వైద్య సేవలను అందిస్తారని తెలిపారు. అర్బన్ హెల్త్ సెంటర్లను ఎలక్ట్రానిక్ అర్బన్ హెల్త్ సెంటర్లుగా మార్పు చేసినట్లు తెలిపారు.

కార్యక్రమంలో ఆ వార్డు నాయకులు మారె న్న, శంకర్‌నగర్ రాము, అమర్ ప్రకాష్, కమ్యూనిటీ ఆర్గనైజర్లు మల్లికార్జున, లక్ష్మన్న, నాగరాజు, భువనేశ్వరి పాల్గొన్నారు.

'కాలువల్లో పూడిక తొలగించాలి'

హాలహర్వి: మండలంలోని చింతకుంట, గూళ్యం, విరూపాపురం గ్రామ కాలువల్లో పేరుకుపోయిన పూడికను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. కాలువల్లో మురుగు నిల్వ ఉండడంతో దుర్వాసన వెదజల్లుతోందని గ్రామస్థులు వాపోతున్నారు. వెంటనే పంచాయతీ అధికారులు స్పందించి డ్రైనేజీ కాల్వలను శుభ్రం చేయించేలా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.


చింతకుంటలో పూడికతో నిండిన కాలువ

'మోకా రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలి'

హాలహర్వి: మండలంలోని క్షత్రగుడి-మోకా రోడ్డు పనులను వేగవంతం చేయాలని బళ్లారి, ఆదోని, కర్నూలు వైపు వెళ్లే ప్రయాణికులు కోరుతున్నారు. పనుల్లో వేగవంతం లేకపోవడం వల్ల ఎక్కడికక్కడే పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయని, వర్షం వస్తే రవాణా సౌకర్యానికి అంతరాయం ఏర్పడుతుందని, వాహనాలు నిలిచిపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ రోడ్డుకు రూ. 5.60 కోట్లు మంజూరయ్యాయి. నాలుగు నెలల కిందట పనులు ప్రారంభించారు. కాంట్రాక్టర్లు పనుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా పూర్తి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

నష్టపరిహారం రైతుల ఖాతాల్లోకి

ఏడీఏ చెంగల్‌రాయుడు



ఆదోని(అగ్రికల్చర్): గత ఏడాది వర్షాభావ పరిస్థితులతో పంటలు నష్టపోయిన రైతులకు మంజూరైన పరిహారాన్ని వారి ఖాతాల్లోకి త్వరలో జమ చేస్తామని ఏడీఏ చెంగల్‌రాయుడు అన్నారు.

ప్ర: రైతులకు పంట నష్టపరిహార పత్రాలు అందించి చేతులు దులుపుకున్నారన్న విమర్శలు వస్తున్నాయి.

జ: అలాంటిదేమిలేదు. రైతుల ఖాతాల్లోకి జమ చేసేందుకు ట్రెజరీలకు పంపాం.

ప్ర: రైతులకు ఎప్పటిలోగా అందుతుంది?

జ: రైతుల ఖాతాల్లో 15 రోజుల్లోగా జమ చేస్తాం.

ప్ర: పంట నష్టపోయిన చాలా మందికి పరిహార జాబితాలో మంజూరు కాలేదు?

జ: గ్రామాల్లో పంట నష్టపోయిన రైతుల వివరాలను అందించాలని ప్రచారం చేశాం. ఆ సమయంలో కొందరు తమకు వివరాలు అందచేయకపోవడం వల్లే మం జూరు కాలేదు.

ప్ర: ఇప్పటి వరకు ఎంత మంది రైతులు ఫిర్యాదులు చేశారు?

జ: జిల్లా అధికారుల నుంచి తమకు ఎలాంటి ఆదేశాలు రాలేకపోవడంతో రైతుల నుంచి ఫిర్యాదులు తీసుకోలేదు.

ప్ర: రెండో విడత జాబితా విడుదల చేస్తారా?

జ: రెండో విడత పంట నష్టపరిహారం విడుదల చేసే అవకాశం లేదు.

అటకెక్కిన ఆకాశవాణి

- వినిపించరు.. నేర్పించరు
- పాఠశాలల్లో మూగబోయిన రేడియోలు
- బీరువాలకే పరిమితమైన రేడియోలు



ప్రభుత్వ పాఠశాలలో అటకెక్కిన నిరుపయోగంగా ఉన్న రేడియో

ఆదోని(అగ్రికల్చర్): ఆలోచన ఎంత గొప్పదైనా ఆచరణ సరిగా లేకుంటే ఫలితం ఎండమావి అవుతుంది. అలాగే పథకం ఎంత ఉన్నతమైనదైనా అమలు సక్రమంగా జరగకుంటే ఫలితం శూన్యమే. పాఠశాలలో పిల్లలకు ఆకాశవాణిలో పాఠాలు కలగానే మిగిలిపోయాయి. చాలా పాఠశాలల్లో రేడియో అటకెక్కిపోయాయి. ఆకాశవాణి సిగ్నల్స్ అందక, కొన్ని చిన్న మరమ్మతు చేయక మరికొన్ని నిరుపయోగంగా మారాయి.

ఆదోని నియోజకవర్గంలో 141 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. ఐదేళ్ల క్రితం పాఠశాల విద్యార్థులకు గునాత్మకత సాధించేందుకు వారికి రేడియో కార్యక్రమాల ద్వారా పాఠాలను బోధించాలనే ఉద్దేశ్యంతో సర్వశిక్ష అభియాన్ విద్యార్థుల కోసం 'విందాం.. నేర్చుకుందాం' పేరిట కార్యక్రమాలను ప్రారంభించారు. ఆ విద్యా సంవత్సరం ఆరంభం నుంచి మార్చి వరకు ప్రతి పాఠశాలల్లోనూ సోమవారం నుంచి గురువారం వరకు విద్యార్థుల కోసం రేడియో పాఠాలు, నీతి కథలు బోధించాలి. ఉపాధ్యాయులతో చర్చలు నిర్వహించాలి. పిల్లలకు పాఠాలు, బుర్రకథలు, నాటిక, హాస్యకథలు, అభివృద్ధి కథలు నేర్పాలి. రేడియో పాఠాలు వింటున్నప్పుడు విద్యార్థుల చేత ఉపాధ్యాయులు అందులోని ప్రధాన అంశాలను నమోదు చేయించాలి. వాటిపై విద్యార్థుల్లో చర్చలు చర్చించుకునేలా చూడా లి. దానివల్ల నీతిని గ్రహిస్తారు. వారిలో గ్రహణ శక్తి అలవాటు పడుతుంది. సృజనాత్మకత పెరుగుతుంది. ఇవేవి అమలు కాక రేడియోలు కేవలం అటకకే పరిమితమయ్యాయి. ఉపాధ్యాయులు మాత్రం గతంలో రేడియోల ద్వారా విద్యార్థులకు రోజు ఉదయం 11.45 నుంచి 12.15 వరకు కార్యక్రమాలు వినిపించేవాళ్లమని, అయితే సిగ్నల్స్ అందక ఈ ఏడాది ఆరంభం నుంచి విద్యార్థులకు వినిపించడం లేదన్నారు. వాటితో పాటు ఏఏ పాఠాలు ఏఏ రోజు రేడియోలో వస్తాయో, ఏ తరగతికి ఏ పాఠాలు బోధిస్తారో ప్రభుత్వం పాఠశాలల్లో ప్రారంభమయ్యే సమయానికి పుస్తకం ఇచ్చేవారు. అయితే ఈ ఏడాది పుస్తకాన్ని కూడా అందించలేదు కదా.. సిగ్నల్స్ కూడా సక్రమంగా అందడంలేదని చెబుతున్నారు.

సిగ్నల్స్ అందకనే రేడియో పాఠాలు వినిపించడం లేదు

అన్ని పాఠశాలల్లో రేడియోలు ఉన్నా సిగ్నల్స్ అందక పోవడంతో పని చేయడం లేదు.



గతంలో ఈ కార్యక్రమం బాగానే పని చేసినప్పటికీ సిగ్నల్స్ రాని కారణంగా రేడియోలు నిరుపయోగంగా మారాయి. ప్రభుత్వం చొరవ చూపితే విద్యార్థులకు మళ్లీ ఈ కార్యక్రమాలు వినిపించేందుకు చర్యలు తీసుకుంటాం.

- శివరాములు, ఎంఈవో

'ఉపాధి పనులు సమర్ధవంతంగా నిర్వహించండి'



మాట్లాడుతున్న ఎంపీడీవో విజయభాస్కర్

ఆలూరు: గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను సమర్థవంతంగా నిర్వహించాలని ఎంపీడీవో విజయభాస్కర్ సూచించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం వలసల నివారణ కోసం చేపడుతున్న ఈ పథకంలో పని అడిగిన వారందరికీ ఉపాధి చూపించాలని ప్రజలకు ఉపయోగపడే పనులు గుర్తించి చేయించాలన్నారు. ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా సిబ్బంది జాగ్రత్త వహించాలని సూచించారు. ఉపాధి పనుల్లో అక్రమాలు చోటు చేసుకుంటే చర్యలు తప్పవన్నారు. సమావేశంలో ఈవోఆర్డీ మంజుల, ఏపీవో చక్రవర్తి పాల్గొన్నారు.

'ప్రతి చిన్నారికి రూబెల్లా టీకా తప్పనిసరి'



చిన్నారులకు రూబెల్లా టీకా వేస్తున్న ఎంఈవో సునంద

ఆలూరు: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరికీ రూబెల్లా టీకా తప్పనిసరిగా వేయించాలని ఎంఈవో సునంద హెచ్‌ఎంలకు సూచించారు. శుక్రవారం తుంబళబీడు గ్రామంలోని ఎంపీయూపీ పాఠశాలను సందర్శించి రూబెల్లా టీకాను విద్యార్థులకు వేయించారు. ఈ వ్యాక్సిన్ వ్యాధి నిరోధక శక్తిని పెంచి ఎలాంటి సీజనల్ వ్యాధులు రాకుండా కాపాడుతుందన్నారు.

హాలహర్వి: మండలంలోని 15 ఏళ్లలోపు ఉన్న చిన్నారులకు రూబెల్లా టీకాలు తప్పనిసరిగా వేయించాలని వైద్యాధికారి రవి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ చిన్నారికి ఈ టీకాలు వేయించడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, చిన్నారులకు రోగాల నుంచి విముక్తి కలగాలంటే టీకాలను తప్పనిసరిగా వేయించాలని ఆయన సూచించారు.

కాలినడకన తుంగభద్రకు పాదయాత్ర



తుంగభద్ర జలాలు తెస్తున్న గ్రామస్థులు

ఆలూరు: వర్షం బాగాపడి పాడిపంటలతో ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కోరుతూ మండలంలోని అంగస్కల్ గ్రామానికి చెందిన లిందే రామాంజి, వెంకటేష్, అర్జున్ కాలినడకతో గురువారం తుంగభద్రకు వెళ్లి పూజలు చేశారు. అక్కడి జలాన్ని గ్రామానికి తీసుకొచ్చి రామలింగేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేశారు. వారికి గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికి పూజల్లో పాల్గొన్నారు.

'దళారులను నమ్మి మోసపోవద్దు'



బాలగణేశయ్య

చిప్పగిరి: తహసీల్దార్ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు, రైతులు, విద్యార్థులు దళారులను నమ్మి మోసపోవద్దని తహసీల్దార్ బాలగణేశయ్య తెలిపారు. శుక్రవారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కార్యాలయానికి వచ్చే ప్రజలు, రైతులు పక్కా ఆధారాలతో నేరుగా తన వద్దకు వస్తే సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. దళారులకు డబ్బు ఇచ్చి మోసపోవద్దని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

బెల్టుషాపు నిర్వాహకుడి అరెస్టు



మద్యం సీసాలు, నిందితుడితో ఎక్సైజ్ సీఐ మాధవస్వామి

ఆలూరు: మండలంలోని మొళగవల్లి గ్రామానికి చెందిన బోయ చిన్నరెడ్డి నుంచి 83 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎక్సైజ్ సీఐ మాధవస్వామి శుక్రవారం తెలిపారు. గ్రామంలో బెల్టుషాపు నిర్వహిస్తూ గుంతకల్లు, కసాపురం నుంచి తెచ్చి గ్రామంలో అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ఫిర్యాదు రావడంతో దాడులు చేసి పట్టుకున్నామని తెలిపారు. బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్‌ఐలు రామాంజనేయులు, మంజుల, సిబ్బంది మాలవ్య, రామసుబ్బయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

సినిమా గైడ్

ఆదోని

సత్యం	: ఫిదా
శివం	: దర్శకుడు
రాజ్	: దండుపాళ్యం-2
రాజశ్రీ	: వాసుకి
ద్వారకా	: ఫిదా
ద్వారకాశ్రీ	: గౌతమనంద
మినీ ద్వారకా	: డీజే దువ్వాడ జగన్నాథం
సాయిబాబా	: నిన్నుకోరి
ప్రభాకర్	: బాహుబలి-2

ఆదోని రైతు బజార్‌లో కూరగాయల ధరలు (కిలో)

టమోటా రూ.46, వంకాయలు రూ.38, బెండకాయ రూ.24, పచ్చిమిరప రూ.40, కాకరకాయ రూ.26, బీరకాయలు రూ.26, క్లాలిఫ్లవర్ రూ.34, క్యాబేజీ రూ.16, క్యారెట్ రూ.60, దొండకాయ రూ.32, ఆలుగడ్డలు రూ.16, ఉల్లిగడ్డలు రూ.25, చౌళేకాయలు రూ.24, దోసకాయ రూ.20, సోరకాయ రూ.10, బీట్‌రూట్ రూ.32, బీన్స్ రూ.44, చిక్కుడుకాయలు రూ.38, ముల్లంగి రూ.22, నేతబీరకాయ రూ.16, దొండ మిరపకాయ రూ.56, అనపకాయ రూ.60, అల్లం రూ.28, గన్సిగడ్డ రూ.24.

శ్రీశైలం । శ్రీశైలంప్రాజెక్టు

శ్రీశైలంలో నేటి పూజలు

● **స్వామివారి ఆలయం:** శనివారం ఉదయం 3.00గంటలకు మంగళవాయిద్యాలు, 3.15గంటలకు సుప్రభాతసేవ, 3.30గంటలకు గోపూజ, కాలపూజ, 4గంటలకు మహామంగళహారతి, 4.30గంటల నుంచి స్వామివారి దర్శనాలు ఉంటాయి.

● **అమ్మవారి ఆలయం:** ఉదయం 4.40గంటలకు మహామంగళహారతి 5గంటల నుంచి అమ్మవారి దర్శనాలు జరుగుతాయి. రాత్రి 7గంటలకు ఆలయ ప్రాంగణంలో వెండి పల్లకీసేవ నిర్వహిస్తారు.

- శ్రీశైలం

'ఎంఆర్ వ్యాక్సిన్లను తప్పనిసరిగా వేయించుకోవాలి'

ఆత్మకూరు: చిన్నారుల్లో మీజిల్స్(తట్టు), రుబెల్లా వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తగా ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఎంఆర్ వ్యాక్సిన్లను చిన్నారులకు తప్పనిసరిగా వేయించాలని కొట్టాల చెరువు ప్రాథమిక వైద్య కేంద్రం వైద్యాధికారి మోతిలాల్‌నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 నెలల నుంచి 15ఏళ్లలోపు పిల్లలకు మీజిల్స్(తట్టు), రుబెల్లా వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని అన్నారు. వీటిని నివారించేందుకు పిల్లలకు ముందస్తుగా వ్యాక్సిన్లను వేయిస్తున్నట్లు తెలిపారు. ఒక వ్యాక్సిన్‌తో రెండు రకాల వ్యాధులను రాకుండా జాగ్రత్తపడవచ్చునని వివరించారు. కాగా మీజిల్స్, రుబెల్లా వ్యాధుల నుంచి నుంచి పిల్లల్ని సంరక్షించాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం ఉచితంగా ఎంఆర్ వ్యాక్సిన్లను వేయిస్తున్నట్లు తెలిపారు. కాగా తమ పీహెచ్‌సీ పరిధిలో 10వేల మంది చిన్నారులకు వ్యాక్సిన్లు వేయాల్సి వుండగా 3 వేల మందికి వ్యాక్సిన్లు వేయడం పూర్తయినట్లు వివరించారు. ఆయా గ్రామాల్లోని అన్ని పాఠశాలల్లోని విద్యార్థులతో పాటు గ్రామంలోని చిన్నారులందరికి ఎంఆర్ వ్యాక్సిన్లను వేయించే చర్యలు తీసుకోన్నట్లు వెల్లడించారు.

కొత్తపల్లి: తట్టు, రుబెల్లా వ్యాధుల నివారణ కోసం 9 నుంచి 15ఏళ్ల చిన్నారులకు 1 నుంచి పంపిణీ చేస్తున్న ఎంఆర్ వ్యాక్సిన్ల పంపిణీ శుక్రవారం కూడా కొనసాగింది. ఈ సందర్భంగా కొత్తపల్లి ప్రాథమిక వైద్య కేంద్రం సీహెచ్‌వో బాలకృష్ణ మాట్లాడుతూ 6117 మందికి ఎంఆర్ వ్యాక్సిన్లు వేయాల్సి ఉండగా శుక్రవారం నాటికి 2913 మందికి వ్యాక్సిన్లు వేసినట్లు చెప్పారు. మిగిలిన వారికి కూడా 15లోగా పంపిణీ చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఎంఈవో శ్రీరాములు, పీహెచ్ఎన్ మణిమంజుల, సూపర్‌వైజర్ దానమ్మ ఉన్నారు.

శ్రీశైలం వాసులందరినీ అర్హులుగా గుర్తించాలి: సీపీఎం

శ్రీశైలంప్రాజెక్టు: ఆధార్, రేషన్‌కార్డు, ఓటర్‌కార్డుతో సంబంధం లేకుండా శ్రీశైలంలో నివసిస్తున్న ప్రతి ఒక్కరూ సున్నిపెంటలో గృహనిర్మాణ పథకానికి అర్హులుగా గుర్తించి ఇల్లు మంజూరు చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు రాజశేఖర్ డిమాండ్ చేశారు. శుక్రవారం శ్రీశైల వాసులకు సున్నిపెంటలోని బీసీ స్కూల్ ఎదురుగా కేటాయించిన ఇళ్ల స్థలాలను సీపీఎం మండల కార్యదర్శి నాగస్వైదయ్య, డివిజన్ కమిటీ సభ్యులు చిన్నమారెన్నలతో కలిసి పరిశీలించారు. అనంతరం రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి 3సెంట్ల స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. కాలనీలో అన్ని సౌకర్యాలు తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ, రోడ్లు, తదితర మౌళిక సౌకర్యాలు కల్పించిన తరవాతనే శ్రీశైలం నుంచి సున్నిపెంటకు తరలించాలని సూచించారు. శ్రీశైలం నుంచి సున్నిపెంటకు ఉచిత బస్సు రవాణా సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. సత్రాలలో పనిచేస్తున్న కుటుంబాలకు కూడా సున్నిపెంటలో ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.

'జాగ్రత్తలతోనే అగ్నిప్రమాదాల నివారణ'

ఆత్మకూరు: జాగ్రత్తలు పాటించినప్పుడే అగ్నిప్రమాదాలను నివారించవచ్చునని ఆత్మకూరు అగ్నిమాపక కేంద్రం అధికారి జీఎండి.షరీఫ్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు, ఛైర్మన్ శివపురం నూర్‌మహ్మద్‌తో, మున్సిపల్ సిబ్బందికి అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏవైనా అగ్ని ప్రమాదాల్లో చిక్కుకున్నప్పుడు నేలపై పాకుతూ బయటపడాలని సూచించారు. ప్రమాదాలు జరిగిన వెంటనే ఆందోళనకు గురికాకుండా అప్రమత్తంగా బయటపడాలని చెప్పారు. ప్రత్యేకించి ఇళ్లలో గ్యాస్‌లీకేజీ సంఘటనలో చోటుచేసుకుంటే భయాందోళనకు గురయ్యే ఇబ్బందులు పడవద్దని పేర్కొన్నారు. మంటలను నియంత్రించేందుకు అనేక మార్గాలు ఉన్నాయని వాటి గురించి తెలుసుకోవాలని తెలిపారు. ప్రత్యేకించి ఇళ్లలో బాణాసంచా, ప్రేలుడు సామగ్రి ఉంచరాదన్నారు. కాగా ఇళ్లల్లో, కార్యాలయాల్లో విద్యుత్‌తీగలను నాణ్యమైనవి ఉపయోగించాలని అన్నారు. ఇదిలావుంటే కాలిన గాయాలపై నీరు చల్లడం తదితర చర్యలకు పాల్పడకుండా వైద్యులను సంప్రదించాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్రం సిబ్బంది బాలహుసేనయ్య, జమాలుద్దీన్, లింగమూర్తి, రమేష్, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.



అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న అర్చకులు

ఘనంగా వరలక్ష్మీవ్రతం

ఆత్మకూరు: శ్రావణమాసంలో నిర్వహించే వరలక్ష్మీ వ్రత మహోత్సవం ఆత్మకూరు ప్రాంతంలో వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని అమ్మవారిశాల, చౌడేశ్వరిదేవి ఆలయంలో జంబులాపరమేశ్వరి ఆలయం, అంబాభవానీ ఆలయం, వెంకటేశ్వర స్వామిఆలయం, శివాలయం, మార్కండేయ స్వామి ఆలయం తదితర ఆలయాలకు మహిళలు విశేష సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే సామూహిక కుంకుమార్చనలను శాస్త్రోక్తంగా చేపట్టారు. ఈ వేడుకను పురస్కరించుకుని ఆయా ఆలయాల్లోని అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణతో తీర్చిదిద్దారు. వరలక్ష్మీవ్రతం సందర్భంగా శుక్రవారం పట్టణంలోని అన్ని ఆలయాలు భక్తులతో శోభిల్లాయి.

శ్రీశైలంప్రాజెక్టు: సున్నిపెంట పట్టణంలో శ్రావణమాసం రెండో శుక్రవారంను పురస్కరించుకొని పలువురు భక్తులు వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించుకున్నారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలోని కన్యకాపరమేశ్వరి దేవాలయం, పోలేరమ్మ దేవాలయం, నీలంపాటి లక్ష్మీఅమ్మవారి దేవాలయం, నూకాలమ్మ, అంకాలమ్మ దేవాలయాల్లో పలువురు భక్తులు వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.



కన్యకాపరమేశ్వరి దేవాలయంలో సాయంత్రం కుంకుమార్చన, భజనలు, పల్లకీసేవ నిర్వహించుకున్నారు. ఆయా దేవాలయాలకు పెద్దసంఖ్యలో భక్తులు తరలివెళ్లి పూజలు నిర్వహించుకున్నారు.

అమ్మవారి సన్నిధిలో...

కొత్తపల్లి: చదువులమ్మ సన్నిదిలో శ్రావణ మాసం రెండో శుక్రవారం పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు చంద్రశేఖర శర్మ, చక్రపాణిశర్మలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరలక్ష్మీవ్రత క్రతువు ఘనంగా జరిగింది. శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అలాగే మహిళలు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చి ఆలయంలో ఏర్పాటు చేసిన వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్నారు. అంతేకాకుండా 33 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం కూడా చేయించారు. శుక్రవారం ఒక్కరోజే కొలనుభారతమ్మకు అర్చనలు, అక్షరభ్యాసం ద్వారా రూ.6500 ఆదాయం సమకూరినట్లు అర్చకులు పేర్కొన్నారు.

'సీఎంను విమర్శించే స్థాయి శిల్పాకు లేదు'

వెలుగోడు: సీఎం చంద్రబాబునాయుడుని విమర్శించే స్థాయి శిల్పా చక్రపాణిరెడ్డికి లేదని వెలుగోడు టీడీపీ నాయకులు హిదాయత్‌అలీఖాన్, అమీర్‌హంజా, పీట్ల శ్రీనివాసులు, శివశంకర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా స్థానిక టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డి సీఎం చంద్రబాబు దురుసు వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. టీడీపీలో ప్రాధాన్యం ఇవ్వకపోవడం వల్లే పార్టీ మారినట్లు చెప్పడంలో ఎలాంటి వాస్తవం లేదని వివరించారు. రెండు సార్లు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించడమే కాకుండా జిల్లా అధ్యక్ష పదవిని, 2014 ఎన్నికల్లో అసెంబ్లీ టిక్కెట్ కేటాయించినట్లు చెప్పారు. ఇంతకంటే రాజకీయ నాయకులకు గుర్తింపు ఏం ఉంటుందని పేర్కొన్నారు. పార్టీ మారినప్పటికీ శ్రీశైల నియోజకవర్గంలో టీడీపీ శ్రేణులందరు పార్టీని వీడకుండా ఉన్నారంటే టీడీపీ పవర్ ఏంటో ఎమ్మెల్సీ శిల్పా తెలుసుకోవాలని అన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డితో పోటీపడలేక పార్టీ మరారన్నారు.



మాట్లాడుతున్న వెలుగోడు మండల నాయకులు

త్వరలో జైలుకు వెళ్లే జగన్‌కు చంద్రబాబు విమర్శించే అర్హత లేదని స్పష్టం చేశారు. నంద్యాల ఉప ఎన్నికల్లో ఓటర్లు వైసీపీకి గుణపాఠం చెప్పి టీడీపీకి పట్టం కట్టడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నాయకులు దూపం నాగరాజు, ఆసార్ వజీ ద్, మజీద్‌ఖాన్, కలిముల్లా, గౌండ రఫీక్, వాసం పుల్లయ్య, టాప్‌అయ్యాబ్, జనార్దన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



అమ్మవారి నామసంకీర్తనలో భజనబృందం

అమ్మవారి నామ సంకీర్తన ప్రారంభం

శ్రీశైలం: శ్రీశైలక్షేత్రంలో శ్రావణమాసోత్సవాలను పురస్కరించుకుని దేవస్థానం శుక్రవారం నుంచి అమ్మవారి నామ సప్తాహభజన సంకీర్తన కార్యక్రమాన్ని ప్రారంభించింది. శివదీక్ష శిబిరాల్లో నటరాజ కళామందిరంలో ఏర్పాటు చేశారు. వారం రోజులపాటు జరుగుతాయి. ఈ భజనబృందం రాత్రింబవళ్లు నిరంతరాయంగా జయ భ్రమరాంబ - జయ జగదాంబ - జయరాజేశ్వరి - జయ త్రిపురసుందరి అనే నామాలతో అఖండ సప్తాహభజన చేస్తారు. ఏటా శ్రావణమాసోత్సవాల సందర్భంగా గుంటూరు జిల్లా చుండూరు మండలం, మోదుకూరు గ్రామానికి చెందిన మారుతి భజన మండలి వారు అమ్మవారి నామసంకీర్తన నిర్వహిస్తున్నారు.

అవయవదానం చేసిన మృతుడి కుటుంబానికి సన్మానం

ఆత్మకూరు: అవయవదానం చేసి పలువురు ప్రాణాలను కాపాడినందుకు మృతుని కుటుంబ సభ్యులను తెలంగాణ ప్రభుత్వంతో పాటు జీవన్‌దాన్ సంస్థ వారు ఘనంగా సత్కరించారు. ఆత్మకూరులోని వెంగళరెడ్డినగర్‌కు చెందిన పుల్లయ్య బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతూ.. 2016 అక్టోబరు 26న మృతిచెందారు. కుటుంబ సభ్యుల అంగీకారం మేరకు మృతుడి అవయవాలను జీవన్‌దాన్ సంస్థ ద్వారా దానం చేశారు. ఈ దాతృత్వాన్ని గుర్తించిన తెలంగాణ సర్కార్, జీవన్‌దాన్ సంస్థ ఈ నెల 3న హైదాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన సభలో తెలంగాణ వైద్యఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి, డీజీపీ అనురాగ్‌శర్మలు మృతుడి భార్య బోయరాధ, కుమార్తె, కుమారుడు సాయికీర్తి, సాయికిరణ్‌ను సన్మానించారు.



మృతుడి కుటుంబాన్ని అభినందిస్తున్న మంత్రి జూపల్లి

'సన్మాన సభకు తరలిరండి'

పాములపాడు: నంద్యాలలోని రామకృష్ణ డిగ్రీ కళాశాలలో శనివారం వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ బీటీ నాయుడుకు జరిగే సన్మాన కార్యక్రమానికి తరలిరావాలని ఆ సంఘం తాలుకా అధ్యక్షులు నాగేశ్వరరావు శుక్రవారం తెలిపారు. మండలంలోని వాల్మీకులు అధిక సంఖ్యలో సభకు హాజరు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వాల్మీకి ఫెడరేషన్ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. అలాగే జిల్లా ఇన్‌చార్జి మంత్రి కాల్వ శ్రీనివాసులును కూడా సత్కరించనున్నట్లు చెప్పారు.

ఇంత చోద్యమా?

- డ్రైనేజీ పనుల్లో అధికారుల నిర్వాకం
- కాల్వల్లో పూడిక తొలగించారు... సైడ్‌వాల్స్ మరిచారు



కేజీ రోడ్డు పక్కనే పూడికతీత పనులు చేయిస్తున్న దృశ్యం(ఫైల్)

ఆత్మకూరు: ఆత్మకూరు మున్సిపాలిటీ అధికారుల అనాలోచిత నిర్ణయాలు ప్రజలకు శాపంగా మారాయి. ప్రస్తుతం పట్టణంలోని కర్నూరు- గుంటూరు ప్రధాన రహదారి పక్కన చేపట్టిన డ్రైనేజీ విస్తరణ పనుల్లో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఆత్మకూరులోని ఆర్టీసీ బస్టాండ్, ఆర్టీసీ బస్టాండ్ వెనక భాగాన ఉన్న పలు కాలనీల్లో చిన్నపాటి వర్షానికే నీరు ఎక్కడికక్కడే నిలిచిపోతోంది. ఈ సమస్యను తీర్చేందుకు కర్నూలు- గుంటూరు రహదారి పక్కనే ఉన్న ప్రధాన డ్రైనేజీ కాల్వలో పూడికతీత, విస్తరణ పనులు చేప ట్టి కాల్వను గుండ్లకమ్మ వాగులోకి అనుసంధానం చేయాలని మున్సిపల్ అధికారులు నిర్ణయించారు. అయితే అధికారుల ఆలోచన బాగానే ఉన్నా ఆచరణలో ప్రణాళిక కొరవడ్డాయి. ప్రస్తుతం ఉన్న కాల్వపై దుకాణా దారులు, ఇళ్ల యజమా నులు బండలు వేసుకున్నారు. అయితే డ్రైనేజీ పనుల పేరుతో కాల్వకు ఇరువైపుల ఉన్న గోడలను, కాల్వపై ఏర్పాటు చేసిన బండలను అధికారులు తొలగించారు. అయితే తిరిగి వాటిని యధాస్థానంలో ఉంచడంలో నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారు. అసలే ఐదారు అడుగుల లోతు కాలువలు ఉన్నాయి. ఏమాత్రం ఆజాగ్రత్త వహించినా ప్రమాదాలకు గురి కావాల్సిందేని ప్రజలు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. కాల్వకు రెండు వైపుల గోడల నిర్మాణం చేపట్టకపోవడంతో మట్టికరిగి తిరిగి కాల్వల్లోనే చేరుతుంది. మున్సిపల్ అధికారుల నిర్వా కంపై ఆయా దుకాణాలు, గృహాల యజమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ పనులను పూర్తి చేసి యధావిధిగా కాల్వపై రక్షణ చర్యలు చేపట్టాల్సిన అధికారులు ఇష్టానురాజ్యంగా వ్యవహ రించడం ఏమిటని ప్రశ్నిస్తు న్నా రు. ఇప్పటికైనా అధికా రులు చొరవ తీసుకుని కేజీ రోడ్డు పక్క కాల్వ మరమ్మతు పనులను పూర్తిచేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబును వివరణ కోరగా కాల్వపై రక్షణ చర్యలు దుకా ణాదారులే ఏర్పాటు చేసుకోవాలని చెప్పడం గమనార్హం.





అసంపూర్తిగా పనులు

'ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు'

ఆత్మకూరు: నంద్యాల ఉప ఎన్నికల నేపథ్యంలో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజలు ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ రాజశేఖరబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. అన్ని మండలాల్లో ఎన్నికల కోడ్ అమల్లో ఉందన్నారు. నోటిఫికేషన్ విడుదల జరిగినప్పటి నుంచి ఆగస్టు 31 వరకు కోడ్ వుంటుందని చెప్పారు. కాగా నిబంధనల ప్రకారం ప్రభుత్వ ప్రచార బోర్డులను తొలగించామని, అదేవిధంగా వివిధ రాజకీయ నేతల విగ్రహాలకు ఇప్పటికే ముసుగులు వేసినట్లు వివరించారు. అదేవిధంగా ఓటర్లను ప్రభావితం చేసేందుకు డబ్బు, మద్యం పంపకాలు వంటి జరగకుండా మూడు తనిఖీ బృందాలచే చెక్‌పోస్టులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అలాగే మరో మూడు ఫ్లయింగ్ స్కాడ్ బృందాలను ఏర్పాటు చేసి నిత్యం పర్యవేక్షణ సాగించేలా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు.

వ్యక్తిగత మరుగుదొడ్లపై సర్వే పూర్తి

పాములపాడు: మండలంలోని అన్ని గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు లేని లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేసినట్లు ఎంపీడీవో జయరామ్‌విజయ్ తెలిపారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓడీఎఫ్ గ్రామాలైన బానముక్కలలో 127, జూటూరులో 141, ఎర్రగూడూరులో 139, మిట్టకందాలలో 228, ఇస్కాలలో 160, కొత్త భానుకచర్లలో 105, చెలిమిల్లలో 8, రుద్రవరంలో 24 కుటుంబాలకు వ్యక్తిగత మరుగుదొడ్లు లేనివిగా గుర్తించినట్లు వివరించారు. చెలిమిల్ల, రుద్రవరం గ్రామంలో లబ్ధిదారులు ఈ నెల 15లోగా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సూచించారు. మిగతా గ్రామాల్లో అక్టోబరు 31లోగా నిర్మించుకోవాలని పేర్కొన్నారు. గ్రామాల్లోని ఉపాధి క్షేత్రసహాయకులు జియో ట్యాగింగ్ చేస్తారని చెప్పారు. రూ.15వేలను వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మాణానికి చెల్లించనున్నట్లు వెల్లడించారు.

'తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం'

వెలుగోడు: తల్లిపాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అంజలి పేర్కొన్నారు. శుక్రవారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రం-10లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత గురించి గర్భిణులకు, బాలింతలకు వివరించారు. పుట్టిన వెంటనే శిశువులకు ముర్రుపాలు తపించాలన్నారు. తల్లిబిడ్డల అనుబంధాన్ని పెంచేది తల్లిపాలేనని వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

ఆత్మకూరురూరల్: తల్లిపాలతోనే బిడ్డకు రోగనిరోధక శక్తి లభిస్తుందని బైర్లూటి ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారి కృష్ణమూర్తి పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని సిద్ధాపురం గ్రామంలోని బాలింతలు, గర్భిణీలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టించడంతో బిడ్డ ఆరోగ్యకరంగా ప్రయోజనం చేకూరనుందని అన్నారు. డబ్బాపాలు వద్దని తల్లిపాలే ముద్దని వివరించారు. గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల బిడ్డకు పోషకవిలువలు లభిస్తాయని అన్నారు. కాగా ముర్రుపాలను బిడ్డకు అందించడం వల్ల శిశువుతో పాటు తల్లికి ఎంతో ప్రయోజనకరమని వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్‌ఎడ్యుకేటర్ ధనలక్ష్మి, అంగన్‌వాడీ వర్కర్ జయలక్ష్మి తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న బైర్లూటి పీహెచ్‌సీ వైద్యాధికారి కృష్ణమూర్తి

'బ్యాంకు ఖాతాకు ఆధార్ అనుసంధానం చేసుకోండి'

పాములపాడు: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా జాబ్‌కార్డు ఉన్న కూలీలు ఆధార్‌కార్డుకు, బ్యాంకుఖాతాకు అనుసంధానం చేసుకోవాలని ఏపీవో విమలమ్మ తెలిపారు. శుక్రవారం పాములపాడులోని చౌడేశ్వరీ దేవీ ఆలయ ఆవరణలో ఉపాధి వేతనాల సమస్యపై కూలీల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జీవనోపాధుల వనరుల కేంద్రం ఆధ్వర్యంలో ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించేందుకు కూలీల ఆధార్, బ్యాంకు ఖాతా, జాబ్‌కార్డులను సేకరిస్తున్నట్లు చెప్పారు. ఉపాధి కూలీలు తప్పనిసరిగా బ్యాంకు ఖాతాతో ఆధార్ అనుసంధానం చేయించుకోవాలని సూచించారు. ఆధార్ అనుసంధానం లేకపోవడం వల్ల వేతనాల మంజూరులో జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు. కూలీల నుంచి 90 దరఖాస్తులు స్వీకరించినట్లు వెల్లడించారు.



వినతులు స్వీకరిస్తున్న ఏపీవో విమలమ్మ



సమస్యలను పరిష్కరించాలని ఎంపీడీవోకు విన్నవిస్తున్న వృద్ధులు

'పింఛన్ల పంపిణీలో సమస్యలను పరిష్కరించండి'

పాములపాడు: పింఛన్ల పంపిణీలో సాంకేతిలోపం కారణంగా వేలిముద్రలు నమోదు కావడం లేదని లింగాల గ్రామానికి చెందిన వృద్ధులు ఎంపీడీవో జయరామ్‌విజయ్‌కు విన్నవించారు. శుక్రవారం లింగాల గ్రామ వృద్ధులు అయ్యమ్మ, ఎల్లమ్మ, నారాయణమ్మ, భాగ్యమ్మలు ఎంపీడీవోకు పింఛన్ అందడం లేదని మొరపెట్టుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ సమస్య వుందని త్వరగా పరిష్కరించాలని సీపీఎం నాయకులు వెంకటేశ్వరరావు, రాజు, రమణలు ఎంపీడీవోకు వివరించారు. ఈ విషయంపై ఎంపీడీవో స్పందిస్తూ.. మండలంలో బెల్ కంపెనీకి చెందిన ట్యాబ్‌లు లేకపోవడం వల్ల పింఛన్ల పంపిణీలో ఈ సమస్య ఉత్పన్నమైందని తెలిపారు. సంబంధిత డీఆర్‌డీఏ పీడీకి లేఖ రాశానని త్వరలోనే సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

ఎరువుల వ్యాపారులకు బయోమెట్రిక్ మిషన్లు

బనగానపల్లె: ఎరువుల విక్రయదారులకు శుక్రవారం నంద్యాల వ్యవసాయ సహాయ సంచాలకుడు బయోమెట్రిక్ మిషన్లు పంపిణీ చేశారు. ఇప్పటికి మండలానికి 19 మిషన్లు అందజేశామని చెప్పారు. బయోమెట్రిక్ ద్వారా ఎరువులు విక్రయించని వ్యాపారుల ఖాతాల్లో సబ్సిడీ జమ కాదని ఆయన చెప్పారు.


మిషన్‌ను అందజేస్తున్న సుధాకర్

కస్తూర్బాలో సమస్యల తిష్ట


కస్తూర్బా పాఠశాల

బేతంచెర్ల: అన్ని వర్గాల పేద విద్యార్థినులకు కార్పొరేట్ విద్యనందించే లక్ష్యంతో ప్రభుత్వం కస్తూర్బా గురుకుల విద్యాలయాలకు శ్రీకారం చుట్టింది. ఉద్దేశం మంచిదే అయినా ఇప్పటికీ చాలా పాఠశాలల్లో మౌలిక వసతులు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. బేతంచెర్ల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 200 మంది విద్యార్థినులు కస్తూర్బా పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్నారు. ఈ పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో పందులు లోపలికి వస్తున్నాయి. పాఠశాల చుట్టూ కంపచెట్లు పెరిగిపోయాయి. పాఠశాల పక్కనే రోడ్డు ఉన్నా ఆర్టీసీ బస్సులు ఆపడం లేదని విద్యార్థినుల తల్లిదండ్రులు వాపోతున్నారు. జిల్లా ఉన్నతాధికారులు సమస్యలను విలైనంత త్వరలో పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

ఆటస్థలం లేదు


పాఠశాలలో సుమారు 200 మంది చదువుకుంటున్నారు. విద్యార్థినులు ఆడుకోనేందుకు ఆటస్థలం లేదు. పాఠశాల ఆవరణలోని స్థలాన్ని చదును చేస్తే సౌకర్యంగా ఉంటుంది.

- దీప్తి, వ్యాయామ ఉపాధ్యాయిని

నీటి సమస్య ఉంది


పాఠశాలలో నీటి సమస్య ఉంది. విద్యార్థినులు నీళ్ల కోసం ఇబ్బంది పడుతున్నారు. పాఠశాల సమీపంలో సంపు ఉంది. ఆ నీటిని సరఫరా చేస్తే కొంత వరకు సమస్య తీరుతుంది.

- జయమ్మ, వంట మనిషి

విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్

బనగానపల్లె: మండలంలోని నందవరం గ్రామం ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం పలుకూరు ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. మెయిన్ ప్రాథమిక పాఠశాలలో, జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో విద్యార్థులకు వ్యాక్సిన్ వేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రామచంద్రారెడ్డి, ఎంఈవో స్వరూపరాణి, విజయకుమార్, రాజకుమార్, కాశిరెడ్డి, శివలక్ష్మి, వెంకటనారాయణ పాల్గొన్నారు.

చెర్వుపల్లెలో..

చెర్వుపల్లె గ్రామంలోని ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వ్యాక్సిన్ వేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ రహీం, ఆరోగ్య సిబ్బంది పద్మావతి, పుల్లయ్య, స్కూల్ కమిటీ చైర్మన్ ఇమాంహుస్సేన్, ఉపాధ్యాయుడు ముజీబ్ బాషా పాల్గొన్నారు.

అవుకు మండలంలో..

అవుకు: మండలంలోని రామాపురం గ్రామంలోని విశ్వతేజ పాఠశాల విద్యార్థులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ హేమానళిని మాట్లాడుతూ మండలంలో 13,302 మంది పిల్లలు ఉండగా ఇప్పటి వరకు 4,196 మందికి టీకాలు వేశామన్నారు.

ముర్రుపాలతో వ్యాధి నిరోధక శక్తి: సీడీపీవో

కోవెలకుంట్ల: ముర్రుపాలతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని సీడీపీవో విజయలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక స్వామినగర్‌లోని 3వ, 7వ అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన గంట లోపు బిడ్డకు ముర్రుపాలు తాపాలన్నారు. కార్యక్రమంలో బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

చంద్రన్న రైతు క్షేత్రం కింద పోషకాల పంపిణీ

అవుకు: చంద్రన్న రైతు క్షేత్రం పథకంలో భాగంగా పోషకాలు పంపిణీ చేసినట్లు వ్యవసాయాధికారి శ్రీకృష్ణ తెలిపారు. వరి పంట సాగుకు అవుకు, నిచ్చెనమెట్ల, వేరుశనగ పంట సాగుకు మర్రికుంట తాండ, శింగనపల్లె ఎంపికచేశారని చెప్పారు. ఈ నాలుగు గ్రామాల నుంచి 40 మంది రైతులు, 100 ఎకరాలను ఎంపిక చేసి ఒక్కో రైతుకు రూ.5వేలు విలువ చేసే పోషకాలను అందిస్తున్నామన్నారు. వరి సాగు చేసుకొనే రైతులకు జీలుగ, సూడోమోనాస్, జింక్ సల్ఫేట్, వేరుశనగ రైతులకు జింక్, జిప్సం, ట్రైకోడెర్మవిరిడి, డీఏపీడీ, సూడోమోనాస్ పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈవో సౌజన్య, రైతులు గుర్రప్ప, రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

7న యాగంటి ఆలయం మూసివేత

బనగానపల్లె: చంద్రగ్రహణం సందర్భంగా ప్రముఖ శైవ క్షేత్రం యాగంటి ఆలయాన్ని ఈ నెల 7వ తేదీన మూసివేస్తున్నట్లు ఆలయ ఈవో ఆదిశేషనాయుడు శుక్రవారం తెలిపారు. మధ్యాహ్నం 12.30 గంటల నుంచి మూసి వేసి మరుసటి రోజు స్వామి వారికి పుణ్యాహవాచనం, అభిషేకాలు నిర్వహించిన అనంతరం ఆలయాన్ని తెరువనున్నట్లు ఈవో తెలిపారు. భక్తులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

నందవరం చౌడేశ్వరి ఆలయం మూసివేత

బనగానపల్లె: చంద్రగ్రహణం సందర్భంగా నందవరం చౌడేశ్వరీ దేవి ఆలయాన్ని 7వ తేదీ మూసివేస్తున్నట్లు ఆలయ ఈవో రామానుజన్ తెలిపారు. సాయంత్రం 3 గంటల నుంచి 8వ తేదీ ఉదయం 7 గంటల వరకు నుంచి మూసి వేసి ఆలయ శుద్ధి అనంతరం తెరువనున్నట్లు ఈవో తెలిపారు.

మట్కా బీటర్ల అరెస్టు

కొలిమిగుండ్ల: మండలంలోని పెట్నికోట గ్రామానికి చెందిన చిన్న పుల్లయ్య, సంజీవ, బెలుం గ్రామానికి చెందిన రాముడు అనే మట్కా బీటర్లను శుక్రవారం అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ వెంకటసుబ్బయ్య తెలిపారు. ఈ ముగ్గురు బెలుం గుహల సమీపంలో మట్కా చీటీలు రాస్తున్నారన్న సమాచారంతో దాడి చేసి పట్టుకుని వారి నుంచి మట్కా చీటీలు, రూ.18,200లను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. కేసు దర్యాప్తులో ఉంది.

మద్యం విక్రేత అరెస్టు

కోవెలకుంట్ల: కోవెలకుంట్ల మండలం కంపమల్ల గ్రామంలోని చర్చి సమీపంలో శుక్రవారం ఓ మహిళ మద్యం సీసాలు విక్రయిస్తుందన్న సమాచారంతో పోలీసులు దాడి చేశారు. ఆమె నుంచి 20 సీసాలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ మంజునాథ్ తెలిపారు.

ముగ్గురిపై బైండోవర్ కేసులు

బనగానపల్లె రూరల్: మండలంలోని నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలోని గోవిందిన్నె గ్రామంలో ముగ్గురిపై బైండోవర్ కేసు నమోదు చేసినట్లు నందివర్గం ఎస్‌ఐ హనుమంతరెడ్డి శుక్రవారం తెలిపారు. గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు గతంలో బెల్లు షాపులు నిర్వహించి మద్యం విక్రయిస్తున్నట్లు గుర్తించి వారిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. వీరిని తహసీల్దారు ఎదుట హాజరు పరిచి సొంత పూచీకత్తుపై విడుదల చేసినట్లు తెలిపారు.

స్తంభించిన సిండికేట్ బ్యాంకు సేవలు

బనగానపల్లె: కొత్త బస్టాండు సమీపంలోని సిండికేట్ బ్యాంకులో శుక్రవారం లావాదేవీలు స్తంభించాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు సర్వర్ మొరాయించడంతో ఖాతాదారులు ఇబ్బంది పడ్డారు.

'వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి'

బనగానపల్లె: తమను ఎస్టీ జాబితాలో చేర్చాలని వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిడ్డయ్య డిమాండ్ చేశారు. పట్టణంలో శుక్రవారం ఆయన వాల్మీకి చైతన్య సదస్సు పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 13వ తేదీ నంద్యాల శోభా లాడ్జి సమావేశ భవనంలో నిర్వహించే వాల్మీకి చైతన్య సదస్సుకు వాల్మీకి విద్యార్థులు, ఉద్యోగులు, మేధావులు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో సమితి రాష్ట్ర కార్యదర్శి శేఖర్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు నాగేంద్రబాబు, యువజన అధ్యక్షుడు స్వామినాయుడు, రవి, మద్దయ్య, కర్నూలు నగర అధ్యక్షుడు నాగేశ్వర నాయుడు, చిన్న మద్దిలేటి పాల్గొన్నారు.


పోస్టర్లను విడుదల చేస్తున్న వాల్మీకి సంఘం నాయకులు

పెళ్లిళ్లకు ఆర్థిక సాయం

కోవెలకుంట్ల: జిల్లా వైద్యుల సంఘం అధ్యక్షుడు, టీడీపీ సీనియర్ నాయకుడు డాక్టర్ రామిరెడ్డి శుక్రవారం పట్టణంలోని రెండు పేద కుటుంబాలకు ఆర్థిక సాయం చేశారు. ఎల్ ఎం కాంపౌండుకు చెందిన బిందెల ఆశీర్వాదమ్మ, త్యాగరాజు దంపతుల కూతురు జీవనజ్యోతి, స్వామినగర్‌కు చెందిన ఆంథోనమ్మ కూతురు శ్రావణి పెళ్లికి రూ.5వేల చొప్పున అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు డైరెక్టర్ శ్రీనివాస నాయక్, పాండురంగ స్వామి ఆలయ కమిటీ సభ్యుడు నాగేష్, టీడీపీ నాయకులు వలి, రాజ, బాలరాజు, వేణుగోపాల్ నాయుడు, మూర్తి, సుబ్రహ్మణ్యం, సరోజ పాల్గొన్నారు.

సమరసత ఆధ్వర్యంలో కుంకుమార్చన



కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

కొలిమిగుండ్ల: శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకొని లలితా సుందరేశ్వర స్వామి ఆలయంలో సహస్ర కుంకుమార్చన నిర్వహించారు. సుమారు 100 మంది మహిళలు వరలక్ష్మీదేవి అష్టోత్తర శతనామావళిలో పాల్గొన్నారు. అర్చకుడు నరసింహ ప్రసాద్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో సమరసత మండల ప్రచారక్ శ్రీనివాసులు, కన్వీనర్ సుబ్బయ్య, రాముడు, జయరాముడు, లక్ష్మయ్యశెట్టి, భవాని, ఆలూరి నరసింహ ప్రసాద్, ప్రసాద శర్మ పాల్గొన్నారు.

వైభవంగా తిరుచిని వేడుకలు

బేతంచెర్ల: మద్దిలేటి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో శుక్రవారం తిరుచిని వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఆలయ ఈవో ప్రసన్నలక్ష్మి, చైర్మన్ ఎల్ల నాగయ్య ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామి, అమ్మవార్ల విగ్రహాలను ప్రత్యేక పల్లకిలో కూర్చోబెట్టి ఆలయ వీధుల గుండా ఊరేగించారు. కార్యక్రమంలో వేద పండితులు చక్రవర్తి, మద్దిలేటి స్వామి, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.


ఊరేగింపులో వేద పండితులు

మండలానికి తేమ శాతం కొలిచే పరికరం

బనగానపల్లె: నంద్యాల డివిజన్‌లో ప్రతి మండల వ్యవసాయ కార్యాలయానికి వాతావరణంలో తేమశాతాన్ని పరికరాన్ని పంపిణీ చేసినట్లు నంద్యాల వ్యవసాయ సహాయ సంచాలకుడు సుధాకర్ తెలిపారు. భూమిలో తేమ శాతాన్ని కనుక్కొనేందుకు ఈ పరికరం ఉపయోగపడుతుందన్నారు. భూమిలో ఎంత తేమ శాతం ఉంది? పంట పొలాలకు నీళ్లు పెట్టాలా? వద్దా? అనే విషయాలను ఈ పరికరం ద్వారా సులభంగా రైతులు తెలుసుకోవచ్చునన్నారు. వ్యవసాయ శాఖలో కొత్తగా ఈ పరికరం అందుబాటులోకి వచ్చిందని చెప్పారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం



పూజలందుకుంటున్న చౌడేశ్వరీ దేవి



శ్రీ చక్రం వద్ద పూజ చేస్తున్న రామిరెడ్డి

బనగానపల్లె రూరల్: శ్రావణ శుక్రవారం సందర్భంగా నందవరం చౌడేశ్వరీ దేవి ఆలయంలో వరలక్ష్మీదేవి వ్రతాన్ని నిర్వహించారు. ఆలయ పీవో కుమార్ రెడ్డి, ఈవో రామానుజన్ ఆధ్వర్యంలో ఉదయం అమ్మవారికి శ్రీచక్రం వద్ద కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించాక ఆలయ ఆవరణలో వేద పండితులు మహిళలతో సామూహిక వరలక్ష్మీ వ్రతం చేయించారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు జిల్లా నలుమూలల నుంచి భక్తులు అధికసంఖ్యలో వచ్చారు. వారికి అన్నదానం చేశారు.

చౌడేశ్వరీ దేవికి కాటసాని పూజలు

బనగానపల్లె రూరల్: మండల పరిధిలోని నందవరం చౌడేశ్వరీ దేవిని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దర్శించుకున్నారు. శ్రీ చక్రం వద్ద కుంకుమార్చన చేశారు.



సామూహిక వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మహిళా భక్తులు

మద్దిలేటి స్వామి క్షేత్రంలో ..



వ్రతంలో పాల్గొన్న ఈవో, చైర్మన్, భక్తులు

బేతంచెర్ల: శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని మద్దిలేటి స్వామి క్షేత్రంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. ఆలయ ఈవో ప్రసన్నలక్ష్మి, ధర్మకర్తల మండలి చైర్మన్ ఎల్ల నాగయ్య ఆధ్వర్యంలో ఈ వ్రతం చేశారు. స్వామి, అమ్మవార్ల విగ్రహాలను వ్రత ప్రాంగణంలోకి ఊరేగింపుగా తీసుకువచ్చి ప్రత్యేక అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో వేద పండితులు జ్వాలాచక్రవర్తి, కళ్యాణచక్రవర్తి, మద్దిలేటిస్వామి, ధర్మకర్తలు రాధాకృష్ణ, సూర్యచంద్రారెడ్డి, శ్రీనివాస యాదవ్ పాల్గొన్నారు.

సంజమల మండలంలో..

సంజామల: శ్రావణ శుక్రవారం సందర్భంగా పేరుసోములలోని లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో వరలక్ష్మీ వ్రతాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీనివాసాచార్యుల అమ్మవారిని ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం అమ్మవారికి అభిషేకం, పంచామృతాభిషేకం, సహస్రనామావళి, సాయంత్రం అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు.

గంగాభవాని విగ్రహ ప్రతిష్ఠ



ప్రతిష్ఠించిన అమ్మవారి విగ్రహం

బనగానపల్లె రూరల్: మండల పరిధిలోని టంగుటూరులో గంగాభవానీ దేవి విగ్రహ ప్రతిష్ఠ వైభవంగా నిర్వహించారు. గ్రామస్థులంతా చందాలు వేసుకొని నూతన ఆలయాన్ని నిర్మించారు. ఈ నెల 2 నుంచి ప్రతిష్ఠ పూజలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచనం, దీక్షాహోమం, యంత్రప్రతిష్ఠ, 9.40 గంటలకు గంగాభవానీ దేవి విగ్రహ ప్రతిష్ఠ చేశారు.

వాసవీ మాత ఆలయంలో వరలక్ష్మీ వ్రతం

అవుకు: పట్టణంలోని వాసవీ మాత ఆలయంలో వరలక్ష్మీ వ్రతాన్ని శుక్రవారం నిర్వహించారు. ఉదయం మాతకు అర్చకుడు హరికృష్ణశాస్త్రి పంచామృతాభిషేకం, సహస్ర నామావళి, సాయంత్రం మహిళలతో కుంకుమార్చన చేయించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్యులు సుబ్బుడు, నాగభూషణం, మల్లెల ఆంజనేయులు, బలరాముడు, ఆంజనేయులు పాల్గొన్నారు.

కోవెలకుంట్ల మండలంలో..



సత్యనారాయణ స్వామి ఆలయంలో వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మహిళలు

కోవెలకుంట్ల: శ్రావణ మాసం రెండవ శుక్రవారం సందర్భంగా పట్టణంలోని పాండురంగ స్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలాచార్యులు, సుదర్శనాచార్యుల ఆధ్వర్యంలో, సత్యనారాయణ స్వామి ఆలయంలో నరసింహ స్వామి ఆధ్వర్యంలో, అయ్యప్ప స్వామి ఆలయంలో చాణుక్య, ముదిగేడు టర్నింగ్ వద్ద ఉన్న కోదండరామ స్వామి ఆలయంలో పీఠాధిపతి డాక్టర్ దస్తగిరి ఆధ్వర్యంలో వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. శ్రావణ మాసంలో వచ్చే శుక్ర, శని వారాల్లో మహిళలు దేవాలయాలకు వెళ్లి పూజలు చేయడం వల్ల శుభం కలుగుతుందని పండితులు పేర్కొన్నారు. వ్రతంలో అధికసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కళ్యాణం



సీతారాములకు కళ్యాణం నిర్వహిస్తున్న పండితులు

బనగానపల్లె రూరల్: మండల పరిధిలోని నందవరం కోదండ రామస్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణం వైభవంగా జరిగింది. గ్రామస్థుల సహకారంతో ఈ నెల 2 నుంచి సీతారామ లక్ష్మణ హనుమత్సమేత విగ్రహాల ప్రతిష్ఠ పూజలు నిర్వహిస్తున్నారు.

శుక్రవారం ఉదయం 8 గంటలకు ప్రతిష్ఠా మహోత్సవం, 9.50 గంటలకు ప్రాణప్రతిష్ఠ, బలి ప్రదానం, పూర్ణాహుతి నిర్వహించారు. 10.30 గంటలకు సీతారాముల కళ్యాణం నిర్వహించారు. కళ్యాణాన్ని చూసేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. సాయంత్రం 5 గంటల నుంచి సీతారాముల విగ్రహాలతో గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కళ్యాణానికి బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

ధ్వజస్తంభ ప్రతిష్ఠోత్సవంలో చల్లా



ధ్వజస్తంభానికి పూజ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చల్లా రామకృష్ణారెడ్డి

అవుకు: కోవెలకుంట్ల మాజీ ఎమ్మెల్యే చల్లా రామకృష్ణారెడ్డి శుక్రవారం మండల పరిధిలోని ఉప్పలపాడు గ్రామం రామాలయం ఆలయంలో నిర్వహించిన ధ్వజస్తంభ ప్రతిష్ఠోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన స్వగ్రామమైన ఉప్పలపాడులో సొంత నిధులతో కంబగిరి స్వామి, రామాలయం ఆలయాలను నిర్మించామన్నారు. రామాలయంలో చెక్క ధ్వజస్తంభం దెబ్బతినడంతో దాని స్థానంలో రాతి స్థంభాన్ని ప్రతిష్ఠించామన్నారు. అలాగే ఆలయం ఎడమ భాగం లో నాగదేవత విగ్రహాలను ప్రతిష్ఠించామన్నాన్నారు. కార్యక్రమంలో ఉప్పలపాడు గ్రామనాయకుడు చల్లా సూర్యప్రకాష్ రెడ్డి, చల్లా భగీరథ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు చల్లా రాజశేఖర రెడ్డి, పట్టణ మాజీ సర్పంచు చల్లా విజయభాస్కర్ రెడ్డి, దుగ్గిరెడ్డి సుబ్బారెడ్డి, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ చల్లా రఘునాథ్ రెడ్డి, పోతిరెడ్డి శ్రీనివాస రెడ్డి, మొట్ల రామిరెడ్డి, కొండమనాయునిపల్లె, జూనుంతల, అవుకు, చెర్లోపల్లె గ్రామస్థులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి ఆలయంలో వరలక్ష్మీ వ్రతం



వ్రతంలో పాల్గొన్న బీసీ ఇందిరమ్మ, భక్తులు

బనగానపల్లె: పట్టణ శివారులోని అయ్యప్ప స్వామి దేవాలయంలో శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి ఇందిరమ్మ సాముహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. ఈ వ్రతంలో మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.


'కలుగొట్లలో నీటి సమస్య తీర్చండి'

వెల్దుర్తి: మండలంలోని కలుగొట్ల గ్రామంలో తీవ్రమైంది. శుక్రవారం వైసీపీ నాయకులు సురేష్‌రెడ్డి సొంత ఖర్చుతో బండల వాగులో ఈ బోరు వేశారు. ఈ బోరులో నీరు పుష్కలంగా వచ్చాయి. వెంటనే అధికారులు స్పందించి పైప్‌లైన్ ఏర్పాటు చేసి నీటిని అందించాలని ప్రజలు కోరుతున్నారు.

డోన్ సినిమాలు

రాజా : గౌతమ్‌నంద
శ్రీరామ : ఫిదా
రాఘవేంద్ర: రాక్షసి
శ్రీనివాస : డీజే

డోన్‌లో ట్రాఫిక్ సమస్య తీరేదెన్నడు?





- కలగా మారిన ట్రాఫిక్ పోలీసుస్టేషన్
- తీరని ట్రాఫిక్ కష్టాలు
- సిబ్బంది కొరతతో అవస్థలు

డోన్(రూరల్): డోన్‌లో సమస్య సమస్య తీవ్రమవుతోంది. వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ట్రాఫిక్ పోలీసుస్టేషన్ ఏర్పాటు కలగా మిగిలింది. దీంతో ట్రాఫిక్ బాధ్యతలు స్థానిక పోలీసులపై పడింది. సిబ్బంది కొరతతో పట్టణ పోలీసు లు అవస్థలు పడుతున్నారు. పట్టణానికి ఇద్ద రు ఎస్ఐలు, ముగ్గురు ఏఎస్ఐలు, నలుగు హెడ్‌కానిస్టేబుళ్లు, 22మంది కానిస్టేబుళ్లు ఉన్నారు. పట్టణంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ట్రాఫిక్ కూడా పెరిగింది. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పట్టణ పోలీసులు చర్యలు తీసుకుంటున్నా సమస్య తీరడం లేదు. పట్టణంలోని కంభాలపాడు సర్కిల్, పాతబస్టాండు, బేతంచెర్ల సర్కిల్ ప్రాంతాల్లో ట్రాఫిక్ ఎక్కువగా ఉం టుంది.

ట్రాఫిక్ నియంత్రణకు ఉదయం నుంచి రాత్రి దాకా ప్రధాన కూడలి ప్రాం తాల్లో హోంగార్డులు విధులు నిర్వహిస్తున్నా రు. పట్టణ పోలీసు బృందం ట్రాఫిక్‌పై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారు. డోన్‌లో ద్విచక్ర వాహనాల సంఖ్య భారీగా పెరిగింది. అలాగే ఉపాధి కోసం ఆటోలు నడుపుతున్న వారి సంఖ్య అధికంగానే ఉంది. దీంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతోంది. అలాగే పట్టణ నడిబొడ్డులో రైల్వేగేట్లు ఉండటంతో ట్రాఫిక్ సమస్య పెరుగుతోంది. డోన్ ప్రాం తానికి ట్రాఫిక్ పోలీసుస్టేషన్‌ను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



ప్రజలకు ఫిల్టర్ వాటర్

డోన్(రూరల్): డోన్ మండలం కొచ్చెర్వు గ్రామ ప్రజలకు ఫిల్టర్ వాటర్ అందిస్తున్నట్లు ఆ గ్రామ సర్పంచ్ పిక్కిలి భారతిలక్ష్మిదేవి తెలిపారు. గ్రామ పంచాయతీ నిధుల కింద ట్యాంకర్‌లో రూ.1.80 లక్షలు విలువ చేసే పరికరాలు ఏర్పాటు చేసి ఫిల్టర్ వాటర్ అందిస్తున్నట్లు తెలిపారు.

'ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలి'

డోన్(రూరల్): వికలాంగులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని హ్యాండ్స్ సొసైటీ కన్వీనర్ ఖలీల్‌బాష విజ్ఞప్తి చేశారు. డోన్ పట్టణంలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో శుక్రవారం కిరణ్‌కుమార్, ప్రశాంతి వివాహాన్ని రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులను ఆదర్శ వివాహం చేసుకునే వారికి ప్రభుత్వం ఇన్సెంటివ్ అవార్డు అందజేస్తుందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్స్ సొసైటీ సభ్యులు జరీనా, సోమయ్య పాల్గొన్నారు.

'వేరుశనగ సాగులో మెలకువలు పాటించాలి'

ప్యాపిలి: వేరుశనగ సాగులో మెలకువలు పాటిస్తే మంచి దిగుబడులు వస్తాయని అనంతపురంకు చెందిన భారత వ్యవసాయ మండలి కో-ఆర్డినేటర్ రాధాకుమారి అన్నారు. శుక్రవారం మండలంలోని ఎర్రగుంట్లపల్లి గ్రామంలో రైతులు సాగు చేసిన వేరుసెనగ పంటను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా రాధాకుమారి మాట్లాడుతూ ఆపరేషన్ రీసెర్చ్ ప్రాజెక్టు కింద తాము ఎర్రగుంట్లపల్లి గ్రామాన్ని ఎంచుకున్నామన్నారు. తమ సంస్థ ద్వారా గ్రామంలోని 57మంది రైతులకు ధరణి రకానికి చెందిన వేరుసెనగ విత్తనాలు అందజేయడం జరిగిందన్నారు. ఈ రకం విత్తనాలు సాగు చేస్తే మంచి దిగుబడులు వస్తాయని తెలిపారు. రైతులకు కూడా తాము ఎప్పటికప్పుడు పంటల సాగుపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. వేరుసెనగకు అవసరమైన మందులను కూడా తాము అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. పంటలపై రైతులకు అవగాహన కల్పించి వారు ఆర్థిక అభివృద్ధి సాధించాలన్న ఉద్దేశంతోనే తాము గ్రామాన్ని దత్తత తీసుకున్నట్లు తెలిపారు.

ఘనంగా వరలక్ష్మీ వ్రతం



పూజలు చేస్తున్న విద్యార్థినులు

డోన్(రూరల్): డోన్ పట్టణంలోని పలు ప్రైవేటు స్కూళ్లలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ సుధ విద్యాలయంలో పాఠశాల కరస్పాండెంట్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో వరలక్ష్మిదేవికి ఉపాధ్యాయురాలు, విద్యార్థినిలు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వరలక్ష్మీ వత్రం విశిష్టతను విద్యార్థినులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ శ్రీమాళి, నేహనాజ్, ఉపాధ్యాయురాలు వేదావతి, యశోధ, లక్ష్మి, రమాదేవి, ఉమాదేవి, శ్రీలేఖ, దివ్యవాణి, నాగమణి, కవితా పాల్గొన్నారు.

అక్షర స్కూల్‌లో:

పట్టణంలోని అక్షర స్కూల్‌లో వరలక్ష్మీ వ్రతంను నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ రామక్రిష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రఘు, కో-ఆర్డినేటర్ కిరణ్మయి, ఉపాధ్యాయురాలు రాణి, రోజా, శిరీష, పార్వతి, పద్మావతి, గౌరీ ఉనానరు. ఘనంగా వరలక్ష్మివ్రతం

ప్యాపిలి: పట్టణంలోని శ్రీసరస్వతి శిశుమందిరంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, పారాయణాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు విజయభాస్కర్‌రెడ్డి, ఆచార్యులు జయంతి, శైలజా, స్వాతి, పార్వతి, వాసు పాల్గొన్నారు.

రాబోయే ప్రభుత్వం వైసీపీదే: ఎమ్మెల్యే

డోన్: వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం రాబోతుందని పీఏసీ చైర్మన్, డోన్ ఎమ్మెల్యే బుగ్గన రాజారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని తన స్వగృహంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. సీఎం చంద్రబాబు అబద్ధాలతో పాలన సాగిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. నవరత్నాలతో వైసీపీ ప్రభుత్వం వస్తోందని, వైఎస్ జగన్ నాయకత్వంలో సుపరిపాలన అందిస్తామన్నారు. టీడీపీ ప్రభుత్వం, మున్సిపాలిటీ అధికార పార్టీ నిర్లక్ష్యం వల్లే పట్టణంలో తాగునీటి సమస్య తలెత్తిందన్నారు. గాజులదిన్నె ప్రాజెక్టులో నీరు లేకపోతే డోన్ ప్రజలకు తాగునీటి సరఫరా చేయలేరా అని ప్రశ్నించారు. స్థానికంగా ఉన్న నీటి వనరులతో ప్రజలకు ఎందుకు తాగునీరు సరఫరా చేయలేకపోతున్నారని ధ్వజమెత్తారు. మున్సిపాలిటీలో మోటార్ల కొనుగోలు పేరుతో ంరూ.లక్షలు దుర్వినియోగం చేస్తున్నారని ఆయన విమర్శించారు. కూరగాయల మార్కెట్లోనూ వ్యాపారులతో వసూళ్లు చేయడం తగదన్నారు. అనంతరం యు.కొత్తపల్లి గ్రామానికి చెందిన వెంకటప్పతోపాటు యువకులు ఎమ్మెల్యే సమక్షంలో వైసీపీలో చేరారు. ఈ సమావేశంలో డోన్, ప్యాపిలి జడ్పీటీసీలు శ్రీరాములు, దిలీప్‌చక్రవర్తి, మాజీ ఎంపీపీ రామక్రిష్ణారెడ్డి, కౌన్సిలర్లు కోట్రికె పద్మజ, టి.ఇ.లక్ష్మిదేవి, వైసీపీ నాయకులు ఎ.సి.పుల్లారెడ్డి, ఆర్.ఇ.రాజవర్దన్, కోట్రికె హరికిషన్, రేగటి రాజశేఖర్‌రెడ్డి, పోస్టుప్రసాద్, మల్లెంపల్లి రామచంద్రుడు, దినేష్‌గౌడ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుగ్గన

వర్షం కోసం ముస్లింల ప్రార్థనలు

వెల్దుర్తి: వెల్దుర్తి సమీపంలోని చెరుకులపాడు రోడ్డులో వర్షం కోసం శుక్రవారం ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వర్షం లేక పంటలు పూర్తిగా ఎండిపోతున్నాయి. పట్టణంలోని జామియా మసీదు, ఈద్గా మసీదు, మదీనా మసీదు ఇమామ్ సయ్యద్‌హుస్సేన్, అబ్దుల్ కాశీం, సాజుద్దీన్‌లతోపాటు పట్టణంలోని ముస్లింలు ఈ ప్రార్థనలు చేశారు.



ప్రార్థనలు చేస్తున్న ప్రార్థనలు

భూగర్భ రహదారి కోసం స్థల పరిశీలన

డోన్: డోన్ మండలంలోని మల్యాల రైల్వే గేట్ల వద్ద భూగర్భ రహదారి కోసం కర్నూలు ఆర్డీవో హుస్సేన్‌సాహెబ్ శుక్రవారం స్థల పరిశీలన చేశారు. డోన్ తహసీల్దార్ మునిక్రిష్ణయ్యతో కలిసి ఆ ప్రాంతంలోని రైతుల అభిప్రాయాలను సేకరించారు. భూగర్భ రహదారికి అవసరమైన స్థలాన్ని సేకరించనున్నట్లు ఈ సందర్భంగా ఆర్డీవో తెలిపారు. ఆయన వెంట ఆర్ఐ మధు, వీఆర్వోలు వెంకటరాముడు, సీతారాముడు ఉన్నారు.

'వ్యాక్సిన్ వేయించాలి'

ప్యాపిలి: పిల్లలు మిజిల్స్, రుబెల్లా వ్యాధుల బారిన పడకుండా ఎంఆర్ వ్యాక్సిన్ తప్పక వేయించాలని వైద్యాధికారి చెన్నకేశవులు తెలిపారు. శుక్రవారం మండలంలోని ప్యాపిలి, జలదుర్గం తదితర గ్రామాల్లోని పాఠశాలల్లో ఆయన విద్యార్థిని, విద్యార్థులకు వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు తట్టు, రుబెల్లా వ్యాధులు ప్రాణాంతకమైనవన్నారు. ఈ వ్యాధులను నిర్మూలించడానికే ప్రభుత్వం ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తుందన్నారు. మండలంలోని అన్ని పాఠశాలల్లోని విద్యార్థులకు ఈ వ్యాక్సిన్ వేస్తామన్నారు. ఒకవేళ పాఠశాలకు రాని విద్యార్థులకు తల్లిదండ్రులు హాస్పిటల్‌కు వచ్చి తప్పక వేయించాలన్నారు. ఆయన వెంట వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

టీకాలు తప్పనిసరి

డోన్(రూరల్): చిన్నారులకు తట్టు, రుబెల్లా వ్యాధులు సోకకుండా టీకాలు తప్పనిసరిగా వేయించాలని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ రామక్రిష్ణ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం పట్టణంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఆరోగ్య కార్యకర్తలు విద్యార్థులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

పట్టణంలో సమగ్ర సర్వే

డోన్: డోన్ మున్సిపాలిటీలో ఆర్వి అసోసియేట్స్ ఆధ్వర్యంలో సమగ్ర సర్వే నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీల్లో ఉన్న వివిధ రకాల సమస్యలపై సర్వే చేసి సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆర్వి అసోసియేట్స్‌కు అప్పగించింది. ఆ మేరకు గత నాలుగు రోజులుగా అసోసియేట్స్ సభ్యులు సర్వే నిర్వహిస్తున్నారు. వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీ కాలువలు, ఎలక్ట్రికల్ పోల్స్ ఎక్కడ అవసరమో వాటికి సంబంధించి సర్వే నిర్వహిస్తున్నారు. పట్టణాభివృద్ధికి ఇంకా ఏం అవసరమో వాటికి సంబంధించి కూడా సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిసింది.

'డబ్బా పాలు వద్దు'

డోన్(రూరల్): పిల్లలకు డబ్బా పాలు శ్రేయస్కరం కాదని, తల్లి పాలే పిల్లల ఆరోగ్యానికి శ్రేష్టమని ఐసీడీఎస్ పీడీ జుబేదాబేగం అన్నారు. శుక్రవారం డోన్ పట్టణంలోని ఐసీడీఎస్ సమావేశ భవనంలో తల్లిపాల వారోత్సవాల భాగంగా బాలింతలకు, గర్భిణులకు, కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సీడీపీవో చంద్రకళ, ఏసీడీపీవో మద్దమ్మ, సూపర్‌వైజర్లు క్రిష్ణవేణి, పద్మ, శోభారాణి, పరమేశ్వరి, సరస్వతి, సుగుణమ్మ పాల్గొన్నారు.

నగరంలో నేడు విద్యుత్ కోత

కర్నూలు(రాజ్‌విహార్): కవర్డ్ కండక్టర్ ఏర్పాటు నిమిత్తం పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈఈ తిరుపతిరావు, ఏడీఈ రంగస్వాములు శుక్రవారం తెలిపారు. ఉదయం 7.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విజయభాస్కర్‌రెడ్డి నగర్, గోవర్ధన్ నగర్, పోలీసు కాలనీ, కల్లూరు, వెంకటచలపతి నగర్, రాఘవేంద్రనగర్, అబ్బాస్‌నగర్, హౌసింగ్ బోర్డు, వెంకటాద్రి నగర్, రిజిస్ట్రార్ కార్యాలయం, గుత్తిపెట్రోలు బంకు, ఉద్యోగ నగర్ ప్రాంతాల్లో విద్యుత్ కోత ఉంటుందన్నారు.

పారిశుధ్యం మరిచారు

● పోస్టల్ కాలనీలో రోడ్లపైనే చెత్త ● నెలల తరబడి పట్టించుకోని అధికారులు

కర్నూలు(సీ క్యాంప్)
పోస్టల్‌కాలనీలో పారిశుధ్య పనులు చేపట్టడం లేదు. దీంతో వీధుల్లో చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. రహదారులపై మాత్రమే సిబ్బంది శుభ్రం చేస్తున్నారు. చెత్తకుండీలను శుభ్రం చేయడంలేదు. దీంతో తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది. కాలనీలో సుమారు 200 కుటుంబాలు ఉంటున్నాయి. పారిశుధ్య కార్మికులు రాకపోవడంతో చెత్తను తగలబెడుతున్నారు. దీంతో వాయు కాలుష్యం ఏర్పడుతోంది. మురుగునీరు రోడ్లపై పారుతోంది. కాలనీ సమీపంలో ఉన్న తుంగభద్ర నది, రైల్వే బ్రిడ్జి ప్రాంతం నుంచి పాములు వస్తున్నాయి. కార్పొరేషన్ కార్యాలయానికి అతి దగ్గరలో ఉన్న పోస్టల్ కాలనీలో ఉద్యోగులు ఎక్కువగా ఉన్నారు. పారిశుధ్య కార్మికులకు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



నిండిన డస్ట్ బిన్



ఇళ్లమధ్య పేరుకుపోయిన చెత్తకుప్పలు

చెత్త తొలగించడమే లేదు



కాలనీలో చెత్తచెదారాన్ని తొలగించడం లేదు. గాలికి చెత్త ఇళ్లలోకి వచ్చి పడుతోంది. ప్రతి ఇంటి వెనుక చెత్త పేరుకు పోయింది. పారిశుధ్య కార్మికులు పోస్టల్‌కాలనీ వైపు కన్నెత్తి చూడటం లేదు. చెత్తకుండీలన్నీ నిండిపోయి దుర్గంధం వెదజల్లుతున్నాయి. డ్రైనేజీ కాల్వల్లో పూడిక పెరిగిపోయింది. మురుగునీరు పొర్లి ప్రవహిస్తోంది.

- రాజు, స్థానికుడు

పరిస్థితి దారుణం..



వర్షం వస్తే చెత్త తడిసిపోయి తీవ్రమైన దుర్గంధం వెదజల్లుతోంది. భరించలేక పోతున్నాం. ఈగలు, దోమలు ప్రబలుతున్నాయి. పాముల సంచారం పెరిగింది. ఎన్నిరోజులైనా కుండీలలో చెత్తను తొలగించడం లేదు. మురుగుకాలువలు శుభ్రం చేయడం లేదు. నగర పాలక అధికారులకు కాలనీ పరిశుభ్రత పట్టడంలేదు. చెత్తకు నిప్పుపెడుతున్నారు. దీంతో పొగ, వాసన భరించలేకున్నాం. నగర పాలక అధికారులు ఇప్పటికైనా స్పందించాలి.

- ఆల్బర్ట్, స్థానికుడు

రేపు అవగాహన సదస్సు

కర్నూలు(ఎడ్యుకేషన్): శ్రీరామ్ థియేటర్ సమీపంలో ఉన్న ప్రభాస్ ప్లాజా రెండవ అంతస్థులో ఈనెల 6వ తేదీ సాయంత్రం 5 గంటలకు నిరుద్యోగులకు డిజిటల్ మార్కెటింగ్‌లో ఉద్యోగావకాశాలపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ డీవీ వంశీకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగులు, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సీ క్యాంప్ రైతు బజార్

శుక్రవారం ధరలు (కిలో.. రూ.)

టమోటా	50
వంకాయ	36
బెండ	20
పచ్చిమిర్చి	40-46
కాకర	22
బీర	14
క్యాలీఫ్లవర్	36
క్యారెట్	64
క్యాబేజీ	24
బీన్స్	50
దొండ	28
ఆలు	20
ఉల్లి	12
చౌలేకాయలు	18
సొరకాయ	10
బుడంకాయ	10
దోసకాయ	14
చిక్కుడు	36
బీట్‌రూట్	36
ముల్లంగి	28
సీమవంకాయ	30
మునగ(1)	2
నిమ్మ(1)	2
అల్లం	60
చామ	36
క్యాప్సికం	46
ఎర్రమిర్చి	42

- కర్నూలు(అగ్రికల్చర్)

ఉస్మానియా కాలేజీలో విద్యార్థుల బోధన

కర్నూలు(ఎడ్యుకేషన్): ఉస్మానియా డిగ్రీ కళాశాల విద్యార్థులకు శుక్రవారం సిల్వర్‌జూబ్లీ కళాశాల విద్యార్థులు పాఠ్యాంశాలను బోధించారు. ఆంధ్రప్రదేశ్ కళాశాల కమిషనర్ ఆదేశాల మేరకు స్టూడెంట్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాంకు రూపకల్పన చేశారు. స్వయం ప్రతిపత్తిగల కళాశాలల విద్యార్థులు మరో కళాశాల విద్యార్థులతో మమేకం అయ్యేందుకు ఈ కార్యక్రమం రూపొందించినట్లు అధ్యాపకుడు వెంకటేశ్వర్‌రావు తెలిపారు. ప్రతిభావంతులైన విద్యార్థులు ఇతర కళాశాలలో పాఠ్యాంశాలను బోధించడం ప్రేరణ కలిగిస్తుందని అన్నారు. తొలిసారి ఈ కార్యక్రమాన్ని సిల్వర్‌జూబ్లీ కళాశాల విద్యార్థులతో ప్రారంభించామన్నారు. బీఏ తృతీయ సంవత్సరం విద్యార్థులు అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. బీఏ తృతీయ సంవత్సరం విద్యార్థులు భరత్‌కుమార్‌రెడ్డి, మహేష్ పాఠ్యాంశాలను బోధించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ న్యాయమల్లా, డాక్టర్ నజీరుద్దీన్, డాక్టర్ హతావుల్లా, ఉస్మానియా, సిల్వర్‌జూబ్లీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగ అవకాశాలపై అవగాహన

కర్నూలు(ఎడ్యుకేషన్)
సుమేధ సాఫ్ట్ స్కిల్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు సి.క్యాంప్ సర్కిల్‌లోని యాక్సిస్ బ్యాంక్‌పైన నిరుద్యోగులు, విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్స్ కమ్యునికేషన్ స్కిల్స్, ఉద్యోగ అవకాశాలపై ఉచిత అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్పొరేట్ కంపెనీలలో ఉద్యోగ సాధన, అర్హత తదితర అంశాలను సదస్సులో తెలుసుకోవచ్చని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు పూర్వవిద్యార్థుల సమ్మేళనం

కర్నూలు(హాస్పిటల్)
కర్నూలు మెడికల్ కాలేజీ 1992 బ్యాచ్ విద్యార్థుల సమ్మేళనం ఈ నెల 5, 6వ తేదీల్లో నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వహక కమిటీ సభ్యులు సురేష్, ఉమాదేవి, రాజు, విజయకుమార్, రాజశేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు. 1992 బ్యాచ్‌కి చెందిన 130 మంది వైద్యులు ఈ సమ్మేళనంలో పాల్గొంటారని, గురువులను సన్మానిస్తారని తెలిపారు.

చట్టాలపై అవగాహన కల్పించండి

● లోక్ అదాలత్ జడ్జి ఎంఏ సోమశేఖర్

కర్నూలు (కల్చరల్): పారా లీగల్ వలంటీర్లు, ప్యానల్ లాయర్లు వారి వారి ప్రాంతాల్లో న్యాయ విజ్ఞాన సదస్సులు ఏర్పాటు చేసిన ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించాలని లోక్ అదాలత్ జడ్జి ఎంఏ సోమశేఖర్ ఆదేశించారు. జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయ సేవా సదన్‌లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో లోక్ అదాలత్ సభ్యులు, ప్యానల్ న్యాయవాదులు, రీటైనర్, జైలు విజిటింగ్, జువైనల్ హోం ప్యానల్ లాయర్లు, జిల్లాలోని పారా లీగల్ వాలంటీర్లకు శుక్రవారం చట్టాలపైన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ పేదరిక నిర్మూలన కార్యక్రమంలో భాగంగా తొమ్మిది సేవా కార్యక్రమాలను రూపొందించిందని తెలిపారు. వాటిపై న్యాయవాదులకు అవగాహన కల్పించారు.



హాజరైన న్యాయవాదులు, ఇన్‌సెట్‌లో జడ్జి సోమశేఖర్

పర్యావరణ పరిరక్షకు మొక్కలు నాటాలి: కేవీ



ప్రభుత్వ వృత్తి విద్య కళాశాలలో..



పోస్టల్ కాలనీలో..

కర్నూలు(న్యూసిటీ/ఎడ్యుకేషన్): మొక్కలను విరివిగా నాటి పర్యావరణాన్ని పరిరక్షించాల్సి బాధ్యత అందరిపైనా ఉందని కర్నూలు పోస్టల్ సూపరింటెండెంట్ కేవీ సుబ్బారావు అన్నారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా శుక్రవారం భారత ప్రభుత్వం-తపాలా శాఖా ఆధ్వర్యంలో నగరంలోని పోస్టల్ కాలనీ జేజే నగర్‌లో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీఎస్పీ డీఎస్పీ ఎస్ఎం బాషా, ప్రభుత్వజూనియర్ కళాశాల(టౌన్) ప్రిన్సిపాల్ చెన్నయ్య, ఆర్ఐవో పరమేశ్వర్‌రెడ్డి హాజరై మొక్కలను నాటారు. అసిస్టెంట్ పోస్టల్ సూపరింటెండెంట్లు నాగా నాయక్, గుప్త, కాలనీ సెక్రటరీ పాండు, ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ జిల్లా కోఆర్డినేటర్ సముద్రాల హనుమంతరావు, ఉపాధ్యాయుడు చంద్రశేఖర్, పోస్టల్ ఉద్యోగులు లలితకృష్ణవేణి, ఉమామహేశ్వరి, తిలక్, శివకుమార్‌రెడ్డి, పవన్, శివప్రసాద్, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడాలి..

ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ప్రభుత్వ ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ గాంధీ పిలుపునిచ్చారు. ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో శుక్రవారం బి.క్యాంప్ ప్రభుత్వ ఒకేషనల్ కళాశాలలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మాధవరావు, సోమేష్, లక్ష్మి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

నేడు బస్సుల్లో ఖాళీ సీట్ల వివరాలు

రూటు	ఏ/సీ బస్సుల్లో		నాన్ ఏ/సీ బస్సుల్లో	
	పగలు	రాత్రి	పగలు	రాత్రి
హైదరాబాద్	103	34	250	173
బెంగళూరు	30	24	200	185
చెన్నై	0	53	55	34
విజయవాడ	0	0	219	151

రిజర్వేషన్ కోసం సెల్: 9959225826 (కర్నూలు రూరల్)

ఆంధ్రజ్యోతి
5
కర్నూలు సిటీ
కర్నూలు ● శనివారం 5 ఆగస్టు 2017

279 జీవో రద్దుచేయాలి
● ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికుల నిరసన

కర్నూలు(కార్పొరేషన్): జీవో నెంబరు 279, 159, 160లను రద్దుచేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మునెప్ప, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులగం మద్దిలేటి డిమాండ్ చేశారు. గాంధీ పార్కువద్ద నోటికి నల్లగుడ్డలు కట్టుకొని మున్సిపల్ పారిశుధ్య కార్మికులు శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులను ముఖ్యమంత్రి ఇంటికి పంపే చర్యలు చేపట్టారని విమర్శించారు. ప్రభుత్వం జీవో నెంబరు 279 టెండర్ల విషయంలో మొండిగా వ్యవహరిస్తే నిరవధిక సమ్మెకు సిద్ధం అవుతామని హెచ్చరించారు.


నిరసన వ్యక్తం చేస్తున్న మున్సిపల్ కార్మికులు

శిల్పా క్షమాపణ చెప్పాలి
● దిష్టిబొమ్మ దహనం చేసిన టీడీపీ మహిళలు

కర్నూలు(కార్పొరేషన్): బహిరంగ సభలో మహిళలను కించపరిచేవిధంగా మాట్లాడిన ఎమ్మెల్సీ చక్రపాణిరెడ్డి క్షమాపణ చెప్పాలని టీడీపీ మహిళా నాయకురాలు నారాయణమ్మ డిమాండ్ చేశారు. రాజవిహార్ సెంటర్లో పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో శిల్పాచక్రపాణిరెడ్డి దిష్టిబొమ్మను శుక్రవారం దహనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిల్పా మాటలు మహిళలను అగౌరపరిచేవిధంగా ఉన్నాయని అన్నారు. మహిళలకు తగిన గౌరవ ఇవ్వలేని పార్టీకి ఓట్లు వేస్తే ప్రజలు అధోగతి పాలవుతారని ఆమె స్పష్టం చేశారు. రోజా అదుపు తప్పి మాట్లాడటం సమంజసం కాదని అన్నారు. కర్నూలులో జరిగిన సభలో ముస్లిం మైనార్టీలకు ఎమ్మెల్సీ సీటును ఇస్తానని చెప్పారని, ఎక్కడ ఇచ్చారని ఆమె ప్రశ్నించారు.



ఆందోళన నిర్వహిస్తున్న మహిళా విభాగం కార్యకర్తలు

పుల్లారెడ్డి విద్యార్థుల శ్రమదానం

కర్నూలు(రూరల్): బీ తాండ్రపాడులో జీ పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రమదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాయలసీమ యూనివర్సిటీ ప్రొఫెసర్ నరసింహులు, ఉస్మానియా కళాశాల తెలుగు శాఖ అధ్యక్షుడు అన్వర్‌హుసేన్ హాజరయ్యారు. గ్రామంలో ఏడురోజుల పాటు విద్యార్థులు శ్రమదానం చేస్తారని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సురేష్‌రెడ్డి, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యాన్ని చేరుకోవాలి
● కేవీ సుబ్బారెడ్డి

కర్నూలు(ఎడ్యుకేషన్): విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా నిరంతరం శ్రమిస్తేనే ఫలితం సొంతం అవుతుందని కేవీ సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ చైర్మన్ డాక్టర్ కేవీ సుబ్బారెడ్డి అన్నారు. కళాశాలలో ఎంబీఏ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు శుక్రవారం ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ సమయాన్ని వృథా చేస్తే తిరిగి రాదని అన్నారు. విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలగాలని, తల్లిదండ్రులు ఆశయాలను నెరవేర్చాలని కరస్పాండెంట్ విజయలక్ష్మమ్మ సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వోడీ సుచరిత, అధ్యాపకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ కేవీ సుబ్బారెడ్డి

రేపు మంత్రి కాల్వకు సన్మానం

కర్నూలు(న్యూసిటీ): ఆంధ్రప్రదేశ్ బోయ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ, వాల్మీకి సేన ఆధ్వర్యంలో ఈ నెల 6న డోన్‌లో రాష్ట్ర గృహ నిర్మాణశాఖమంత్రి కాల్వశ్రీనివాసులు, వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ బీటీ నాయుడును ఘనంగా సన్మానించనున్నట్లు సమితి మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు పద్మజానాయుడు తెలిపారు. సమితి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. డోన్‌లోని వాల్మీకి విగ్రహం ఎదురుగా ఉన్న హైస్కూల్‌లో ఉదయం 11 గంటలకు సన్మానసభ, బహిరంగ సభ ఉంటుందన్నారు. జిల్లా నలుమూలల నుంచి వాల్మీకులు పెద్దఎత్తున తరలిరావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సమితి రాష్ట్ర అధ్యక్షుడు జె.శ్రీనివాసులు నాయుడు, బాలసంజన్న, వెంకటేశ్వర్లు, సూర్యవంశీ, ఎంబీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, దూపాడురాజు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న పద్మజా నాయుడు

నేడు జీఎస్టీపై అవగాహన

కర్నూలు(న్యూసిటీ): కర్నూలు బ్రాంచ్ ఆఫ్ ఐసీఏఐ, టాక్స్ బార్ అసోసియేషన్, చాంబర్ ఆఫ్ కామర్స్ సంయుక్త ఆధ్వర్యంలో జీఎస్టీపై శనివారం ఉచిత అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు ఐసీఏఐ కర్నూలు చైర్మన్ శేషాచలం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని చాంబర్ ఆఫ్ కామర్స్‌లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కార్యక్రమం ఉంటుందని, ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్ సతీష్ షరాఫ్ సలహాలు, సూచనలు ఇస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

కస్తూరి పాఠశాలలో ఎరుపురంగు దినోత్సవం


ఎరుపురంగు దుస్తులు ధరించిన చిన్నారులు

కర్నూలు(ఎడ్యుకేషన్): తెలుగు వీధిలోని కస్తూరి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో శుక్రవారం ఎరుపురంగు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఎరుపురంగు పండ్లు, కూరగాయలు, వస్తువును ప్రదర్శించారు. ఎరుపురంగు దుస్తులను ధరించి అలరించారు. బేబీ, ఎల్‌కేజీ, యూకేజీ విద్యార్థులకు రంగులపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ అన్నపూర్ణ తెలిపారు.

భాష్యంలో ఘనంగా వరలక్ష్మి వ్రతం


వరలక్ష్మివ్రతంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

కర్నూలు(ఎడ్యుకేషన్): డాక్టర్స్ కాలనీలోని భాష్యం పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు, ఉపాధ్యాయులు వరలక్ష్మివ్రతం నిర్వహించారు. అమ్మవారిని రకరకాల పూలు, నగలతో అలంకరించారు. సంప్రదాయ దుస్తుల్లో హాజరైన విద్యార్థినులు మాతృమూర్తులకు వాయనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాంప్రసాద్, జోనల్ ఇన్‌చార్జ్ అనిల్‌కుమార్, లిటిల్‌చాంప్స్ ఇన్‌చార్జ్ మాధవీలత, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



కర్నూలు(ఎడ్యుకేషన్) నగరంలో శ్రీలక్ష్మి పాఠశాల విద్యార్థులు శుక్రవారం 'ఇండియా మార్చ్ ఫర్ సైన్స్' ర్యాలీ నిర్వహించారు. స్థూల జాతీయోత్పత్తిలో 3శాతం సాంకేతిక విద్య అభివృద్ధికి ఖర్చుపెట్టాలన్న డిమాండ్‌తో బ్రేక్ త్రూ సైన్స్ సొసైటీ ఈ కార్యక్రమం నిర్వహించింది.


బలవంతపు వీఆర్ఎస్ వద్దు
● ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం

కర్నూలు(రాజ్‌విహార్): 30 ఏళ్ల పనిచేసిన ప్రభుత్వ ఉద్యోగులకు గ్రేడింగ్ పెట్టడం అన్యాయమని ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివకుమార్ అన్నారు. ట్రాన్స్‌కో కార్యాలయంలో శుక్రవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగులను బలవంతపు వీఆర్ఎస్‌తో ఇంటికి పంపించాలనే ఆలోచన ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. 30 ఏళ్ల పనిచేసి అనారోగ్యంపాలైనవారికి గ్రేడింగ్ పెట్టడం దురదృష్టకరమని, ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు టీకాలు తప్పనిసరి
● డాక్టర్ అరుణ జ్యోతి


టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

కర్నూలు(సి.క్యాంప్): పిల్లలకు వ్యాధులు సోకకుండా టీకాలు తప్పనిసరిగా వేయించాలని డాక్టర్ అరుణజ్యోతి సూచించారు. నగరంలోని 47వ వార్డు రోజావీధిలో తట్టు, రుబెల్లా టీకా వ్యాధులు రాకుండా శుక్రవారం వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అరుణజ్యోతి మాట్లాడుతూ ప్రాణాంతకమైన వ్యాధుల నుంచి పిల్లలను కాపాడుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. 9 నెలల వయస్సు నుంచి 15 సంవత్సరాల మధ్య వయస్సు వారందరికీ తట్టు, రుబెల్లా టీకాను వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు స్వాతి, రంగమ్మ, శోభారాణి, సుమలత, శేషమ్మ పిల్లలు పాల్గొన్నారు.



ఆదర్శం..అష్టకష్టం

- ప్రారంభం కాని హాస్టల్ వసతి
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న విద్యార్థినులు, తల్లిదండ్రులు
- ఆరేళ్లుగా పీఈటీ నియామకం లేదు
- పగిలిన కిటికీలు, లోపించిన పర్యవేక్షణ



కల్లూరు: మండలంలోని పెద్దపాడు సమీపానున్న ఆదర్శ పాఠశాల విద్యార్థులు అష్టకష్టాలపాలవుతున్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల కోసం రూ. 40 లక్షలు వెచ్చించి నిర్మించిన ఆదర్శ పాఠశాల వసతి గృహం ఉపయోగంలోకి రాలేదు. నిర్మాణం పూర్తి చేసి పాఠశాల యాజమాన్యానికి కాంట్రాక్టర్ అప్పగించారు. ఇప్పటికి రెండు సంవత్సరాలు పూర్తి అవుతున్నా విద్యాశాఖ అధికారులు భవనాన్ని ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవడం లేదని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆరోపిస్తు న్నారు. ప్రహరిగోడ, అప్రోచ్‌రోడ్డు, టీచర్ల కొరతతో వేదిస్తున్నాయి.

భవనం ఉన్నా.. వసతి లేదు..

ఆదర్శ పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు 396 మంది విద్యార్థులు ఉండగా, ఇంటర్ విద్యార్థులు 189 మంది ఉన్నారు. వీరికి మాత్రమే ప్రభుత్వం హాస్టల్ వసతి కల్పిస్తోంది. ఆ ప్రకారం 189 మంది విద్యార్థులకు హాస్టల్ వసతికి అర్హులు. హాస్టల్ ప్రారంభానికి నోచుకోకపోవడంతో అమ్మాయిలు ప్రతి రోజు 20 నుంచి 28 కిలో. మీటర్ల గ్రామాల నుంచి బస్సులు, ఆటోలు, ద్విచక్రవాహనాలపై పాఠశాలకు వస్తున్నారు. దీంతో ప్రతి ఒక్కరికి దూరాన్ని బట్టి రూ.1500 వరకు ఖర్చు అవుతుంది.

పీఈటీ, సైన్స్ టీచర్స్ నియామకం లేదు

ఏపీ మోడల్ స్కూల్‌లో విశాలమైన గ్రౌండ్ అందుబాటులో ఉంది. విద్యార్థిని, విద్యార్థులకు ఆటలు ఆడుకోవాలని కోరికా ఉంది. అయితే మోడల్ స్కూల్ ప్రారంభం నుండి పీఈటీ టీచర్ నియామకం జరగలేదు. దీంతో ఆటలపై ఆసక్తి ఉన్న గ్రామీణ విద్యార్థులు నిరుత్సాహానికి లోనవుతున్నారు. అందరిలో పలు క్రీడల్లో పాల్గొని పథకాలు పట్టాలన్న ఆశలు అడియాశలుగానే మిగిలాయి. మరో పక్క సైన్స్ టీచర్ కొరత ఉండడంతో 9, 10, ఇంటర్, ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులు ఆందోళనలు చెందుతున్నారు.

పగిలిన హాస్టల్ కిటికీ అద్దాలు

ఏపీ మోడల్ స్కూల్ పర్యవేక్షణ లోపించడంతో హాస్టల్ కిటికి అద్దాలు గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. సదరు కాంట్రాక్టర్ భవనాన్ని రెండు సంవత్సరాల క్రితం యజమాన్యానికి అప్పజెప్పారు. అప్పటి నుండి హాస్టల్ నిరుపయోగంగానే ఉంది. ప్రహరిగోడ లేకపోవడంతో గొర్రెలు, బర్రెల కాపరులు, గుర్తు తెలియని వ్యక్తులు హాస్టల్ ప్రాంగణంలో తిరుగుతూ కిటికీల అద్దాలన్ని పగలగొట్టేశారు. విద్యాశాఖ అధికారులు మాత్రం ఒక వాచ్‌మెన్‌ను కూడా నియమించక నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

హాస్టల్‌ను వెంటనే ప్రారంభించాలి



మోడల్ స్కూల్ హాస్టల్ భవనాన్ని వెంటనే ప్రారంభించాలి. గ్రామాల నుండి ప్రతి రోజు తిరగాలంటే బాలికలమందరం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. హాస్టల్ వసతి ఉందని చేరాము. ఇంతవరకు ప్రారంభించలేదు. బాలికల సమస్యలు గుర్తించి హాస్టల్ ప్రారంభించాలి.

- యు.మహేశ్వరి, ఉల్లాల, ఇంటర్ ద్వితీయ సంవత్సరం

ప్రమాదమని తెలిసినా



ప్రయాణం ప్రమాదమని తెలిసినా రోజు ఆటోలో వస్తున్నాము. మా సమాచారం బాలికలు కూడా నెలకు రూ.1500 లు చార్జీలకు ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇంటి వద్ద తల్లిదండ్రులు ఆటోలలో స్కూల్‌కు వెళ్లడానికి ఇష్టపడం లేదు.

- జి.మౌనిక, పెద్దపాడు, ఇంటర్ ద్వితీయ సంవత్సరం

'జగన్ తీరు బాధాకరం'

కోడుమూరు(రూరల్): ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డి నంద్యాల సభలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై వాడిన తీవ్ర పదజాలం సభ్యసమాజం తలదించుకునేలా ఉందని అమడగుంట్ల టీడీపీ నాయకులు అన్నారు. మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ వెంకటేశ్వర్లు, తెలుగుయువత మండల అధ్యక్షుడు మాదన్న, రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తినే నడిరోడ్డుపై కాల్చాలని అనడం చూస్తుంటే ప్రజలకు ఇలాంటి వారు ఎలాంటి రక్షణ కల్పిస్తారని ఆయన మాట్లాడిన భాష వలనే అర్థమవుతుందని విమర్శించారు. పలు కేసుల్లో ఏవన్ ముద్దాయిగా ఉన్న జగన్ కోర్టు చుట్టూ తిరుగుతూ నీతులు వల్లించడం దెయ్యాలు వేదాలు చెబుతున్నట్లు ఉన్నాయని అన్నారు. అభివృద్ధి పట్ల తపిస్తూ రోజూ 18 గంటలు పనిచేస్తూ దేశంలోనే అగ్రరాజ్యంగా ఆంధ్రప్రదేశ్‌ను నిలబెట్టడానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి పనితీరుతో ఎక్కడ రాజకీయంగా నూకలు చెల్లుతాయోనని ఓర్వలేక నీచంగా మాట్లాడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్ష నేత హోదాలో వ్యవహరించాలనీ, ఇలాగే కొనసాగితే నడిరోడ్డుపై ప్రజలు బుద్ధిచెప్పే రోజులు వస్తాయని హెచ్చరించారు.

కూరగాయల పంటలపై రైతులకు అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్త సుజాతమ్మ

కోడుమూరు(రూరల్): మండలంలోని పులకుర్తిలో కూరగాయలు, ఉల్లి పంటలపై రైతులకు ఉద్యానవన శాఖ అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాట్ శాస్త్రవేత్త సుజాతమ్మ మాట్లాడుతూ ఉల్లిలో అధికంగా ఎరువుల వాడకం ఉన్నట్టు పరిశోధనలో వెల్లడైందన్నారు. అధిక ఎరువులు వాడకూడదని, తగిన మోతాదులో వినియోగించాలని తెలిపారు. కూరగాయ పంటల్లో సస్యరక్షణ కల్పు నివారణ చర్యలు వివరించారు. ఉద్యానవన శాఖ మండల అధికారిణి విజయలక్ష్మి మాట్లాడుతూ రైతులు ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటు చేసుకోవడంవల్ల దళారి వ్యవస్థ నిర్మూలించబడి గిట్టుబాటు ధరలు లభిస్తాయని తెలిపారు. ఉల్లి పంట నిల్వకు గోడౌన్ నిర్మాణానికి రైతు కట్టుకుంటే 50 శాతం రాయితీ, గ్రూపుగా ఏర్పడి నిర్మించుకుంటే 75 శాతం రాయితీ అందుతుందన్నారు.

పనులు ప్రారంభించండి: ఈవోఆర్డీ



స్థలాన్ని పరిశీలిస్తున్న ఈవోఆర్డీ, పంచాయతీ కార్యదర్శులు

ఓర్వకల్లు: చెత్తతో సంపద సేకరణకు అవసరమైన పనులు త్వరితగతిన చేపట్టాలని ఈవోఆర్‌డీ తిమ్మక్క కోరారు. శుక్రవారం మండల పరిధిలోని పూడిచర్ల గ్రామ సమీపాన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం పారిశుద్ధ్య పనులను పరిశీలించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెత్తతో సంపద సేకరణకు, షెడ్ నిర్మాణానికి రూ.4.60 లక్షలు ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా మంజూరు చేయడం జరిగిందన్నారు. మండలంలోని 20 గ్రామ పంచాయతీల్లో పనులు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. గ్రామంలో చెత్త సేకరించి ఆ సంపద సేకరణకోసం వర్మీకంపోస్ట్ ఎరువు తయారు చేసి పంచాయతీలకు కేటాయించారు. వర్మీకంపోస్ట్ నిధులు గ్రామ పంచాయతీలకు వినియోగించుకోవచ్చని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డి, సర్పంచ్‌లు సరోజమ్మ, టెక్నికల్ అసిస్టెంట్ నాయక్, గ్రామ పెద్దలు పుల్లారెడ్డి, ప్రకాశం, తిరుపాలు, శివుడు పాల్గొన్నారు.

నారాయణలో ఫ్యాన్సీడ్రెస్ పోటీలు



చిన్నారుల ప్రదర్శన, చిత్రంలో ఉపాధ్యాయులు

కర్నూలు (ఎడ్యుకేషన్): గాయత్రి ఎస్టేట్‌లోని నారాయణ పాఠశాలలో ఈ-కిడ్స్ విద్యార్థులకు ఫ్యాన్సీ డ్రెస్ పోటీలను నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ నాగ మల్లిక శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. చిన్నారుల్లో బడి పట్ల ఆసక్తి కలిగించేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు పాఠశాల ఈడీ కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో చిన్నారులు వివిధ వేషధారణలతో అలరించారు. కార్యక్రమంలో డీన్ రమేష్ రెడ్డి, ఏజీఎం శ్రీకాంత్ రెడ్డి, ప్రోగ్రాం ఇన్‌చార్జి పెట్రీషియా, వైస్ ప్రిన్సిపాల్ శిరీష పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేయవద్దు: కాంగ్రెస్

కర్నూలు(రాజ్‌విహార్): విలువలతో కూడిన రాజకీయాలతో ప్రజలకు సేవ చేయాలని, రాజీనామా డ్రామాలతో ప్రజలను మోసం చేయవద్దని యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దూదేకుల ఖాసీం అన్నారు. కాంగ్రెస్ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ ముఖ్యుల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ చక్రపాణిరెడ్డి రాజీనామా చేయడం హాస్యాస్పదమన్నారు. ఇది ప్రజలు గమనిస్తున్నారని, తగిన సమయంలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. సమావేశంలో మల్లికార్జున, కిరణ్, నవీన్, ఆసీఫ్, చిన్నా తదితరులు పాల్గొన్నారు.

కష్టపడితేనే ఉన్నత స్థితికి: సీఈవో



సమావేశంలో మాట్లాడుతున్న మధు

కర్నూలు(ఎడ్యుకేషన్): కష్టపడి పనిచేస్తేనే ఉన్నత స్థితికి చేరుకోగలమని హైదరాబాద్ ఓఆర్‌బి ఇండస్ట్రీ ప్రైవేటు లిమిటెడ్ వ్యవస్థాపకుడు సీఈవో పర్వతనేని మధు తెలిపారు. స్థానిక బృందావన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో రోబస్ట్ అండ్ అంబియంట్ ప్లాటుఫాం ఫర్ టెక్నికల్ అప్‌గ్రేడ్స్(ర్యాప్టస్)ను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్మార్ట్ ఈజీడ మ్యాగ్నీన్ అంశంపై ఉపన్యాసం ఇచ్చి విద్యార్థులను ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ టీఎస్ఎస్ బాలాజీ, సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ పి.రామబయప్పరెడ్డి, కళాశాల డైరెక్టర్ శివప్రసాదరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ పి.గిరిష్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రమేష్‌రెడ్డి, ఎస్.నారాయణరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్షేత్రస్థాయి అవగాహన

కర్నూలు(ఎడ్యుకేషన్): స్థానిక వీకేఎమ్ లీడర్స్ స్కూల్ విద్యార్థులకు పోస్టల్, పోలీస్ శాఖల పనితీరు, చారిత్రక కట్టడం కొండారెడ్డి బురుజుపై శుక్రవారం క్షేత్రస్థాయి అవగాహన కల్పించారు. ఉత్తరాల బట్వాడా, పొదుపు పథకాల గురించి పోస్టల్ ఉద్యోగులు విద్యార్థులకు వివరించారు. సీసీ కెమెరాల పనితీరు, భద్రత చర్యల గురించి పోలీసు అధికారులు అవగాహన కల్పించారు. అనంతరం కొండారెడ్డి బురుజు వద్దకు విద్యార్థులను తీసుకువెళ్లి చారిత్ర నేపథ్యాన్ని వివరించారు. కార్యక్రమంలో రాజేశ్వరి, నిజాం తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నట్లు ప్రిన్సిపాల్ స్వర్ణలత తెలిపారు.

రేపు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు

కోడుమూరు: ఏపీ ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి 3 గంటల వరకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు అధ్యక్షుడు వేణుగోపాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సుశీల నేత్రాలయం సౌజన్యంలో స్థానిక విశ్రాంతి భవనంలో విశ్రాంతి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు పరీక్షలు నిర్వహిస్తారన్నారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులకు కార్నియా, గ్లకోమా, రెటినోపతి నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేస్తారని చెప్పారు. అవసరమైతే ఉద్యోగి ఆరోగ్య పరిరక్షణ పథకం ద్వారా రుసుం లేకుండా శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. హెల్త్ కార్డులు పొందిన సైనికులు, జర్నలిస్టులకు కంటిశుక్లం ఆపరేషన్లు ఉచితంగా నిర్వహించనున్నారని తెలిపారు.

లబ్ధిదారుల ఇబ్బందులు తొలగిస్తాం: హౌసింగ్ ఈఈ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్


లబ్ధిదారుతో మాట్లాడుతున్న హౌసింగ్ ఈఈ

కోడుమూరు(రూరల్): మండలంలో హౌసింగ్ లబ్ధిదారుల ఇబ్బందులను గుర్తించామని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హౌసింగ్ ఈఈ సత్యప్రసాద్‌రెడ్డి తెలిపారు. లబ్ధిదారుల ఇబ్బందులను వివరిస్తూ ఆంధ్రజ్యోతిలో వెలువడిన కథనానికి జిల్లా అధికారులు స్పందించారు. శుక్రవారం హౌసింగ్ ఈఈ సత్యప్రసాద్‌రెడ్డి అమడగుంట్ల, ఎర్రదొడ్డి, చిల్లబండ, ముడుమలగుర్తి, కృష్ణాపురం, వర్కూరు, పులకుర్తి, ప్యాలకుర్తి గ్రామాల్లో తిరిగారు. పలువురు లబ్ధిదారులు బిల్లులు అందని వైనాన్ని వారికి వివరించారు. బ్యాంకు ఖాతాలకు ఆధార్ అనుసంధానం జరిపించి ఎన్‌సీసీఐకి వివరాలు అందిన వెంటనే బిల్లుల చెల్లింపులు జరుగుతాయని ఆయన వివరించారు. ఈ సందర్భంగా ప్యాలకుర్తి, వర్కూరు, కెనరా బ్యాంక్, కోడుమూరు స్టేట్ బ్యాంక్ మేనేజర్లను కలిసి ఎన్‌సీసీఐకి లబ్ధిదారుల వివరాలను పంపాలని కోరారు. అలాగే ఎన్టీఆర్ గృహాలకు తహసీల్దార్ కార్యాలయం నుంచి పొజిషన్ సర్టిఫికెట్లు అందాయని, పీఎంజీవై ఇళ్లకు అందలేదని, అది కూడా ఆలస్యానికి ఒక కారణమని తెలిపారు. ఇంకా లబ్ధిదారులకు ఎన్ఆర్ఈజీఎస్ కింద జాబ్‌కార్డులు లేకుంటే జాబ్‌కార్డులు ఇప్పించే విధంగా కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఏఈ పారూక్‌హుసేన్, వర్క్ఇన్‌స్పెక్టర్ బాషా ఉన్నారు.

‘పత్తిపంట సాగులో సస్యరక్షణ చర్యలు చేపట్టండి’


పత్తి పంటను పరిశీలిస్తున్న ఏఈవో, విద్యార్థులు

ఓర్వకల్లు: రైతులు పత్తిపంట సాగులో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఏఈవో మధు కోరారు. శుక్రవారం మండల పరిధిలోని హుసేనాపురం గ్రామంలో గోపసుబ్బారెడ్డి, రమణారెడ్డి సాగుచేసిన పత్తిపైరును పరిశీలించారు. ఆయనతో పాటు ఆచార్య ఎన్‌జీ రంగా అగ్రికల్చర్ విద్యార్థులు కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొలంలో అక్కడక్కడ తెల్లనల్లి దోమ సోకిందని, రైతులు తక్షణమే సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. సోఫోర్‌బార్ 16 లీటర్ల నీటితో 40 నుంచి 50 ఎంఎల్ పంటపై పిచికారీ చేస్తే దోమ నివారణ అవుతుందన్నారు. అగ్రికల్చర్ విద్యార్థులకు రైతులు పంటపై సోకిన తెగుళ్ళ, వాటి నివారణ, యాజమాన్య పద్ధతులు వివరించారు. ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు, అధికారులు హనుమంతరావు, గౌతమి, పంటను పరిశీలించి అగ్రికల్చర్ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ వ్యవసాయంలో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు రైతులతో అవగాహన కల్పించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు నజీర్, నాగరాజు, సుబ్బారెడ్డి, రమణారెడ్డి, రమేష్, మహబూబ్‌ఖాన్, షబీర్‌ఖాన్ పాల్గొన్నారు.

గూడూరులో వర్షం.. రైతన్నల హర్షం

గూడూరు: పంటలు ఎండుముఖం పట్టిన వేళ శుక్రవారం సాయంత్రం కురిసిన వర్షం రైతన్నలకు ఊరటనిచ్చింది. ఉదయం నుంచి ఆకాశం మేఘావృతంగా ఉండి సాయంత్రం వేళ గంటపాటు ఏకధాటిగా వర్షం కురిసింది. దీంతో ఎండుముఖం పట్టిన పంటలకు ఊపిరినిచ్చింది. మండలంలో పత్తి, వేరుశనగ, కంది, ఉల్లి తదితర పంటలకు శుక్రవారం కురిసిన వర్షం ఉపయోగకరంగా ఉందని రైతులు హర్షం వ్యక్తం చేశారు.

ఉపశమనం కలిగించిన చిరుజల్లులు

కోడుమూరు(రూరల్): దాదాపు రెండు నెలల విరామం అనంతరం శుక్రవారం ఆకాశం మేఘావృతమై చిరుజల్లులు కురిశాయి. ఉదయం నుంచి సాయంత్రంలోగా రెండు, మూడు దఫాలుగా చిరు జల్లులు కురియడంతో కాస్త మేలు చేకూరినట్లయిందని రైతులు తెలిపారు. దాదాపు 15 రోజులుగా తీవ్ర ఎండలతో పంటలు అన్నీ ఎండిపోయే దశలో చిరుజల్లులు కొంతమేర ఊపిరి పోశాయని తెలిపారు.

భక్తిశ్రద్ధలతో శిలువ పండుగ


సిలువ దగ్గర ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

సి.బెళగల్: మండల కేంద్రంలో శుక్రవారం క్రైస్తవులు శిలువ పండుగ నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆగస్టు నెలలో శిలువ పండుగను ఘనంగా జరుపుకుంటారు. ఈ పండుగను పురస్కరించుకొని వర్షాలు కురవాలని కొండపై శిలువ దగ్గర ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డేవిడ్ రాజ్ హాజరై దైవజ్ఞానం గురించి బోధించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాస్టర్ సొలొమోన్, బీమన్న, సంఘపెద్దలు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం



ఓర్వకల్లులో అలంకరించిన అమ్మవారు, కోడుమూరులో వరలక్ష్మీ వ్రత వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్, ఆలయ సభ్యులు

ఓర్వకల్లు: మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం శ్రావణమాసం వరలక్ష్మి వ్రతం సందర్భంగా మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. ఓర్వకల్లులో చౌడేశ్వరిదేవికి మహిళలు ప్రత్యేక పూజలు జరిపి మొక్కుబడులు తీర్చుకున్నారు. పిల్లలకు మామిడి తోరణాలు, పూలదండలతో అలంకరించి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. ఆయా గ్రామాల్లో వెలసిన అమ్మవార్లకు ప్రత్యేక పూజలు జరిపారు.

ఘనంగా పూజలు

కోడుమూరు: స్థానిక శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రత పూజా కార్యక్రమాలు ఆలయ చైర్మన్ ఎద్దుల మహేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సీబీ లత పాల్గొని పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో పెద్దలు హేమాద్రిరెడ్డి, ఆలయం కమిటీ సభ్యులు రాజశేఖర్,

‘ఇ.తాండ్రపాడులో తాగునీటి కొరతను తీర్చండి’

కర్నూలు(రూరల్): కర్నూలు మండలం ఇ.తాండ్రపాడు గ్రామంలో తాగునీటి కష్టాలను తక్షణమే తీర్చాలని వైసీపీ మండల కార్యదర్శి సయ్యద్ శుక్రవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామంలోని 1, 2, 3, 4 వార్డుల్లో ఒక రోజు వస్తే నాలుగు రోజుల దాకా నీటి సరఫరా ఉండదన్నారు. దీంతో గ్రామంలో కొన్ని చోట్ల ఒక బిందె రూ. 10 చొప్పున మినరల్ వాటర్‌కు వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. నీటికొరతపై ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్థానిక అధికారి స్పందించడం లేదని సయ్యద్ ఆరోపించారు. ఇలాగే కొనసాగితే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత: కమిషనర్


పనులను పరిశీలిస్తున్న కమిషనర్

గూడూరు: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతగా గుర్తించాలని కమిషనర్ నయామ్ అహమ్మద్ కోరారు. శుక్రవారం నగర పంచాయతీ పరిధిలో పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ నయామ్ అహమ్మద్ మాట్లాడుతూ గూడూరు నగర పంచాయతీని స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్‌పీరా, వెంకటేశ్వర్లు, సిబ్బంది ఉన్నారు.

పత్తిపై మరో తెగులు.. పేనుబంకతో సతమతం

కర్నూలు(అగ్రికల్చర్): జిల్లాలో సాగు చేసిన పత్తిపంటపై ఇప్పటికే గులాబి రంగు పురుగు వ్యాపించి అవస్థలు పడుతుంటే మరో తెగులు దర్శనం ఇవ్వడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. ఓర్వకల్లు మండలంలోని వివిధ గ్రామాల్లో పేనుబంక తెగులు సోకినట్లు వ్యవసాయాధికారులు గుర్తించారు. శుక్రవారం ఆగ్రానమి ఏడీఏ ఉమామహేశ్వరరెడ్డి, నందికొట్కూరు ఏడీఏ వీరారెడ్డి వారిసిబ్బంది ఓర్వకల్లు మండలంలో పత్తి పొలాలను పరిశీలించారు. ఈ మండలంలో పత్తి పొలాలకు గులాబిరంగు పురుగు సోకకున్నా పేనుబంక తెగులు వ్యాపించినట్లు ఉమామహేశ్వరరెడ్డి, వీరా రెడ్డి తెలిపారు. ఈ తెగులు నివారణకు డీల ర్లు, వ్యాపారుల సలహాలు కాకుండా వ్యవసాయాధికారుల సలహా ప్రకారం మందులు వాడాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

వర్షం కోసం ముస్లింల ప్రార్థనలు

సి.బెళగల్: వర్షం కోసం ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మండలంలోని సి.బెళగల్, మారందొడ్డి, గొల్లలదొడ్డి గ్రామాల్లో శుక్రవారం మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రవక్త మాట్లాడుతూ గత నెల రోజుల నుంచి వర్షం లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని, దీంతో శుక్రవారం వర్షం కోసం ఉపవాస ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. అలాగే మండలంలోని తిమ్మందొడ్డి, సంగాల, మాల సోమాపురం గ్రామాల్లో మారెమ్మ, తప్పలమ్మ, సుంకలమ్మ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి అవ్వా తాత పండుగను జరుపుకున్నారు. గ్రామంలో వర్షం కోసం పండుగలు జరుపుకోవడం ఆచారంగా వస్తోందని గ్రామ పెద్దలు తెలిపారు.

‘సమస్యలు పరిష్కరించండి’


కమిషనర్‌కు వినతిపత్రాన్ని సమర్పిస్తున్న కాంగ్రెస్ కౌన్సిలర్లు చరణ్‌కుమార్, మధుసూదన్

గూడూరు: తమ వార్డు సమస్యలపై నగర పాలక మండలి చిన్నచూపు చూస్తోందని కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు చరణ్ కుమార్, మధుసూదన్ ఆరోపించారు. శుక్రవారం గూడూరు నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ నయామ్ అహ్మద్‌కు వార్డు సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు చరణ్‌కుమార్, మధుసూదన్ మాట్లాడుతూ నగర పంచాయతీ పరిధిలో ఉన్న నాలుగు, ఆరు వార్డుల్లో సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీ వ్యవస్థ లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నా పాలక మండలి పట్టించుకోవడం లేదన్నారు. తమ వార్డుల్లో నిధుల కేటాయింపు చేయడం లేదని ఆరోపించారు. ఆరో వార్డులో 13వ ఆర్థిక సంఘం నిధులతో పైపులైన్ నిర్మాణం మంజూరైనప్పటికీ ఇప్పటి వరకు సంబంధిత కాంట్రాక్టర్ పనులు చేపట్టలేదని ఇందుకు కారణం పాలక మండలేనని ఆరోపించారు. ఇప్పటికైనా వార్డు సమస్యలను పరిష్కరించకపోతే కాలనీవాసులతో నగర పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

'మోడల్ స్కూల్‌కు బస్సు సర్వీసు ఏర్పాటు చేయాలి'

కోసిగి: కోసిగి సమీపంలో ఉన్న మోడల్ స్కూల్‌కు ఆర్టీసీ ఆర్టీసీ అధికారులు బస్సు సర్వీసు ఏర్పాటు చేయాలని గ్రామ స్థులు కోసిగయ్య, ఈరన్న, తిమ్మప్ప శుక్రవారం విలేకర్లకు తెలిపారు. పాఠశాల గ్రామానికి దాదాపు రెండు కిలోమీటర్ల దూరంలో ఉండటం వల్ల ప్రతి రోజు విద్యార్థులు కాలినడకన వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే బాలికల సౌకర్యం కోసం హాస్టల్‌ను ప్రారంభించాలన్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించి కోసిగి- ఐరన్‌గల్ బస్సు రోజూ మోడల్ స్కూల్‌కు తిరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

బస్టాండ్‌లో సమస్యల తిష్ట

- మూతపడ్డ మరుగుదొడ్లు
- నిరుపయోగంగా కొళాయిలు
- పట్టించుకోని ఆర్టీసీ అధికారులు

మంత్రాలయ మఠానికి జిల్లానుంచే కాకుండా ఇతర రాష్ట్రాల భక్తులు కూడా వస్తుంటారు. కానీ ఇక్కడి బస్టాండ్‌లో కనీసం తాగేందుకు నీరు లేదు, మరుగుదొడ్లు మూతపడ్డాయి. మహిళ లు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించాల్సి ఉంది



మూతపడిన మరుగుదొడ్లు


నిరుపయోగంగా ఉన్న కొళాయిలు

మంత్రాలయం: పట్టణంలోని బస్టాండ్ సమస్యల మయంగా మారింది. పుణ్యక్షేత్రం కావటంతో జిల్లా నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి భక్తులు ఇక్కడకు వస్తుంటారు. అయితే ఆర్టీసీ అధికారులు మెరుగైన సౌకర్యాలు కల్పించటంలో విఫలమయ్యా రని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.

మూతపడ్డ మరుగుదొడ్లు

పది రోజుల నుంచి మరుగుదొడ్లు మూతపడ టంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. అత్యవసరంగా వెళ్లాలంటే ముఖ్యంగా మహి ళలకు తీవ్ర ఇబ్బందిగా ఉంది. రాత్రి సమ యంలో బస్టాండ్‌లోనే మలమూత్ర విసర్జన చేస్తుండ టంతో ఆ ప్రాంతమంతా దుర్గంధంగా తయారైంది బస్టాండు ఆవరణలో ఏర్పాటు చేసిన కొళాయిల్లో నీరు రాకపోవడంతో అవి నిరుపయోగంగా మారాయి. దీంతో ప్రయాణికులు, భక్తులు నీళ్ల బాటిళ్లను కొనుగోలు చేసి దాహం తీర్చుకుంటున్నారు. బస్టాం డ్‌లో ఏర్పాటుచేసిన ఫ్యాన్లు తిరగకపోవడంతో ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని సమస్యలను పరిష్కరించి, మెరుగైన వసతులు కల్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

మఠం సిబ్బందికి దుస్తుల పంపిణీ

మంత్రాలయం: ఆరాధనోత్సవాల్లో భాగం గా మఠం సిబ్బందికి పీఠాధిపతి సుభుదేంద్ర తీర్థులు దుస్తులను పంపిణీ చేశారు. మఠం సిబ్బందికి, సంస్కృత పాఠశాలలో చదువు తున్న విద్యార్థులకు పీఠాధిపతి పంపిణీ చేశారు. మఠంలో ఏడు రోజులు పాటు జరిగే ఉత్సవాలకు సాంప్రదాయ దుస్తులను ధరించి భక్తులకు సేవలందించాలన్నారు. ఏఏవో మాధవశెట్టి, మేనేజర్ శ్రీనివాసరావు, అసిస్టెం ట్ మేనేజరు ఐపీ నరసింహమూర్తి, ధార్మిక అధికారి శ్రీపతి ఆచార్, వ్యాసరా జాచార్, ఇంజనీర్ సురేష్, బద్రినాథ్ పాల్గొన్నారు.

'హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి'

కోసిగి: స్థానిక ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌లోని సమస్యలను పరిష్కరించాలని గ్రామస్థులు రాజు, అనుమేష్, మధు, అంజినేయులు కోరారు. శుక్రవారం కోసిగిలో వారు విలేఖ రులతో మాట్లాడుతూ సంవత్సర కాలం నుంచి విద్యార్థులకు తాగునీటి వసతి లేకపో వడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే నాధుడే లేరన్నారు. జిల్లా అధికా రులు హాస్టళ్లను సందర్శించి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారే గానీ నెరవేర్చడం లేదని ఆరోపించారు. వెంటనే సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

'కార్మిక సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం'

కోసిగి: కార్మికుల సమస్యలను పరిష్కరిం చడంలో ప్రభుత్వం విఫలమైందని సీఐటీ యూ జిల్లా కార్యదర్శి గోపాల్ విమర్శించారు. శుక్రవారం కోసిగిలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో డివిజన్ శిక్షణ తరగతులు జరిగాయి. పంచాయతీ, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ, వీఆర్‌ఏల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కార్మికులకు నెలకు రూ. 20వేలు కనీస వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. సమగ్ర చట్టాన్ని అమల్లోకి తీసుకరావాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే సీఐటీయూ



మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు

ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చ రించారు. రాముడు, లింగన్న, మల్లికార్జున, వీరేష్, తిక్కయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

పనిచేయని చేతి పంపు


పనిచేయని చేతిపంపు

పెద్దకడుబూరు: స్థానిక సహకార సొసైటీ కార్యాల యం వద్ద ఉన్న చేతిపంపు పనిచేయటం లేదు. మరమ్మ తు చేయించాల్సిన అధికార లు పట్టించుకోవటం లేదు. నిత్యం సొసైటీ కార్యా యానికి ఎరువులను కొను గోలు చేసేందుకు వందలాది మంది రైతులు వస్తుంటారు. చేతిపంపు మరమ్మతులకు గురి కావడంతో రైతులు, సమీపాల్లో ఉన్న టీకొట్టులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొనింది. అంతేగాక సమీప కాలనీ వాసులు తాగునీటి కొరకు అవస్థలు పడుతున్నారు. చేతిపంపుకు మరమ్మతులు చేయించాలని అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. అధికారులు మరమ్మతులు చేపట్టాలని రైతులు, ఆయా కాలనీ వాసులు కోరుతున్నారు.

'నీటి ఎద్దడి నివారణ కోసం బోర్లు'


ఉప్పరహాల్‌లో వేస్తున్న బోరు

కౌతాళం: మండల పరిధిలోని ఉప్పరహాల్ గ్రామంలో నీటి ఎద్దడి నివారించడానికి పంచాయతీ నిధుల నుంచి శుక్రవారం రెండు బోర్లు వేసినట్లు సర్పంచ్ పార్వతి, ఉప సర్పంచ్ బాషా తెలిపారు. గ్రామంలోని ఎస్ఎస్ ట్యాంకుకు తుంగభద్ర దిగువ కాలువ నీటిని పంపింగ్ చేశామని, పంచాయతీ నిధులతో దాదాపు రూ. 6లక్షలను వ్యయం చేసి మరో తాగునీటి చెరువు నిర్మాణాన్ని చేపట్టామన్నారు. గ్రామస్థులకు తాగునీటి సమస్య రాకూడదన్న ఉద్దేశంతో బోర్లను వేసి ఆ బోరు నీటినే సరఫరా చేస్తామన్నారు.

'సీఎంకు జగన్ క్షమాపణ చెప్పాలి'


ఎన్.రమాకాంతరెడ్డి

పెద్దకడుబూరు: వైసీపీ అధినేత జగన్ మోహన్‌రెడ్డి సీఎం చంద్రబాబుకు బహిరంగ క్షమాపణ చెప్పాలని టీడీపీ జిల్లా కార్యదర్శి నరవ రమాకాంతరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మాట్లా డుతూ నంద్యాలలో సీఎంను రోడ్డుపై కాల్చి చంపాలనడం అప్రజాస్వామిక మన్నారు. ప్రతిపక్ష నాయకుడి హోదాలో ఉండి ఇలా మాట్లాడటం దారుణమ న్నారు. కొద్ది రోజుల క్రితం కడప ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచిన టీడీపీకి నంద్యాలలో గెలవడం కష్టమేమీ కాదన్నారు.

మరుగుదొడ్లు పరిశీలన


మరుగుదొడ్లను పరిశీలిస్తున్న దృశ్యం

మంత్రాలయం రూరల్: మండల పరిధిలోని రాంపురం గ్రామంలో నిర్మించిన మరుగుదొడ్లను ఎంపీడీవో మధు సూదన్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. వెంటనే అందరూ మరుగుదొడ్లు నిర్మించు కోవాలని సూచించారు. ఆగస్టు 15లోపు నిర్మిం చుకున్న వారికి ఓడీ ఎఫ్ కింద అవార్డులను ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 80శాతం మరుగుదొడ్లు పూర్తి చేశామని, మిగతా వాటిని త్వరలో పూర్తి చేస్తామన్నారు. అనంతరం మరుగుదొడ్లపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈవోఆర్డీ మల్లికార్జున, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాఘవేంద్రప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ జార్జ్ పాల్గొన్నారు.

'వ్యాక్సిన్ వినియోగించుకోండి'

కోసిగి రూరల్: మండల పరిధిలోని చింతకుంట, పల్లెపాడు గ్రామాల్లో డాక్టర్ కీర్తి ప్రియ ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. ఆమె మాట్లాడుతూ వ్యాక్సిన్‌ను తొమ్మిది నెలల నుంచి 15సంవత్సరాల లోపు చిన్నారులు వేయించుకోవాలని అన్నారు. గ్రామాల్లో ఉన్న పిల్లలను గుర్తించి ఈ వ్యాక్సిన్‌ను వేయించాలని, తట్టు, రూబెల్లా వంటి వ్యాధులు రావని ఆమె తెలిపారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం


పూజలందుకుంటున్న వరలక్ష్మి దేవి

కౌతాళం: మండలంలోని గ్రామాల్లో శ్రావణమాసం రెండో శుక్రవారం వరలక్ష్మీదేవి వ్రతం మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దేవిని ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చన, దీపారాధన, మహా మంగళహారతి వంటి పూజలను శాస్త్రబ ద్ధంగా నిర్వహించారు. కౌతాళంతో పాటు హాల్వి, బదినె హాల్, ఉరుకుంద, కుంతనహాల్, ఉప్పరహాల్, కామవరం, బాపురం గ్రామాల్లోను వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్


వ్యాక్సిన్‌ను వేయిస్తున్న ఎంఈవో

మంత్రాలయం రూరల్: మండల పరిధిలోని మాధవరం, చెట్నహళ్లి గ్రామాల విద్యార్థులకు ఎంఈవో ఈరన్న శుక్రవారం ఎంఆర్ వ్యాక్సిన్ టీకాలను వేయిం చారు. తొమ్మిది నెలల నుంచి 15సంవ త్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని విద్యార్థులకు సూచించారు. హెచ్ఎం లత, విద్యార్థులు, వైద్యులు పాల్గొన్నారు.

శ్రీమఠంలో వైభవంగా ద్వాదశి

మంత్రాలయం: రాఘవేంద్ర స్వామి మఠంలో శుక్రవారం ద్వాదశి వేడుకలను వైభవంగా నిర్వహిం చారు. తెల్లవారుజాము నుంచే రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి నిర్మాల్యవిసర్జన, సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం వంటి విశేష పూజలను నిర్వహించి స్వర్ణ కవచాలు, పట్టువ స్త్రాలు, వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. అనంతరం స్వర్ణ పల్లకిలో మృత్తిక బృందావనాన్ని ఉంచి ఆలయ ప్రాకారం చుట్టు ఊరేగించారు. సాయంత్రం ఉత్సవాల్లో భాగంగా ప్రహ్లాద రాయలను విశేషంగా అలంకరించి స్వర్ణ, రజత, గజ, చెక్క రథాలపై అధిష్టించి ఆలయ ప్రాకారం చుట్టూ ఊరేగించారు. అనంతరం ప్రహ్లాద రాయలకు ఊంజల సేవ చేసి మహా మంగళహారతులు నిర్వహించారు. దర్శనార్థం వచ్చిన భక్తులకు మఠం పీఠాధిపతి సుభుదేంద్రతీర్థులు ఫల, పుష్ప, మంత్రాక్షి తలు ఇచ్చి ఆశీర్వదించారు.


ఊరేగుతున్న ప్రహ్లాదరాయలు

కురిసింది వాన..

నందికొట్కూరు టౌన్: పట్టణంలో శుక్రవారం సాయంత్రం ఒక్కసారిగా నల్లని మేఘాలు కమ్ముకుని 20 నిమిషాలపాటు ఏకధాటిగా వర్షం కురిసింది. దీంతో ఎండుముఖం పట్టిన పొలాలు ఊపిరి వచ్చింది. మూడు రోజులుగా ఎండతీవ్రత ఉండడంతో ఉక్కపోతతో అల్లాడిన ప్రజలకు ఉపశమనం కలిగింది. పట్టణంలోని కొన్ని వీధులు జలమయం అయ్యాయి.


కమ్ముకున్న మేఘాలు

రైతు రథం ట్రాక్టర్లు కర్షకులకు అందేనా?

● ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ● ఎన్నికల కోడ్‌తో నిలిచిన లబ్ధిదారుల ఎంపిక

నందికొట్కూరు రూరల్ : రైతురథం ట్రాక్టర్లు రైతులకు అందేనా.. అనే సందేహం కలుగుతోంది. రైతు రథం పథకం కింద రాయితీపై ట్రాక్టర్లు అందజేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించి రెండు నెలలు గడుస్తోంది. రైతులు రూ.వెయ్యి డిపాజిట్ చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటున్నారు. ట్రాక్టర్ల కోసం రైతులు ఆశగా ఎదురు చూస్తున్నారు. ఈ తరుణంలో నంద్యాల ఉప ఎన్నిక కోడ్‌తో లబ్ధిదారుల ఎంపిక నిలిచిపోయింది. దీంతో రైతు రథం ట్రాక్టర్లు మంజూరు చేస్తారో.. లేదో అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

జిల్లాకు ఈ పథకం కింద 540 ట్రాక్టర్లు మంజూరు చేసి నియోజకవర్గాలకు వ్యవసాయాధికారులు కేటాయించారు. ట్రాక్టర్లను దక్కించుకునేందుకు అధికార పార్టీ నాయకులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. రానురాను కాడెద్దుల సేద్యం కనుమరుగవుతూ వస్తోంది. యంత్రాలతో ఆధునిక సేద్యం పెరిగిపోవడంతో ప్రభుత్వం రైతులకు రైతు రథం కింద రాయితీపై తక్కువ ధరకే రూ. 2లక్షలు ట్రాక్టర్లు ఇవ్వాలని నిర్ణయించింది. చిన్న, సన్నకారు రైతులు కాకుండా రాజకీయ పలుకుబడి ఉన్న రైతులు కూడా ట్రాక్టర్లు పొందేందుకు అధికార పార్టీ నాయకుల సిఫారస్సుతో వ్యవసాయాధికారులపై ఒత్తిడి తీసుకొస్తున్నారు. నందికొట్కూరు వ్యవసాయ సబ్‌డివిజన్‌కు ప్రభుత్వం 35 ట్రాక్టర్లు మంజూరు చేసింది.



ఒక్కో మండలానికి 7 ట్రాక్టర్లు కేటాయించి, అందులో ఎస్సీలకు 2, బీసీలకు 2, ఇతరులకు మూడు ట్రాక్టర్ల చొప్పున ఇవ్వాలని అధికారులు నిర్ణయించారు. దీంతో రైతు రథం ట్రాక్టర్ల కోసం రైతులు పోటీపడి రూ.వెయ్యి చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటున్నారు. ఈ పథకం కింద ట్రాక్టర్లను రైతులకు అందించేందుకు అనేక కంపెనీల యజమానులు వ్యవసాయాధికారులతో మాట్లాడుతున్నారు. సబ్ డివిజన్‌కు తక్కువ సంఖ్యలో ట్రాక్టర్లను కేటాయించడం, రాజకీయ నాయకుల ఒత్తిళ్లు పెరగడంతో వ్యవసాయాధికారులు దిక్కు తోచని పరిస్థితిలో ఉన్నారు. ఉప ఎన్నికల కోడ్‌తో ఆన్‌లైన్ దరఖాస్తులకే పరిమితమయ్యారు. ట్రాక్టర్ల కోసం కొందరు రైతులు వ్యవసాయ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. అర్హులైన చిన్న, సన్నకారు రైతులకు రైతురథం ట్రాక్టర్లు అందుతాయోలేదోనని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ ఆదేశాలు అందితే లబ్ధిదారుల ఎంపిక

ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందితే రైతురథం పథకం కింద లబ్ధిదారులను ఎంపిక చేస్తాం. రైతులు ఇప్పటికే రూ.వెయ్యి చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటున్నారు. మండలానికి 7 ట్రాక్టర్ల చొప్పున మంజూరు చేశారు.

- వీరారెడ్డి, ఏడీఏ

'ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి'


సమావేశంలో మాట్లాతున్న దుర్గాప్రసాద్

జూపాడుబంగ్లా: గ్రామీణ ప్రాంత దళితులు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ రిసోర్స్ సెంటర్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ దుర్గాప్రసాద్ అన్నారు. జూపాడుబంగ్లాలో శుక్రవారం కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షురాలు వేల్పుల జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్, ఎస్సీ కార్పొరేషన్ నిధులను దళితుల కోసం ప్రభుత్వం ఖర్చు చేస్తోందని ఆయన తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకుని జీవనోపాధి పొందాలన్నారు. వేల్పుల జ్యోతి మాట్లాడుతూ పింఛన్లు, రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమంలో అర్హులైన వారందరికీ పింఛన్లు, రేషన్‌కార్డులు మంజూరు చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో మరియమ్మ, కుమారి, రంగస్వామి పాల్గొన్నారు.

'ప్రతిభకు వైకల్యం అడ్డుకాదు'


గానకచేరి నిర్వహిస్తున్న అంధులు

నందికొట్కూరు టౌన్: ప్రతిభకు వైకల్యం అడ్డు కాదని, దివ్యాంగులు తమకు నచ్చిన రంగాల్లో రాణించాలని నవనంది ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ శ్రీధర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని నవనంది హైస్కూల్‌లో అంధుల స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో గాన కచేరి నిర్వహించారు. కార్యక్రమంలో అంధులు సినిమా పాటలు పాడి విద్యార్థుల, ఉపాధ్యాయుల మన్ననలు పొందారు. సేవా సమితి అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల సహకారంతో తమ ప్రతిభను పాటల రూపం లో ప్రదర్శిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు, ప్రజలు తమ గానకచేరితో సంతోష పడిన వారు తమ సంస్థకు తగినంత సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమం అనంతరం శ్రీధర్ మాట్లాడుతూ సేవా కార్యక్రమంలో నవనంది ఎడ్యుకేషనల్ సొసైటీ తమవంతు సేవలను అందిస్తోందని తెలిపారు. దివ్యాంగులు మనోధైర్యం కోల్పోకుండా తమ ప్రతిభను చాటి ఆదర్శవంతులుగా నిలవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అంధుల స్వచ్ఛనందా సభ్యులు ప్రేమ్‌కుమార్, రాఘవ, ప్రశాంత్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా వరలక్ష్మి వ్రతం


వరలక్ష్మీ దేవికి పూజలు నిర్వహిస్తున్న మహిళలు

నందికొట్కూరు రూరల్: నందికొట్కూరు పట్టణంలో శుక్రవారం వరలక్ష్మివ్రతం వైభవంగా జరుపుకున్నారు. కన్యకపరమేశ్వరి, చౌడేశ్వరి, సాయిబాబా ఆలయాల్లో శ్రావణ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఇళ్లల్లో వరలక్ష్మిదేవికి ప్రత్యేకంగా ఆలకరించి పూజలు నిర్వహించారు.

జూపాడుబంగ్లాలో..

జూపాడుబంగ్లాలో శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మి వ్రతం ఘనంగా నిర్వహించారు. సరస్వతీదేవి ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా ఆలకరించి కుంకుమార్చన, ప్రత్యేక పూజలు చేశారు. ఇళ్లల్లో మహిళలు వరలక్ష్మి దేవి చిత్రపటాలు, విగ్రహాలకు ప్రత్యేక ఆలంకరణ చేసి పూజలు నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

చెత్త సేకరణ షెడ్ల నిర్మాణాలకు స్థల పరిశీలన

పగిడ్యాల: మండల పరిధిలోని కొత్త ముచ్చుమర్రి గ్రామంలో చెత్త సేకరణ షెడ్ల నిర్మాణానికి ఈవోఆర్డీ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థలాన్ని పరిశీలించారు. గ్రామాల్లోని చెత్తచెదారాన్ని సేకరించి షెడ్లల్లో నిల్వ ఉంచి ఎరువులను తయారు చేసేందుకుగాను ప్రతి గ్రామానికి ఒక షెడ్‌ను నిర్మిస్తారు. మండలంలో ముచ్చుమర్రి, నెహ్రూనగర్, పగిడ్యాల, లక్ష్మాపురం గ్రామపంచాయతీల్లో చెత్తసేకరణ షెడ్ల నిర్మాణాలు చేపట్టేందుకు అవసరమైన స్థలాలను ఎంపిక చేయాల్సి ఉందన్నారు. షెడ్ల నిర్మాణానికి స్థలాలను ఎంపిక చేసి జాబితా సిద్ధం చేయాలని ఎంపీడీవో విజయలక్ష్మి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ జ్యోతి, వీఆర్వో వెంకటస్వామి ఉన్నారు.

మోడల్ హాస్టళ్లకు కోడ్ దెబ్బ


మోడల్ హాస్టల్

జూపాడుబంగ్లా: జిల్లాలో నంద్యాల ఉప ఎన్నిక కోడ్ వల్ల మోడల్ హాస్టళ్లు ప్రారంభం కాలేదు. ఈ నెల మొదట్లో హాస్టళ్లను ప్రారంభించేందుకు జిల్లా అధికారులు ఏర్పాట్లను చేశారు. ఇందుకు కోసం ఇంటర్వ్యూలు నిర్వహించి వార్డెన్లను ఎంపిక చేశారు. వారికి నియామక పత్రాలు ఇచ్చేలోపే నంద్యాల ఉప ఎన్నిక కోడ్ అమల్లోకి వచ్చిం ది. దీంతో ఆదర్శ పాఠశాలల హాస్టళ్ల ప్రారం భం మరో నెలరోజులు పట్టే అవకాశం ఉంది. కర్నూలు మినహా రాష్ట్రంలో మిగతా జిల్లాల్లో మోడల్ హాస్టళ్లు ప్రారంభమైనట్లు అధికారులు చెబుతున్నారు. హాస్టళ్లల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశారు. భోజనం కోసం బియ్యం తెప్పించారు. వంట పాత్రలు, వంటసామగ్రి అందుబాటులో ఉంచారు. వాచ్ మన్లను గత విద్యాసంవత్సరంలోనే నియమించారు. వార్డెన్ల నియామకం కోసమే హాస్టల్ భవనాలు ప్రారంభం కావడంలో జాప్యం జరుగుతూ వస్తుంది. జిల్లాలో 33 ఆదర్శ పాఠశాలల హాస్టళ్లల్లో 30 హాస్టళ్లు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.

త్వరలోనే హాస్టల్ భవనాన్ని ప్రారంభిస్తాం



ఆదర్శ పాఠశాల హాస్టల్ భవనాన్ని త్వరలోనే ప్రారంభిస్తాం. నంద్యాల ఉప ఎన్నిక కోడ్ రావడంతో వార్డెన్ల నియామకానికి బ్రేక్ పడింది. వార్డెన్లను నియమించిన వెంటనే హాస్టల్ ప్రారంభిస్తాం. విద్యార్థులకు హాస్టల్‌లో అన్ని వసతులు కల్పిస్తున్నాం.

- హుసేన్‌వలి, ప్రిన్సిపాల్, ఆదర్శ పాఠశాల

ఉపాధి సిబ్బందిపై కూలీల ఆగ్రహం

పగిడ్యాల: ఉపాధి హామీ పథకం కింద పనులు చేసి నెలలు గడుస్తున్నా బిల్లులు అందడంలేదని, ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతాలు పట్టుకుని కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఎందుకు కాలయాపన చేస్తున్నారని ఉపాధి సిబ్బందిపై కూలీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి కూలీల జాబ్‌కార్డుకు ఆధార్ అనుసంధానంలో భాగంగా టెక్నికల్ అసిస్టెంట్ కవిత, సీనియర్ మేటీల ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమానికి బ్యాంకు అధికారులు, ఉపాధి సిబ్బంది హాజరుకావాల్సి ఉండగా కిందిస్థాయి సిబ్బంది మాత్రమే కూలీల వివరాలను సేకరిస్తుండడంతో కూలీలు మండిపడ్డారు.

తమకు రావాల్సిన బిల్లులు చెల్లింపులో ఎందుకు జాప్యం జరుగుతుందని కూలీలు నిలదీశారు. పగిడ్యాల గ్రామానికి చెందిన 1648 మంది కూలీలకు బిల్లులు నిలిచిపోయాయి. బిల్లుల కోసం కార్యాలయాలు, బ్యాంకుల చుట్టు తిరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం ఉపాధి కూలీలు లేదని మండిపడ్డారు.

సినిమా గైడ్

నందికొట్కూరు

శాంతి	: ఫిదా
శివశంకర్	: గౌతమ్‌నందా
అప్సర	: డీజే.. దువ్వాడ జగన్నాథం
శ్రీరామ	: వాసుకి
శ్రీకృష్ణ	: దండుపాళ్యం-2

నేడు ఎమ్మార్పీఎస్ అభ్యర్థి నరసింహులు నామినేషన్

నంద్యాల టౌన్: నంద్యాల అసెంబ్లీ ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఎమ్మార్పీఎస్ అభ్యర్థి భూపనపాటి నరసింహులు మాదిగ శనివారం నామినేషన్ వేయనున్నారు. శనివారం ఉదయం 9 గంటలకు స్థానిక దళితపేట నుంచి మాదిగలతో భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. దళితపేట నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి నామినేషన్ వేయనున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ తెలిపారు. ఆత్మాభిమాన ర్యాలీకి వేలాదిగా మాదిగలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

నేడు ఎస్‌బీఐ ఆధ్వర్యంలో భారీ రుణ మేళా



మాట్లాడుతున్న చీఫ్ మేనేజర్ సురేష్‌బాబు

నంద్యాల (కల్చరల్): నంద్యాల భారతీయ స్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచి ఆవరణలో శని, ఆదివారాల్లో భారీ రుణ మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ సురేష్‌బాబు విలేఖరుల సమావేశంలో తెలిపారు. ఈ రుణమేళా కార్యక్రమాన్ని ఎస్‌బీఐ ఏజీఎం బాబు, గురురాఘవేంద్ర విద్యాసంస్థల ఛైర్మన్ దస్తగిరిరెడ్డిల చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ రుణ మేళాలో గృహ, వాహన, వ్యక్తిగత, వ్యాపార, వ్యవసాయ రుణాలు, అలాగే డిజిటల్ బ్యాంకింగ్, డిజిటల్ సేవల గురించి వినియోగదారులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ లోన్స్ శ్యామ్‌సుందర్, యూనియన్ నాయకులు పూర్ణచంద్రరావు, కిరణ్‌కుమార్, మద్దిలేటి, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్ మనోహర్‌రావుకు నోయల్ డీర్ బంగారు పథకం



నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాలకు చెందిన డాక్టర్ పీజే మనోహర్‌రావు ప్రతిష్ఠాత్మకమైన నోయల్ డీర్ బంగారు పతక పురస్కారాన్ని అందుకున్నారు. భారత ప్రభుత్వ పంచదార కర్మాగారాల చీఫ్ డైరెక్టర్‌గా మనోహర్‌రావు పదవీ విరమణ చేశారు. ఆటో మొబైల్ రంగంలో పెట్రోల్ బదులు ఆల్కహాల్‌ను ఇంధనంగా వాడకంపై రాసిన వ్యాసానికి భారత ప్రభుత్వ పంచదార నిపుణుల సంఘం 2016-17కు గాను ఉత్తమ వ్యాసంగా గుర్తించి నోయల్‌డీర్ బంగారు పతకం పురస్కారాన్ని గురువారం కోయంబత్తూర్‌లో అందజేశారు. ఉత్తర ప్రదేశ్ షుగర్ కేన్ డెవలప్‌మెంట్ మినిస్టర్ సురేష్‌రాణా, తుని షుగర్ ఫ్యాక్టరీ ఎండీ ఎంఎస్ నాయుడు చేతుల మీదుగా మనోహర్‌రావు పురస్కారాన్ని అందుకున్నారు.

మనోహర్‌రావుకు పురస్కారం రావడంపై నంద్యాలలో ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.

ఓటరు దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించండి: తహసీల్దార్

నంద్యాల రూరల్: ఉప ఎన్నిక నేపథ్యంలో కొత్త ఓటరుగా నమోదు కోసం చేసుకొన్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని తహసీల్దార్ జయరామిరెడ్డి పోలింగ్ కేంద్రం స్థాయి పరిశీలకులకు సూచించారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో జరిగిన ఎలక్ట్రోల్ అధికారి, నియోజకవర్గ ఇన్‌చార్జి జయన్న, తహసీల్దార్, బూత్‌స్థాయి సుపర్ వైజర్లకు, అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా 14,000 దరఖాస్తులు వచ్చాయని, వాటిలో 2,665 దరఖాస్తులను పరిశీలించాల్సి ఉందని తెలిపారు. 18 సంవత్సరాలు దాటిన ప్రతి యువతీ యువకుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు.

నిర్మాణాత్మక అభివృద్ధి చేసి చూపాలి

రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి



మాట్లాడుతున్న రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి

నంద్యాల: నంద్యాల ఉప ఎన్నికల నేపథ్యంలో రాజకీయ క్రీడలకు తావులేకుండా.. ఒక నిర్దిష్టమైన నిర్మాణాత్మకమైన అభివృద్ధిని చేసి చూపాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో నంద్యాల అభివృద్ధికి చేపట్టాల్సిన మౌళిక అంశాల సాధనపై ప్రదర్శన కార్యక్రమం మున్సిపల్ కార్యాలయం ఎదుట జరిగింది. ఈ సందర్భంగా బొజ్జా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ ఎంతో ఘన చరిత్ర కలిగిన నంద్యాలలో సమస్యలు అంతే స్థాయిలో రాజ్యమేలుతున్నాయని, వాటిని పట్టించుకోవడంలో అన్ని రాజకీయ పార్టీలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. ప్రస్తుతం జరుగుతున్న ఉప ఎన్నికలు అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య జరిగే రాజకీయ క్రీడలకు వేదికగా మారాయని, ప్రజలను బలి చేస్తున్నారని విమర్శించారు. నంద్యాల ప్రజలకు ఒక స్పష్టమైన నిర్మాణాత్మకమైన అభివృద్ధిని చేసి చూపాలని డిమాండ్ చేశారు. పోటీలోకి దిగుతున్న రాజకీయ పార్టీలను సమస్యల పరిష్కారంపై ప్రశ్నించాలని పిలుపు నిచ్చారు. రాయలసీమ ప్రాంతానికి సాగునీరు, తాగునీటి విషయంలో కొనసాగుతున్న వివక్షపై ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. సిద్ధేశ్వరం అలుగు నిర్మాణం, శ్రీశైలంలో 854 అడుగుల కనీస నీటిమట్టం కొనసాగిస్తే నంద్యాలతో పాటు రాయలసీమ ప్రాంతానికి తాగునీటి ఇబ్బందులు పూర్తిగా తొలగిపోతాయన్నారు. పట్టిసీమ ద్వారా ఆదా అయ్యే నీటిని రాయలసీమకు చట్టబద్ధంగా కేటాయించాలని డిమాండ్ చేశారు. కృష్ణా డెల్టాకు పట్టిసీమ ద్వారా నీరు లభిస్తున్నందున శ్రీశైలం నుంచి నీటిని విడుదల చేయాల్సిన అవసరం లేదని, 875 అడుగుల నీటి మట్టం చేరుకున్న తరువాతే నాగార్జున సాగర్‌కు నీటిని విడుదల చేసేలా నూతన విధానాలు రూపొందించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. వాణిజ్యపరంగా నంద్యాల అభివృద్ధికి కారణమైన కేసీ కెనాల్ అంతరించి పోకుండా ఆయకట్టును కాపాడేందుకు గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణం తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి కన్వీనర్ వైఎన్ రెడ్డి, ప్రతినిధులు ఏర్వ రామచంద్రారెడ్డి, పుల్లయ్యగౌడ్, రమణారెడ్డి, పట్నం రాముడు, సుదర్శన్, మహేశ్వరరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

నంద్యాలను అభివృద్ధి చేస్తాం: మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి

నంద్యాల రూరల్: నంద్యాల పట్టణాన్ని అభివృద్ధి చేసేందుకే ముఖ్యమంత్రి మమ్మల్ని ఇక్కడకు పంపారని మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని భీమవరం గ్రామంలో ఆయన ఉప ఎన్నిక ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో శుద్ధ జలాలను అందించేందుకు పంచాయరాజ్ మంత్రి నారా లోకేష్ కొత్త ప్రణాళికను తయారు చేయించారన్నారు. ఈ ప్రణాళికకు 2019 నాటికి కార్య రూపం దాల్చనున్నదన్నారు. గత మూడు సంవత్సరాలుగా పదవులను అనుభవించి ఉప ఎన్నికలు వచ్చేసరికి అన్నదమ్ములిద్దరూ పార్టీకి అన్యాయం చేసి ప్రతిపక్షంలో చేరడం ద్రోహమని పేర్కొన్నారు. నంద్యాల ప్రజలు అభివృద్ధికే ఓటు వేస్తారన్న సత్యం వారు తెలుసుకోవాలన్నారు. ప్రచారంలో ఆయన వెంట నంద్యాల రూరల్ మండలం టీడీపీ అధ్యక్షుడు గురునాథ్‌రెడ్డి, సర్పంచ్ గొల్ల సూర్యనారాయణ, నాయకులు వెంకటేశ్వర్లు, జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

నైతిక విలువలు ఉంటే రాజీనామా చేయాలి: అంబటి



సమావేశంలో మాట్లాడుతున్న అంబటి రాంబాబు

నంద్యాల టౌన్: నైతిక విలువలు ఉంటే మంత్రి అఖిలప్రియ, ఎస్వీ మోహన్‌రెడ్డి తమ పదవులకు రాజీనామా చేసి టీడీపీలో చేరాలని వైసీపీ అధికార ప్రతినిధి అంబటి రాంబాబు పేర్కొన్నారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో గురువారం ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిల్పా చక్రపాణిరెడ్డి తన పదవికి రాజీనామా చేసి వైసీపీలో చేరడం తమ పార్టీకి గర్వకారణంగా ఉందన్నారు. వైసీపీ నుంచి టీడీపీలోకి 21 మంది ఎమ్మెల్యేలు వెళ్లారని, వారందరూ నైతిక విలువలు ఉంటే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి వైసీపీ గుర్తు మీద గెలిచి మంత్రి పదవి తీసుకోవడం సిగ్గు పడాల్సిన విషయమని పేర్కొన్నారు. లోక కళ్యాణం కోసం నరకాసురుడిని వధించారని గుర్తు చేశారు. జిల్లాలో హింసను ప్రోత్సహించింది టీడీపీ నాయకులేనని అన్నారు. చంద్రబాబునాయుడును కంత్రీ అని ఆయన మామ ఎన్టీఆర్ అన్న విషయాన్ని గుర్తు తెచ్చుకోవాలని సూచించారు. సీఎం ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. ఎన్నికలు వస్తేనే అభివృద్ధి చేస్తారా అని ప్రశ్నించారు. నంద్యాలలో వైసీపీ విజయం సాధిస్తుందని అంబటి పేర్కొన్నారు.

టీడీపీ గెలుపు ఖాయం: మంత్రి ఆదినారాయణరెడ్డి



మాట్లాడుతున్న మంత్రి ఆదినారాయణరెడ్డి

గోస్పాడు: నంద్యాల ఉపఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని, వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డికి పరాజయం తప్పదని మంత్రి ఆదినారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం సాంబవరం గ్రామంలో ఎమ్మెల్యేలు ఆమంచి కృష్ణమోహన్, ఎస్వీ మోహన్‌రెడ్డితో కలిసి మాట్లాడుతూ వైసీపీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి పగటి కలలు కంటున్నారన్నారు. నోటికి ఏది వస్తే అది మాట్లాడి ప్రజల్లో చులకనవుతున్నారన్నారు. హుందాతనం లేకుండా పిచ్చిపట్టినట్లు మాట్లాడటం సరికాదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కాల్చి వేయాలనడంలో ఆయన ఉద్దేశమేమిటో అర్థమవుతోందన్నారు. నంద్యాలను అభివృద్ధి చేస్తుంటే శిల్పా మోహన్‌రెడ్డి విమర్శలు చేస్తున్నారని, ఇప్పుడు అన్నకు తోడుగా తమ్ముడు శిల్పా చక్రపాణిరెడ్డి తోడై నంద్యాల అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోమా సరస్వతి, టీడీపీ నాయకులు మద్దిలేటిరెడ్డి, ఆదినారాయణ, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

నంద్యాలను నేనే అభివృద్ధిచేశా: శిల్పా



ప్రచారం నిర్వహిస్తున్న శిల్పా మోహన్‌రెడ్డి

నంద్యాల రూరల్: నంద్యాల పట్టణ అభివృద్ధికి బాటలు వేసింది తానేనని వైసీపీ నంద్యాల అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలం లోని బిల్లలాపురం గ్రామంలో శిల్పా మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధ్యక్షుడు జగన్‌మోహన్ రెడ్డి నంద్యాల బహిరంగ సభలో నంద్యాలను జిల్లా కేంద్రంగా చేస్తా న్నారని తెలిపారు. నంద్యాల రోడ్ల విస్తరణకు తాను రెండు విడతలుగా రూ.3 కోట్లు, రూ.2 కోట్లు మంజూరు చేశామన్నారు. పేద ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారన్నారు. నంద్యాలను మోడల్ టౌన్ షిప్ చేస్తామన్నారు. ఉప ఎన్నిక నేపథ్యంలో పట్టణంలో హడావిడిగా రోడ్ల విస్తరణను చేపట్టి, అనేక మంది చిన్న వ్యాపారుల నడ్డి విరిచారన్నారు. తాము ఎప్పుడూ రోడ్ల విస్తరణకు వ్యతిరేకులం కాదని, నష్టపోయిన వారికి ఖచ్చితంగా న్యాయం చేస్తామని పేర్కొన్నారు. 2018లో రాజగోపాల్‌రెడ్డికి ఎమ్మెల్సీ ఇస్తానని జగన్ మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారన్నారు. పట్టణంలో జరుగుతున్న రోడ్ల విస్తరణలో చాలా గూడు పుఠాని ఉందని పేర్కొన్నారు. సాయిబాబానగర్ నుంచి 100 అడుగుల రోడ్డు వెడల్పు చేయాలన్న నియమాలకు నీళ్లొదిలి ఎమ్మెల్సీ ఫరూక్ రెండు ధియేటర్ల స్థలం పోకుండా, ఆయన కాంప్లెక్స్ ఎక్కువ పోకుండా పద్మావతి ఆర్చీ వద్ద నుంచి శ్రీనివాససెంటర్ వరకు వెడల్పు కుదించటం లోనే అధికార పార్టీ కుతంత్రాలు బయటపడ్డాయని, వీటిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఉప ఎన్నికలో తనకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీపీ నాగిరెడ్డి, రాజగోపాల్ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
12
పత్తికొండ
కర్నూలు । శనివారం 5 ఆగస్టు 2017
పత్తికొండ । దేవనకొండ । మద్దికెర । తుగ్గలి

'చైనా వస్తువులను బహిష్కరించాలి'

పత్తికొండ: చైనా వస్తువులను బహిష్కరించాలని ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్ నాయకులు రంగాగౌడ్, చిన్న, నరేష్ పజలకు పిలుపునిచ్చారు. సంఘ్ పరివార్ ఆధ్వర్యంలో శుక్రవారం పత్తికొండలో చింతకాయలవీధి, టీచర్స్ కాలనీలతోపాటు పలు కాలనీల్లో కరపత్రాలను పంపిణీ చేశారు. భారతదేశ భూభాగాన్ని అక్రమణ చేసేందుకు ప్రయత్నిస్తున్న చైనాకు బుద్ధి చెప్పాలంటే వారి ఆర్థిక వ్యవస్థపై దెబ్బకొట్టాలని, అందుకు భారతదేశంలో చైనా వస్తువుల వాడకాన్ని మానివేయాలన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వరలక్ష్మి వ్రతం

మద్దికెర: మద్దికెర గ్రామంలోని చౌడేశ్వరీ దేవాలయంలో శ్రావణమాస వరలక్ష్మి వ్రతం పూజలు వైభవంగా జరిగాయి. శుక్రవారం మహిళలు ప విత్ర స్నానాలు చేసి దేవాలయాల ప్రాంగణంలో వరలక్ష్మి దేవికి పూజలు చేశారు. శ్రావణ మాసంలో వరలక్ష్మి వ్రతం చేయడం వల్ల ధనధాన్య ఆరోగ్యాలతో శుభం కలుగుతుందని ప్రజల నమ్మకం. మద్దికెరలోని గ్రామదేవత మద్దమ్మవ్వకు మహిళలు ప్రత్యేక పూజలను చేశారు. కార్యక్రమంలో మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



మద్దికెరలో అమ్మవారికి పూజలు చేస్తున్న అర్చకుడు, పత్తికొండలో పూజల్లో పాల్గొన్న మహిళలు

పత్తికొండ: శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని పత్తికొండలో మహిళలు వరలక్ష్మి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా కొత్తపేట కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. మహిళలు ఈ పూజల్లో పాల్గొని అమ్మవారి వ్రతం నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

అలాగే పత్తికొండ మండలంలోని ఆయా గ్రామాల్లో శ్రావణ శుక్రవారాన్ని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు ఇళ్ల ముందు ముగ్గులు వేసి కొత్త దుస్తులు ధరించి ఆలయాలకు వెళ్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

జగన్ నోరు అదుపులో పెట్టుకోవాలి

టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సాంబశివారెడ్డి


విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

పత్తికొండటౌన్: నంద్యాల బహిరంగ సభలో వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సీఎం చంద్రబాబును నడిరోడ్డుపై కాల్చాలని మాట్లాడడం తగదని, ఇప్పటికైనా నోరు అదుపులో ఉంచుకుని మాట్లాడితే మంచిదని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సాంబశివారెడ్డి హితవు పలికారు. శుక్రవారం టీడీపీ కార్యాలయంలో ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ ప్రతిపక్ష హోదాను మరిచి జగన్ ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిని కాల్చి చంపాలంటూ ఒక వీధి రౌడీలా మాట్లాడారన్నారు. నంద్యాలలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రజలు టీడీపీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని, అయితే ఓట మి ఖాయమని తెలుసుకున్న జగన్ ఇలా విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నారన్నారు. సర్పంచ్ సంఘం జిల్లా కార్యదర్శి బత్తిన లోక్‌నాథ్, తుగ్గలి టీడీపీ మండల కన్వీనర్ తిమ్మయ్యచౌదరి, పత్తికొండ మండల ఉపాధ్యక్షుడు కనకదిన్నె శీను, జూటూరు, పెద్దహుల్తి సర్పంచులు ఈశ్వరప్ప, తిప్పన్న, నాయకులు హోసూరు శ్రీనివాసులు, కృష్ణమూర్తి, భాస్కర్, గిరిగెట్ల ఎంపీటీసీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

'జీవామృతం వాడితే బెట్ట నివారించవచ్చు'


కషాయాన్ని తయారు చేసే విధానాన్ని రైతులకు వివరిస్తున్న దృశ్యం

దేవనకొండ: జీవామృతం వాడితే వర్షాభావ పరిస్థితులలో పంటలను బెట్ట నుంచి కాపాడుకోవచ్చునని వ్యవసాయాధికారి అల్తాఫ్ ఆలీఖాన్, ఆర్ట్‌ఆఫ్‌లీవింగ్ సభ్యుడు నాయుడు అన్నారు. శుక్రవారం మండలంలోని కప్పట్రాళ్ళ గ్రామంలో ఎన్‌పీఎం షాపును వారు ప్రారంభించారు. ప్రకృతిలో దొరికే వేప, కానుగ, సీతాఫల, ఉమ్మెత్త, వావిలాకు వీటితో కషాయాన్ని తయారు చేసుకోవడానికి నీమ్ పలవరైజర్ మిషన్‌ను ఓంప్లీస్ వారు అందజేశారు.

దీని ద్వారా ఏవిధంగా తయారు చేసుకోవాలన్న దానిపై రైతులకు వివరించారు. రైతులకు క్రాఫ్‌కార్డ్స్ ప్రకృతి వ్యవసాయంపై పలు సూచనలు, సలహాలిచ్చారు. కార్యక్రమంలో మెండర్ వెంకటరాముడు, రైతులు, పొదుపు మహిళలు, సీఆర్‌పీలు, ఎంపీఈవో చైతన్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్ వేయించండి: ఎంపీడీవో


చిన్నారులకు వ్యాక్సిన్ వేస్తున్న వైద్యసిబ్బంది

మద్దికెర: మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని పిల్లలందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని ఎంపీడీవో సుధాకర్ రాజు తెలిపారు. శుక్రవారం మద్దికెర జడ్పీ పాఠశాలలో ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9నెలల పిల్లల నుంచి 15ఏళ్ల లోపు చిన్నారులందరికీ వ్యాక్సిన్ వేయించాలన్నారు. ఎంఆర్ వ్యాక్సిన్ వేయించడం వల్ల తట్టు, రుబెల్లా వ్యాధులు సోకవని తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది రామ్మోహన్‌రావు, రామకృష్ణ, ధనలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు క్రిష్ణవేణి, పద్మజ, సావిత్రమ్మ పాల్గొన్నారు.

'ఈశ్వర్‌రెడ్డి ఆశయ సాధనకు పాటుపడుదాం'


ఈశ్వర్‌రెడ్డికి నివాళి అర్పిస్తున్న సీపీఎం నాయకులు

పత్తికొండటౌన్: మాజీ శాసనసభ్యుడు ఎర్రగుడి ఈశ్వర్‌రెడ్డి ఆశయసాధన కోసం పాటుపడుదామని సీపీఎం డివిజన్ కార్యదర్శి వీరశేఖర్, సీనియర్ నాయకులు రంగారెడ్డి, వెంకటేశ్వర్లు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో ఈశ్వర్‌రెడ్డి వర్ధంతి నిర్వహించారు. ముందుగా ఈశ్వర్‌రెడ్డి చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూస్వామ్య కుటుంబంలో జన్మించిన ఈశ్వర్‌రెడ్డి పేద, బడుగు వర్గాల కోసం ఎర్రజెండాను చేతపట్టి పోరాడిన నాయకుడని కొనియాడారు. కార్యక్రమంలో సీపీఎం, సీఐటీయూ నాయకులు దస్తగిరి, వెంకటేశ్వరరెడ్డి, శీను, ఈశ్వరయ్య, భాస్కర్‌రెడ్డి, నాగరాజు, సిద్దు, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

తుగ్గలి: మండలంలోని జీ.ఎర్రగుడి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే ఈశ్వర్‌రెడ్డి 38వ వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఈశ్వర్‌రెడ్డి స్థూపానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర నాయకుడు షడ్రక్ మాట్లాడుతూ ఈశ్వర్‌రెడ్డి సీపీఎం పార్టీకి ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. కార్యక్రమంలో సీపీఎం నాయకుడు రాంభూపాల్, జనవిజ్ఞానవేదిక నాయకుడు జగదీశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించండి: ఏఐఎస్‌ఎఫ్

దేవనకొండ: స్థానిక కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు జనార్దన్, మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీనివాసులు కోరారు. శుక్రవారం ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎంపీడీవో మహబూబ్‌బాషాకు వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో రెండు నెలల నుంచి తాగునీటి సమస్య ఉన్నా అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. విద్యార్థులకు ఇంటి వద్ద నుంచి తల్లిదండ్రులతో నీళ్లు తెప్పించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో ఉన్న కొళాయిలకు నీరు రాకపోవడంతో మరుగుదొడ్లకు వెళ్లేందుకు కూడా విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ నాయకులు రాముడు, మహేష్, హుసేన్ బాషా, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

'కరువు సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్తాం'

మద్దికెర: మండలంలో ఈ ఏడాది ఎన్నడూ లేని విధంగా కరువు విలయతాండవం చేస్తోందని టీడీపీ మండల ఉపాధ్యక్షుడు నరసింహులుగౌడ్, నాయకులు రంగస్వామి, రామాంజినేయులు అన్నారు. శుక్రవారం పెరవలి గ్రామంలో ఎండిపోయిన వేరుశనగ పంటను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విత్తనం సాగు చేసినప్పటి నుంచి ఇంతవరకు ఒక వర్షం కూడా రాలేదని తెలిపారు. మండలంలో కరువు సమస్యను ఉపముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం గత రెండేళ్లుగా రైతులను ఆదుకోవాలన్న ఉద్దేశంతో పంటనష్ట పరిహారం ఇస్తుందని అన్నారు. 2015 వరదల్లో సాగు చేసిన పంటలు కొట్టుకు పోయాయని, ఆ పరిహారం ఇంకా రాలేదన్నారు.

వర్షం కోసం పూజలు

మద్దికెర: వర్షం కురువాలని మండలంలోని మద్దికెర, ఎం.అగ్రహారం గ్రామాల్లోని కాలమ్మవ్వ, రాములమ్మవ్వ, మద్దమ్మలకు గ్రామస్థులు ప్రత్యేక పూజలు చేశారు. వివాహం కాని యువకులతో 101 నిండి బిందెతో నీళ్లు పోయించి, ఒక్కొక్క బిందెకు 101 టెంకాయలు కొట్టారు. అనంతరం చలువ కుండలతో మేళాతాళాలతో గ్రామ వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఆయా దేవాలయాల దగ్గర అన్నదానం చేశారు. సాయంత్రం గ్రామంలోని అన్ని బొడ్డురాయిలకు నీరు పోశారు. రాత్రి ఆయా దేవాలయాల వద్ద భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.


చలువ కుండలతో ఊరేగింపు

వినాయక విగ్రహ ప్రతిష్ఠలో వివాదం

పోలీసు స్టేషన్‌ను ఆశ్రయించిన కాలనీవాసులు

మద్దికెర: గణేశ్ విగ్రహాన్ని రాముడి దేవాలయ ఆవరణలో ప్రతిష్టించాలన్న ఉద్దేశంతో ప్రాంగణం శుభ్రం చేయడానికి వెళ్లిన కాలనీవాసులకు ఓ వ్యక్తి అడ్డు తగలడంతో వివాదం చోటు చేసుకుంది. దీంతో ఆ కాలనీవాసులు పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. వివరాల్లోకి వెళ్లితే మద్దికెర గ్రామంలోని రామ్‌నగర్ కాలనీ వాసులంతా చందాలు పోగుచేసుకుని వినాయక విగ్రహాన్ని ప్రతి ఏడాది నెలకొల్పుతున్నారు. శుక్రవారం కాలనీకి చెందిన మహిళలు రాముడి దేవాలయ ఆవరణలో శుభ్రం చేయడానికి వెళ్లగా కాలనీకి చెందిన ఓ వ్యక్తి దేవాలయంలో ప్రతిష్ఠించకూడదంటూ అడ్డు తగిలారు. దీంతో పరస్పరం వాదనలకు దిగడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. దీంతో కాలనీవాసులు పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించారు. ఎస్ఐ అబ్దుల్‌జహీర్‌తో మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా అక్కడే వినాయకుడిని ప్రతిష్ఠిస్తున్నామని, కావాలనే ఆ వ్యక్తి అడ్డు తగులుతున్నాడని ఆరోపించారు. మహిళలు అని చూడకుండా నానాదుర్భాషలాడుతున్నారని ఆరోపించారు. ఎస్ఐ మాట్లాడుతూ విచారణ జరిపి న్యాయం చేస్తామని తెలిపారు. పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించిన వారిలో పంచాయతీ సభ్యురాలు లక్ష్మీదేవి, కాలనీవాసులు రామచంద్ర, సోము ఉన్నారు.

ఆంధ్రజ్యోతి పత్తికొండ
13 కర్నూలు। శనివారం 5 ఆగస్టు 2017
పత్తికొండ । దేవనకొండ । మద్దికెర । తుగ్గలి

'చైనా వస్తువులను బహిష్కరించాలి'

పత్తికొండ: చైనా వస్తువులను బహిష్కరించాలని ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్ నాయకులు రంగాగౌడ్, చిన్న, నరేష్ ప్రజలకు పిలుపునిచ్చారు. సంఘ్ పరివార్ ఆధ్వర్యంలో శుక్రవారం పత్తికొండలో చింతకాయలవీధి, టీచర్స్ కాలనీలతోపాటు పలు కాలనీల్లో కరపత్రాలను పంపిణీ చేశారు. భారతదేశ భూభాగాన్ని ఆక్రమణ చేసేందుకు ప్రయత్నిస్తున్న చైనాకు బుద్ధి చెప్పాలంటే వారి ఆర్థిక వ్యవస్థపై దెబ్బకొట్టాలని, అందుకు భారతదేశంలో చైనా వస్తువుల వాడకాన్ని మానివేయాలన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వరలక్ష్మి వ్రతం


మద్దికెరలో అమ్మవారికి పూజలు చేస్తున్న అర్చకుడు, పత్తికొండలో పూజల్లో పాల్గొన్న మహిళలు

మద్దికెర: మద్దికెర గ్రామంలోని చౌడేశ్వరీ దేవాలయంలో శ్రావణమాస వరలక్ష్మి వ్రతం పూజలు వైభవంగా జరిగాయి. శుక్రవారం మహిళలు ప విత్ర స్నానాలు చేసి దేవాలయాల ప్రాంగణంలో వరలక్ష్మి దేవికి పూజలు చేశారు. శ్రావణ మాసంలో వరలక్ష్మి వ్రతం చేయడం వల్ల ధనధాన్య ఆరోగ్యాలతో శుభం కలుగుతుందని ప్రజల నమ్మకం. మద్దికెరలోని గ్రామదేవత మద్దమ్మవ్వకు మహిళలు ప్రత్యేక పూజలను చేశారు. కార్యక్రమంలో మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పత్తికొండ: శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని పత్తికొండలో మహిళలు వరలక్ష్మి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా కొత్తపేట కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. మహిళలు ఈ పూజల్లో పాల్గొని అమ్మవారి వ్రతం నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

అలాగే పత్తికొండ మండలంలోని ఆయా గ్రామాల్లో శ్రావణ శుక్రవారాన్ని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు ఇళ్ల ముందు ముగ్గులు వేసి కొత్త దుస్తులు ధరించి ఆలయాలకు వెళ్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

జగన్ నోరు అదుపులో పెట్టుకోవాలి

టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సాంబశివారెడ్డి


విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

పత్తికొండటౌన్: నంద్యాల బహిరంగ సభలో వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సీఎం చంద్రబాబును నడిరోడ్డుపై కాల్చాలని మాట్లాడడం తగదని, ఇప్పటికైనా నోరు అదుపులో ఉంచుకుని మాట్లాడితే మంచిదని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సాంబశివారెడ్డి హితవు పలికారు. శుక్రవారం టీడీపీ కార్యాలయంలో ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ ప్రతిపక్ష హోదాను మరిచి జగన్ ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిని కాల్చి చంపాలంటూ ఒక వీధి రౌడీలా మాట్లాడారన్నారు. నంద్యాలలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రజలు టీడీపీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని, అయితే ఓటమి ఖాయమని తెలుసుకున్న జగన్ ఇలా విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నారన్నారు. సర్పంచ్ సంఘం జిల్లా కార్యదర్శి బత్తిన లోక్‌నాథ్, తుగ్గలి టీడీపీ మండల కన్వీనర్ తిమ్మయ్యచౌదరి, పత్తికొండ మండల ఉపాధ్యక్షుడు కనకదిన్నె శీను, జూటూరు, పెద్దహుల్తి సర్పంచులు ఈశ్వరప్ప, తిప్పన్న, నాయకులు హోసూరు శ్రీనివాసులు, కృష్ణమూర్తి, భాస్కర్, గిరిగెట్ల ఎంపీటీసీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

'జీవామృతం వాడితే బెట్ట నివారించవచ్చు'


కషాయాన్ని తయారు చేసే విధానాన్ని రైతులకు వివరిస్తున్న దృశ్యం

దేవనకొండ: జీవామృతం వాడితే వర్షాభావ పరిస్థితులలో పంటలను బెట్ట నుంచి కాపాడుకోవచ్చునని వ్యవసాయాధికారి అల్తాఫ్ ఆలీఖాన్, ఆర్ట్‌ఆఫ్‌లివింగ్ సభ్యుడు నాయుడు అన్నారు. శుక్రవారం మండలంలోని కప్పట్రాళ్ల గ్రామంలో ఎన్‌పీఎం షాపును వారు ప్రారంభించారు. ప్రకృతిలో దొరికే వేప, కానుగ, సీతాఫల, ఉమ్మెత్త, వావిలాకు వీటితో కషాయాన్ని తయారు చేసుకోవడానికి నీమ్ పల్వరైజర్ మిషన్‌ను ఓంప్లీస్ వారు అందజేశారు.

దీని ద్వారా ఏవిధంగా తయారు చేసుకోవాలన్న దానిపై రైతులకు వివరించారు. రైతులకు క్రాప్‌కార్డ్స్ ప్రకృతి వ్యవసాయంపై పలు సూచనలు, సలహాలిచ్చారు. కార్యక్రమంలో మెండర్ వెంకటరాముడు, రైతులు, పొదుపు మహిళలు, సీఆర్‌పీలు, ఎంపీఈవో చైతన్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్ వేయించండి: ఎంపీడీవో


చిన్నారులకు వ్యాక్సిన్ వేస్తున్న వైద్యసిబ్బంది

మద్దికెర: మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని పిల్లలందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని ఎంపీడీవో సుధాకర్ రాజు తెలిపారు. శుక్రవారం మద్దికెర జడ్పీ పాఠశాలలో ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9నెలల పిల్లల నుంచి 15ఏళ్ల లోపు చిన్నారులందరికీ వ్యాక్సిన్ వేయించాలన్నారు. ఎంఆర్ వ్యాక్సిన్ వేయించడం వల్ల తట్టు, రుబెల్లా వ్యాధులు సోకవని తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది రామ్మోహన్‌రావు, రామకృష్ణ, ధనలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు క్రిష్ణవేణి, పద్మజ, సావిత్రమ్మ పాల్గొన్నారు.

'ఈశ్వర్‌రెడ్డి ఆశయ సాధనకు పాటుపడుదాం'


ఈశ్వర్‌రెడ్డికి నివాళి అర్పిస్తున్న సీపీఎం నాయకులు

పత్తికొండటౌన్: మాజీ శాసనసభ్యుడు ఎర్రగుడి ఈశ్వర్‌రెడ్డి ఆశయసాధన కోసం పాటుపడదామని సీపీఎం డివిజన్ కార్యదర్శి వీరశేఖర్, సీనియర్ నాయకులు రంగారెడ్డి, వెంకటేశ్వర్లు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో ఈశ్వర్‌రెడ్డి వర్ధంతి నిర్వహించారు. ముందుగా ఈశ్వర్‌రెడ్డి చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూస్వామ్య కుటుంబంలో జన్మించిన ఈశ్వర్‌రెడ్డి పేద, బడుగు వర్గాల కోసం ఎర్రజెండాను చేతపట్టి పోరాడిన నాయకుడని కొనియాడారు. కార్యక్రమంలో సీపీఎం, సీఐటీయూ నాయకులు దస్తగిరి, వెంకటేశ్వర్‌రెడ్డి, శీను, ఈశ్వరయ్య, భాస్కర్‌రెడ్డి, నాగరాజు, సిద్దు, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

తుగ్గలి: మండలంలోని జి.ఎర్రగుడి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే ఈశ్వర్‌రెడ్డి 38వ వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఈశ్వర్‌రెడ్డి స్థూపానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర నాయకుడు షడ్రక్ మాట్లాడుతూ ఈశ్వర్‌రెడ్డి సీపీఎం పార్టీకి ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. కార్యక్రమంలో సీపీఎం నాయకుడు రాంభూపాల్, జనవిజ్ఞానవేదిక నాయకుడు జగదీశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించండి: ఏఐఎస్ఎఫ్

దేవనకొండ: స్థానిక కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు జనార్దన్, మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీనివాసులు కోరారు. శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎంపీడీవో మహబూబ్‌బాషాకు వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో రెండు నెలల నుంచి తాగునీటి సమస్య ఉన్నా అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. విద్యార్థులకు ఇంటి వద్ద నుంచి తల్లిదండ్రులతో నీళ్లు తెప్పించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో ఉన్న కొళాయిలకు నీరు రాకపోవడంతో మరుగుదొడ్లకు వెళ్లేందుకు కూడా విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రాముడు, మహేష్, హుసేన్ బాషా, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

'కరువు సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్తాం'

మద్దికెర: మండలంలో ఈ ఏడాది ఎన్నడూ లేని విధంగా కరువు విలయతాండవం చేస్తోందని టీడీపీ మండల ఉపాధ్యక్షుడు నరసింహులుగౌడ్, నాయకులు రంగస్వామి, రామాంజినేయులు అన్నారు. శుక్రవారం పెరవలి గ్రామంలో ఎండిపోయిన వేరుశనగ పంటను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విత్తనం సాగు చేసినప్పటి నుంచి ఇంతవరకు ఒక వర్షం కూడా రాలేదని తెలిపారు. మండలంలో కరువు సమస్యను ఉపముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం గత రెండేళ్లుగా రైతులను ఆదుకోవాలన్న ఉద్దేశంతో పంటనష్ట పరిహారం ఇస్తుందని అన్నారు. 2015 వరదల్లో సాగు చేసిన పంటలు కొట్టుకు పోయాయని, ఆ పరిహారం ఇంకా రాలేదన్నారు.

వర్షం కోసం పూజలు

మద్దికెర: వర్షం కురువాలని మండలంలోని మద్దికెర, ఎం.అగ్రహారం గ్రామాల్లోని కాలమ్మవ్వ, రాములమ్మవ్వ, మద్దమ్మలకు గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. వివాహం కాని యువకులతో 101 నిండి బిందెతో నీళ్లు పోయించి, ఒక్కొక్క బిందెకు 101 టెంకాయలు కొట్టారు. అనంతరం చలువ కుండలతో మేళతాళాలతో గ్రామ వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఆయా దేవాలయాల దగ్గర అన్నదానం చేశారు. సాయంత్రం గ్రామంలోని అన్ని బొడ్డురాయిలకు నీరు పోశారు. రాత్రి ఆయా దేవాలయాల వద్ద భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.


చలువ కుండలతో ఊరేగింపు

వినాయక విగ్రహ ప్రతిష్ఠలో వివాదం

పోలీసు స్టేషన్‌ను ఆశ్రయించిన కాలనీవాసులు

మద్దికెర: గణేశ్ విగ్రహాన్ని రాముడి దేవాలయ ఆవరణలో ప్రతిష్ఠించాలన్న ఉద్దేశంతో ప్రాంగణం శుభ్రం చేయడానికి వెళ్లిన కాలనీవాసులకు ఓ వ్యక్తి అడ్డు తగలడంతో వివాదం చోటు చేసుకుంది. దీంతో ఆ కాలనీవాసులు పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. వివరాల్లోకి వెళితే మద్దికెర గ్రామంలోని రామ్‌నగర్ కాలనీ వాసులంతా చందాలు పోగుచేసుకుని వినాయక విగ్రహాన్ని ప్రతి ఏడాది నెలకొల్పుతున్నారు. శుక్రవారం కాలనీకి చెందిన మహిళలు రాముడి దేవాలయ ఆవరణలో శుభ్రం చేయడానికి వెళ్లగా కాలనీకి చెందిన ఓ వ్యక్తి దేవాలయంలో ప్రతిష్ఠించకూడదంటూ అడ్డు తగిలారు. దీంతో పరస్పరం వాదనలకు దిగడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. దీంతో కాలనీవాసులు పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించారు. ఎస్ఐ అబ్దుల్‌జహీర్‌తో మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా అక్కడే వినాయకుడిని ప్రతిష్ఠిస్తున్నామని, కావాలనే ఆ వ్యక్తి అడ్డు తగులుతున్నాడని ఆరోపించారు. మహిళలు అని చూడకుండా నానాదుర్భాషలాడుతున్నారని ఆరోపించారు. ఎస్ఐ మాట్లాడుతూ విచారణ జరిపి న్యాయం చేస్తామని తెలిపారు. పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించిన వారిలో పంచాయతీ సభ్యురాలు లక్ష్మీదేవి, కాలనీవాసులు రామచంద్ర, సోము ఉన్నారు.

సోమవారం సంపూర్ణ చంద్ర గ్రహణం

గోనెగండ్ల: సోమవారం సంపూర్ణ చంద్ర గ్రహణం ఏర్పడు తున్నట్లు వీరశైవ మఠం పీఠాధిపతి శివయ్య స్వామి శుక్రవారం విలేఖరులకు తెలిపారు. హేవిళంబి నామ సంవత్సరం శ్రావణ శుద్ధ పూర్ణిమ సోమవారం రాత్రి 11. 02గంటలకు చంద్రగ్రహణం ప్రారంభమవుతుందని, మోక్ష కాలం 12.33గంటలకు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కావున సంపూర్ణ సోమవారం దేవాలయాలు మూసివేస్తారని తెలిపారు.

మార్కెట్‌లో దుర్గంధం

- అపరిశుభ్రతకు నిలయంగా కూరగాయల మార్కెట్
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు

తాజా కూరగాయలు కొందామని మార్కెట్‌కు వస్తే అపరిశుభ్రత మధ్యే వాటిని కొనుగోలు చేయాల్సి వస్తోంది. వినియోగదారులు మార్కెట్‌లో ఉన్నంత సేపూ ముక్కు మూసుకునే ఉండాల్సి వస్తోంది. మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవలసి ఉంది.

ఎమ్మిగనూరు టౌన్: స్థానిక కూరగాయల మార్కెట్‌కు పట్టణవాసులు మాత్రమే గాకుండా, గ్రామీణ ప్రాంతంతవాసులు కూడా ప్రతిరోజూ కూరగాయలు కొనేందుకు వస్తుంటారు. తాజా కూరగాయలు దొరుకుతాయనకుంటే ప్రాంగణమంతా అపరిశుభ్రత, బురద తాండవిస్తోంది. దీంతో వినియోగదారులు ముక్కుమూసుకునే కూరగాయలు కొనుక్కోవలసి వస్తోంది.

మున్సిపాలిటీకి ఆదాయమున్నా..

కూరగాయల మార్కెట్ నుంచి మున్సిపాలిటీకి ఏటా లక్షల్లో ఆదాయం వస్తున్నా వ్యర్థాలు, చెత్త, చెదారం తొలగించే విషయంలో నిర్లక్ష్యం వహిస్తు నారని వ్యాపారులు, వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూరగాయాల దుర్వాసన వస్తుండటంతో వ్యాధులు ప్రబలుతాయో మోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మురుగు పారుదలకు కూడా సరైన సౌకర్యం లేదు. దీంతో చిన్నపాటి వర్షం వస్తే చాలు మార్కెట్ బురదమయంగా మారుతోంది. అడుగుతీసి అడుగు వేయలేని పరిస్థితి. నిత్యం



బురదలో ఇబ్బందులు పడుతున్న మహిళ

మార్కెట్‌ను శుభ్రం చేయించాల్సిన కాంట్రాక్టర్‌తో పాటు శానిటరీ విభాగం అధికారులు, సిబ్బంది తమకేమి పట్టలేదనట్లు వ్యవహరిస్తున్నారు. కూరగాయాల కోసం వచ్చే ప్రజలు ఇక్కడి దుర్గంధంతో నరకం అనుభవి స్తున్నారు. అపరిశభ్రతపై ప్రజలు మండిప డుతున్నారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు స్వచ్ఛభారత్‌కు ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో నిత్యం వందలాది మంది రాకపోకలు సాగించే కూరగాయాల మార్కెట్‌లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

చెడిపోయిన, పనికిరాని కూరగాయలను ఇష్టానుసారంగా పడేస్తుండటంతో దుర్గంధం రాజ్యమేలుతోంది. సిబ్బంది పట్టిచుకోవటం లేదు. దీంతో మార్కెట్‌కు రావాలంటేనే వినియోగదారులు భయపడుతున్నారు.



అధికారులు చర్యలు తీసుకోవాలి



తాజా కూరగాయలు కోసం వస్తే ఇక్కడ అపరిశుభ్రత రాజ్యమేలుతుంది. కూరగాయలపై ఈగలు, దోమలు వాలుతున్నాయి. విధిలేక కూరగాయలను తీసుకో వాల్సిన పరిస్థితి. నడవాడినికి కూడ ఇబ్బందిగా ఉంటుంది. అధికారులు ఏం చేస్తున్నట్లో అర్థం కావడం లేదు, ఇప్పటికైనా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలి.

- రాఘవేంద్రరావు, వెంకటాపురం కాలనీ.

గోనెగండ్లలో మోస్తరు వర్షం



గోనెగండ్లలో కురుస్తున్న వర్షం

గోనెగండ్ల: మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం మోస్తరు వర్షం కురిసింది. కారుమబ్బులు కమ్మడంతో భారీ వర్షం కురుస్తుందని రైతులు ఆశించారు. అయితే మోస్తరుగానే వర్షం కురియడంతో రైతులు నిరాశ చెందారు. చిన్నపాటి వర్షం కురిసినా వీధులు స్వల్పంగా జలమయమయ్యాయి.

లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలి : ఏడీఏ

ఎమ్మిగనూరు రూరల్: మండలంలోని పత్తి రైతులు తమ పొలాల్లో లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేసుకోవాలని ఏడీఏ రాఘవరెడ్డి సూచించారు. శుక్రవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ మండలంలోని రైతులు ఎక్కువగా పత్తి పంటను సాగు చేశారన్నారు. ప్రస్తుత సీజన్‌లో గులాబీ రంగు పురుగు ఆశించే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. లింగాకర్షక బుట్టలను ప్రభుత్వం 90శాతం సబ్సిడీతో అందజేస్తుందని వీటిని రైతులు వినియోగించుకోవాలన్నారు. నేటి నుంచి రైతులకు లింగాకర్షక బుట్టలు అందజేస్తామన్నారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలన్నారు. జొన్న 150 క్వింటాళ్ళు, సజ్జ 32.5క్వింటాళ్ళు, మొక్కజొన్న 308 క్వింటాళ్ళ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం

గోనెగండ్ల: శ్రావణ శుద్ధ ద్వాదశి సందర్భంగా శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గోనెగండ్లలో వీరశైవ మఠం పీఠాధిపతి వ్రతాన్ని నిర్వహించారు. గోపూజ, తులసి పూజ, అమ్మవారికి కుంకుమార్చన చేశారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ



పూజలు నిర్వహిస్తున్న ఎంపీపీ వాల్మీకి శంకరయ్య

ఎమ్మిగనూరు రూరల్: మండలంలోని ఎస్.నాగలాపురంలో నిర్మించిన దేవాలయంలో శుక్రవారం పెద్దమ్మవ్వ విగ్రహం, ధ్వజ ప్రతిష్ఠ నిర్వహించారు. ఉదయం నుంచే వేదపండితులు విశేష పూజలు నిర్వహించారు. గ్రామంలోని ప్రజలు ప్రతి ఇంటి నుంచి కుంభాలతో నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఎంపీపీ వాల్మీకి శంకరయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. తాగునీటి సమస్య తలెత్తకుండా సర్పంచ్ కృష్ణ, డీలర్ ఈరన్న నీటి ట్యాంకర్లను ఏర్పాటు చేశారు. శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని సిరాలదొడ్డి గ్రామంలో ప్రజలు నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

'ఐటీఐ యాజమాన్యంపై చర్య తీసుకోవాలి'

ఎమ్మిగనూరు: పట్టణంలోని ఐటీఐ కళాశాల యాజమాన్యంపై చర్య తీసుకోవాలని శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మను దహనం చేశారు. నాయకులు రంగస్వామి, తిమ్మగురుడు, వియేందర్ మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులకు ల్యాబ్ సౌకర్యం కల్పించకుండా కేవలం ధనార్జనే ధ్యేయంగా కళాశాలను ఏర్పాటు చేసి విద్యార్థులను మోసగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం సర్టిఫికెట్ ఇచ్చే కళాశాలగా మారిందని, ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు నవీన్, చాంద్, కేశవ్, శేఖర్, గిరి, కల్యాణ్ కుమార్, గిడ్డయ్య పాల్గొన్నారు.

'డిటెన్షన్ విధానాన్ని విరమించుకోవాలి'

ఎమ్మిగనూరు టౌన్: పాఠశాలలో 5, 8 తరగతుల్లో డి టెన్షన్ విధానం అమలును విరమించుకోవాలని యూటీఎఫ్ నాయకులు నాగమణి, యల్లప్ప, రామచేంద్ర, బాస్కర్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. భారతదేశంలో 74.04 అక్షరాశ్యత శాతం ఉండగా రాష్ట్రంలో 64.41శాతం ఉందని, డిటెన్షన్ విధానం అమలైతే డ్రాప్ అవుట్స్ పెరుగుతారన్నారు. కావున ఈ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. 2015అక్టోబర్ 4వ తేదిన రాష్ట్ర స్థాయిలో జరిగిన వర్క్‌షాపులో 95శాతం మంది పైన తెలిపిన విధానాన్ని వ్యతిరేకించారని రాష్ట్ర ప్రభుత్వం నాన్ డిటెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

'నిందితులను శిక్షించాలి'

నందవరం: అనంతపురం జిల్లా రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ గోళ్ల బాదెన్నను హత్య చేసిన వారిని అరెస్టు చేసి శిక్షించాలని నందవరం వాల్మీకి నాయకులు రాముడు, విశ్వనాథ్, తిమ్మప్ప, రాము, లక్ష్మన్నలు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు విలేఖరులతో మాట్లాడుతూ వాల్మీకుల అభివృద్ధి కోసం కృషి చేసిన బాదెన్నను హత్య చేయడం విచారకరమన్నారు. ఆయనకు సేవలకు మెచ్చి తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పదవిని కట్టబెట్టిందన్నారు. వాల్మీకులను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్న ఆయనను హత్య చేయడం బాధకరమన్నారు.

ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

- మోడల్ స్కూల్‌లో తట్టు, రూబెల్లా టీకాలు



మోడల్ స్కూల్‌లో టీకాలు వేస్తున్న దృశ్యం

నందవరం: ఆరోగ్యం పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రేష్మా కౌసిక్ పేర్కొన్నారు. శుక్రవారం పాఠశాలలో డా.నిర్మల ఆధ్వర్యంలో తట్టు, రూబెల్లా వ్యాక్సిన్‌లనుటీకాలు వేశారు. ప్రభుత్వం వేస్తున్న టీకాలను ఎప్పటికప్పుడే సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రస్తుతం మండలంలో అన్ని గ్రామాల్లోని పాఠశాలలో ఈ టీకాలు వేస్తున్నట్లు వారు తెలిపారు. హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాసులు, హెల్త్ అసిస్టెంట్ లక్ష్మన్న, గువ్వల జయరాముడు, దీపా, ఎస్తేరాణి పాల్గొన్నారు.

'వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి'

ఎమ్మిగనూరు టౌన్: వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ ఈనెల 6న శివ సర్కిల్‌ను దిగ్బంధించనున్నట్లు వీఆర్‌పీఎస్ తాలుకా నాయకుడు వీజీఆర్ కొండయ్య శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి వాల్మీకులను ఎస్టీలుగా గుర్తిస్తూ తీర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. వాల్మీకి ఫెడరేషన్‌కు రూ. వెయ్యి కోట్ల నిధులను విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి వాల్మీకులు అధికంగా హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

వైభవంగా వరలక్ష్మి పూజలు

ఎమ్మిగనూరు టౌన్: శ్రావణమాసం పురస్కరించుకొని శుక్రవారం మహిళలు వరలక్ష్మి వ్రతం వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఇళ్లలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా అమ్మవారి దేవాలయాల్లో విశేష పూజలు నిర్వహించి నోములు నోచారు. ఈ సందర్భంగా ఆలయ పూజార్లు అమ్మవార్లకు అభిషేకం, కుంకుమార్చన, తదితర పూజలు చేపట్టారు.

బీజేపీకి బుద్ధి చెప్పండి

- విద్యను కాషాయమం చేస్తారా
- పీడీఎస్‌యూ నాయకులు

గోనెగండ్ల: విద్యారంగాన్ని కాషామయం చేయడానికి ప్రయత్నిస్తున్న బీజేపీ ప్రభుత్వానికి విద్యార్థులు బుద్ధి చెప్పాలని పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు ఓంకార్, తాలుకా నాయకుడు సోమేష్ అన్నారు. శుక్రవారం స్థానిక గోనెగండ్ల జూనియర్ కళాశాలలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో నరేంద్ర అధ్యక్షతన విద్యార్థుల సమావేశం నిర్వహించారు. బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి విద్యారంగంపై చిన్నచూపు చూస్తున్నారని, ఆ పాఠశాలలో, హాస్టళ్లలో విద్యార్థులకు సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం చేస్తామన్నారు. అనంతరం గోనెగండ్ల పీడీఎస్‌యు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల



మాట్లాడుతున్న పీడీఎస్‌యూ నాయకులు

అధ్యక్షుడిగా మధు, కార్యదర్శిగా రంగస్వామి, సహాయ కార్యదర్శిగా దేవేంద్ర, మురళీ, సురేష్, ఉపాధ్యక్షుడిగా శేఖర్, నరేంద్ర, రాజు, కార్యవర్గ సభ్యుడిగా తేజ, పాండు, వినోద్, మరో 15మందిని ఎన్నుకున్నారు.

సోమవారం సంపూర్ణ చంద్ర గ్రహణం

గోనెగండ్ల: సోమవారం సంపూర్ణ చంద్ర గ్రహణం ఏర్పడుతున్నట్లు వీరశైవ మఠం పీఠాధిపతి శివయ్య స్వామి శుక్రవారం విలేఖరులకు తెలిపారు. హేవిళంబి నామ సంవత్సరం శ్రావణ శుద్ధ పూర్ణిమ సోమవారం రాత్రి 11. 02గంటలకు చంద్రగ్రహణం ప్రారంభమవుతుందని, మోక్ష కాలం 12.33గంటలకు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కావున సంపూర్ణ సోమవారం దేవాలయాలు మూసివేస్తారని తెలిపరు.

మార్కెట్‌లో దుర్గంధం

● అపరిశుభ్రతకు నిలయంగా కూరగాయల మార్కెట్

● పట్టించుకోని మున్సిపల్ అధికారులు

తాజా కూరగాయలు కొందామని మార్కెట్‌కు వస్తే అపరిశుభ్రత మధ్యే వాటిని కొనుగోలు చేయాల్సి వస్తోంది. వినియోగదారులు మార్కెట్‌లో ఉన్నంత సేపూ ముక్కు మూసుకునే ఉండాల్సి వస్తోంది. మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవలసి ఉంది.

ఎమ్మిగనూరు టౌన్: స్థానిక కూరగాయల మార్కెట్‌కు పట్టణవాసులు మాత్రమే గాకుండా, గ్రామీణ ప్రాంతంతవాసులు కూడా ప్రతిరోజూ కూరగాయలు కొనేందుకు వస్తుంటారు. తాజా కూరగాయలు దొరుకుతాయనకుంటే ప్రాంగణమంతా అపరిశుభ్రత, బురద తాండవిస్తోంది. దీంతో వినియోగదారులు ముక్కుమూసుకునే కూరగాయలు కొనుక్కోవలసి వస్తోంది.

మున్సిపాలిటీకి ఆదాయమున్నా..

కూరగాయాల మార్కెట్ నుంచి మున్సిపాలిటీకి ఏటా లక్షల్లో ఆదాయం వస్తున్నా వ్యర్థాలు, చెత్తా, చెదారం తొలగించే విషయంలో నిర్లక్ష్యం వహిస్తునారని వ్యాపారులు, వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూరగాయాల దుర్వాసన వస్తుండటంతో వ్యాధులు ప్రబలుతాయో మోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మురుగు పారుదలకు కూడా సరైన సౌకర్యం లేదు. దీంతో చిన్నపాటి వర్షం వస్తే చాలు మార్కెట్ బురదమయంగా మారుతోంది. అడుగుతీసి అడుగు వేయలేని పరిస్థితి. నిత్యం



బురదలో ఇబ్బందులు పడుతున్న మహిళ

మార్కెట్‌ను శుభ్రం చేయించాల్సిన కాంట్రాక్ట రోతో పాటు శానిటరీ విభాగం అధికారులు, సిబ్బంది తమకేమి పట్టలేదనట్లు వ్యవహరిస్తున్నారు.

కూరగాయాల కోసం వచ్చే ప్రజలు ఇక్కడి దుర్గంధంతో నరకం అనుభవి స్తున్నారు. అపరిశభ్రతపై ప్రజలు మండిప డుతున్నారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు స్వచ్ఛభారత్‌కు ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో నిత్యం వందలాది మంది రాకపోకలు సాగించే కూరగాయాల మార్కెట్‌లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

చెడిపోయిన, పనికిరాని కూరగాయలను ఇష్టానుసారంగా పడేస్తుండటంతో దుర్గంధం రాజ్యమేలుతోంది. సిబ్బంది పట్టిచుకోవటం లేదు. దీంతో మార్కెట్‌కు రావాలంటేనే వినియోగదారులు భయపడుతున్నారు.



అధికారులు చర్యలు తీసుకోవాలి



తాజా కూరగాయలు కోసం వస్తే ఇక్కడ అపరిశుభ్రత రాజ్యమేలుతుంది. కూరగాయలపై ఈగలు, దోమలు వాలుతున్నాయి. విధిలేక కూరగాయలను తీసుకోవాల్సిన పరిస్థితి. నడవాడినికి కూడ ఇబ్బందిగా ఉంటుంది. అధికారులు ఏం చేస్తున్నట్లో అర్థం కావడం లేదు, ఇప్పటికైనా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలి.

- రాఘవేంద్రరావు, వెంకటాపురం కాలనీ.

గోనెగండ్లలో మోస్తరు వర్షం



గోనెగండ్లలో కురుస్తున్న వర్షం

గోనెగండ్ల: మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం మోస్తరు వర్షం కురిసింది. కారుమబ్బులు కమ్మడంతో భారీ వర్షం కురస్తుందని రైతులు ఆశించారు. అయితే మోస్తరుగానే వర్షం కురియడంతో రైతులు నిరాశ చెందారు. చిన్నపాటి వర్షం కురిసినా వీధులు స్వల్పంగా జలమయమయ్యాయి.

లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలి : ఏడీఏ

ఎమ్మిగనూరు రూరల్: మండలంలోని పత్తి రైతులు తమ పొలాల్లో లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేసుకోవాలని ఏడీఏ రాఘవరెడ్డి సూచించారు. శుక్రవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ మండలంలోని రైతులు ఎక్కువగా పత్తి పంటను సాగు చేశారన్నారు. ప్రస్తుత సీజన్‌లో గులాబీ రంగు పురుగు ఆశించే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. లింగాకర్షక బుట్టలను ప్రభుత్వం 90శాతం సబ్సిడీతో అందజేస్తుందని వీటిని రైతులు వినియోగించుకోవాలన్నారు. నేటి నుంచి రైతులకు లింగాకర్షక బుట్టలు అందజేస్తామన్నారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలన్నారు. జొన్న 150 క్వింటాళ్లు, సజ్జ 32.5క్వింటాళ్లు, మొక్కజొన్న 308 క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం

గోనెగండ్ల: శ్రావణ శుద్ధ ద్వాదశి సందర్భంగా శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గోనెగండ్లలో వీరశైవ మఠం పీఠాధిపతి వ్రతాన్ని నిర్వహించారు. గోపూజ, తులసి పూజ, అమ్మవారికి కుంకుమార్చన చేశారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ



పూజలు నిర్వహిస్తున్న ఎంపీపీ వాల్మీకి శంకరయ్య

ఎమ్మిగనూరు రూరల్: మండలంలోని ఎస్.నాగలాపురంలో నిర్మించిన దేవాలయంలో శుక్రవారం పెద్దమ్మవ్వ విగ్రహం, ధ్వజ ప్రతిష్ఠ నిర్వహించారు. ఉదయం నుంచే వేదపండితులు విశేష పూజలు నిర్వహించారు. గ్రామంలోని ప్రజలు ప్రతి ఇంటి నుంచి కుంభాలతో నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఎంపీపీ వాల్మీకి శంకరయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. తాగునీటి సమస్య తలెత్తకుండా సర్పంచ్ కృష్ణ, డీలర్ ఈరన్న నీటి ట్యాంకర్లను ఏర్పాటు చేశారు. శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని సిరాలదొడ్డి గ్రామంలో ప్రజలు నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

‘ఐటీఐ యాజమాన్యంపై చర్య తీసుకోవాలి’

ఎమ్మిగనూరు: పట్టణంలోని ఐటీఐ కళాశాల యాజమాన్యంపై చర్య తీసుకోవాలని శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మను దహనం చేశారు. నాయకులు రంగస్వామి, తిమ్మగురుడు, వియేందర్ మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులకు ల్యాబ్ సౌకర్యం కల్పించకుండా కేవలం ధనార్జనే ధ్యేయంగా కళాశాలను ఏర్పాటు చేసి విద్యార్థులను మోసగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం సర్టిఫికెట్ ఇచ్చే కళాశాలగా మారిందని, ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు నవీన్, చాంద్, కేశవ్, శేఖర్, గిరి, కల్యాణ్ కుమార్, గిడ్డయ్య పాల్గొన్నారు.

‘డిటెన్షన్ విధానాన్ని విరమించుకోవాలి’

ఎమ్మిగనూరు టౌన్: పాఠశాలలో 5, 8 తరగతుల్లో డి టెన్షన్ విధానం అమలును విరమించుకోవాలని యూటీఎఫ్ నాయకులు నాగమణి, యల్లప్ప, రాఘవేంద్ర, భాస్కర్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. భారతదేశంలో 74.04 అక్షర్యాశత శాతం ఉండగా రాష్ట్రంలో 64.41శాతం ఉందని, డిటెన్షన్ విధానం అమలైతే డ్రాప్ అవుట్స్ పెరుగుతారన్నారు. కావున ఈ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. 2015ఆక్టోబర్ 4వ తేదిన రాష్ట్ర స్థాయిలో జరిగిన వర్క్‌షాపులో 95శాతం మంది పైన తెలిపిన విధానాన్ని వ్యతిరేకించారని రాష్ట్ర ప్రభుత్వం నాన్ డిటెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

‘నిందితులను శిక్షించాలి’

నందవరం: అనంతపురం జిల్లా రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ గోళ్ల బాదెన్నను హత్య చేసిన వారిని అరెస్టు చేసి శిక్షించాలని నందవరం వాల్మీకి నాయకులు రాముడు, విశ్వనాథ్, తిమ్మప్ప, రాము, లక్ష్మన్నలు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు విలేఖరులతో మాట్లాడుతూ వాల్మీకుల అభివృద్ధి కోసం కృషి చేసిన బాదెన్నను హత్య చేయడం విచారకరమన్నారు. ఆయనకు సేవలకు మెచ్చి తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పదవిని కట్టబెట్టిందన్నారు. వాల్మీకులను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్న ఆయనను హత్య చేయడం బాధకరమన్నారు.

ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

● మోడల్ స్కూల్‌లో తట్టు, రూబెల్లా టీకాలు



మోడల్ స్కూల్‌లో టీకాలు వేస్తున్న దృశ్యం

నందవరం: ఆరోగ్యం పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రేష్మా కౌసిక్ పేర్కొన్నారు. శుక్రవారం పాఠశాలలో డా.నిర్మల ఆధ్వర్యంలో తట్టు, రూబెల్లా వ్యాక్సిన్‌లనుటీకాలు వేశారు. ప్రభుత్వం వేస్తున్న టీకాలను ఎప్పటికప్పుడే సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రస్తుతం మండలంలో అన్ని గ్రామాల్లోని పాఠశాలలో ఈ టీకాలు వేస్తున్నట్లు వారు తెలిపారు. హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాసులు, హెల్త్ అసిస్టెంట్ లక్ష్మన్న, గువ్వల జయరాముడు, దీపా, ఏస్తేరాణి పాల్గొన్నారు.

‘వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి’

ఎమ్మిగనూరు టౌన్: వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ ఈనెల 6న శివ సర్కిల్‌ను దిగ్బంధించనున్నట్లు వీఆర్‌పీఎస్ తాలుకా నాయకుడు వీజీఆర్ కోండయ్య శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి వాల్మీకులను ఎస్టీలుగా గుర్తిస్తూ తీర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. వాల్మీకి ఫెడరేషన్‌కు రూ. వెయ్యి కోట్ల నిధులను విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి వాల్మీకులు అధికంగా హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

వైభవంగా వరలక్ష్మి పూజలు

ఎమ్మిగనూరు టౌన్: శ్రావణమాసం పురస్కరించుకోని శుక్రవారం మహిళలు వరలక్ష్మి వ్రతం వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఇళ్లలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా అమ్మవారి దేవాలయాల్లో విశేష పూజలు నిర్వహించి నోములు నోచారు. ఈ సందర్భంగా ఆలయ పూజార్లు అమ్మవార్లకు అభిషేకం, కుంకుమార్చన, తదితర పూజలు చేపట్టారు.

బీజేపీకి బుద్ధి చెప్పండి

● విద్యను కాషాయమం చేస్తారా

● పీడీఎస్‌యూ నాయకులు

గోనెగండ్ల: విద్యారంగాన్ని కాషామయం చేయడానికి ప్రయత్నిస్తున్న బీజేపీ ప్రభుత్వానికి విద్యార్థులు బుద్ధి చెప్పాలని పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు ఓంకార్, తాలుకా నాయకుడు సోమేష్ అన్నారు. శుక్రవారం స్థానిక గోనెగండ్ల జూనియర్ కళాశాలలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో నరేంద్ర అధ్యక్షతన విద్యార్థుల సమావేశం నిర్వహించారు. బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి విద్యారంగంపై చిన్నచూపు చూస్తున్నారని, ఆ పాఠశాలలో, హాస్టళ్లలో విద్యార్థులకు సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం చేస్తామన్నారు. అనంతరం గోనెగండ్ల పీడీఎస్‌యు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అద్యక్షుడిగా మధు, కార్యదర్శిగా రంగస్వామి, సహాయ కార్యదర్శిగా దేవేంద్ర, మురళీ, సురేష్, ఉపాధ్యక్షుడిగా శేఖర్, నరేంద్ర, రాజు, కార్యవర్గ సభ్యుడిగా తేజ, పాండు, వినోద్, మరో 15మందిని ఎన్నుకున్నారు.



మాట్లాడుతున్న పీడీఎస్‌యూ నాయకులు